సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

'ప్రజల రుణం తీర్చుకునేందుకు ఎంతటి కృషికైనా సిద్ధంగా ఉండాలి'

పేజీలు: 14 వెల: ₹ 6.50 సంపుటి: 18 సంచిక: 243

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | DELHI | CHENNAI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సోమవారం 24-11-2025

అనంతపురం జిల్లా రాప్తాడులో తనను చూసేందుకు తరలివచ్చిన అశేష జనసందోహానికి అభివాదం చేస్తున్న వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్

అనంతపురం జిల్లా పుట్లూరు మండలం ఓబుళాపురంలో ట్రాక్టర్‌తో అరటి తోటను దున్నేస్తున్న రైతు

'రైతన్న కోసం'.. మరో మాయ వేషం!

అన్నదాతలను నిండా ముంచి నేటి నుంచి 'రైతన్న కోసం..' అంటూ బాబు డ్రామాలు

'సుఖీభవ' అంటూ అన్నదాతలను దారుణంగా వంచించి 'పంచసూత్రాలా'?

రైతులకు రెండేళ్లలో రూ.40 వేలకుగానూ ఇచ్చింది రూ.10 వేలే.. ఎగ్గొట్టింది రూ.30 వేలు

- ఉచిత పంటల బీమా ఉండి ఉంటే.. ఎకరాకు రూ.20 వేల నుంచి రూ.25 వేలు సాయం అందేది
- సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఉంటే రూ.1,100 కోట్లకుపైగా ప్రయోజనం చేకూరేది
- ధరల స్థిరీకరణ నిధి ఉండి ఉంటే.. రైతన్నలకు భరోసా ఉండేది
- ధరలు పతనమైనప్పుడు మార్కెట్‌లో ప్రభుత్వం జోక్యం చేసుకుంటే పంటలకు 'మద్దతు' దక్కేది

6,7 లో

- వ్యవసాయం నడ్డి విరిచి పెట్టుబడి ఖర్చులు పెంచేసిన చంద్రబాబు సర్కారు
- ఆర్బీకే వ్యవస్థ, ఈ క్రాప్ సాంకేతికత నిర్వీర్యం..
- ఎరువుల కోసం సీజన్‌లో రైతన్నల అగచాట్లు.. కట్ట యూరియా కోసం నానాపాట్లు
- అదునుకు నాణ్యమైన విత్తనాలూ కరువే.. ధాన్యం నుంచి అరటి దాకా ఏ పంట చూసినా 'మద్దతు' కరువే
- ఈ మోసాలపై కూటమి నేతలను ఎక్కడికక్కడ నిలదీసేందుకు రైతులు, రైతు సంఘాలు సిద్ధం

గతేడాది పరిహారమే అందలేదు..

నేను 2.20 ఎకరాలు కౌలుకు తీసుకుని వరి సాగు చేస్తున్నా. గతేడాది అక్టోబర్‌లో వర్షాలు పడి పంట దెబ్బతింది. వ్యవసాయ సిబ్బంది పంట నష్టపరిహారం కోసం పేరు నమోదు చేసుకున్నారు. నేటి వరకు పరిహారం అందలేదు. ఈ ఏడాది తుపాను ప్రభావంతో పంట చాలా వరకు పైరు నేలవాలింది. పంట నమోదు చేయాలని వ్యవసాయ శాఖ సిబ్బందిని కోరితే ఎవరూ పట్టించుకోలేదు. ఇక ఈ ఏడాది కూడా కష్టాలు తప్పేలా లేవు. – దాసరి వీరబాబు, రైతు తూర్పు తెలుగుపాలెం, పెడన, కృష్ణా జిల్లా

ఈ 18 నెలల కాలంలో.. రైతుల కోసం నిలిచిందెక్కడ?

చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ధ్వజం

- పంటల ధరలు అత్యంత దారుణంగా పతనమైనా మీరు రైతుల వైపు కన్నెత్తి చూడటం లేదు.. ఈ ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆసరా లేక పంటలను ట్రాక్టర్లతో దున్నివేసే దుస్థితికి తెచ్చారు
- మీ దుర్మార్గ పాలనతో రైతుల ఒంటిమీద ఉన్న చొక్కాను కూడా తీసివేసి రోడ్డు మీద నిలబెట్టారు
- రైతుల కష్టాలు, బాధలు కప్పిపుచ్చి దానిపై చర్చ జరగకుండా మీరు చేస్తున్న డైవర్షన్ పబ్లిసిటీ స్టంటే 'రైతన్నా.. మీ కోసం'
- మీ వంచనను ప్రశ్నిస్తూ.. మీ కాలర్, మీ పార్టీ వాళ్ల కాలర్ పట్టుకునేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారన్న విషయాన్ని మరిచిపోవద్దు బాబూ!

2 లో

రాప్తాడులో జన'హోరు'

తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుని కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న వైఎస్ జగన్

అభిమాన నేతకు బ్రహ్మరథం పట్టిన అశేష జనసందోహం

ఎదురేగి స్వాగతం పలికిన ప్రజలు, పార్టీ శ్రేణులు

2 లో

అందరికీ అభివాదం చేస్తూ ముందుకు సాగిన వైఎస్ జగన్

వెల్త్.. ఎలా?

కొనకుండానే.. షి'కారు'! గరిష్ఠ స్థాయిల్లో జాగ్రత్త!

మనకోసం ఎవరూ సంపద సృష్టించరు. మనమే క్రియేట్ చేసుకోవాలి. కానీ... ఎలా? సరైన నిర్ణయాల కోసం సరైన సమాచారం అవసరం. అందుకే ఈ 'సాక్షి' ప్రత్యేక పేజీలు..

వివరాలు 12,13లో

జోహన్నెస్‌బర్గ్‌లో ఆదివారం లులా డ సిల్వా, సిరిల్ రమఫోసాలతో ప్రధాని మోదీ

భద్రతా మండలిలో సంస్కరణలు అత్యవసరం

అంతర్జాతీయ సంస్థల్లో మార్పులు తీసుకురావాల్సిందే..

ఉగ్రవాదం వంటి కీలకమైన అంశాలపై ద్వంద్వ ప్రమాణాలకు తావులేదు

ఐబీఎస్‌ఏ సదస్సులో ప్రధాని మోదీ స్పష్టీకరణ

నేడు ప్రపంచ దేశాల మధ్య విభజనలు, అడ్డుగోడలు కనిపిస్తున్న తరుణంలో మన కూటమి ఐక్యత, సహకారం, మానవతా సందేశాన్ని ఇస్తోంది. మూడు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి ఐబీఎస్‌ఏ జాతీయ భద్రతా సలహాదారుల సదస్సు నిర్వహించాలి. ఉగ్రవాదంపై పోరాటంలో సహకారం పెంచుకోవాలి. – ప్రధాని మోదీ

8 లో

సీజేఐగా నేడు జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణం చేయనున్నారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగే ఈ కార్యక్రమంలో ఆరు దేశాల ప్రధాన న్యాయమూర్తులు పాల్గొననున్నారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ నిలిచిపోనున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఆయన ఆర్టికల్ 370 రద్దు, భావ ప్రకటనా స్వేచ్ఛ, పౌరసత్వ హక్కులపై కీలక తీర్పులు ఇచ్చారు.

విజేత భారత్

అంధుల మహిళల టి20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన టీమిండియా

తొలిసారి నిర్వహించిన మహిళల అంధుల టి20 క్రికెట్ ప్రపంచకప్‌లోనూ భారత జట్టు జగజ్జేతగా అవతరించింది. ఆదివారం జరిగిన ఫైనల్లో దీపిక సారథ్యంలోని భారత జట్టు 7 వికెట్ల తేడాతో నేపాల్‌ను ఓడించి ట్రోఫీ కైవసం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన పాంగి కరుణ కుమారి(27 బంతుల్లో 42) సత్తా చాటింది.

10లో

పాంగి కరుణ కుమారి

ముందు మనం రైతులకు ఏం చేశామో చెప్పమంటున్నారు 'సార్'!

'చండీగఢ్'పై కేంద్రం పీఛేముడ్!

- 'ఆర్టికల్ 240' పరిధిలోకి తేవడం ప్రతిపాదనే
- ఇంకా తుది నిర్ణయమేమీ తీసుకోలేదు: కేంద్రం
- రాజకీయ దుమారం నేపథ్యంలో ప్రకటన

8 లో

మళ్లీ ప్రజల్లోకి విజయ్

- కాంచీపురం జిల్లాలో పార్టీ శ్రేణులు, ప్రజలతో సమావేశం
- ప్రజల సొమ్ము దోచుకుంటున్నారని డీఎంకేపై ఆగ్రహం
- వచ్చే ఏడాది కచ్చితంగా అధికారంలోకి రాబోతున్నామని ధీమా

8 లో

సత్యసాయి.. సమాజాన్ని మానవత్వం వైపు నడిపారు

ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

ప్రశాంతి నిలయం: సత్యసాయి మానవతా విలువల బోధనతోపాటు నిస్వార్థ సేవలతో సమాజాన్ని మానవత్వం వైపు నడిపారని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ గుర్తు చేశారు. ఆయన భౌతికంగా లేకపోయినా బాబా సంకల్పాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు మానవతా వాదులు, భక్తులందరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. పుట్టపర్తిలోని సత్యసాయి హిల్‌వ్యూ స్టేడియంలో సత్యసాయి శతవర్ష జయంతి వేడుకలు ఆదివారం అశేష భక్తుల నడుమ విశ్వవేడుకలా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ మాట్లాడుతూ సత్యసాయి బాబా

మిగతా 3వ పేజీలో ▶

ప్రముఖ రచయిత్రి డాక్టర్ తెన్నేటి సుధాదేవి మృతి

నల్లకుంట (హైదరాబాద్): వంశీ సంస్థల అధినేత వంశీరామరాజు సతీమణి ప్రముఖ రచయిత్రి డాక్టర్ తెన్నేటి సుధాదేవి రామరాజు(73) ఆదివారం సాయంత్రం నల్లకుంటలోని ఆమె నివాసంలో తుదిశ్వాస విడిచారు. తెలుగు అకాడమీ ఉప సంచాలకులుగా 32 ఏళ్లు ఆమె సేవలందించారు. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా ఇరవైకి పైగా రచనలు చేసి పలు సంస్థలచే అవార్డులు, రివార్డులు అందుకున్నారు. డాక్టర్ సి.నారాయణరెడ్డి, సుశీల నారాయణరెడ్డి అవార్డులు గెల్చుకున్నారు. కాగా పది రోజుల క్రితం 'సుధాదేవి కథల సంపుటిని' ప్రచురణకు ఇచ్చారు. కాగా, ఆమె మరణ వార్త తెలుసుకున్న పలువురు సాహితీవేత్తలు సుధాదేవి నివాసానికి వచ్చి పార్థివదేహం వద్ద నివాళులర్పించారు.

హైకమాండ్ చూసుకుంటుంది..!

కర్ణాటక సంక్షోభంపై కాంగ్రెస్ చీఫ్ ఖర్గే

కర్ణాటకలో రాజకీయ సంక్షోభంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మౌనం వీడారు. సీఎం సిద్ధరామయ్య–డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య జరుగుతున్న కుర్చీలాట సమస్యను పరిష్కరించడం తనవల్ల సాధ్యపడదని పరోక్షంగా విచారం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఇక ఏదైనా హైకమాండ్ చూసుకుంటుంది. ఈ విషయంలో జోక్యం చేసుకునేందుకు తన వద్ద ఏమీలేదన్నారు.

8 లో

రాప్తాడులో జన'హోరు'

రాప్తాడులో అభిమానులు, పార్టీ శ్రేణులు, ప్రజలకు అభివాదం చేస్తున్న వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

తమ ఆత్మీయ నేతను చూడటానికి భారీగా తరలివచ్చిన జనసందోహం

నూతన వధూవరులకు వైఎస్ జగన్ ఆశీస్సులు

తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ అధినేత

వివాహ వేడుకలో పాల్గొని, నవ దంపతులను ఆశీర్వదిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

రాప్తాడు/రాప్తాడు రూరల్: ఉప్పొంగిన అభిమాన జన సంద్రంతో రాప్తాడు ప్రాంతం కిక్కిరిసిపోయింది. జై జగన్ నినాదాలతో హోరెత్తిపోయింది. అభిమాన నేతను చూసేందుకు.. చేయి కలిపేందుకు.. సెల్ఫీలు దిగేందుకు ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున పోటీపడ్డారు. వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి కుమార్తె డాక్టర్ మోక్షితా విష్ణుప్రియారెడ్డి, డాక్టర్ తేజేష్‌రెడ్డి వివాహ వేడుక ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడు సమీపంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు వైఎస్ జగన్ వస్తున్నారని తెలుసుకున్న ప్రజలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. హెలిప్యాడ్ నుంచి వైఎస్ జగన్ కారులో ప్రయాణిస్తున్న మార్గంలో అశేష జన సందోహంతో జాతీయ రహదారి కిక్కిరిసిపోయింది. ఆయన కాన్వాయ్ వెంట అభిమానులు ఉప్పొంగిన ఉత్సాహంతో అడుగులు వేశారు. వివాహ వేదిక వద్దకు చేరుకోగానే ఈలలు, జై జగన్ నినాదాలు చేస్తూ తమ అభిమానం చాటుకున్నారు. వైఎస్ జగన్ అందరికీ అభివాదం చేస్తూ.. చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ వేదిక వద్దకు చేరుకున్నారు. నూతన వధూవరులు డాక్టర్ మోక్షితా విష్ణుప్రియారెడ్డి, డాక్టర్ తేజేష్‌రెడ్డికి వైఎస్ జగన్ వివాహ శుభాకాంక్షలు తెలియజేసి.. ఆశీస్సులు అందజేశారు. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, బంధువులతో వైఎస్ జగన్ ముచ్చటించారు. అనంతరం అక్కడి నుంచి తిరుగుపయనమయ్యారు.

కళ్యాణ మండపంలో వైఎస్ జగన్‌తో సెల్ఫీల కోసం పోటీపడుతున్న అభిమానులు

వివాహ వేదిక వద్ద వైఎస్ జగన్‌కు స్వాగతం పలకడానికి భారీగా తరలివచ్చిన అభిమానులు, పార్టీ శ్రేణులు, ప్రజలు..

వివాహ వేడుక అనంతరం తిరుగు పయనంలో తమ అభిమాన నేత వైఎస్ జగన్‌తో కరచాలనం కోసం పోటీపడుతున్న ప్రజలు

క్లుప్తంగా...

సత్యసాయి బాబా భక్తులకు వైఎస్ జగన్ శుభాకాంక్షలు

సాక్షి, అమరావతి: భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా భక్తులందరికీ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. 'మానవసేవే మాధవసేవ అని నమ్మి.. అదే తన జీవిత పరమార్థంగా భావించి, అందరినీ ప్రేమించి, అందరికీ ప్రేమను పంచిన దైవ స్వరూపుడు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా. పేద ప్రజలకు ఉచిత వైద్యం, ఉచిత విద్య, తాగునీరు అందించి వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు ఆయన. నేడు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా భక్తులందరికీ శుభాకాంక్షలు' వైఎస్ జగన్ ఆదివారం 'ఎక్స్'లో పోస్టు చేశారు.

ఐదేళ్లూ మా నాన్నే సీఎం

సిద్ధరామయ్య తనయుడు, ఎమ్మెల్సీ యతీంద్ర ధీమా

శివాజీనగర: కర్ణాటక సీఎంగా సిద్ధరామయ్యే పూర్తికాలం పదవిలో విజయవంతంగా కొనసాగుతారని ఆయన కుమారుడు యతీంద్ర ధీమా వ్యక్తంచేశారు. గదగ జిల్లా నరగుందలో ఆదివారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. సిద్ధరామయ్య పాలన బాగుందన్నారు. మైనార్టీలు, బీసీలు, ఎస్సీల అభివృద్ధి కోసం ఆయన పారదర్శకంగా శ్రమించారని చెప్పారు. ఈ కారణంతోనే ఆ వర్గాలు సిద్ధరామయ్య వెంట ఉన్నారని తెలిపారు.

నాయకత్వ మార్పుపై ఓవర్ టూ ఢిల్లీ

కర్ణాటక కాంగ్రెస్ సంక్షోభం హైకమాండ్‌కు బదలాయింపు

సాక్షి బెంగళూరు: కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్‌లో సీఎం కుర్చీ ఫైట్ జోరందుకుంది. ప్రభుత్వానికి రెండున్నరేళ్ల పదవీకాలం పూర్తవడంతో ముందస్తు ఒప్పందం ప్రకారం తనకు సీఎం పీఠం అప్పగించాలని డీకే శివకుమార్ పట్టుబడుతున్నారు. అయితే, సీఎం సిద్ధరామయ్య మాత్రం తన పదవిని వదులుకునేందుకు ఏమాత్రం సిద్ధంగా లేరు. పార్టీ పరిస్థితిని చక్కదిద్దేందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రంగంలోకి దిగారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు ఆదివారం ఆయనను కలుసుకుని తమ డిమాండ్లను వినిపించారు. విదేశాల్లో ఉన్న రాహుల్ గాంధీ స్వదేశానికి తిరిగి వచ్చాకే సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు ఆయనతో సమావేశమయ్యే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

ఈ 18 నెలల కాలంలో.. రైతుల కోసం నిలిచిందెక్కడ?

ముఖ్యమంత్రి చంద్రబాబుపై 'ఎక్స్'లో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజం

సాక్షి, అమరావతి: రికార్డు స్థాయిలో పంటల ధరలు అత్యంత దారుణంగా పతనమైనా సీఎం చంద్రబాబు రైతుల వైపు కన్నెత్తి చూడటం లేదని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. ''మీ కారణంగా నెలకొన్న దారుణమైన పరిస్థితులను తట్టుకోలేక.. ప్రభుత్వం నుంచి ఏమాత్రం ఆసరా లేక.. రైతులు తాము వేసిన పంటలను తామే ట్రాక్టర్లతో దున్నివేసే పరిస్థితులు తెచ్చారు..'' అంటూ చంద్రబాబుపై ధ్వజమెత్తారు. ''మీ దుర్మార్గ పాలనతో రైతుల ఒంటిమీద ఉన్న చొక్కాను కూడా తీసివేసి వారిని రోడ్డు మీద నిలబెట్టి, ఇప్పుడు వారు కాలర్ ఎగరేసుకునేలా చేస్తామంటూ ప్రగల్భాలు పలుకుతూ ఎండమావులు చూపిస్తారా? రైతుల కష్టాలు, బాధలు కనిపించనివ్వకుండా, దీని మీద చర్చ జరగకుండా ముసుగు వేసి మీరు చేస్తున్న డైవర్షన్ పబ్లిసిటీ స్టంటే ''రైతన్నా.. మీకోసం'' కార్యక్రమం'' అని స్పష్టం చేశారు.

'అసలు ఈ 18 నెలల కాలంలో రైతుల కోసం మీరు ఎప్పుడు నిలబడ్డారు? ఎక్కడ నిలబడ్డారు? ఈ సంక్షోభానికి రైతులే కారణమన్నట్టుగా వారి మెడళ్లపై దాడి చేయడానికే మీరు ఎంచుకున్న ఎత్తుగడ కాదా ఇది?..'' అంటూ సీఎం చంద్రబాబును సూటిగా ప్రశ్నిస్తూ ఆదివారం తన 'ఎక్స్' ఖాతాలో వైఎస్ జగన్ పోస్టు చేశారు. అందులో ఆయన ఏమన్నారంటే..

- మూడు విమానాలు, ఆరు హెలికాప్టర్లు, విదేశీ పర్యటనలు, వీకెండ్ హైదరాబాద్ యాత్రలతో మీ దుబారాలకు, రాజకీయ కక్షలతో తప్పుడు కేసులు నడపడానికి మీరు ఎంచుకున్న మీ లాయర్లకు, మీ పబ్లిసిటీ పిచ్చికి, మీకు డప్పు కొట్టే మీ ఎల్లోమీడియా, మీ తొట్టి గ్యాంగ్‌కి.. ఇలా వీరందరికీ కోట్లాది రూపాయలు తగలేస్తున్నారు. కానీ రైతులను ఆదుకోవడానికి మాత్రం మీకు మనసు రాదా?
- వ్యవసాయ రంగాన్ని ఉద్ధరిస్తున్నామన్నట్టుగా 10 వేల మందితో టెలికాన్ఫరెన్స్ పెట్టామని గొప్పగా మీ మీడియాలో రాయించుకుంటున్నారు. కానీ అదే నోటితో 10 మంది కలెక్టర్లకు ఫోన్ చేసి వారికి నిధులు కేటాయించి రైతులకు మంచి రేట్లు వచ్చేలా చేయమని ఎందుకు చెప్పలేకపోయారు?
- ధరలు పతనమై దీన స్థితిలో ఉన్న రైతన్నను ఆదుకునేందుకు ధరల స్థిరీకరణకు వెంటనే డబ్బులు మంజూరు చేసి రైతులకు భరోసా కల్పించే చర్యలు ఎందుకు చేపట్టడం లేదు?
- ధాన్యం, మొక్కజొన్న, అరటి, కొబ్బరి, పత్తి ధరలు దారుణంగా పడిపోయినా.. మీరు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ధాన్యం, కందులు, మినుములు, పెసలు, సజ్జలు, మిర్చి, పొగాకు, ఉల్లి, టమోటా, కోకో, చీనీ, మామిడి ధరలు పడిపోయినా మీకు పట్టనట్టే వ్యవహరించారు.
- ఈ 18 నెలల కాలంలో దాదాపు 16 సార్లు ప్రకృతి విపత్తుల వల్ల రైతులు నష్టపోతే కనీసం ఒక్కసారైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నారా? రైతులకు ఏ కష్టం వచ్చినా ఒక ముఖ్యమంత్రిగా మీరు స్పందించి ఆదుకున్న సందర్భం ఏమీ లేదు.
- రైతులు, వారి తరపున మేం పోరాటాలు చేస్తే, దాన్ని డైవర్ట్ చేయడానికి ఎదురుదాడి చేస్తారు. రైతులను పరామర్శించేందుకు వెళ్తే అన్యాయంగా కేసులు పెడతారు. రైతులను ఆదుకుంటామంటూ మీరు హడావుడి ప్రకటనలు చేస్తారు. తీరా ఆచరణలో ఏమీ చేయరు. ఏమీ ఉండదు. మిర్చి, పొగాకు, మామిడి, ఉల్లి పంటల విషయంలో మీరు చేసింది ఇదే.
- మా ప్రభుత్వ హయాంలో రైతులకు కల్పించిన భద్రత, భరోసా, గ్యారంటీలను.. మీ దుర్మార్గ పాలనతో పూర్తిగా తొలగించడమో, నిర్వీర్యమో చేశారు.
- ఉచిత పంటల బీమాను రద్దు చేశారు. తుపాను సహా ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన, బీమా పరిధిలో లేని లక్షల మంది రైతులకు ఏం చేస్తారో చెప్పడం లేదు. పోనీ వారికి ఇన్సూరెన్స్ లేకపోయినా మీరే పంట నష్టరిహారం ఎప్పుడు చెల్లిస్తారో మాటమాత్రమైనా చెప్పలేకపోతున్నారు.
- రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు ఎప్పుడిస్తారు? పోనీ నిన్నటి తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పడం లేదు.
- ఎన్నికల్లో రైతులకు అరచేతిలో వైకుంఠం చూపించారు. పీఎం కిసాన్ కాకుండా ఏడాదికి రూ.20 వేలు అన్నదాతా సుఖీభవ కింద ఇస్తామన్నారు. ఈ రెండేళ్లకు రూ.40 వేలకు గానూ ఇచ్చింది కేవలం రూ.10 వేలే.
- ఆర్బీకేలు, ఈ-క్రాప్, సీఎం యాప్, పాలం వద్దే పంట కొనుగోలు.. ఇలా అన్నీ నిర్వీర్యం. చివరకు ఎరువులు కూడా రైతులు బ్లాక్‌లో కొనుగోలు చేసుకునే దుస్థితికి తీసుకువచ్చారు. రైతుల బతుకులు దగారీల పాలు చేశారు.
- ఇలాంటి పరిస్థితుల్లో మీ మోసాలను, మీ వంచనను ప్రశ్నిస్తూ, మీ నిర్లక్ష్యాన్ని కడిగేస్తూ మీ కాలర్, మీ పార్టీ వాళ్ల కాలర్ పట్టుకునేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారన్న విషయాన్ని మరిచిపోవద్దు చంద్రబాబు గారూ!

ఇంటింటికీ వెళ్లి కౌలు రైతులకు క్షమాపణ చెప్పాలి

ఏపీ కౌలురైతుల సంఘం డిమాండ్

సాక్షి, అమరావతి: సీఎం చంద్రబాబుకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే కౌలురైతుల ఇంటింటికీ వెళ్లి, వాగ్దానాలు అమలు చేయలేకపోయామని క్షమాపణ చెప్పాలని ఏపీ కౌలురైతుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.కాటమయ్య, పి.జమలయ్య డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటినా, ఒక్క మేలు కూడా చేయని చంద్రబాబు ప్రభుత్వ పెద్దలు ఏ ముఖం పెట్టుకొని రైతుల వద్దకు వెళతారని సూటిగా ప్రశ్నించారు. వాస్తవ సాగుదారులైన కౌలురైతులకు వీసమెత్తు సాయం కూడా చేయలేదని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే భూయజమానులతో పాటు సామాజిక వర్గాలకతీతంగా భూములేని కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామని హామీ ఇచ్చారని, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కౌలురైతుల ఊసేత్తడం లేదన్నారు. 18 నెలలు గడిచినా కనీసం ముసాయిదా కౌలుచట్టం కూడా అసెంబ్లీలో ప్రవేశపెట్టలేకపోయారన్నారు. ఏదో ఘనకార్యం చేసినట్టు 'రైతన్నా మీ కోసం' అంటూ రైతుల వద్దకు వెళ్లడానికి సిగ్గుండాలన్నారు. పల్లెలకు వచ్చే కూటమి నేతలను తమకు ఏం చేశారో చెప్పాలని నిలదీస్తామని స్పష్టం చేశారు.

అప్పుల బాధతో ఇద్దరు రైతుల బలవన్మరణం

నంద్యాల, అనంతపురం జిల్లాల్లో విషాదం

శెట్టూరు/కొత్తపల్లి: ఎంతో కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం.. చంద్రబాబు ప్రభుత్వంలో వ్యవసాయానికి భరోసా కరువవ్వడం.. రుణదాతల నుంచి ఒత్తిడి పెరగడంతో మానసిక వేదనకు గురైన ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వివరాలు.. నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం ఎదురుపాడుకు చెందిన బండెపు వెంకటేశ్వర్లు(36) సొంత పొలం 3.50 ఎకరాలతో పాటు మరో ఐదెకరాలు కౌలుకు తీసుకొని మొక్కజొన్న సాగు చేశాడు. పెట్టుబడి కింద రూ.5 లక్షలు ఖర్చు చేశాడు. కానీ అధిక వర్షాలతో పంట పూర్తిగా దెబ్బతింది. ప్రభుత్వం నుంచి సాయం కూడా లేకపోవడం.. పెట్టిన పెట్టుబడి కూడా రాదని అర్థమవ్వడంతో వెంకటేశ్వర్లు తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. అప్పులిచ్చిన వారి నుంచి ఒత్తిళ్లు పెరగడంతో ఈ నెల 18న పొలం వద్ద పురుగు మందు తాగాడు. అపస్మారక స్థితిలో ఉన్న ఆయన్ని కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ శనివారం రాత్రి మరణించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై రామ్‌నాయక్ చెప్పారు.



వెంకటేశ్వర్లు(ఫైల్)

రైతు కమ్మ చౌదరి

బోర్లు, సాగు కోసం అప్పులపాలు..

అనంతపురం జిల్లా కరిడిపల్లికి చెందిన రైతు కమ్మ చౌదరి(40)కి భార్య అనిత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. చౌదరి తనకున్న మూడెకరాల పొలంలో బోర్లు వేయడానికి, పంటల సాగు కోసం దాదాపు రూ.10 లక్షల వరకు అప్పు చేశాడు. వాటిని ఎలా తీర్చాలోనని నిత్యం ఆవేదన చెందేవాడు. శనివారం రాత్రి ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో పురుగు మందు తాగాడు. కాసేపటికి ఇంటికి వచ్చిన కుటుంబసభ్యులు అపస్మారక స్థితిలో ఉన్న ఆయన్ని గమనించి కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఆయన మృతి చెందాడు.

సిస్టర్ డాక్టర్ మేరీ గ్లోరీకి అరుదైన గుర్తింపు

'పోప్ లియో వెనెరబల్'గా గౌరవం

నెహ్రూనగర్ (గుంటూరు ఈస్ట్): గుంటూరు నగరంలోని సెయింట్ జోసెఫ్ ఆస్పత్రిలో వైద్యురాలిగా సేవలందించిన సిస్టర్ డాక్టర్ మేరీ గ్లోరీకి అరుదైన గౌరవం లభించింది. సిస్టర్ గ్లోరీ చేసిన అసాధారణమైన సేవలను గుర్తించి 'పోప్ లియో వెనెరబల్'గా ప్రకటిస్తూ రోమ్‌లో ఆమోదించినట్లు గుంటూరు ప్రావిన్స్ ప్రొవిన్షియల్ సుపీరియర్ సిస్టర్ ఉడుమల విజయ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 1920లో భారత్‌కు వచ్చిన మేరీ గ్లోరీ గుంటూరు సెయింట్ జోసెఫ్ హాస్పిటల్‌లో డాక్టర్‌గా సేవలందించారని ఆమె గుర్తుచేశారు. రోమన్ క్యాథలిక్ పరిభాషలో మరణించిన తరువాత ఎవరు పేరు మీద అయితే ప్రార్థనలు చేస్తే అద్భుతాలు జరుగుతాయో వారికి ఈ అరుదైన గౌరవం దక్కుతుందని చెప్పారు. మేరీ గ్లోరీని వెనెరబల్‌గా ప్రకటించడం ద్వారా సెయింట్ హుడ్ వైపు ఒక ముఖ్యమైన అడుగు పడిందని ఆమె పేర్కొన్నారు. గుంటూరు నగరం సెయింట్ జోసెఫ్ కాన్వెంట్‌లో సిస్టర్ మేరీ గ్లోరీ సమాధి, ఆమె జీవితాన్ని ప్రదర్శించే మ్యూజియం ఉండటం ఎంతో అదృష్టమని.. గుంటూరు ప్రజలు మేరీ గ్లోరీ చేసిన సేవలను, సేవా జీవితాన్ని తెలుసుకునేందుకు మ్యూజియాన్ని సందర్శించాలని సిస్టర్ విజయ కోరారు.



సిస్టర్ డాక్టర్ మేరీ గ్లోరీ (ఫైల్)

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా..
మా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ.7.00 గం.ల నుండి రా.8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.
టోల్ ఫ్రీ నెం 1800 425 9899

క్లుప్తంగా...

బలపడిన అల్పపీడనం

నేడు వాయుగుండంగా మారే అవకాశం

సాక్షి, అమరావతి: దక్షిణ అండమాన్ సముద్రంలో కొనసాగుతున్న అల్పపీడనం బలపడిందని వాతావరణ శాఖ తెలిపింది. ఇది తీవ్ర అల్పపీడనంగా పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ సోమవారానికి ఆగ్నేయ బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న దక్షిణ అండమాన్ సముద్రంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. ఆ తర్వాత 48 గంటల్లో ఆగ్నేయ బంగాళాఖాతంలో తుపానుగా బలపడే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మంగళవారం నాటికి నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక ప్రాంతాల్లో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. వీటి ప్రభావంతో సోమవారం ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

సి.కల్యాణ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే ఆ బాధ తెలుస్తుంది

'ఐ బొమ్మ' రవి తండ్రి అప్పారావు

అప్పారావు

ఆరిలోవ(విశాఖ): 'ఐ బొమ్మ' రవిని ఎన్‌కౌంటర్ చేయాలంటూ సినీ నిర్మాత సి.కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు సరికాదని.. ఆయనను ఎన్‌కౌంటర్ చేస్తే ఆ బాధ ఏమిటో తెలుస్తుందని రవి తండ్రి అప్పారావు అన్నారు. ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. సినిమాలో విషయం ఉంటే జనం చూస్తారని చెప్పారు. పైరసీ వల్ల మంచి సినిమాలకు నష్టం జరగదన్నారు. గతంలో తాను 45 పైసలతో సినిమా చూసేవాడినని చెప్పారు. ఇప్పుడు సినిమా టికెట్ ధరలను విపరీతంగా పెంచేశారన్నారు. రూ.కోట్లు ఖర్చుపెట్టి సినిమాలు తీయాలని ఎవరైనా చెప్పారా? అని ప్రశ్నించారు. రవి తరఫున వాదించడానికి ముందుకు వచ్చిన న్యాయవాదికి ఆర్థిక సాయం చేస్తానన్నారు.

సత్యసాయి సమాజాన్ని మానవత్వం వైపు నడిపారు

▶ మొదటి పేజీ తరువాయి

అహింస, ప్రేమ, నిస్వార్థ సేవలకు ప్రతిరూపంగా నిలిచారన్నారు. తన చిన్నతనంలో తమిళం మాత్రమే మాట్లాడే తన అత్త సుదూరంలో ఉండే పుట్టపర్తికి వచ్చి 15 రోజులు ఇక్కడే వుండి సత్యసాయి ఆశీర్వాదాలు పొందడం బాబా దైవిక శక్తికి నిదర్శనమని చిన్ననాటి అనుభవాన్ని స్మరించుకున్నారు. 'లవ్ ఆల్.. సర్వ్ ఆల్', 'హెల్ప్ ఎవర్.. హర్ట్ నెవ్వర్' అన్న సత్యసాయి నినాదాలు కోట్లాది గుండెలను కదిలించాయన్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా అందుతున్న సేవలు కోట్లాది మంది ప్రజలకు జీవనాడిగా ఉన్నాయన్నారు. ప్రపంచమంతా ఘర్షణలు, ఒత్తిడితో నిండిన పరిస్థితులలో సత్యసాయి చూపిన మార్గం వాటికి పరిష్కారం చూపగలదన్నారు. ఆధ్యాత్మిక, సేవాస్ఫూర్తి సత్యసాయి నేటి తరానికి ఇచ్చిన వారసత్వం అన్నారు. మాటలతో కాకుండా చేతలతో చేసి చూపిస్తూ రాబోయే తరానికి బాబా వారసత్వాన్ని అందించాలని పిలుపునిచ్చారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్‌రాజు మాట్లాడుతూ.. సత్యసాయి సంకల్ప బలం కుగ్రామం పుట్టపర్తిని అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చిందన్నారు. సత్యసాయి నిరాడంబరతతో మానవాళికి నిస్వార్థ

వేదికపై ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ తదితరులు

సేవలు అందించి ప్రేమ మూర్తిగా, సేవా స్ఫూర్తిగా కోట్లాది మంది భక్తులను సేవామార్గం వైపు నడిపారన్నారు. త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. మానవాళి శ్రేయస్సు కోసం ఏడు దశాబ్దాల క్రితం బాబా స్థాపించిన సత్యసాయి ట్రస్ట్ ప్రపంచవ్యాప్త సేవా ఉద్యమంగా మారిందని, ఇది సత్యసాయి సంకల్ప బలానికి నిదర్శనమని అన్నారు. విద్య, వైద్యం, తాగునీటి రంగాలలో సత్యసాయి అందించిన సేవలు ఎంతో గొప్పవన్నారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ సత్యసాయి అవతార పురుషుడన్నారు. మానవతా విలువలను, ఆధ్యాత్మిక చింతనను బోధిస్తూ నూతన అధ్యాయాన్ని లిఖించారన్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సత్యసాయి ప్రజల్లో దేవుడిని చూస్తూ మానవసేవే మాధవ సేవ అని నిరూపించిన మహానుభావుడన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తూ ఎందరో జీవితాలలో వెలుగులు నింపారన్నారు.

కనుల పండువగా స్వర్ణ రథోత్సవం

ఆదివారం ఉదయం 9 గంటలకు సత్యసాయి స్వర్ణ రథోత్సవం కనుల పండువగా సాగింది. దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు, భక్తులు ఆయా రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ సత్యసాయి బోధనలు, సూక్తుల ఫ్లకార్డులను చేతబూని, నృత్య ప్రదర్శనలతో ముందు సాగగా.. ఆ వెనుక సత్యసాయి స్వర్ణ రథం కదిలింది. 'కదిలింది.. కదిలింది సాయి రథం.. స్వర్ణరథం' అంటూ ప్రముఖ గాయకుడు మను గానానికి అనువుగా భక్తులు ఆనంద డోలికల్లో తేలుతూ రథోత్సవాన్ని సాగించారు. సాయంత్రం సత్యసాయి జోలోత్సవం నిర్వహించారు.

సత్యసాయి మహాసమాధిని దర్శించేందుకు బారులు తీరిన భక్తులు

పరోక్ష పన్నుల క్రమబద్ధీకరణ కోసమే జీఎస్టీ: రాధాకృష్ణన్

గోరంట్ల:పరోక్ష పన్నుల క్రమబద్ధీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణే జీఎస్టీ అని ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ అన్నారు. పన్ను ఎగవేతదారులను అరికట్టేందుకు అధికారులు చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. వ్యక్తిగత శ్రేష్ఠత కంటే జట్టు శ్రేష్ఠత లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. ఆదివారం శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రం సమీపంలోని నాసిన్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ నార్కోటిక్స్)ను ఉపరాష్ట్రపతి సందర్శించారు. వాసిన్‌లో శిక్షణ పొందుతున్న ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ తదితర 9 రకాల సివిల్ సర్వీసెస్‌లో శిక్షణ పొందుతున్న అధికారులతో ముఖాముఖి మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వాసిన్ సంస్థ దేశ కస్టమ్స్, జీఎస్టీ పరిపాలన సామర్థ్య నిర్మాణానికి కేంద్ర బిందువుగా ఉంటుందన్నారు. ఆయన వెంట రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేశ్, నాసిన్ డైరెక్టర్ జనరల్ సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపల్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఉమాశంకర్, అడిషనల్ డైరెక్టర్ జనరల్స్ హారతి సక్సేనా, సీఫెన్ ఎల్, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ స్పెషల్ సెక్రటరీ సిసోడియా ఉన్నారు.

రాష్ట్రంలో పచ్చ మీడియా పాలన

- హైదరాబాద్ జగన్ పర్యటనలో జన సునామీని జీర్ణించుకోలేని ఎల్లో మీడియా
- దీనితో పిచ్చిరాతలు.. కారుకూతలు
- వీడియో లీక్ ముమ్మాటికీ కోర్టు ధిక్కరణే
- దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
- పొన్నవోలు సుధాకర్ రెడ్డి స్పష్టీకరణ

సాక్షి,అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పచ్చ మీడియా పాలన సాగుతోందని వైఎస్సార్‌సీపీ జనరల్ సెక్రటరీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి విమర్శించారు. వైఎస్ జగన్ ఇటీవలి హైదరాబాద్ పర్యటన సందర్భంగా సునామీలా తరలివచ్చిన ప్రజలను చూసి జీర్ణించుకోలేని టీడీపీ, పచ్చ మీడియా చేస్తున్న జుగుప్సాకరమైన దుష్ప్రచారంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ అధినేత పట్ల ప్రజలు చూపిస్తున్న ప్రేమాభిమానాలను ఓర్వలేని పచ్చమీడియా పిచ్చిరాతలు రాస్తోందని, కారుకూతలు కూస్తోందని విమర్శించారు. న్యాయమూర్తి అనుమతి లేకుండా కోర్టు హాల్‌లో వీడియో తీసి, దానిని లీక్ చేయడం, తద్వారా జగన్‌పై దుష్ప్రచారానికి ఒడిగట్టడం ముమ్మాటికీ కోర్టు ధిక్కారమేనని తేల్చి చెప్పారు. దీనిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక నైనా జగన్ మీద కడుపు మంటతో పిచ్చి రాతలు మానుకోవాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవని పొన్నవోలు ఈ సందర్భంగా హెచ్చరించారు. స్కిల్ డెవలప్‌మెంట్, నకిలీ మద్యం, అసైన్డ్ ల్యాండ్స్ కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకునేందుకు ప్రయత్నిస్తోందని, అదే జరిగితే దానిమీదా తాము న్యాయ పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కొన్ని ముఖ్యాంశాలు...

పాఠకులను అసత్యం వైపు నడిపించే రాతలు

రాష్ట్రంలో పచ్చ మీడియా రాజ్యాధికారాన్ని, వ్యవస్థలను నియంత్రిస్తోంది. 'తమసోమా జ్యోతిర్గమయ' అంటే 'చీకటి నుంచి వెలుగులోకి నడిపించు' అని అర్థం. అయితే ఆ వాక్యం అర్థం సరిగా తెలియని ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ తన 4వ పేజీ ఎడిటోరియల్‌కు 'ఈ పవిత్ర వాక్యం' జోడించి.. సత్యం నుంచి అసత్యం వైపు, వెలుగు నుంచి అంధకారం వైపు, జ్ఞానం నుంచి అజ్ఞానం వైపు తన పాఠకులను నడిపిస్తున్నారు. ఈ వాక్యం అర్థం తెలిసి ఉంటే తక్షణమే రాధాకృష్ణ దాన్ని తొలగించాలి. లేదంటే తన పిచ్చిరాతలు మార్చుకోవాలి. హైదరాబాద్‌లో జగన్ పర్యటన సందర్భంగా ఆంధ్ర నుంచి జనాన్ని తోలారని రాధాకృష్ణ రాశారు. ఇన్ని వేల మందిని తరలించాలంటే ఎన్ని వందల బస్సులు కావాలి?. ఆయన రాతలకు ఆధారాలు ఏమిటి? ప్రజా ప్రతినిధులు ఆర్థిక నేరాలకు పాల్పడితే ఏడాది లోపు కేసు విచారణ పూర్తి చేయాలని రాధాకృష్ణ రాస్తున్నారు. చంద్రబాబు పేరును ఉటంకిస్తూ ఇలాంటి వార్తలు ఆర్కే రాయగలరా? చంద్రబాబు ముద్దాయిగా ఉన్న స్కిల్, అసైన్డ్ ల్యాండ్స్, పీఓటి యాక్ట్ ఉల్లంఘన కేసుల విచారణను ఏడాది లోపు పూర్తి చేయాలని ఆయన రాయగలరా?. ఇక టీవీ5 సాంబ విషయానికి వస్తే, ఆయన కామిడీ ట్రాక్ ఆయనే చూసుకోవాలి. ఇష్టంవచ్చినట్లు కారుకూతలు కూయడం ఆపాలి'' అని పేర్కొన్నారు.

ఎన్‌కౌంటర్లపై విచారణ జరిపించాలి

హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్

సభలో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): బూటకపు ఎన్‌కౌంటర్లను తక్షణమే నిలిపివేయాలని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ కోరారు. మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాలని, ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని సూచించారు. సీపీఐ, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో బూటకపు ఎన్‌కౌంటర్ల నిరసన సభ ఆదివారం జరిగింది. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ.. మావోయిస్టులు తాము చర్చలకు సిద్ధమని, ఆయుధాలను పక్కన పెడతామని సంసిద్ధతను వ్యక్తం చేసినప్పటికీ వారిని అడవుల్లో చుట్టుముట్టి కాల్చి చంపడం యుద్ధ నీతికి కూడా వ్యతిరేకమన్నారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ.. అటవీ ప్రాంతాల్లోని ఖనిజ వనరులు, సంపదలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ఆటంకంగా ఉన్న ఆదివాసీలను, వారికి అండగా మావోయిస్టులను నిర్మూలించడం ద్వారా మార్గం సుగమం అవుతుందని పాలకులు భావిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. సమావేశంలో సీపీఐ నాయకుడు జేవీవీ సత్యనారాయణ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి.ప్రసాద్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

సర్వర్ లేదు..క్లౌడ్ సర్వీసే..

- పకడ్బందీగా 'ఐబొమ్మ' డేటా నిర్వహించిన రవి
- అతి తక్కువ మందితోనే టచ్‌లో..
- మెయిల్ ఐడీల ఆధారంగా గుర్తించిన సైబర్ పోలీసులు
- నేటితో ముగియనున్న కస్టడీ

సాక్షి, హైదరాబాద్: 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమ్మడి రవి పోలీసు కస్టడీ సోమవారంతో ముగియనుంది. ఇతడిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు గురువారం నుంచి విచారిస్తున్నారు. పైరసీతో పాటు బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్‌కు సహకరించాడన్నది ఇతడిపై ఉన్న ప్రధాన ఆరోపణలు. కాగా ఈ మొత్తం వ్యవహారంలో రవి వెనుక ఎవరైనా ఉన్నారా? అనే కోణంతో పాటు 'ఐబొమ్మ', సంబంధిత సైట్ల సర్వర్లపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలో కొన్ని కీలక అంశాలు గుర్తించారు. ఇతర పైరసీ వెబ్‌సైట్లు, ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ ఆధారంగా చేసుకుని స్క్రీన్ రికార్డింగ్ ద్వారా ఆరేళ్లలో 21 వేల సినిమాలు సేకరించి వెబ్‌సైట్లలో ఉంచిన రవి.. దీనికి సంబంధించి ప్రత్యేకంగా సర్వర్ ఏదీ ఏర్పాటు చేయలేదని పోలీసులు గుర్తించారు. క్లౌడ్ సర్వీస్ సేవలను సర్వర్‌గా వినియోగించుకున్నాడని తేల్చారు. బ్యాకప్ కోసం మరో క్లౌడ్ సర్వీస్‌ను వాడినట్లు గుర్తించారు.

వెబ్ డిజైనర్‌గా చెప్పుకుంటూ..

మూసాపేటలోని అపార్ట్‌మెంట్‌లో నివసించినప్పుడు అతి తక్కువ మందితోనే సంప్రదింపులు జరిపేవాడు. తన గురించిన వివరాలు పెద్దగా వెల్లడించకుండా..వెబ్ డిజైనింగ్ సంస్థలో పని చేస్తున్నానని, వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో సేవలు అందిస్తుంటానని చెప్పాడు. రవి కొన్నేళ్ల క్రితం మహారాష్ట్ర చిరునామాతో పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు తీసుకున్నాడు. ఇందులో తన పేరును ప్రహ్లాద్‌కుమార్ వెల్లెలగా పేర్కొన్నాడు.

అందరి దృష్టినీ ఆకర్షించేందుకే..

తన ఈ-మెయిల్ ఐడీలకు సంబంధించిన పాస్‌వర్డ్స్ చెప్పడానికి రవి నిరాకరించాడు. దీంతో ఎథికల్ హ్యాకర్ల సాయంతో వాటిని ఓపెన్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు ఈ సర్వర్‌తో పాటు బ్యాకప్‌కు సంబంధించిన పూర్తి వివరాలు గుర్తించారు. ఓ నటుడితో పాటు తెలుగు పరిశ్రమకు సవాల్ చేయడం వెనుక ఆంతర్యం పైనా పోలీసులు ప్రశ్నించారు. తన వెబ్‌సైట్ మరిందరి దృష్టికి వెళ్లేలా చేయాలనే ఆ పని చేసినట్లు రవి బయటపెట్టాడు. ఇటీవల కాలంలో ఐబొమ్మ వన్‌తో పాటు మరో పేరుతో తెరపైకి వచ్చిన వెబ్‌సైట్లకు, రవికి ఎలాంటి సంబంధం లేదని తేలింది. రవిని సోమవారం ఉస్మానియా ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచనున్నారు.

ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం

- తప్పుడు ఆరోపణలతో మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రతిష్టను దిగజార్చారు
- టీడీపీ నేత వర్ల రామయ్యపై వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు ఫిర్యాదు

ఫిర్యాదు చేస్తున్న కొమ్మూరు కనకారావు తదితరులు

తాడేపల్లిరూరల్ : టీడీపీ నాయకుడు వర్ల రామయ్యపై వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్‌లో మాజీ సీఎం వైఎస్ జగన్‌ని చూసేందుకొచ్చిన ఒక వ్యక్తి ప్రదర్శించిన ప్లకార్డును వర్ల రామయ్య ప్రెస్‌మీట్‌లో చూపిస్తూ.. వైఎస్సార్‌సీపీని, పార్టీ అధినేత వైఎస్ జగన్ ప్రతిష్టను దిగజార్చేలా తప్పుడు ఆరోపణలు చేయడంపై కనకారావు గుంటూరు జిల్లా తాడేపల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈనెల 20న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీబీఐ కోర్టులో హాజరయ్యేందుకు బేగంపేట్ ఎయిర్‌పోర్టుకు చేరుకోగా.. ఆయన్ను చూసేందుకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. అందులో ఒక వ్యక్తి ప్రదర్శించిన ప్లకార్డు గురించి వర్ల రామయ్య పార్టీకి తప్పుడు ఉద్దేశాలు ఆపాదించేలా తీవ్రమైన వ్యాఖ్యలు చేశారని.. అభిమానులు, కార్యకర్తల వ్యక్తిగత అభిప్రాయాలను పార్టీ నిర్ణయాలుగా చిత్రీకరిస్తూ జగన్ వ్యక్తిత్వాన్ని కించపరిచేలా తీవ్రమైన వ్యాఖ్యలు చేశారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పైగా.. వర్ల రామయ్య మాట్లాడిన వీడియోలను సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ జగన్ వ్యక్తిత్వాన్ని హననం చేసే కుట్రలో భాగంగానే టీడీపీ ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం మొదలుపెట్టిందని, దీన్ని వెంటనే అరికట్టాలని కనకారావు పోలీసులకు విజ్ఞప్తి చేశారు. వర్ల రామయ్యపై కేసు నమోదుచేసి చట్టపరంగా శిక్షించాలని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీ యువతకు ఉచితంగా సివిల్స్ కోచింగ్

సాక్షి, అమరావతి: ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతకు సివిల్స్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నామని, అర్హులైన వారు ఈ నెల 26లోపు దరఖాస్తు చేసుకోవాలని అంబేడ్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వి.ప్రసన్న వెంకటేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 340 మంది నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతకు యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టడీ సర్కిళ్లలో ఈ శిక్షణ ఇస్తామన్నారు. డిసెంబర్ 10వ తేదీ నుంచి వచ్చే ఏడాది మార్చి 10 వరకు నాలుగు నెలలపాటు శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ నెల 30న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి, మెరిట్ ఆధారంగా అభ్యర్థులను తీసుకుంటామని, మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు https://apstudycircle.apcfss.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

టెట్‌కు 2.59 లక్షల దరఖాస్తులు

వచ్చేనెల 10 నుంచి ఆన్‌లైన్ పరీక్షలు

సాక్షి, అమరావతి: ఏపీటెట్–2025 దరఖాస్తు గడువు ముగిసింది. మొత్తం 2.59 లక్షల దరఖాస్తులు అందినట్టు పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది. ఇందులో ప్రభుత్వ ఉపాధ్యాయులు (ఇన్ సర్వీస్) 32 వేల మంది దరఖాస్తు చేయగా, రెగ్యులర్ అభ్యర్థులు 2.27 లక్షల మంది దరఖాస్తులు సమర్పించారు. అర్ధరాత్రి గడువు ముగిసే సమయానికి 3 నుంచి 5 వేల దరఖాస్తులు అందవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

వచ్చేనెల 10 నుంచి టెట్ పరీక్షలు

ఉపాధ్యాయ అర్హత పరీక్షల (టెట్)కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 25 నుంచి ఆన్‌లైన్ నమూనా టెస్ట్ రాసేందుకు అవకాశం కల్పించారు. అలాగే, వచ్చేనెల 3 నుంచి హాల్ టికెట్లు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. అదేరోజు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రధాన పరీక్షలు డిసెంబర్ 10 నుంచి రెండు సెషన్స్‌గా ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని అధికారులు షెడ్యూల్ విడుదల చేశారు. పూర్తి వివరాలకు http:// cse. ap. gov. inలో చూడవచ్చు.

సాహిత్యం ముఖ్యోద్దేశం మానవ హృదయంలో సత్యం, సౌందర్యం, నైతికతల విత్తనాలను నాటడం. సాహ్యితం కేవలం వినోదం కోసం కాదు. సామాజిక పరివర్తనకు శక్తిమంతమైన మాధ్యమం.

– రజనీకాంత బర్దలయ్

సాక్షి

సోమవారం, 24 నవంబర్ 2025

పసిడి రేఖలు విసిరి....

బాపూ గారికి భయభక్తులతో ఉత్తరం రాసి మనవి చేస్తే భక్త సులభుడైన దేవునికి మల్లే టకాలున బొమ్మ గీసి పంపించేవారు. 'చంద్ర గారూ... బొమ్మ కావాలండీ' అనంటే తన సిగ్నేచర్ మందహాసంతో 'అలాగే' అని, మనకు కావాల్సిన టైము లోపల కన్నా తాను ఇవ్వాల్సిన టైము లోపు ఇచ్చేసేవారు. హైదరాబాద్ పంజగుట్టలో ఆఫీసు పెట్టుకుని ఉండే కరుణాకర్ ధోరణి పూర్తిగా వేరే. కథో, నవలో, సీరియల్ భాగమో ఇప్పుడు ఇస్తే మధ్యాహ్నానికి బొమ్మ రెడీ. వెళ్లి తీసుకోవడమే. బాలీ గారు, గోపీ గారు, శీలా వీర్రాజు గారు పాత కాపులుగా ఉండి తమ రెగ్యులర్ పద్దుల్లో కొత్త బొమ్మలను జమ చేసుకుంటూ వెళ్లేవారు. ఇక ఆర్టిస్ట్ మోహన్ స్కూలు వేరే. ఈ క్షణమే కుంభవృష్టి కురవనూ వచ్చు... లేదా ఎప్పుడు కురుస్తుందా అని ఎదురు చూసేలా చేయనూ వచ్చు. మోహన్ బొమ్మలు అనూహ్య కటాక్షానికి తార్కాణాలు. ఇడ్లీ కంటే చట్నీ బాగున్నట్టు ఈలోపు మోహన్‌తో కంపెనీయే ఎక్కువ మందికి ఇష్టంగా ఉండేది.

కవులకు, రచయితలకు తెలుగునాట రెమ్యూనరేషన్ మీద ఏ కోశానా ఆశ లేదు. ఎందుకంటే అది ఇవ్వరు. ఇచ్చినా అల్లరి చేసే పిల్లాడికి బెల్లమ్ముక్క పెట్టినట్టే. కాని వారు ఆశించే, ఆనందించే సంగతొకటి ఉంది. తాము రాసిన కవితకో, కథకో మెరుగైన దృశ్య రూపం ఇచ్చే చిత్రాన్ని చూడగలగడం. ఒక ఉత్తమమైన కవి, రచయిత తాను రాసింది పాఠకులకు అర్థమై స్పందన పొందేలోపు తమ రచనలోని అంతరార్థాన్ని ఎక్స్టెండ్ చేస్తూ చిత్రకారుడు బొమ్మ గీస్తే, ఆ బొమ్మతో రచన అచ్చయితే ఇక ఆ పూటకు భోజనం చేయరు. అదే వారి సంబరపు విందు. అద్దో అలాంటి చిత్రకారులు గత కాలంలో ఎక్కువ శాతం ఉండేవారు. సాహిత్యం తెలిసి, రేఖలు తెలిసి, సాహితీ రేఖలు గీయగలిగిన వారు. పత్రికలు తెరిచినా, పుస్తకాల ముఖచిత్రాలు చూసినా ఆయా రచనల వైపు పాఠకులను ఆకర్షించేలా ఎంతో మేలిమి చిత్రాలను తీర్చిదిద్దేవారు. సినిమాలకు పోస్టర్ మల్లే రచనలకు వీరి బొమ్మ.

ఆర్థిక ఇబ్బందులుండి, ప్రచురణకు సాంకేతిక సహాయం అంతగా లేని రోజుల్లో కవులూ, రచయితలకు చిత్రకారుల బొమ్మలే పెద్ద ఊరట. ఫలానా చిత్రకారుడు నా కథకు బొమ్మ వేశాడు తెలుసా అని రచయిత గర్వంగా చెప్పుకుంటే, ఫలానా రచయిత కథకు నేను బొమ్మ వేశాను తెలుసా అని చిత్రకారుడు గొప్పగా చెప్పుకునే సందర్భాలు ఉండేవి. పరస్పర ప్రోత్సాహకరంగా తెలుగు సాహిత్యం వర్ధిల్లిన కాలం అది.

ఇప్పుడు కవులకు, రచయితలకు పుస్తకాలు ప్రచురించడం అతి సులువు. పిండి కొద్ది రొట్టె అన్నట్టు డబ్బు కొద్ది కాపీలు ఇచ్చే 'ప్రింట్ ఆన్ డిమాండ్' వచ్చాక పూర్తి ఆటే మారిపోయింది. వారానికి పది పుస్తకాలు అచ్చేయ్యే చోట వంద పుస్తకాలు అచ్చవుతున్నాయి. ఒకటీ అరా పబ్లిషర్ల సంఖ్య నుంచి ప్రతి నవ కవీ, యువ రచయితా పబ్లిషర్‌గా మారే సన్నివేశం అరుదెంచింది. తెలుగు పబ్లికేషన్ రంగం ఇంత కళగా ఎప్పుడూ లేదు. కాకుంటే ఒకటే వెలితి. పసిడి రేఖలు విసిరి కనుమరుగైపోయిన ఆ చిత్రకారులు ఎక్కడా? ఉన్న కొద్దిమంది చాలా బిజీ.

డిసెంబర్ నుంచి బుక్ ఫెయిర్‌ల సీజన్. ఎందరో సాహితీకారులు, పబ్లిషర్లు వందల కొలది పుస్తకాలను అచ్చెత్తించే పనిలో ఉన్నారు. అయితే తమ పుస్తకాల్లోని సారాన్ని అర్థం చేసుకుని అర్థవంతమైన బొమ్మ ఇచ్చే చిత్రకారుల కొరతతో బాధ పడుతున్నారు. తోట తరణి అంటారు– సెట్‌ను గీసి చూపే ఆర్ట్ డైరెక్టర్ వేరు, చేసి చూపే ఆర్ట్ డైరెక్టర్ వేరు అని. కేవలం బొమ్మ వేసే వారికి డిజైన్ పరిమితి... డిజైన్ చేయగలిగే వారికి బొమ్మ పరిమితి... ఈ రెండూ వచ్చిన వారికి సమయ పరిమితి విపరీతంగా ఉంది.

దాంతో ఈ సీజన్ అంతా కృత్రిమమైన ఏఐ బొమ్మలతో తెలుగు పుస్తకాలు కిటకిట లాడబోతున్నాయి. మల్లెలూ, కాగడాపూలూ ఒకలాగే ఉన్నా రెండూ ఒకటి కాబోవు. మంచి రచనకు మేలిమి చిత్రకారుడి కుంచెపోటు తెచ్చే బలం కావాలి. సముద్రం ఉన్న చోట లైట్‌హౌస్ వెలగాలి. నేడు మన వద్ద లిటరేచర్ ఫెస్టివల్స్, యూత్ ఫెస్టివల్స్ బాగా జరుగుతున్నాయి. కాని జరగాల్సింది 'ఇలస్ట్రేటర్స్ ఫెస్టివల్'. కొత్తతరం రేఖా చిత్రకారుల కోసం ఏం చేయవచ్చో ఆలోచించాలి. బాపూ రమణీయం వలే తెలుగు రాత, తెలుగు రేఖ జమిలిగా వర్ధిల్లాలి.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు మార్గశిర మాసం, **తిథి:** శు.చవితి సా.6.02 వరకు, తదుపరి పంచమి, **నక్షత్రం:** పూర్వాషాఢ రా.7.42 వరకు, తదుపరి ఉత్తరాషాఢ, **వర్జ్యం:** తె.4.10 నుండి 5.52 వరకు (తెల్లవారితే మంగళవారం), **దుర్ముహూర్తం:** ప.12.06 నుండి 12.51 వరకు, తదుపరి ప.2.21 నుండి 3.06 వరకు, **అమృత ఘడియలు:** ప.2.24 నుండి 4.01 వరకు.

సూర్యోదయం: 6.13
సూర్యాస్తమయం: 5.20
రాహుకాలం: ఉ.7.30 నుండి 9.00 వరకు
యమగండం: ఉ.10.30 నుండి 12.00 వరకు

సోషల్ టాక్

జీవిత వాస్తవం

వ్యక్తిగత, సామాజిక వాస్తవాల మధ్య వ్యత్యాసాల పట్ల పూర్తి స్పృహను కలిగి ఉండండి. మీరు బతికున్నప్పుడు మాత్రమే జీవించగలరని, చనిపోయిన తర్వాత మాత్రమే నిజంగా చనిపోయినట్లని మీరు గుర్తించనిదే ఏ విధమైన మార్పు కోసమూ ప్రయత్నించలేరు.

– అరుంధతీ రాయ్, రచయిత్రి

మొదటి స్థానం

నంబర్ వన్ స్థానం ఎప్పుడూ స్థిరంగా ఉండదు. మీ ముందు ఒకరుంటారు. మీ తర్వాత మరొకరు వస్తారు. ఏ రంగంలోనైనా ఇంతే! ఎవరూ జీవితాంతం తమ స్థానాన్ని నిలబెట్టుకోలేరు. అయితే ఆటలో ఉన్నంతవరకు క్రీడాకారుడు అదే జీవితం అన్నట్లుగా ఆడాలి.

– సుబ్రతా పాల్, మాజీ సాకర్ గోల్‌కీపర్

విలువ ముఖ్యం

జీవితం చాలా చిన్నది. కనుక త్వరగా క్షమించేయండి. నెమ్మదిగా నమ్మండి. నిజంగా ప్రేమించండి. బిగ్గరగా నవ్వండి. ఎల్లప్పుడూ ఈ విశ్వానికి కృతజ్ఞతలను తెలుపుతూ ఉండండి. విజయవంతమైన వ్యక్తిగా కాదు, విలువైన మనిషిగా మారటానికి కృషి చేయండి.

– ప్రిన్స్ నరూలా, మోడల్ – టీవీ పర్సనాలిటీ

తలపై వద్దు

శైలి అన్నది మీ బలాలు, బలహీనతల నుంచి రూపుదిద్దుకుంటుంది. రెండింటినీ అంగీకరించండి. మీ సొంతంగా ఏదైనా సృష్టించండి. పరిపూర్ణత సాధించేవరకు సాధన చేయండి. విజయాన్ని మీ శిరస్సు పైన కాకుండా మీ హృదయంలో ఉంచుకోండి.

– సాకేత రామన్, కర్ణాటక సంగీత కళాకారుడు

ప్రయాణ క్షణాలు



జీవితం ఒక అందమైన, అనుభవాలతో కూడిన ప్రయాణం. కదిలిపోయే క్షణాలను ప్రశాంతమైన మనసు మాత్రమే పట్టి ఆపగలదు. పదిలంగా హృదయానికి పొదగగలదు. జీవితం అందించే వాటితో అంగీకారంగా ఉండండి. సవాళ్లను ప్రేరణగా స్వీకరించండి.

– అమోల్ పాలేకర్, నటుడు – దర్శకుడు

నిర్భయమే బలం



ప్రతి సంక్షోభం ఒక అవకాశాన్ని సృష్టిస్తుంది. మీరు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఏం చేయవలసి ఉంటుందో మీరు సరిగ్గా దానినే దుమ్ము దులిపి చేసేస్తారు. అలా దులపవలసిన అవసరాన్నీ సంక్షోభమే కల్పిస్తుంది. ఆర్థికంగా బలంగా ఉండాలంటే, ఆర్థిక భయాలు వీడాలి.

– మాంటెక్ సింగ్ అహ్లూవాలియా, ఆర్థికవేత్త

ఎన్‌కౌంటర్ లేవనెత్తుతున్న ప్రశ్నలు

అభిప్రాయం

ఎన్. వేణుగోపాల్

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మాడ్వి హిడ్మా, ఆయన సహచరి రాజే, మరొక నలుగురు సహచరులతో సహా అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలం గుజ్జి మామిడి వలస దగ్గర అడవుల్లో నవంబర్ 18న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించారని పోలీసులు ప్రకటించారు. ఉద్యమ జీవితంలో హిడ్మా కార్యకలాపాలపై చర్చ జరుగుతున్నది. హిడ్మా అంతంతో మావోయిస్టు ఉద్యమం అంతమైనట్టేనని వ్యాఖ్యానిస్తున్నారు. కానీ కొన్ని సామాజిక పరిణామాలకు అంతం ఉండదు. ఒక రూపంలో అంతమైనదను కున్నది మరొక రూపంలో ప్రారంభమవుతుంది. ఒక అంతం అనేక ప్రశ్నలను లేవనెత్తి కొత్త ప్రారంభాలకు దారి తీస్తుంది.

◆ అడవిలో, కొండల్లో ఉన్న ఖనిజ వనరులను కార్పొరేట్లకు అప్పగించే వ్యూహం రెండు మూడు దశాబ్దాలుగా సాగుతున్నది. దానికి అడ్డుగా ఉన్నారనే హిడ్మాను, జల్ జంగల్ జమీన్ ఆకాంక్షను, విప్లవోద్యమాన్ని నిర్మూలించదలచారు.

ఉద్దేశపూర్వక హత్య

మొట్టమొదటి ప్రశ్న. అది నిజమైన ఎన్‌కౌంటరేనా? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రోజుల్లో 1969లో మొదలైన ఎన్‌కౌంటర్ కథనాల్లో నూటికి తొంభై అబద్ధాలని ఇప్పటికే సమాజానికి తేటతెల్లమయింది. ఎన్‌కౌంటర్ అంటే అనుకోకుండా ఎదురుపడటం అనే భాషాపరమైన అర్థాన్ని తలకిందులు చేసి, పట్టుకొని ఉద్దేశపూర్వకంగా చంపడం అనే అర్థాన్ని పోలీసులు స్థిరపరిచారు. 'ఎన్‌కౌంటర్ చేస్తాం' అని పోలీసులే అనడం, కొన్ని సందర్భాలలో బాధితులు కూడా 'నేరస్థులను' ఎన్‌కౌంటర్ చేయమని కోరడం చూస్తే ఆ మాట సంతరించుకున్న కొత్త అర్థం స్పష్టమవుతుంది.

ఛత్తీస్‌గఢ్‌లో 2024 జనవరి 1న మొదలై వరుసగా కొనసాగుతున్న మావోయిస్టు నిర్మూలనా కార్యక్రమం నుంచి తప్పించుకోవడానికి, లేదా ఆరోగ్య కారణాల కోసం కొందరు మావోయిస్టులు ఇతర చోట్ల తలదాచుకుంటున్నారన్న వార్తల నేపథ్యంలో విజయవాడతో సహా కొన్ని పట్టణాలలో పెద్ద ఎత్తున మావోయిస్టుల అరెస్టులు జరిగాయి. అందులో భాగంగానే హిడ్మానూ, ఇతరులనూ పట్టుకుని, వారిని రెండు విడతలుగా కాల్చి చంపారని బలమైన అనుమానాలున్నాయి.

'హిడ్మా లొంగిపోయినా వదలం, చంపుతాం' అని ఛత్తీస్‌గఢ్ పోలీసు అధికారులు గతంలో అన్నారు. కేంద్ర, రాష్ట్ర హోమ్ మంత్రులు, పోలీసు అధికారులు హిడ్మా పేరు పెట్టి మరీ హెచ్చరికలు జారీ చేశారు. ఎన్నో హింసాత్మక ఘటనలు స్వయంగా హిడ్మా తన చేతులతో జరిపినట్టు కథనాలు ప్రచారంలో పెట్టారు. వ్యవస్థ మార్పునకు సాయుధ పోరాటం అనివార్యమనే విశ్వాసంతో, దీర్ఘ కాలిక ప్రజాయుద్ధం జరుపుతున్న, సమష్టి నిర్ణయాలతో నడిచే ఒక పార్టీ నాయకత్వంలో జరిగిన ఘటనలను అలా ఒక వ్యక్తికి కుదించడం, ఆ వ్యక్తిని లక్ష్యంగా చేసుకోవడానికి, ఎప్పుడైనా భవిష్యత్తులో ఆయనను చంపితే సమర్థన సమకూర్చుకోవడానికి మాత్రమే! అందువల్ల హిడ్మాది నిజమైన ఎన్‌కౌంటర్ కన్నా ఎక్కువగా ఉద్దేశపూర్వక హత్య కావడానికే అవకాశం ఉంది.

దేశ ప్రజల సమస్య

రెండో ప్రశ్న. మరి అలా పౌరులను ఉద్దేశపూర్వకంగా హత్య చేయడానికి ప్రభుత్వానికి అధికారం ఉందా? ప్రభుత్వం రాజ్యాంగం ప్రకారం నడుచుకుంటే, ప్రత్యేకించి అందులోని అధికరణం 21 పేర్కొన్న జీవించే స్వేచ్ఛ పట్ల గౌరవం ఉంటే ఆ అధికారం ఉండదు. చట్టం నిర్దేశించిన పద్ధతిలో తప్ప మరొక రకంగా మనిషి ప్రాణాలు తీసే హక్కు రాజ్యానికి లేదని, పౌరులందరికీ జీవించే హక్కు ఉందని చెప్పే ఆ అధికరణాన్ని ప్రభుత్వాలు దశాబ్దాలుగా ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. చట్టం నిర్దేశించిన పద్ధతి అంటే సంపూర్ణమైన సాక్ష్యాధారాలతో విచారణ జరిపి, సహేతుకమైన సందేహాలకు తావులేని రీతిలో శిక్ష విధించడం. ఇక్కడ సాక్ష్యాధారాలు లేవు, విచారణ లేదు, సహేతుకమైన సందేహాలు లెక్కలేనన్ని ఉన్నాయి. శిక్ష, అదీ తిరిగి మార్చడానికి వీలులేని మరణశిక్ష మాత్రం అమలైంది.

మూడో ప్రశ్న. హిడ్మా మీద ప్రత్యేకంగా, ఆదివాసుల మీద మొత్తంగా ఈ దాడి ఎందుకు? సుక్మా జిల్లా మారుమూల గ్రామం పువ్వర్తిలో పుట్టి పెరిగిన ఆదివాసి యువకుడు హిడ్మా మీద ఎక్కు పెట్టిన ఈ దాడి, గతం నుంచీ ఆదివాసుల మీద మొత్తంగా సాగుతున్న దాడులలో భాగమే. దండకారణ్య ఆదివాసీ ప్రాంతాలలో ఉన్న అపార ఖనిజ వనరులను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే పథకంలో భాగంగా, పాలకులు ఆదివాసులను భయోత్పాతంలో ముంచి, వారి ఆవాసాల నుంచి బేదఖలు చేయదలచు కున్నారు. ఆదివాసులకు అండగా ఉన్న మావోయిస్టులను నిర్మూలించి, అడవిలో, కొండల్లో ఉన్న ఖనిజ వనరులను కార్పొరేట్లకు అప్పగించే వ్యూహం రెండు మూడు దశాబ్దాలుగా సాగుతున్నది. దానికి అడ్డుగా ఉన్నారనే హిడ్మాను, జల్ జంగల్ జమీన్ ఆకాంక్షను, విప్లవోద్యమాన్ని నిర్మూలించదలచారు. అంటే ఇది ఆదివాసుల సమస్యా, మావోయిస్టుల సమస్యా కాదు, ఈ దేశ ప్రజల సమస్య, ఈ దేశ భవిష్యత్తు సమస్య.

పోరాట ధార ఆగేదా?

నాలుగో ప్రశ్న. హిడ్మా విషయంలో ప్రభుత్వ ప్రచారం గెలిచిందా, ఓడిందా? హిడ్మాను ఎంత భయంకరుడిగా చూపడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తూ వచ్చినా, ఆయన హత్య తర్వాత వెల్లువెత్తుతున్న నిరసన, పువ్వర్తిలో ఆయన అంత్యక్రియలకు వేలాది మంది హాజరై ఘన నివాళి అర్పించడం ఆయన ఆదివాసుల హృదయాల్లో ఎటువంటి స్థానం సంపాదించాడో చూపుతున్నది. ఆదివాసుల గూడాలు తగుల బెడుతూ, విచ్చలవిడిగా హత్యలు, అత్యాచారాలు చేసిన సాల్వా జుడుమ్ దుర్మార్గాన్ని క్రియాశీలంగా ఎదుర్కొన్న నాయకులలో ఒకరుగా ఆదివాసులలో ఆయనకు చెరగని స్థానం ఉంది. దాదాపుగా అన్ని ఆదివాసీ సమూహాల భాషలూ ధారాళంగా మాట్లాడుతూ వారికి తలలో నాలుక అయ్యాడు గనుక ఆయన పట్ల అపార గౌరవం ఉంది.

ఐదో ప్రశ్న. హిడ్మా అంతంతో ఉద్యమం అంతమవుతుందా? ఆదివాసులకు నవంబర్ 18 వరకూ సజీవంగా నాయకత్వం వహించిన మాడ్వి హిడ్మా, ఆనాటి నుంచీ వందలాది ఆదివాసీ అమర పోరాట యోధుల చారిత్రక జాబితాలో చేరాడు. కానూ, సిద్ధూ, వీరనారాయణ సింగ్, బిర్సా ముండా, తిలక్ మాంఝీ, రాంజీ గోండు, గుండాధుర్, కొమురం భీమ్ వంటి ఉత్తేజకర, స్ఫూర్తిదాయక జాబితా అది. వాళ్లకు, వాళ్ల స్ఫూర్తికి మరణం లేదు. మొదట బ్రిటిష్ వలసవాదుల మీద, మైదాన ప్రాంతాల దోపిడీదారుల మీద, భూస్వాముల మీద, ఆ తర్వాత 'అభివృద్ధి' పేరుతో జల్ జంగల్ జమీన్ కొల్లగొట్టి తమను నిర్వాసితులను చేసిన ప్రభుత్వాల మీద ఆదివాసుల పోరాటాలు మూడు శతాబ్దాలుగా జరుగుతున్నాయి. దోపిడీ, పీడనలు ఉన్నంతవరకూ ఆ పోరాట ధారకు అంతం ఉండదు.

వ్యాసకర్త సామాజిక విశ్లేషకుడు – 'వీక్షణం' ఎడిటర్

స్వాభిమానానికి ప్రతీక

టైమ్ మిషన్

ఢిల్లీలోని రకబ్‌గంజ్ సాహెబ్ గురుద్వారా

భారత దేశ అభివృద్ధిని సిక్కుల నుంచి వేరు చేసి చూడలేం. గతం, వర్తమానాలను పరిశీలించినప్పుడు ఇదే స్పష్టమవుతుంది. మొఘల్ సామ్రాజ్య కాలంలో ఎదుర్కొన్న ఆటుపోట్ల వల్ల సిక్కు సమాజం యుద్ధ జాతిగా రూపొందింది. ముఖ్యంగా గురు తేజ్ బహదూర్‌కు ఔరంగజేబు విధించిన మరణ శిక్ష అమలైన తరువాత జరిగిన 'ఖల్సా' అవతరణతో ఈ దశ ప్రారంభమైందని చెప్పవచ్చు. స్వాభిమానం కోసం తేజ్ బహదూర్ ప్రాణాలనే త్యాగం చేసినవాడుగా చరిత్రకెక్కి ఈ నవంబర్ 24వ తేదీ నాటికి 350 ఏళ్లవుతోంది.

దేశంలో మొఘల్ సామ్రాజ్యం విస్తరిస్తున్న 15వ శతాబ్దంలో గురునానక్ సిక్కుమతాన్ని స్థాపించాడు. తరువాతి కాలంలో గురు రామ్‌దాస్‌కు అక్బర్ చక్రవర్తి కొంత భూమి ఇచ్చాడు. గురు అర్జున్‌ను వ్యక్తిగతంగా కలిశాడు కూడా. అయితే తన తరువాతి చక్రవర్తిగా తన కుమారుడు జహంగీర్‌ను కాక, మనుమడు ఖుస్రోను ప్రకటించాలని అనుకున్నాడు. కానీ జహంగీర్ అతి కష్టం మీద సింహాసనాన్ని అధిష్ఠించాడు. దీంతో ఖుస్రో తండ్రిపై తిరుగుబాటు చేశాడు. అతడికి గురు అర్జున్ సాయం చేశాడు. ఈ కారణంగా ఆయన్ను ఖైదు చేసి 1606లో ఉరిశిక్ష వేశాడు జహంగీర్. తరువాత చక్రవర్తి అయిన షాజహాన్ కాలంలో పెద్దగా చెప్పుకోదగిన సంఘటనలు ఏమీ లేవు. అయితే గురు హర్‌గోవింద్ సాయుధ సైనికులను పోషించాడు. ఔరంగజేబు పాలన ప్రారంభ సంవత్సరాలు కూడా ప్రశాంతంగానే ఉన్నాయి. గురు హర్ రాయ్, గురు హర్ కిషన్‌లకు నేరుగా చక్రవర్తితో ఘర్షణ లేదు. అయితే 9వ గురువైన తేజ్ బహదూర్‌పై మాత్రం చక్రవర్తి కన్నెర్ర జేశాడు. తలను ఖండించాడు.

'బచిత్తర్ నాటక్', 'మెహమా ప్రకాశ్', 'సూరజ్ గ్రంథ్' వంటి రచనలు తేజ్ బహదూర్‌ను చంపడాన్ని ఒక మత హింసగా చిత్రిస్తున్నాయి. కశ్మీరీ పండితులను ఔరంగజేబు బలవంతంగా మతం మార్చుకోమని బెదిరించాడనీ, 'గురు తేజ్ బహదూర్‌ను ముస్లిమ్‌ను చేయగలిగితే అందరు హిందువులం ముస్లిమ్‌లము అవుతామని' వారు సవాలు విసిరి తేజ్ బహదూర్ ఆశ్రయం పొందారనీ ఈ రచనలు చెబుతున్నాయి. దీంతో 1675లో అధికారులు ఆయన్ని నిర్బంధించి ఢిల్లీకి తరలించారు. అక్కడ ఆయన మతం మారడానికి నిరాకరించడంతో తల నరికేశారనేది సారాంశం.

అయితే ఈ వాదనను కొందరు వ్యతిరేకిస్తున్నారు. ఇస్లాంకు పట్టం కట్టాలనే తలంపుతో పాలిస్తున్న చక్రవర్తి అన్య మతస్థులు తన రాజ్యంలో తమ తమ మత ప్రచారాలు చేయడాన్ని సహిస్తాడా? ఔరంగ్‌జేబు కాలంలో ఉత్తర, తూర్పు భారతాల్లో గురు తేజ్ బహదూర్ మతప్రచార యాత్రలు చేశాడు. అతడు బిహార్ భూభాగంలో దీర్ఘకాలం మతప్రచారం చేస్తూ తిరిగిన కాలంలోనే పట్నాలో ఆయన కుమారుడు గురు గోవింద్ సింగ్ జన్మించాడు. ఆ తరువాత హరియాణా భూభాగంలో మత ప్రచారం చేస్తున్న ఆయన్ని మొఘల్ అధికారులు నిర్బంధించారు. అయితే జైపూర్ రాజు తన పలుకుబడిని ఉపయోగించి విడిపించి రక్షించాడు.

1975 జూలైలో ఆయన తన అనుచరులతో ఢిల్లీ వైపు ప్రయాణిస్తుండగా నేటి పంజాబ్‌లోని ఆనంద్‌పూర్ దగ్గరలో ఉన్న 'మాలిక్‌పూర్ రంఘూర్' వద్ద సర్‌హింద్ ఫౌజ్‌దార్ అయిన దిల్వార్ ఖాన్ 12వ తేదీన బంధించాడు. మరుసటి రోజు సర్‌హింద్‌కు తీసుకువెళ్లి ఢిల్లీ చక్రవర్తికి విషయం తెలిపాడు. దాదాపు మూడు నెలలు తన దగ్గరే బందీగా ఉంచుకుని నవంబర్‌లో ఢిల్లీకి పంపాడు. అక్కడ గురు తేజ్ బహదూర్‌ను ఇనుప పంజరంలో ఉంచి నవంబర్ 24న బహిరంగంగా తల ఖండించి చంపించాడు చక్రవర్తి. ఆయన అమరత్వం పొందిన స్థలంలో తరువాత 'సిస్ గంజ్ సాహెబ్' గురుద్వారా, ఆయన అంత్యక్రియలు జరిగిన స్థలంలో 'రకబ్‌గంజ్ సాహెబ్' గురుద్వారాలు నిర్మితమయ్యాయి. అవి సిక్కులకు పవిత్ర స్థలాలుగా భాసిల్లుతున్నాయి. ఆయన అమరత్వం చెందిన తేదీని 'గురు తేజ్ బహదూర్ షాహీద్ దివస్'గా ప్రతి సంవత్సరం సిక్కులు జరుపుకొంటారు. ◆

ఇది రైతు భారతం!

ఇన్ బాక్స్

మనం తినే ప్రతి మెతుకూ వ్యవసాయ రంగంలో పనిచేసే కోట్లాది మంది కూలీలు, రైతులు చిందించిన శ్రమ ఫలితమే. అయితే భారతదేశంలో నిజంగా ఎంతమంది రైతులు ఉన్నారు అన్న ప్రశ్నకు సరైన సమాధానం చెప్పడం కష్టమే. 2011 జనగణనలో సాగు భూమిలో పంటలు పండించే సాగుదారులు, ఇతరుల భూమిపై కూలీ పని చేసే వ్యవసాయ కార్మికులు కలిపి 26.31 కోట్లు ఉన్నట్లు తేలింది. వీరిలో 11.88 కోట్ల మంది సాగుదార్లు, 14.43 కోట్ల మంది కూలీలు. ఆ సమయంలో మొత్తం శ్రామికుల్లో 54.6 శాతం వీరే. అంటే ప్రతి పది మంది పనిచేసేవారిలో దాదాపు అయిదుగురికి జీవనాధారం వ్యవసాయమేనన్నమాట.

ఇక తాజా సర్వే ప్రకారం... పని చేయగలిగిన జనంలో వ్యవసాయ రంగంలో పనిచేసే వారి శాతం తగ్గినా మొత్తం సంఖ్య మాత్రం ఇంకా ఎక్కువగానే ఉంది. పీఎల్ఎఫ్ఎస్ నివేదికల్లో 2020-21లో వ్యవసాయ రంగ కార్మికులు 46.5 శాతం, 2021-22లో 45.5 శాతం, 2022-23లో 45.8 శాతంగా ఉన్నారు. నాబార్డ్ సర్వే ప్రకారం 2016-17లో గ్రామీణుల్లో 48 శాతం వ్యవసాయ కుటుంబీకులే కాగా, 2021-22లో ఇది 56.7 శాతానికి పెరిగింది. అగ్రికల్చర్ సెన్సస్ 2015-16 ప్రకారం దేశంలో 14.6 కోట్ల ఎకరాల సాగులో ఉన్న భూకమతాలు ఉన్నాయి. వీటిలో 86.21 శాతం చిన్న, సన్న కారు తరహా కమతాలే.

ఇప్పటి జనాభా లెక్కలతో చూసుకుంటే దేశ మొత్తం జనాభాలో నేరుగా పొలంలో కష్టపడే రైతుల శాతం 18 నుంచి 20 శాతం మధ్యలోనే ఉంటుంది. కానీ వ్యవసాయంపై ఆధారపడే కుటుంబ సభ్యులను కలుపుకొంటే దేశ జనాభాలో దాదాపు సగానికి పైగా ఏదో రూపంలో రైతు కుటుంబానికే చెందుతుంది. మొత్తంగా పరిస్థితి చూసినప్పుడు భారతదేశం ఆహార భద్రత రైతుపైనే ఆధారపడి ఉంది. గ్రామీణ కుటుంబాల్లో సగానికి పైగా వ్యవసాయ జీవులే. మార్కెట్‌లో ఒడుదొడుకులు వారి ఆదాయాన్ని దెబ్బ తీస్తున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వాలు వ్యవహరించాలి.

– డా॥ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయంలో బోధకులు

సాక్షి ఎడిటోరియల్ పేజీ ఈ-మెయిల్: editpage@sakshi.com

ఎడిట్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలను ఆ యా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలుగా గమనించాలి.

చిన్న కార్ల 'పండుగ'

సంవత్సరాల వారీగా కార్ల అమ్మకాలు

డేటా పాయింట్

దేశంలో పండుగల సీజనైన సెప్టెంబరు నుంచి నవంబరు వరకు కార్ల అమ్మకాలు భారీగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా చిన్న కార్ల సేల్స్ ఈ ఏడాది రికార్డు స్థాయిలో నమోదయ్యాయి.



ఆధారం: జాటో డైనమిక్స్

యేసు ఆగమనం

అడ్వెంట్ అనే పదం లాటిన్ భాషలోని 'అడ్వెంటస్' నుండి వచ్చింది. దీనికి ఆగమనం, అరుదెంచుట, వచ్చుట, చేరుట, రాక... ఇలా అనేక అర్థాలు ఉన్నాయి. 'అడ్వెంట్ ఆఫ్ జీసస్' అంటే 'యేసు దివి నుండి భువికి నరావతారిగా రావడం' అని క్రైస్తవ విశ్వాసం. ఇది మొదటి ఆగమనం. యేసు మహిమాన్వితుడుగా, రాజాధిరాజుగా, మేఘారూఢుడై మరల వస్తాడనే విశ్వాసం క్రైస్తవులకు ఉంది. ఈ ప్రథమ, ద్వితీయాగమనాలను 'అడ్వెంట్ ఆఫ్ జీసస్' అనే పిలుస్తారు.

క్రిస్మస్‌కు నెల రోజుల ముందుగానే, అనగా నవంబర్ 25 నుండి డిసెంబర్ 25 వరకు గల కాలాన్ని 'అడ్వెంట్ సీజన్' అని అంటారు. దీనినే సెమీ క్రిస్మస్, ప్రీ-క్రిస్మస్ కాలమని భావించి భక్తి శ్రద్ధలతో జపిస్తారు. ప్రీ-క్రిస్మస్‌కు, క్రిస్మస్‌కు మధ్య నాలుగు ఆదివారాలు వస్తాయి. ఈ ఆదివార ఆరాధనలలో సంతోషం, సమాధానం, ప్రేమ, నిరీక్షణ వంటి అంశాలను ధ్యానిస్తారు. ఈ విశిష్ట కాలంలో క్రైస్తవులు గ్రీటింగ్ కార్డ్స్ పంపించుకొంటూ పరస్పరం అభినందనలు తెలుపుకొంటూ ఉంటారు.

1843లో సర్ హెన్రీ కోల్ ప్రపంచంలోని మొదటి వాణిజ్య క్రిస్మస్ గ్రీటింగ్ కార్డును రూపొందించాడు. ఇతడు విద్య, డిజైన్ రంగాలలో కీలక వ్యక్తి. సౌత్ కెన్సింగ్‌టన్ మ్యూజియంను స్థాపించాడు. ఆయన తయారు చేసిన క్రిస్మస్ కార్డుపై 'ఉప్పొంగే ఆనందం' అనే మాటలను రాశాడు. దానిపై క్రిస్మస్ జరుపుకొంటున్న ఒక కుటుంబం పేదలకు ఆహారాన్ని, వస్త్రాల్ని బహూకరిస్తున్నట్లు ఒక చిత్రాన్ని గీశాడు. ఆ విధంగా రంగు రంగులతో రూపొందించిన ఆ గ్రీటింగ్ కార్డును తన స్నేహితుడైన జాన్ హార్స్‌లీ అనే వ్యక్తికి పంపించాడు. ఆ ప్రక్రియ ప్రపంచ క్రైస్తవాళిని ఆకర్షించి అలా శుభాకాంక్షలు తెలుపుకోవడం ప్రాచుర్యం పొందింది. ఆధునిక సాంకేతికత కారణంగా, ఆన్‌లైన్‌లో, రీల్స్‌లో నేడు శుభాకాంక్షలు

క్లుప్తంగా...

సయాల్ భౌతికకాయానికి ఘన నివాళి

సయాల్ భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ పవన్ కుమార్

సాక్షి, చెన్నై: దుబాయ్ వైమానిక ప్రదర్శనలో జరిగిన విషాదంలో మరణించిన పైలట్ నమాన్ష్ సయాల్ భౌతిక కాయానికి సూలూరు వైమానిక దళంలో ఘన నివాళులర్పించారు. దుబాయ్ వైమానిక ప్రదర్శనలో భాగంగా తేజస్ ఎంకే-1 కూలిపోయిన విషయం తెలిసిందే. ఇందులో పైలట్‌గా ఉన్న నమాన్ష్ సయాల్ మరణించారు. ఆయన కోయంబత్తూరులోని సూలూరు వైమానిక దళం విభాగంలో వింగ్ కమాండర్‌గా పనిచేస్తున్నారు. ఆయన భౌతిక కాయాన్ని సూలూరు వైమానిక దళానికి ఆదివారం తీసుకొచ్చారు. ఇక్కడ వైమానిక దళం అధికారులు, కోయంబత్తూరు జిల్లా కలెక్టర్ పవన్ కుమార్, ఎస్పీ కార్తికేయన్ పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేక విమానంలో ఆయన స్వస్థలం లద్దాక్‌కు తరలించారు. ఆదివారం అక్కడ అంత్యక్రియలు జరిగాయి.

మద్యం మత్తులో భార్యపై కత్తితో దాడి

గాయపడ్డ హైమావతి

నాగులుప్పలపాడు: మద్యం మత్తులో భార్యపై భర్త కత్తితో విచక్షణారహితంగా దాడి చేయడంతో భార్య పరిస్థితి విషమంగా మారిన ఘటన ఆదివారం సాయంత్రం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడులో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన గుర్రప్పశాల వీరరాఘవులు మద్యానికి బానిసయ్యాడు. ఈ విషయంలో భార్యభర్తలకు తరచూ గొడవలు అవుతుండేవి. ఈ క్రమంలో ఆదివారం గొడవ జరగగా మద్యం మత్తులో వీర రాఘవులు విచక్షణ కోల్పోయి భార్య హైమావతి(62)పై దాడికి దిగాడు. కత్తితో ముఖంపై నరికాడు. అనంతరం నిందితుడు పారిపోగా చుట్టుపక్కల వారు బాధితురాలిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడి కోసం వెతుకుతున్నట్లు పోలీసులు తెలిపారు.

బాలల హక్కులు పట్టవా?

రాష్ట్ర బాలలహక్కుల కమిషన్ నియామకంపై చంద్రబాబు సర్కారు సాగతీత

అధికార పార్టీ నేతలతో నింపేందుకేనని విమర్శలు

- డిసెంబర్ 3 నుంచి ఇంటర్వ్యూలు అంటూ తాజాగా లీకులు
- ఈ ఏడాది ఏప్రిల్ 19తో ముగిసిన రాష్ట్ర కమిషన్ పదవీకాలం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో బాలలహక్కుల పరిరక్షణ అంటే చంద్రబాబు సర్కారుకు లెక్కలేదు. రాజ్యాంగబద్ధమైన ఆంధ్రప్రదేశ్ బాలలహక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపీ ఎస్సీపీసీఆర్) నియామకానికి ఈ ప్రభుత్వం రాజకీయ గ్రహణం పట్టించింది. ఈ కమిషన్ పదవీకాలం పూర్తయి ఏడునెలలైనా.. భర్తీచేయడంలో మీనవేషాలు లెక్కిస్తోంది. అధికార పార్టీల క్యాడర్‌తో వాటిని నింపేందుకు నేతల పైరవీలు సాగుతున్నాయి. పార్టీ పెద్దల నుంచి వచ్చిన షార్ట్ లిస్ట్ (ఎంపిక జాబితా)లో ఉన్న వారికి ఫోన్లు చేసి ఎవరు ఏ పోస్టుకు దరఖాస్తు చేశారని ఆరా తీస్తున్నట్టు సమాచారం. మహిళ, శిశుసంక్షేమశాఖ మంత్రి చైర్‌పర్సన్‌గా ఉండే చట్టబద్ధ కమిటీ పర్యవేక్షణలో ఈ నియామకాలు చేయాల్సి ఉంది. వాటిని కూడా రాజకీయ కోణంలో చూడటం వల్ల బాలలహక్కుల కోసం పనిచేసే సమర్థులైన వారికి అన్యాయం జరుగుతుందనే విమర్శలు వినవస్తున్నాయి.

ఇంటర్వ్యూల దశలో నోటిఫికేషన్ రద్దు

బాలలహక్కుల రక్షణ చట్టం-2005 ప్రకారం చేపట్టే రాష్ట్ర బాలలహక్కుల పరిరక్షణ కమిషన్ నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్‌ను ఇప్పటికే రెండుసార్లు రద్దుచేశారు. ఇందుకు టీడీపీ నేతల రాజకీయ ఒత్తిడే కారణమని దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి బాలలహక్కులపై అవగాహన కలిగి డిగ్రీ విద్యార్హత ఉన్న వారికి స్వచ్ఛందంగా పనిచేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ కమిషన్‌లో చైర్మన్‌తోపాటు ఆరుగురు సభ్యులుంటారు. వీరు బాలలహక్కుల చట్టం, బాల్యవివాహాల నిషేధ చట్టం, విద్యాహక్కు చట్టం, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం వంటి వాటిపై పూర్తి అవగాహన ఉండి.. వాటి అమలుకు కృషిచేయాల్సి ఉంటుంది. వైఎస్సార్‌సీపీ హయాంలో నియమించిన బాలలహక్కుల పరిరక్షణ కమిషన్ పదవీకాలం ఈ ఏడాది ఏప్రిల్ 19తో ముగిసింది. కొత్తగా కమిషన్ చైర్మన్, సభ్యుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తూ జూన్ 5న నోటిఫికేషన్ జారీచేశారు. సభ్యుల విద్యార్హతల విషయంలో ఆరోపణలు వచ్చాయన్న కారణంతో మొదటి నోటిఫికేషన్ రద్దు చేసి జూన్ 19న మరో నోటిఫికేషన్ ఇచ్చి అదే నెల 26వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించారు. ముందెన్నడూ లేనివిధంగా 600కు పైగా దరఖాస్తులు రాగా.. వాటిని పరిశీలించి 252 మందికిపైగా ఇంటర్వ్యూలు పూర్తిచేసి నియామకాలు ప్రకటించాల్సిన దశలో ఆ నోటిఫికేషన్‌ను కూడా రద్దుచేస్తున్నట్టు మంత్రి ప్రకటించారు. మూడోసారి సెప్టెంబర్‌లో ఆన్‌లైన్‌లో నోటిఫికేషన్ ఇచ్చారు. ఆశించినస్థాయిలో దరఖాస్తులు రాలేదని దరఖాస్తు చేసుకునే గడువును అక్టోబర్ నెల వరకు పొడిగించారు. ఈ నోటిఫికేషన్‌తో వచ్చిన దరఖాస్తుదారులకు డిసెంబర్ 3వ తేదీ నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు రెండురోజులుగా లీకులు ఇస్తున్నారు. అధికార పార్టీ ఆశావహులకు ఆ పదవులను కట్టబెట్టేందుకే ఇలా చేశారన్న ఆరోపణలున్నాయి.

జిల్లా సమితులదీ అదే పరిస్థితి

మరోవైపు జిల్లా బాలల సంరక్షణ సమితుల (సీడబ్ల్యూసీల) పదవీకాలం గత ఏడాది నవంబర్‌తో పూర్తయింది. జిల్లా సమితిలో ఒక చైర్మన్, నలుగురు సభ్యులు ఉండాలి. ఈ జిల్లా సమితుల నియామకానికి కూడా మూడుసార్లు నోటిఫికేషన్ జారీచేశారు. గతేడాది డిసెంబర్‌లో మొదటి నోటిఫికేషన్ ఇచ్చారు. దరఖాస్తులు స్వీకరించిన తర్వాత నోటిఫికేషన్ రద్దుచేసి ఈ ఏడాది మార్చిలో 26న మరో నోటిఫికేషన్ జారీచేశారు. దరఖాస్తులను పరిశీలించి జూన్ 25 నాటికి ఇంటర్వ్యూలు పూర్తిచేసిన హైకోర్టు రిటైర్డ్ జడ్జి, యునిసెఫ్ ప్రతినిధి, చైల్డ్‌లైన్ ప్రతినిధి, బాలలహక్కుల కమిషన్ సభ్యురాలు, ప్రొఫెసర్‌లతో కూడిన కమిటీ అభ్యర్థులను ఎంపికచేసి తుది జాబితాను అధికారులకు ఇచ్చింది. ఆ నియామకాలను కూడా ఆపేశారు.

నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని ఫిర్యాదు

ఆంధ్రప్రదేశ్ బాలలహక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్, సభ్యుల నియామకంలో నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని విజయవాడకు చెందిన రెయిన్‌బో మానవహక్కుల వేదిక దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. డిగ్రీ విద్యార్హతతోపాటు విభిన్న రంగాల్లో పదేళ్లపాటు సేవలు అందించిన ఎన్‌జీవో ప్రతినిధులై ఉండాలన్న నిబంధనలను ఉల్లంఘించి తప్పుడు ధ్రువపత్రాలతో దరఖాస్తు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది.

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు గల్లంతు

- కొనసాగుతున్న గాలింపు చర్యలు
- శివినిలో విషాదం
- రైవాడ జలాశయంలో ముగ్గురు గల్లంతు.. మృతదేహం లభ్యం

జీవన్ కుమార్ మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

కొమరాడ/దేవరాపల్లి/అనంతగిరి (అరకులోయ): వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు గల్లంతయ్యారు. పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం జంఝావతి రబ్బరు డ్యాంలో స్నానం కోసం దిగిన ముగ్గురు వ్యక్తులు ఆదివారం గల్లంతయ్యారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ... శివిని గ్రామానికి చెందిన అధికారి గోవిందనాయుడు (35), అరసాడ ప్రదీప్ (29), రాయఘడ శరత్‌కుమార్ (17) పిక్నిక్ కోసం జంఝావతి రబ్బరు డ్యాం వద్దకు వెళ్లారు. సాయంత్రం తిరుగు ముఖంలో డ్యాంలో స్నానం చేసేందుకు దిగారు. ఇంతలోనే నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో కొట్టుకుపోయారు. సమాచారం అందుకున్న పోలీసు, అగ్నిమాపక అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. అధికార గోవిందనాయుడుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

రైవాడ జలాశయంలో పడవ బోల్తా..

అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండల కేంద్రానికి సమీపంలో ఉన్న అల్లూరి జిల్లా అనంతగిరి మండలం జీనబాడులోని రైవాడ జలాశయంలో పడవ బోల్తా పడి ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. వీరిలో ఒకరి మృతదేహం లభించగా మిగతా ఇద్దరి కోసం గాలిస్తున్నారు. మరో యువకుడు జాలాడ ప్రసాద్ ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రాథమిక దర్యాప్తులో భాగంగా దేవరాపల్లి ఎస్ఐ వి.సత్యనారాయణ, ఘటన స్థలానికి చేరుకొని, మృతుల వివరాలు సేకరించారు. జీనబాడు గ్రామానికి చెందిన గాలి అప్పలరాజు అటవీ శాఖలో తాత్కాలిక ప్రొటెక్షన్ వాచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కొండ నుంచి కలప అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం తెలుసుకున్న అప్పలరాజు, జాలాడ ప్రసాద్ బోటులో జలాశయం గేట్ల వద్దకు వెళ్లి, కలపను పట్టుకున్నారు. తిరిగి వచ్చేటప్పుడు, గంజాయి జీవన్ కుమార్, దేబార రమేష్‌లను అదే పడవలో ఎక్కించుకొని జీనబాడు రేవు వద్దకు వస్తుండగా.. బరువు ఎక్కువై పడవ నీట మునిగింది. కొంత సమయానికి జాలాడ ప్రసాద్ తేలియాడిన పడవని పట్టుకొని కేకలు వేయడంతో సమీపంలో అతని తండ్రి జాలాడ సత్యం, బంధువులు, వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని ప్రసాద్‌ను, గంజాయి జీవన్ కుమార్ (19) మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు. అటవీ ఉద్యోగి గాలి అప్పలరాజు (24), దేబార రమేష్ (18)ల కోసం గాలిస్తున్నారు.

గోవిందనాయుడు

శరత్‌కుమార్ (ఫైల్)

ప్రదీప్ (ఫైల్)

పల్నాటి వీరారాధన ఉత్సవాలలో విషాదం

• విద్యుదాఘాతానికి గురై ఒకరి మృతి • మరొకరి పరిస్థితి విషమం

కారెంపూడి: పల్నాడు జిల్లా కారెంపూడిలో పల్నాటి వీరారాధన ఉత్సవాలలో అపశ్రుతి చోటుచేసుకుంది. వీరుల ఆయుధాలు ఆదివారం రాత్రి నాగులేరులో శుభ్రం చేస్తుండగా పైనున్న విద్యుత్ లైన్ తీగ తెగి వాగులో పడటంతో ఇద్దరు వీరాచారులు విద్యుదాఘాతానికి గురయ్యారు. వారిని స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా.. పల్లపు జ్వాలా నరసింహా (45) మృతి చెందారు. అంకారావు పరిస్థితి విషమంగా ఉండడంతో నరసరావుపేటలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అంకారావుది మేడపి దగ్గర గంగవరం పుల్లలచెరువు. జ్వాలా నరసింహా చిలకలూరిపేటకు చెందినవారు. వీరిద్దరూ వీరాచార నిర్వహణకు వచ్చారు. రాత్రి సుమారు 8.30 గంటల ప్రాంతంలో వాగులో వీరుల ఆయుధాలు శుభ్రం చేస్తుండగా ప్రమాదానికి గురయ్యారు. వందలాది వీరచారవంతులు నాగులేరు గంగధారి మడుగులో వీరుల ఆయుధాలను శుభ్రం చేస్తున్నారు. కొద్దిక్షణాల ముందే అందరూ ఒడ్డెక్కారు. వీరిద్దరు కూడా ఒడ్డుకు వస్తున్న సమయంలో పైనున్న విద్యుత్తు తీగ తెగి వీరి పక్కనే నీటిలో పడింది. దీంతో విద్యుదాఘాతానికి గురయ్యారు. వాగును దాటుతూ వీరుల గుడి దగ్గర నుంచి ఆదినారాయణ కాలనీకి వెళ్తున్న 11 కేవీ విద్యుత్ తీగ తెగడంతో ఈ ప్రమాదం సంభవించింది. వీరంతా ఆయుధాల అలంకరణలు తీసివేసి ఆయుధాలను శుభ్రం చేసుకుని కళ్లికి ఒరగడానికి సిద్ధం చేస్తుండగా ప్రమాదం సంభవించింది. మరో రెండు గంటల్లో వీరారాధన పూర్తయి అందరూ ఇంటికి వెళ్లే ఏర్పాట్లలో ఉండగా ప్రమాదం జరగడంతో విషాదం అలుముకుంది.

మృతి చెందిన వీరాచారవంతుడు జ్వాలా నరసింహ

ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED
Head Office: 10-152/1, Sri Sai Towers, Bandar Road, Kanuru, Vijayawada - 520007

SHORT TENDER NOTICE

Lr.No.Proc.IM2/KMS-2025-26 Dated: 23.11.2025

APPOINTMENT OF SUPPLIER FOR SUPPLY OF STITCHABLE QUICK RESPONSE (QR) TAGS FOR DELIVERY OF 10% BROKEN RICE TO FCI - ISSUED BY ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED FOR KMS 2025-26 THROUGH NCDEX E-MARKETS LIMITED (NEML) PORTAL.

Those who are interested to participate in tender should be registered with NCDEX e-Markets Ltd. on their website www.neml.in and can contact the Customer Service Group on phone numbers (+91-22) 66810500/66205999/ 9032429420 or email: askus@neml.in. Last date for online registration and completion of formalities for submitting the online tenders shall be up to 01.12.2025 by 5.00 PM IST. For complete details and to download tender documents at free of cost visit www.apscscl.in and www.neml.in.

Sd/- VC & MANAGING DIRECTOR

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నాం

- ఏడాదిలో రైతుల పరిస్థితి మరింత దిగజారింది
- రాజధాని అమరావతి ఒక ఆర్థిక గుదిబండ
- రెండో దశ ల్యాండ్ పూలింగ్ విరమించుకోవాలి
- వికేంద్రీకరణ చర్చావేదిక ప్రతినిధులు రామచంద్రయ్య, కుర్రా వసుంధర, సలీం మాలిక్

సమావేశంలో మాట్లాడుతున్న సి.రామచంద్రయ్య

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): ''ఏ రాష్ట్రంలోనైనా, ఏ సమాజంలోనైనా విద్య, వైద్య రంగాల్లో ప్రభుత్వ పాత్ర బలంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నాం'' అని రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ సి.రామచంద్రయ్య తెలిపారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మెడికల్ కాలేజీలు తెచ్చి మంచి పనిచేసిందన్నారు. వాటిని కొనసాగించాల్సిన బాబు సర్కారు విధ్వంసానికి పాల్పడుతూ ప్రైవేటుకు ఇవ్వడాన్ని తమ వేదిక తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. విద్య, వైద్య రంగాల్లో విచ్చలవిడి ప్రైవేటీకరణ, వ్యాపారీకరణ విభజన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదో చంద్రబాబు ప్రజలకు వివరించాలి. విజయవాడ, విశాఖలో లులూ సంస్థకు భూములు కట్టబెట్టడం తప్పు. వైజాగ్‌లో 2015-18 మధ్య జరిగిన పెట్టుబడుల సదస్సు ఒప్పందాలు, వాటి అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలి'' అని డిమాండ్ చేశారు.

రైతులు చితికిపోయారు..

రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర రాక లక్షలాది రైతులు పొలాల్లో, బయట పంటను వదిలేస్తున్నారని, చితికిపోయి గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నారని రామచంద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాత సుభీభవ పేరుతో అరకొరగా నిధులిస్తే ఏమాత్రం ఉపయోగం లేదన్నారు. నెల్లూరు జిల్లా కరేడు గ్రామ రైతుల పోరాటానికి సామాజిక కార్యకర్త కుర్రా వసుంధర మద్దతు ప్రకటించారు. ఒక సోలార్ ప్లాంట్ కోసం బహుళ పంటలు పండే 8,458 ఎకరాలను సేకరించడం అమానుషం, అనైతికమన్నారు. సామాజిక కార్యకర్త సలీం మాలిక్ మాట్లాడతూ వెనుకబడిన జిల్లాలకు బడ్జెట్ కేటాయింపు, ఎంత ఖర్చు చేశారు? వంటి కొన్ని అంశాలపై తమ ఆలోచన తెలిపేందుకు అభివృద్ధి వికేంద్రీకరణ చర్చా వేదిక ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వివిధ ప్రాంతాల్లో మీడియా సమావేశాలు నిర్వహించి తమ వైఖరి స్పష్టం చేస్తామన్నారు.

రాష్ట్రానికి ఆర్థిక గుదిబండగా అమరావతి

సెల్ఫ్ ఫైనాన్సింగ్ పేరుతో మొదలైన అమరావతి రాష్ట్రానికి ఒక ఆర్థిక గుదిబండగా మారుతోందని రామచంద్రయ్య అన్నారు. ''రాజధాని పేరుతో ఇప్పటికే రూ.70 వేల కోట్లకు పైగా చంద్రబాబు అప్పు తెచ్చారు. రెండో దశ ల్యాండ్ పూలింగ్‌లో 40-50 వేల ఎకరాలు సేకరించాలనడం దుర్మార్గం. ఆర్థిక వ్యవస్థపై చాలా పెద్ద బరువు పడుతోంది. దీన్ని ఆపాలి. కేంద్రంలో భాగస్వామిగా ఉన్నా రాజధానికి నిధులు ఎందుకు తేలేకపోతున్నారో, ఉమ్మడి ఏపీలో తీవ్ర నష్టం చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ జీవో 590ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కోట్లాది సామాన్యులు తమ కష్టార్జితాన్ని ప్రయివేటు వైద్యం మీద ఖర్చుపెట్టాల్సిన అనివార్య పరిస్థితి ఉందన్నారు.



జనసేన నేత వేధింపులతో వ్యక్తి మృతి

- జనసేన నేత మంజునాథగౌడ్‌కు పోలీసుల వత్తాసు
- కుమారుడు సిద్ధప్పను చితకబాదడంతో అవమానంగా భావించి తండ్రి బండ్రావప్ప ఆత్మహత్యాయత్నం
- బళ్లారిలో చికిత్స పొందుతూ 23 రోజుల తర్వాత కన్నుమూత

సాక్షి, టాస్క్‌ఫోర్స్: అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ మంజునాథగౌడ్ వేధింపులు తాళలేక కర్ణాటక వాసి బండ్రావప్ప (58) పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన చర్చనీయాంశమైంది. కొన్నిరోజుల క్రితం పురుగు మందు తాగిన బండ్రావప్ప బళ్లారి విమ్స్‌లో చికిత్స పొందుతూ 23 రోజుల తర్వాత ఆదివారం కన్నుమూశాడు. వివరాల్లోకి వెళితే.. కర్ణాటకలోని బండ్రావికి చెందిన రాగుల సిద్ధప్ప, ఏపీలోని అనంతపురం జిల్లా రాయదుర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్ మంజునాథగౌడ్ మధ్య నగదు లావాదేవీలు జరిగాయి. సిద్ధప్ప సుమారు రూ.40 లక్షలు మంజునాథగౌడ్‌కు బాకీ పడ్డాడు. ఈ విషయమై ఇద్దరి మధ్య వివాదం తలెత్తింది. ఏపీలోని డి.హీరేహాళ్ పోలీస్‌స్టేషన్‌లో జనసేన ఇన్‌చార్జ్ తన పలుకుబడి ఉపయోగించి కొన్నిరోజుల క్రితం సిద్ధప్ప అనే వ్యక్తి తనను మోసం చేశాడని ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు స్వామిభక్తి చాటుకున్నారు. హద్దులు దాటి వ్యవహరించారు. వెనువెంటనే రాగుల సిద్ధప్పను అదుపులోకి తీసుకుని.. నగదు చెల్లించాలని వేధించారు. రెండు రోజులు టార్చర్ పెట్టారు. అక్కడితో వదిలేయకుండా సిద్ధప్పకు చెందిన ట్రాక్టర్లు, బొలెరో వాహనాల్ని స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి, సీఐ వెంకటరమణ కలిసి సిద్ధప్ప తండ్రి బండ్రావప్పను పోలీసు స్టేషన్‌కు పిలిపించారు. డబ్బు విషయమై సిద్ధప్పతో పాటు తండ్రిపైనా ఒత్తిడి చేయడంతో రూ.10 లక్షలు చెల్లించినట్టు, మరో రూ.30 లక్షలు అప్పుగా తేల్చి వారితో ఖాళీ పత్రాలపై బలవంతంగా సంతకాలు పెట్టించుకున్నట్టు సమాచారం. దీంతో మనస్తాపానికి గురైన సిద్ధప్ప తండ్రి బండ్రావప్ప కర్ణాటకలోని సండూరు తాలూకా తిమ్మలాపురం వద్ద పురుగుమందు తాగాడు. ఈ ఘటనతో ఉలిక్కిపడిన పోలీసులు తాము స్వాధీనం చేసుకున్న వాహనాలతో పాటు సిద్ధప్పను వదిలిపెట్టారు. ఈ కేసుతో తమకేమీ సంబంధం లేనట్టు వ్యవహరించారు. ఇదిలావుండగా.. 23 రోజులుగా బళ్లారి విమ్స్‌లో మృత్యువుతో పోరాడుతూ బండ్రావప్ప ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం మృతదేహాన్ని స్వగ్రామానికి తరలిస్తున్నట్టు చెప్పారు. ఏపీలో ఇంతటి అరాచక పాలన సాగుతోందా అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి చావుకు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, రాష్ట్ర హోం మంత్రి అనిత కూడా బాధ్యత వహించాలని, తన తండ్రి మృతికి కారకులైన వారందరిపై చర్యలు తీసుకోవాలని సిద్ధప్ప డిమాండ్ చేశారు.

వైద్యం వికటించి మహిళ మృతి

వినుకొండలో ఆస్పత్రి ఎదుట కుటుంబీకుల ఆందోళన

వినుకొండ: కడుపు నొప్పితో ఆస్పత్రికి వెళ్లిన మహిళ వైద్యం వికటించి మృత్యువాత పడిన ఘటన ప్రకాశం జిల్లా కురిచేడు మండలంలో శనివారం రాత్రి జరిగింది. కుటుంబీకులు, పోలీసుల కథనం మేరకు.. పొట్లపాడుకి చెందిన యాదగిరి లక్ష్మి (20) కడుపు నొప్పితో బాధపడుతూ వినుకొండ పట్టణంలోని మాధవ హాస్పిటల్‌కి శుక్రవారం వెళ్లింది. ఆస్పత్రిలో వైద్యం చేసి, మందులిచ్చి ఇంటికి పంపించగా.. శనివారం సాయంత్రం మందులు వేసుకున్న కాసేపటికే లక్ష్మి తీవ్ర అస్వస్థతకు గురైంది. కుటుంబీకులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందింది. డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే తన భార్య నిండు ప్రాణాలు పోయాయని లక్ష్మి భర్త యోగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బంధువులతో కలిసి ఆదివారం తెల్లవారుజామున ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. వైద్యురాలి లైసెన్స్ రద్దు చేసి, ఆస్పత్రిని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు డాక్టర్‌పై కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

“రైతన్న కోసం”..
మరో మాయ వేషం!

వ్యవసాయదారులను నమ్మించి నట్టేట ముంచేసి ‘రైతన్న మీ కోసం..’ అంటూ బాబు మళ్లీ డ్రామాలు

చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రెడ్‌బుక్ రాజ్యాంగం అమలే ఏకైక లక్ష్యంగా వ్యవహరిస్తూ.. ఎన్నికల హామీలకు తూట్లు పొడిచి ప్రతి వర్గాన్ని దారుణంగా వంచించారనే చర్చ సర్వత్రా జరుగుతోంది. సూపర్ సిక్స్ లేవు.. సెవెన్లూ లేవు.. జగన్ ఇచ్చిన పథకాలన్నీ చంద్రబాబు రద్దు చేశారని పేర్కొంటున్నారు. ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకూ ఏటా రూ.18 వేలు చొప్పున ఇస్తామని సూపర్ సిక్స్‌లో హామీలిచ్చి రెండేళ్లలో రూ.36 వేలు ఎగ్గొట్టారు.

హామీల ఎగవేత

గ్యాస్ సిలిండర్లు ఏటా మూడు ఉచితంగా ఇస్తామని చెప్పి గతేడాది ఇచ్చింది ఒక్కటి మాత్రమే. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణమని ఊరించి వారిని జిల్లా దాటనివ్వడం లేదు. అమ్మ ఒడి పేరు మార్చేసి తల్లికి వందనం అంటూ 30 లక్షల మందికి ఎగ్గొట్టారు. ఆ ఇచ్చిన వారికి కూడా కొందరికి రూ.8 వేలు, కొందరికి రూ.9 వేలే ఇచ్చారు. వలంటీర్ల వేతనం రూ.10 వేలకు పెంచుతామని నమ్మబలికి ఏకంగా ఆ వ్యవస్థనే రద్దు చేశారు. అవ్వాతాతల పింఛన్లు ఎగరగొడుతూ దాదాపు ఐదు లక్షల పెన్షన్లు కుదించారు. కొత్తవి ఒక్కటీ ఇవ్వలేదు. ప్రభుత్వ స్కూళ్లు, ఆస్పత్రులను నిర్వీర్యం చేసి ఎడాపెడా అన్నీ ప్రైవేటీకరణ చేస్తున్నారు. పప్పు బెల్లాల మాదిరిగా తమ సన్నిహితులకు కేటాయిస్తున్నారు.

నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలంలోని ఉప్పలపాడులో మోంథా తుపాను ధాటికి వర్షపు నీటిలోకి ఒరిగిపోయిన వరి పంట (ఫైల్)

ఏడాదిలో 300 మంది బలవన్మరణాలు..

చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధాన్యం మొదలుకొని మామిడి, కోకో, పొగాకు, మిరప, ఉల్లి, టమాటా, పత్తి, అరటి, మొక్కజొన్న, కంది, శనగ.. ఇలా ఏడాదిన్నరగా ఏ ఒక్క పంటకూ కనీస మద్దతు ధర దక్కలేదు. వరుస వైపరీత్యాలతో పంటలు దెబ్బ తినడంతో రూ.వేల కోట్ల పెట్టుబడిని నష్టపోయారు. చేతికొచ్చిన కొద్దిపాటి పంటను అమ్ముకునేందుకు నానా అగచాట్లు పడ్డామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేసిన అప్పులు తీర్చే దారిలేక గడిచిన ఏడాదిలో దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్యలకు ఒడిగట్టడం రాష్ట్రంలో నెలకొన్న దారుణ పరిస్థితులకు అద్దం పడుతోంది.

పరిహారం పైసా అయినా ఇచ్చారా?

2024-25 సీజన్‌కు సంబంధించి ఖరీఫ్, రబీలో 1.51 కోట్ల ఎకరాల్లో పంటలు సాగు కావాల్సి ఉండగా సాగైంది 1.24 కోట్ల ఎకరాల్లో మాత్రమే. 2025-26 ఖరీఫ్‌లో సాగైంది కేవలం 69 లక్షల ఎకరాలే. మరో వైపు వరుస వైపరీత్యాల బారిన పడి ఈ మూడు సీజన్‌లలో దాదాపు 30 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతినగా 12 లక్షల ఎకరాల్లో పంటలు కరువు బారిన పడి బీడు వారాయి. ఖరీఫ్-24లో 100 మండలాలు, రబీ 2024-25లో 80 మండలాలు, ఖరీఫ్-2025 సీజన్‌లో 65 మండలాలు కరువు కోరల్లో చిక్కుకోగా రాష్ట్ర ప్రభుత్వం కంటితుడుపుగా ఖరీఫ్-24లో 54, రబీ 2024-25లో 51, ఖరీఫ్-2025లో 37 చొప్పున మాత్రమే కరువు మండలాలను ప్రకటించి చేతులు దులుపుకొంది. ఒక్క రూపాయి కూడా కరువు సాయం అందించిన పాపాన పోలేదు. వరుస వైపరీత్యాలు, కరువు సాయంతో కలిపి దాదాపు 10 లక్షల మంది రైతులకు రూ.1,350 కోట్లకు పైగా పంట నష్టపరిహారం (మోంథా తుపానుతో కలిపి ఇన్‌పుట్ సబ్సిడీ) చెల్లించాల్సి ఉండగా, కృష్ణా వరదలకు సంబంధించి కేవలం 1.85 లక్షలమందికి రూ.285 కోట్లు మాత్రమే జమ చేసింది. దాదాపు రూ.1,100 కోట్లకుపైగా పంట నష్ట పరిహారాన్ని ఎగ్గొట్టింది.

ఒడిశా నుంచి ఎరువులు తెచ్చుకున్నాం..

అనుకున్న సమయానికి ప్రభుత్వం యూరియా సరఫరా చేయకపోవడంతో పక్కనున్న ఒడిశా నుంచి వెయ్యి రూపాయలు వెచ్చించి కొనుగోలు చేశాం. నాలుగు ఎకరాలు సాగు చేస్తున్నా. కేవలం ఎరువుల కోసమే సుమారు రూ.20వేలు ఖర్చయింది. ప్రభుత్వం సకాలంలో విత్తనాలు కూడా సరఫరా చేయకపోవడంతో అధిక ధరలకు ప్రైవేటు మార్కెట్‌లో కొనుగోలు చేశాను. నేనే కాదు ఇచ్ఛాపురం మండలంలోని వందలాది మంది రైతులు ఒడిశా నుంచే యూరియా కొనుగోలు చేశారు.

– తిప్పన కృష్ణారెడ్డి, రైతు, హరిపురం, ఇచ్ఛాపురం

అధికారులు మా వైపు కన్నెత్తి చూడలేదు

ఎకరం తోటలో బొబ్బాయి పంట వేశాను. ఎకరాకు వెయ్యి మొక్కలు నాటాను. రూ.70 వేల పెట్టుబడి పెట్టాను. బొప్పాయి మొక్కలు ఏపుగా పెరిగాయి. దిగుబడి బాగా వస్తుందనుకున్న సమయంలో తుపాను, వరదలు వచ్చి దాదాపు 850 మొక్కలు విరిగిపడి చనిపోయాయి. పెట్టుబడులు, ఇతర ఖర్చులు కలిపి సుమారు రూ.80 వేల నష్టం వాటిల్లింది. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టాం. కనీసం ప్రభుత్వ అధికారులెవ్వరూ మావైపు కన్నెత్తి కూడా చూడలేదు. నష్టపరిహారం వివరాలు నమోదు చేయలేదు. ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. అప్పుల పాలైపోయాం.

– వాకపల్లి వీరబాబు, బొబ్బాయి రైతు, వల సలతిప్ప శివారు కొత్తలంక, ముమ్మిడివరం, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా

రూ.40 వేలు ఇవ్వాలి.. రూ.10 వేలే ఇచ్చారు

అన్నదాతా సుఖీభవ కింద ఒక్కో రైతుకు రూ.20 వేలు చొప్పున ఆర్థిక సహాయం చేస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదు. చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు గత రెండు ఖరీఫ్‌లకు కలిపి చంద్రబాబు ప్రభుత్వం నాకు రూ.40 వేలు ఇవ్వాలి. తీరా చూస్తే గత సంవత్సరం కేంద్రం ఇచ్చినది రూ.5 వేలు, ఈ ఏడాది రూ.5 వేలు ఇచ్చి గొప్పలు చెప్పుకొంటున్నారు. గత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి హామీ ఇచ్చిన ప్రకారం ఏటా వైఎస్సార్ రైతు భరోసా కింద రూ.13,500 రైతుల ఖాతాలకు జమ చేశారు. ఈ ప్రభుత్వం అలా ఇవ్వకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం.

– తుంపాల చక్రబాబు, కాంద్రేగుల, జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా

నాడు పంటల బీమా ధీమా.. నేడు ఆ బీమా బరువు

నేను రెండెకరాలున్న చిన్న రైతును. పంటల బీమా ప్రీమియం భారంగా మారడంతో ఈసారి బీమా చేయించుకోలేకపోయాను. గతంలో వైఎస్ జగన్ ప్రభుత్వమే రైతుల పేరిట బీమా ప్రీమియం చెల్లించడంతో ధీమాగా ఉండేవాళ్లం. విపత్తులు సంభవిస్తే దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం బీమా పరిహారం సకాలంలో అందింది. చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత పంటల బీమా ప్రీమియం రైతులే చెల్లించుకోవాలని చెప్పారు. ఎలా బీమా చేసుకోవాలో అవగాహన లేకపోవడం, ఆర్థిక భారం కారణంగా ప్రీమియం చెల్లించలేదు. దీంతో ఇటీవల తుపాను వల్ల పంటలు దెబ్బతిన్నాయి. బీమా లేకపోవడం ఇప్పుడు పెద్ద భారంగా మారింది.

– గుడిమెట్ల లక్ష్మణరెడ్డి, రైతు, కృష్ణంపాలెం, దేవరపల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా

పిడుగు పడి పాడి గేదె మృతిచెందినా పరిహారం లేదు

మా కుటుంబం పాడి గేదెలను పోషించుకుని జీవనం సాగిస్తోంది. సొంత పొలం కూడా లేదు. అక్టోబర్ 22న ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షంలో పిడుగుపాటుకు గురై మూడు నెలల సూడి గేదె మృత్యువాత పడింది. రూ.85వేలకు కొనుగోలు చేసిన కొన్ని రోజులకే ఇంటి దగ్గర చెట్టుకు కట్టేసిన సూడి గేదె పిడుగుపడి చనిపోయింది. గ్రామ రెవెన్యూ అధికారి, పశు వైద్యుడు రిపోర్టు రాసుకొని వెళ్లారు. కానీ ఇప్పటివరకు పరిహారం అందలేదు. కనీసం ఏమైందన్న సమాచారం రాలేదు. ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి మా కుటుంబాన్ని ఆదుకోవాలి.

– లేళ్ల సత్యనారాయణ, పాడి రైతు, ఉయ్యందన గ్రామం, క్రోసూరు మండలం, పల్నాడు జిల్లా

జింక్ కొనుగోలు చేస్తేగాని యూరియా ఇవ్వలేదు

నాకు రెండున్నర ఎకరాల భూమి ఉంది. అందులో ఖరీఫ్‌లో వరి పంట వేశాను. ఎరువుల కోసం పడరాని పాట్లు పడ్డాం. జింక్ సల్ఫేట్ కొనుగోలు చేస్తేగాని యూరియా ఇవ్వలేదు. జింక్ అవసరం లేకపోయినా తప్పనిసరి పరిస్థితుల్లో కొనుగోలు చేయాల్సి వచ్చింది.

– రొంగలి సత్యం, రైతు, ఉయ్యడవలస, మెంటాడ మండలం, విజయనగరం జిల్లా

సాక్షి, అమరావతి: ‘చంద్రబాబూ..! ఈ 18 నెలల్లో రైతులకు ఒక్క టైనా మేలు చేశారా? అన్నదాతా సుఖీభవ కింద రెండేళ్లలో పెట్టుబడి సాయం కింద రూ.40 వేలు ఇవ్వాల్సి ఉంటే రూ.పది వేలు మాత్రమే విదిల్చి ఏకంగా రూ.30 వేలు ఎగ్గొట్టారు! ఉచిత పంటల బీమా ఎత్తివేశారు. అదే ఉండి ఉంటే.. రైతులకు న్యాయం జరిగేది. నష్టపోయిన ప్రతి ఎకరానికి రైతులకు కనీసం రూ.20 నుంచి రూ.25 వేల వరకు పరిహారం అందేది. విపత్తుల సమయంలో ఇవ్వాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీని చంద్రబాబు ఎగ్గొట్టారు. ఇవాళ ఏ పంటకి చూసినా గిట్టుబాటు ధర లేదు.. విపత్తు వస్తే ఆదుకునే దిక్కు లేదు.. మరి ఏ మొహం పెట్టుకుని వస్తున్నావ్ చంద్రబాబూ? రైతులకు తీవ్ర అన్యాయం చేసిన ముఖ్యమంత్రిగా మీరు చరిత్రలో మిగిలిపోవడం ఖాయం...!’ అంటూ అన్నదాతలు చంద్రబాబు సర్కారుపై తీవ్రంగా మండిపడుతున్నారు. ఎన్నికల్లో చంద్రబాబు మాయమాటలు నమ్మి నిలువునా మోసపోయామంటూ ఆక్రోశిస్తున్నారు. 18 నెలలుగా ఏ ఒక్క రైతుకూ ఒక్క మేలు కూడా చేయని చంద్రబాబు నేటి నుంచి ‘రైతన్నా మీకోసం..’ ‘పంచ సూత్రాలు..’ అంటూ తమను మరోసారి వంచించేందుకు సిద్ధమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఎరువులకూ కరువే.. బస్తా యూరియా కోసం పొలం పనులు వదిలేసి రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతూ మళ్లీ క్యూలలో నిలబడాల్సిన దుస్థితి కల్పించారని మండిపడుతున్నారు. సాగు వేళ అదునుకు విత్తనాలు, ఎరువులు దొరక్క పడరాని పాట్లు పడ్డాం. ఆర్బీకేల ద్వారా నాన్‌సబ్సిడీ విత్తనాల సరఫరాను నిలిపివేశారు. సబ్సిడీ విత్తనాల్లో కూడా అడ్డగోలుగా కోత పెట్టారు. విత్తనాల నాణ్యతకు భరోసా లేదు. ప్రకృతి వైపరీత్యాల కంటే చంద్రబాబు సర్కారు నిర్లక్ష్యం వల్లే దారుణంగా నష్టపోయామంటూ రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతా సుఖీభవ పథకం కింద సామాజిక వర్గాలకతీతంగా కౌలు రైతులందరికీ పెట్టుబడి సాయం అందిస్తామన్న హామీకి చంద్రబాబు ప్రభుత్వం తూట్లు పొడిచింది. ఏడాదిన్నరగా ఒక్క కౌలుదారుడికీ రూపాయి సాయం చేసిన పాపాన పోలేదు. ఏడాదిలో దాదాపు 16 సార్లు వైపరీత్యాల బారిన పడి పంటలు దెబ్బ తింటే చివరికి కరువు సాయం కూడా నిస్సిగ్గుగా ఎగ్గొట్టింది వాస్తవం కాదా? అని నిలదీస్తున్నారు. నయ వంచనకు పాల్పడిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కూటమి నేతలను ఎక్కడికక్కడ నిలదీసేందుకు అన్నదాతలు, రైతు సంఘాలు సన్నద్ధమవుతున్నాయి.

రూ.40 వేలు ఇవ్వాల్సి ఉంటే.. రూ.30 వేలు ఎగ్గొట్టారు

అన్నదాతా సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు పెట్టుబడి సాయంగా ఏటా రూ.20 వేలు చొప్పున రెండేళ్లలో మొత్తం రూ.40 వేలు ఇవ్వాల్సి ఉండగా.. చంద్రబాబు సర్కారు రూ.పది వేలు మాత్రమే ఇచ్చి ఏకంగా రూ.30 వేలు ఎగ్గొడుతోంది! తొలి ఏడాది అన్ని పథకాల మాదిరిగానే దీనికి కూడా పూర్తిగా ఎగనామం పెట్టారు. అర్హులైన 53,58,366 మంది రైతులకు రెండేళ్లలో రూ.21,433.46 కోట్లు పెట్టుబడి సాయం కింద అందించాలి. కానీ 46,85,838 మంది రైతులకు రెండు విడతల్లో కలిపి చంద్రబాబు సర్కారు ఇచ్చింది కేవలం రూ.4,685.54 కోట్లు మాత్రమే. అంటే ఏడు లక్షల మంది రైతులకు ఎగ్గొట్టింది అక్షరాలా ఏకంగా రూ.16,746 కోట్లు. మరి ఆ బాకీ సంగతి ఏమిటి? మిగతా రూ.30 వేలు ఇవ్వాల్సిందే అని రైతులు నిలదీస్తున్నారు.

ఒక్కరికైనా పంటల బీమా పరిహారం ఇచ్చారా?

అన్నదాతలపై పైసా భారం పడకుండా ఐదేళ్ల పాటు అండగా నిలిచిన డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకానికి టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చీ రాగానే మంగళం పాడేసింది. జూన్ 2024లో చెల్లించాల్సిన రూ.930 కోట్ల ప్రీమియం బకాయిలు ఎగ్గొట్టడంతో రైతులకు రూ.1,385 కోట్ల పంటల బీమా పరిహారం అందకుండా చేశారు. ఉచిత పంటల బీమా పథకాన్ని రబీ నుంచి పూర్తిగా ఎత్తివేశారు. ఖరీఫ్-2024 సీజన్‌లో కొనసాగించిన ఉచిత పంటల బీమా పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం తమ వాటాగా చెల్లించాల్సిన రూ.838.57 కోట్ల ప్రీమియం మొత్తం చెల్లించకపోవడంతో నేటికీ ఖరీఫ్-24 సీజన్‌లో దెబ్బతిన్న రైతులకు పంటల బీమా పరిహారం అందకుండా చేసింది వాస్తవం కాదా? రబీ 2024-25 సీజన్ నుంచి స్వచ్ఛంద నమోదు పద్ధతిలో శ్రీకారం చుట్టిన ఫసల్ బీమాలో ప్రీమియం భారం భరించలేక కేవలం 6.75 లక్షల మంది రైతులు 9.90 లక్షల ఎకరాల్లో సాగు చేసిన పంటలకే బీమా కవరేజ్ పొందగలిగారు. ప్రస్తుత ఖరీఫ్-2025లో కేవలం 12.36 లక్షల మంది రైతులు బీమా రక్షణ పొందగా 19.60 లక్షల ఎకరాలకు మాత్రమే బీమా కవరేజ్ లభించింది. గడిచిన ఖరీఫ్‌తో పోలిస్తే 51.57 లక్షల ఎకరాల్లో పంటలకు బీమా కవరేజ్, 73.47 లక్షల మంది రైతులు బీమా రక్షణ దక్కలేదన్నది వాస్తవం కాదా?

బాధిత కుటుంబాలకు పైసా సాయం చేశారా?

అందలం ఎక్కింది మొదలు అన్నదాతపై కక్ష కట్టినట్లుగా చంద్రబాబు సర్కారు వ్యవహరిస్తుండటంతో సాగు నష్టాలు భరించలేక, భరోసా కరువై రైతన్నలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. తుపానులు, వరదలు, వర్షాభావం.. ఒకదాని తర్వాత ఒకటిగా వైపరీత్యాలు ముప్పేట దాడి చేయడంతో పంటను అమ్ముకునే పరిస్థితి లేక, మద్దతు ధర దక్కక దిక్కుతోచని స్థితిలో ఉన్న అన్నదాతలు ఆత్మహత్యలకు ఒడిగడుతున్నారు. టమాటా నుంచి పొగాకు వరకు పంట ఉత్పత్తులను కొనే వారు లేక, చేసిన అప్పులు తీర్చే దారిలేక ఇప్పటికే 300 మందికిపైగా రైతులు, కౌలురైతులు ఆత్మహత్యలకు పాల్పడితే ఈ ప్రభుత్వం పైసా సాయం చేసిన పాపాన పోలేదని బాధిత కుటుంబాలు ఆక్రోశిస్తున్నాయి.

ఆక్వా, పాడి రైతులను నిండా ముంచేశారు

తాము అధికారంలోకి రాగానే నాన్ ఆక్వా జోన్‌తో పాటు 10 ఎకరాలకు పైబడి సాగు చేస్తున్న ఆక్వా రైతులందరికీ యూనిట్ రూ.1.50 చొప్పున విద్యుత్ సబ్సిడీ వర్తింప చేస్తానంటూ ఎన్నికల్లో చంద్రబాబు నమ్మబలికారు. అధికారంలోకి వచ్చి 18 నెలలైనా హామీని నెరవేర్చలేదు. సబ్సిడీపై ఏరియేటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఇస్తామని ఒక్కరికీ ఇవ్వలేదు. ఆక్వా రైతులకు కోల్డ్ స్టోరేజ్‌లు అంటూ ఊరించి ఒక్కటీ నిర్మించలేదు. ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్ ఫ్లోటింగ్ జెట్టీల నిర్మాణాన్ని అటకెక్కించారు. మరోవైపు అమూల్ ప్రాజెక్టును అటకెక్కించి ప్రైవేటు డెయిరీల దోపిడీకి తలుపులు బార్లా తెరిచారు. పాడి రైతులు నిలువు దోపిడీకి గురవుతున్నా ఆదుకునేందుకు చర్యలు తీసుకోలేదు.

ఏ ఒక్క పంటకైనా ‘మద్దతు’ దక్కిందా?

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ) కల్పించడంలో చంద్రబాబు సర్కారు ఘోరంగా విఫలమైంది. ధాన్యం, మిరప, పొగాకు, కోకో, కందులు, మినుము, పెసలు, శనగ, వేరుశనగ, పసుపు, జొన్న, సజ్జ, టమాటా, ఉల్లి, అరటి, బత్తాయి.. ఇలా ఏ పంట చూసినా మద్దతు ధర దక్కని పరిస్థితి. చివరికి పూలు, కూరగాయలకు కూడా ధర లేని దుస్థితి. మద్దతు ధర దక్కక పొగాకు, మిరప, పొగాకు, పత్తి, మొక్కజొన్న తదితర పంటలకు అన్నదాతలు నిప్పు పెట్టగా.. మామిడి, అరటి, బత్తాయి తదితర పంటలను దున్నేసిన పరిస్థితులు దేశంలో ఎక్కడైనా ఉన్నాయేమో చంద్రబాబు చెప్పాలి. ధాన్యం రైతులకు సైతం మద్దతు ధర దక్కలేదు. గడిచిన ఖరీఫ్ సీజన్‌లో కనీస మద్దతు ధర ప్రకారం 75 కేజీల బస్తాకు రూ.1,725 దక్కాల్సి ఉండగా ఏ ఒక్క రైతుకూ రూ.1,150-1,450కి మించి దక్కలేదు. మద్దతు ధర కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం రైతులు రోడ్డెక్కి ధర్నాలు, ఆందోళనలు చేసిన ఘటనలు ఎప్పుడైనా చూశామా? ఉల్లి, టమాటా, చివరికి అరటికి కూడా కిలో రూపాయికి మించి దక్కని పరిస్థితులు నెలకొన్న మాట వాస్తవం కాదా? అని అన్నదాతలు నిలదీస్తున్నారు.

ఏం ముఖం పెట్టుకొని వస్తారు..?

ఈ ఫొటోలో ఉన్న వ్యక్తి కర్నూలు జిల్లా అస్పరి మండలం వలగొండ గ్రామానికి చెందిన కె.నాగేంద్రయ్య ఐదు ఎకరాల్లో పత్తి సాగు చేశారు. ఎకరాకు రూ.60 వేలు చొప్పున రూ.3 లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. వర్షాలకు దెబ్బతినడంతో మూడుసార్లకు బదులు ఒకే తీతతో సరిపెట్టాల్సి వచ్చింది. తేమ శాతం 8-12 శాతం మధ్య ఉన్నప్పటికీ ఆదోని మార్కెట్ యార్డుకు తీసుకెళితే రూ.37,200 వచ్చింది. రూ.2.63 లక్షల వరకు నష్టపోయాడు. ఖరీఫ్‌లో యూరియా దొరక్క చాలా ఇబ్బంది పడ్డామని, కాంప్లెక్స్ ఎరువు బస్తా కూడా రూ.2 వేలకు బ్లాకులో కొన్నట్లు ఆయన వాపోతున్నాడు. మరి ఏం ముఖం పెట్టుకుని మా గ్రామాలకు వస్తారు? అని నాగేంద్రయ్య మండిపడుతున్నారు.

రైతు ఆత్మహత్య చేసుకుని 8 నెలలైనా సాయం ఊసేలేదు

ఈ ఫొటోలోని వ్యక్తి పేరు రామాంజనేయులు. కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం ఐరన్‌బండ గ్రామానికి చెందిన సన్నకారు రైతు. ఈయనకు సొంత భూమి 1.80 ఎకరాలు ఉండగా, మరో 3 ఎకరాలు కౌలుకు తీసుకుని ఉల్లి, మిరప, వేరుశనగ తదితర పంటలు సాగు చేశారు. రెండేళ్లుగా సాగు కోసం బ్యాంకులు, ప్రైవేట్ వ్యక్తుల వద్ద రూ.12లక్షలు అప్పు తెచ్చారు. పంటలు పండకపోవడం, అప్పులు తీర్చే మార్గం కనిపించకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఈ ఏడాది ఏప్రిల్ 11న పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నారు. రామాంజనేయులుకు భార్య వీరేశమ్మ, కూతురు మమతాంజలి (16), కుమారుడు ప్రవీణ్‌కుమార్(14) ఉన్నారు. తండ్రి చనిపోవడంతో పిల్లల చదువులు అస్తవ్యస్తంగా మారాయి. సాయం చేయాలని వీరేశమ్మ కలెక్టర్‌ను కలిసినా ప్రయోజనం లేదు. రామాంజనేయులు మృతిచెంది 8 నెలలైనా ఇప్పటికీ త్రీ మెన్ కమిటీ విచారణ పెండింగ్‌లోనే ఉంది. ఈ కుటుంబానికి అన్నదాతా సుఖీభవ సాయం కూడా దక్కలేదు. దీంతో పెద్ద దిక్కును కోల్పోయి, ప్రభుత్వ సాయం అందక ఈ కుటుంబం అల్లాడుతోంది.

వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో రైతులకు జరిగిన లబ్ధి..

పథకం	రైతులు (లక్షల్లో)	సాయం (రూ.కోట్లల్లో)
వైఎస్సార్ రైతు భరోసా	53.58	34,378.16
వైఎస్సార్ ఉచిత పంటల బీమా	54.48	7,802.05
పంట నష్టపరిహారం (ఇన్‌పుట్ సబ్సిడీ)	34.41	3,261.60
వైఎస్సార్ సున్నా వడ్డీ రాయితీ	84.67	2,050.53
ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ	54,072 కనెక్షన్స్	3,393.93

పంటల కొనుగోలు	రైతులు (లక్షల్లో)	పరిమాణం (లక్షల టన్నుల్లో)	విలువ (రూ.కోట్లల్లో)
ధాన్యం కొనుగోళ్లు	39.05	353.22	68,110.11
ఇతర పంటల కొనుగోలు	6.20	21.73	7,757.09

ఆధార్ లింకు కాలేదని విద్యుత్ సబ్సిడీ ఎత్తేశారు

నేను 15 ఏళ్లుగా చేపలు, రొయ్యల చెరువులు చేస్తున్నా. మొదట్లో డీజిల్ ధర తక్కువగా ఉండటంతో ఆయిల్ ఇంజిన్లతో ఏరియేటర్ల ద్వారా రొయ్యలు, చేపలకు ఆక్సిజన్ అందించేవాళ్లం. డీజిల్ ధరలు పెరగడంతో పదేళ్లుగా విద్యుత్ వినియోగిస్తున్నాం. 2018 నుంచి వనామీ రొయ్యలకు వైట్ స్పాట్, విబ్రియో, ఈహెచ్‌పీ, వైట్ గట్ తదితర వైరస్‌లు సోకటంతో తీవ్ర నష్టాలు వచ్చి అప్పులపాలయ్యాం. కరెంటు కూడా యూనిట్‌కు రూ.3చొప్పున నెలకు సుమారు రూ.40వేలు బిల్లు వచ్చేది. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన వెంటనే 2019లో మా ఆక్వా రైతుల కష్టాలను చూసి యూనిట్ విద్యుత్‌ను సబ్సిడీపై రూ.1.50లకే ఇచ్చారు. దీంతో నాలాంటి ఆక్వా రైతులకు చాలా మేలు కలిగింది. చంద్రబాబు 2024లో ముఖ్యమంత్రి అయ్యాక నా ఆధార్‌తో విద్యుత్ కనెక్షన్ లింకు కాలేదని సబ్సిడీ ఎత్తేశారు. ఒకవైపు యూనిట్‌కు రూ.3లు చొప్పున విద్యుత్ భారం, మరోవైపు చేపలు, రొయ్యల ధరలు, లీజులు పెరిగిపోయి మళ్లీ అప్పులే మిగులుతున్నాయి.

–పెచ్చెట్టి నాగ పెంటయ్య, ఆక్వా రైతు, ఎల్‌వీఎన్ పురం, పశ్చిమగోదావరి జిల్లా

ఆస్పత్రిలో డాక్టర్ లేరు.. మందుల్లేవు.. గొర్రెలకు నేనే నాటు వైద్యం చేస్తున్నా

మాది ప్రకాశం జిల్లా మర్రిపూడి. గొర్రెలు మేపుకొని జీవనం సాగిస్తున్నా. ఇటీవల జీవాలకు జబ్బు చేయడంతో మర్రిపూడిలోనే ఉన్న పశువుల ఆస్పత్రికి తీసుకెళ్లా. అక్కడ డాక్టర్ లేరు. సిబ్బంది మాత్రం జీవాలను చూసి మందులు లేవని చెప్పారు. అందువల్ల నేనే జీవాలకు నాటు వైద్యం చేస్తున్నా. కాళ్లకు పుండ్లు పడి నడవలేని స్థితిలో ఉన్న గొర్రెలను ఇంటి వద్దే వదిలేసి నేను పొలం పనులకు వెళ్తున్నా. జీవాలకు జబ్బు చేయడంతో ఒక్కొక్కటిగా చనిపోతున్నాయి. నాకు 80 గొర్రెలు ఉన్నాయి. గత నెల రోజుల వ్యవధిలో నాలుగు గొర్రెలు చనిపోయాయి. రేపు ఏమవుతుందో అని భయంతో బతుకున్నా. ఎన్నిసార్లు పశువుల ఆస్పత్రికి వెళ్లినా మందుల్లేవంటున్నారు.

– దుద్దుకుంట వెంకటేశ్వరరెడ్డి, గొర్రెలకాపరి, మర్రిపూడి, ప్రకాశం జిల్లా

అన్నదాతా సుఖీభవ.. రెండో ఏడాది మొండి చెయ్యి

మా ఊళ్లో 1.40 ఎకరాల్లో పంటలు సాగు చేసుకుంటున్నాను. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏటా వైఎస్సార్ రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం అందుకున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత నాకు గత ఏడాది అన్నదాతా సుఖీభవ పథకం డబ్బులు పడలేదు. వ్యవసాయ శాఖ, సచివాలయ అధికారులను అడిగితే, నా భూమికి సంబంధించిన పత్రాలు అడిగారు. అవి అందజేసినా గత ఏడాది రావాల్సిన రూ.7 వేలు రాలేదు. ఇటీవల విడుదల చేసిన అన్నదాతా సుఖీభవ-పీఎం కిసాన్ పథకం సొమ్ము కూడా నాకు రాలేదు. వ్యవసాయాధికారులను అడిగితే సరైన సమాధానం లేదు. వైఎస్ జగన్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతుకు ఏదైనా సమస్య వస్తే మా ఊరిలోనే సచివాలయం, రైతు భరోసా కేంద్రాల్లో పరిష్కారం చూపేవారు. ప్రస్తుతం జిల్లా అధికారులను అడిగినా ప్రయోజనం కనిపించడం లేదు.

– ఇనకొండ సత్యనారాయణ, రైతు, సిరివాడ, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా

అమూల్ లేక నెలకు రూ.6వేలు నష్టం

నాకున్న ఐదు ఆవులు పూటకు 20 లీటర్ల పాలిస్తాయి. ఉదయం, సాయంత్రం కలిపి 40 లీటర్ల పాలు అమ్ముతాను. ఎంతోకాలం హెరిటేజ్, శ్రీజ వంటి డెయిరీలకు అమ్మినా ఒక లీటరు పాలకు రూ.35 పైన ఎప్పుడూ ఇవ్వలేదు. అంత తక్కువ ఇస్తే ఎలాగని అడిగితే పాలలో వెన్న శాతం తక్కువగా ఉందన్నారు. అదే పాలను అమూల్ డెయిరీ డెయిరీ వాళ్లకు ఇచ్చినప్పుడు లీటరుకు రూ.38 నుంచి రూ.40 ఇచ్చారు. అమూల్ వల్ల ఒక లీటరుకు రూ.3 నుంచి రూ.5 వరకు అదనంగా రావడంతో 40 లీటర్లకు రోజుకు రూ.200 వరకు అదనపు లాభం వచ్చేది. ఈ ప్రభుత్వం వచ్చాక అమూల్‌ను లేకుండా చేయడంతో రోజుకు రూ.200 లెక్కన నెలకు రూ.6 వేలు వరకు నష్టపోతున్నా. అయినా ఏమీ చేయలేక శ్రీజ డెయిరీ వాళ్లకు పాలు అమ్ముకుంటున్నా. – రాజమ్మ, మహిళా పాడిరైతు, చిన్నగొట్టిగల్లు, తిరుపతి జిల్లా

అప్పుల బాధ భరించలేక మా ఆయన ఉరి పోసుకున్నాడు

మామిడి... మటాష్

ఎక్కడ: తిరుచానూరు మండీ, తిరుపతి జిల్లా

చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఈ ఏడాది పల్ప్ ఫ్యాక్టరీలు, దళారీలు కలిసి ధరలు భారీగా తగ్గించేయడంతో తిరుచానూరు మండీలో రైతులు పారబోసిన మామిడి కాయలు (ఫైల్)

30 ఏళ్లలో ఏనాడూ ఇంత నష్టం చూడలేదు

నేను 30 ఏళ్లుగా మామిడి సాగు చేస్తున్నా. ఏటా నాకు ఉన్న మూడు ఎకరాల మామిడితో టకు రూ.70వేల వరకు పెట్టుబడి పెడతాను. ఎకరానికి 5 టన్నుల వరకు మామిడి దిగుబడి వచ్చేది. మూడు ఎకరాలకు 15 టన్నులు విక్రయిస్తే సుమారు రూ.3లక్షల వరకు ఆదాయం వచ్చేది. గతేడాది టన్ను రూ.4వేలు కూడా పలకలేదు. మామిడి దిగుబడి పల్ప్ ఫ్యాక్టరీలకు తోలేందుకు కూడా గిట్టుబాటు కాలేదు. చేసేదేమి లేక మూడు ఎకరాల్లో ఉన్న మామిడి చెట్లను పూర్తిగా కొట్టేయాల్సి వచ్చింది. చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి వచ్చింది. – దొరస్వామిరెడ్డి, గోకులాపురం, రామచంద్రాపురం మండలం, తిరుపతి జిల్లా

అరటి రైతు కష్టాలు అనంతం

ఎక్కడ: చందన గ్రామం, యాడికి మండలం, అనంతపురం జిల్లా



అరటి ధరలు భారీగా పతనమవడంతో మార్కెట్‌కు తీసుకువెళితే రవాణా ఖర్చులు దండగని అనంతపురం జిల్లా యాడికి మండలం చందన గ్రామంలో మేకలు, గొర్రెలకు మేతగా వదిలేసిన అరటి గెలలు (ఫైల్)

ప్రభుత్వం పట్టించుకోవడం లేదు

నేను ఏడు ఎకరాల్లో అరటి సాగు చేశాను. పెట్టుబడి కింద రూ.6 లక్షలకు పైగా ఖర్చు చేశాను. 140 టన్నులకు వరకు దిగుబడి వచ్చింది. అందులో 20 టన్నులు మాత్రమే కొన్నారు. మిగతాది కొనడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. అరటి రైతుల గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దిక్కు తోచక పంటను వదిలేయాల్సి వస్తోంది. కూలీ ఖర్చులు కూడా దండగే.
– నాగమునిరెడ్డి, కేశవరాయునిపేట, యాడికి మండలం, అనంతపురం జిల్లా

పత్తి రైతు నెత్తిన సర్కారు నిర్లక్ష్యపు కత్తి

ఎక్కడ: పెదకూరపాడు, పల్నాడు జిల్లా

పత్తికి ధర లేకపోవడంతో పల్నాడు జిల్లా పెదకూరపాడులో పత్తిపంటను దున్నేస్తున్న రైతు మాబు(ఫైల్)

భగవంతుడే కాపాడాలి

నా పేరు జూపూడి బాబు. వీరులపాడు మండలం నందలూరు గ్రామంలో 8 ఎకరాల పొలం కౌలుకు తీసుకుని పత్తి పంట సాగుచేశా. మోంథా తుపాను వల్ల పత్తి పూర్తిగా దెబ్బతింది. కేవలం మూడు క్వింటాళ్ల మాత్రమే దిగుబడి వచ్చింది. కూలీల ఖర్చులు కూడా రాలేదు. భూయజమానికి కౌలు కొంత మాత్రమే చెల్లించా. పూర్తిగా చెల్లిద్దామంటే వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు. ప్రభుత్వం పత్తి పంట దెబ్బతిన్న రైతులకు పంట నష్ట పరిహారం ఇస్తామంది. ఇంత వరకు ఒక్క రూపాయి రాలేదు. అధికారులను అడిగితే మాకేం తెలియదు అంటున్నారు. ఏం చేయాలో తోచటం లేదు. ఆ భగవంతుడే కాపాడాలి.
– జూపూడి బాబు, కౌలు రైతు నందలూరు గ్రామం వీరులపాడు మండలం, ఎన్టీఆర్ జిల్లా

రైతును గాలికొదిలి... చంద్రబాబు దొంగజపం!

అదునులో విత్తనాలు ఇవ్వలేదు.. సీజన్‌కు ముందు పెట్టుబడి సాయం అందించలేదు... అయినా అష్టకష్టాలు పడి నాట్లు వేస్తే ఎరువులు కరువు.. అప్పు చేసి వారం పది రోజులు దుకాణాల ముందు తిప్పలు పడి ఎరువులు తెచ్చి పంటలు పండించినా... పంట చేతికొచ్చే సమయంలో విపత్తులు అన్నదాతల వెన్నువిరిచాయి. ఆదుకోవాల్సిన చంద్రబాబు ప్రభుత్వం అడ్డగోలుగా మాయమాటలతో మోసం చేసింది. ఫలితంగా 18నెలల నుంచి ఒక్క పంటకు గిట్టుబాటు ధరలేదు. రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోయారు. ఆపద వేళ అండగా నిలవని చంద్రబాబు... ఇప్పుడు 'రైతు కోసం' అంటూ సరికొత్త దొంగ జపానికి తెరతీశారని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. చంద్రబాబు మోసానికి... రైతుల కష్టాలకు ప్రతీక ఈ దృశ్యాలు.

– సాక్షి నెట్‌వర్క్

పొగాకు రైతులకు నిలువునా దగా

ప్రదేశం: వెల్లంపల్లి, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా

పొగాకు ధరలు దిగజారిపోవడంతో ఖర్చులకు కూడా వచ్చే పరిస్థితి లేదంటూ జూన్ 26వ తేదీన ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం వెల్లంపల్లి వద్ద జాతీయ రహదారిపై పొగాకును తగలబెడుతూ నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు (ఫైల్)

70 క్వింటాలకు ఒకటిన్నర క్వింటా మాత్రమే కొన్నారు

నేను గత సీజన్‌లో నాలుగున్నర ఎకరాల్లో నల్ల బర్లీ పొగాకు సాగు చేశా. 70 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. రైతు భరోసా కేంద్రంలో నా దగ్గర అమ్మకానికి 70 క్వింటాళ్ల ఉన్నట్లు రాయించా. నా పేరుతో 20 క్వింటాలు కొనుగోలు చేస్తామని మెసేజ్ వచ్చింది. ఎంతో ఆశతో 20 క్వింటాలు తీసుకొని కొనుగోలు కేంద్రానికి వెళితే ఒకటిన్నర క్వింటా మాత్రమే కొన్నారు. ఆకు బాగా లేదంటూ తిప్పి పంపారు. ఆకు మంచిది అయినా కొనలేదు. అధికార పార్టీ నాయకులు సిఫారసు చేసిన రైతుల దగ్గర నాసి రకం ఆకు కూడా కొన్నారు.
–కాసు సుబ్బారెడ్డి, పొగాకు రైతు, పావులూరు గ్రామం, ఇంకొల్లు మండలం, పర్చూరు నియోజకవర్గం, బాపట్ల జిల్లా

టమాటా.. ధర ఢమాల్

ఎక్కడ: ప్యాపిలి, నంద్యాల జిల్లా

మార్కెట్‌లో 25 కిలోల బాక్సు రూ.100కు కూడా కొనుగోలు చేయడం లేదని పొలాల్లోనే పశువులకు వదిలేసిన టమాటా పంట (ఫైల్)

అప్పులే మిగిలాయి

రెండు ఎకరాల్లో టమాట సాగు చేశా. పెట్టుబడికి రూ.70 వేలకు పైగా ఖర్చు అయ్యింది. దిగుబడి బాగా రావడంతోపాటు కాయలు కూడా నాణ్యతతో ఉన్నాయి. మంచి ధర వస్తే అప్పులు తీరిపోతాయని, కాస్త డబ్బులు చేతికి వస్తాయని ఎంతో ఆశించా. సెప్టెంబర్ 15వ తేదీ ప్యాపిలి టమాటా మార్కెట్‌కు సరుకును తీసుకుళ్లగా, 25 కిలోల బాక్సు కేవలం రూ.100కి తీసుకున్నారు. రూ.70 వేలు ఖర్చు చేస్తే కేవలం రూ.10 వేలు చేతికి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం టమాటా రైతులను ఏమాత్రం ఆదుకోలేదు.
– రామాంజనేయులు, కలచట్ల, ప్యాపిలి మండలం, నంద్యాల జిల్లా

మొక్కజొన్న రైతులు రోడ్డుపాలు



ఎక్కడ: ఆత్మకూరు, నంద్యాల జిల్లా

ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం, మార్కెట్‌లో ధర లేకపోవడంతో నంద్యాల జిల్లా ఆత్మకూరులో రోడ్డు పక్కనే ఆరబెట్టిన మొక్కజొన్న పంట (ఫైల్)

నాడు ఎరువులు అందక... నేడు పంటను కొనక..

ఆరు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశాను. ఎకరాకు రూ.20 నుంచి రూ.30వేల వరకు పెట్టుబడులు పెట్టాడు. ప్రభుత్వం సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించలేదు. అయినా అష్టకష్టాలు పంటలు సాగు చేశా. కంటికి రెప్పలా కాపాడుకున్న పంటను మోంథా తుపాను తడిసి ముద్దచేసింది. కళ్లల్లో ఉన్న మొక్కజొన్నకు రెండు రోజుల్లోనే మొలకలు వచ్చాయి. మార్కెట్‌లో కొనే వారు లేక, ప్రభుత్వం సాయం అందక అల్లాడుతున్నాం.
– దూదేకుల మస్తాన్, గడివేముల, నంద్యాల జిల్లా

బత్తాయి రైతుల బాధ పట్టని చంద్రబాబు



ఎక్కడ: లింగాల, వైఎస్సార్ కడప జిల్లా

వైఎస్సార్ జిల్లా లింగాలలోని గంగాదేవి పాలంలో పీకి వేస్తున్న చీనీ చెట్లు (ఫైల్)

తోటలే కొట్టేస్తున్నారు

ప్రస్తుతం చీనీ(బత్తాయి) కాయలకు గిట్టుబాటు ధర లభించడం లేదు. ఎన్నో ఏళ్లుగా మా గ్రామంలో చీనీ తోటలను పెద్ద ఎత్తున సాగు చేస్తున్నాం. గతంలో కంటే ప్రస్తుతం చీనీకి పెట్టుబడి పెరిగిపోయింది. కానీ మార్కెట్‌లో మాత్రం గిట్టుబాటు ధర లేదు. ఒక్కసారిగా ధర తగ్గిపోతుండడం, పెట్టుబడులు కూడా రాకపోవడంతో ఇప్పటికే చాలా మంది ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. కొన్నిచోట్ల తోటలను కొట్టేస్తున్నారు.
– సుదర్శన్‌రెడ్డి, కోమటికుంట్ల గ్రామం, పుట్లూరు మండలం, అనంతపురం జిల్లా

మొలకెత్తిన ధాన్యం...

ఎక్కడ: ముస్తాపురం, అనంతసాగరం మండలం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

మోంథా తుపాను వల్ల తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం అనంతసాగరం మండలం ముస్తాపురంలో జాతీయ రహదారిపై ఆరబెట్టిన రైతులు (ఫైల్)

పెట్టుబడి ఖర్చులూ రాలేదు

ఈ ఖరీఫ్ సీజన్‌లో 10 ఎకరాలు కౌలుకు తీసుకుని ఎంటీయూ 1010 రకం వరి సాగు చేశా. ఎకరాకు రూ.30 వేలు చొప్పున సుమారు రూ.3 లక్షల వరకు పెట్టుబడి పెట్టాను. తుపాను వల్ల పంట దెబ్బతిని 27 పుట్ల ధాన్యం దిగుబడి వచ్చింది. ఇంకా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. అయినా 1010 రకం ధాన్యం కొనుగోలు చేయడం లేదని వ్యవసాయ శాఖాధికారులు చెప్పడంతో దళారులకు పుట్టి రూ.14,500 లెక్కన అమ్ముకోవాల్సి వచ్చింది. కౌలుకు కొంత ధాన్యం ఇవ్వగా 17 పుట్లు అమ్మాను. కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా రాలేదు.
– గురించర్ల వెంకటరమణారెడ్డి, మనుబోలు గ్రామం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఉల్లి రైతు కంట కన్నీరు

ఎక్కడ: మార్కెట్ యార్డ్, కర్నూలు

క్వింటా రూ.200లకు కూడా కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ముందుకు రాకపోవడం, ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులోనే రైతులు పడేసిన ఉల్లిపాయలు (ఫైల్)

చంద్రబాబు ఇస్తానన్న రూ.20వేలు ఇవ్వలేదు

ఈ ఏడాది ఖరీఫ్‌లో రెండు ఎకరాల్లో ఉల్లి సాగు చేశా. సాగు ఖర్చులు రూ.1.50 లక్షలు అయ్యాయి. ఉల్లి పెరికి గడ్డలు కోయడానికి ఎకరాకు రూ.40 వేల వరకు ఖర్చు అవుతోంది. ఎకరాకు 40 క్వింటాళ్ల కూడా వచ్చే అవకాశం ఉంది. వ్యాపారులు క్వింటా ఉల్లి రూ.300కు కొంటామని చెప్పారు. క్వింటాలు రూ.300 ప్రకారం అమ్మినా వచ్చేది రూ.12,000 మాత్రమే. ఉల్లిగడ్డలు కోయడానికి, గోతాలకు రూ.40వేలు వరకు ఖర్చవుతుంది. ఉల్లి కోసి అమ్మడం వల్ల మరో రూ.28వేలు ఖర్చవుతుంది. అందువల్లే ఉల్లి పంటను టిల్లర్‌తో భూమిలోనే కలిపేశాను. ఎకరాకు రూ.20 వేలు పరిహారం ఇస్తామని సీఎం చంద్రబాబు చెప్పినా పైసా ఇవ్వలేదు. – పులికొండ, రైతు, చిన్నహుల్తి గ్రామం, పత్తికొండ మండలం, కర్నూలు జిల్లా

భద్రతా మండలిలో సంస్కరణలు అత్యవసరం

ఐబీఎస్‌ఏ సదస్సులో ప్రధాని మోదీ స్పష్టీకరణ

సమావేశంలో చిరునవ్వులు చిందిస్తున్న మోదీ, రమఫోసా

జోహన్నెస్‌బర్గ్: ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టడం ఇకపై ఎంతమాత్రం ఐచ్ఛికం కాదని.. అత్యవసరమని ప్రధాని నరేంద్ర మోదీ తేల్చిచెప్పారు. అంతర్జాతీయ సంస్థల్లో మార్పులు తీసుకురావాల్సిందేనని అన్నారు. దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో ఆదివారం ఇండియా–బ్రెజిల్–దక్షిణాఫ్రికా అధినేతల సదస్సులో ఆయన మాట్లాడారు. నేడు ప్రపంచ దేశాల మధ్య విభజనలు, అడ్డుగోడలు కనిపిస్తున్న తరుణంలో తమ కూటమి ఐక్యత, సహకారం, మానవతా సందేశాన్ని ఇస్తోందని తెలిపారు. మూడు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి ఐబీఎస్‌ఏ జాతీయ భద్రతా సలహాదారుల సదస్సు నిర్వహించాలని మోదీ ప్రతిపాదించారు. ఉగ్రవా దంపై పోరాటంలో సహకారం పెంచుకోవాలని కోరారు. ఉగ్రవాదం వంటి కీలకమైన అంశాలపై ద్వంద్వ ప్రమాణాలకు తావులేదని తేల్చిచెప్పారు. ఐబీఎస్‌ఏ సదస్సులో మోదీతోపాటు దక్షిణాఫ్రికా అధినేత సిరిల్ రమఫోసా, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా పాల్గొన్నా రు.

మానవ కేంద్రిత అభివృద్ధిలో టెక్నాలజీ పాత్ర అత్యంత కీలకమని మోదీ ఉద్ఘాటించారు. యూపీఐ, కోవిన్ లాంటి ఆరోగ్య వేదికలు, సైబర్ సెక్యూరిటీ నిబంధనలు, మహిళల సారథ్యంలోని టెక్నాలజీ కార్యక్రమాలను పంచుకోవడానికి 'ఐబీఎస్‌ఏ డిజిటల్ ఇన్నోవేషన్ అలయెన్స్' ఏర్పాటు చేసుకుందామని మోదీ ప్రతిపాదించారు. 40 దేశాల్లో విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, సోలార్ విద్యుత్ వంటి కార్యక్రమాల కోసం ఐబీఎస్‌ఏ నిధులు అందజేస్తున్నందుకు ఆయన ప్రశంసల వర్షం కురిపించారు. వాతావరణ మార్పులను తట్టుకొని పంటల దిగుబడి సాధించే విధానాల కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసుకుందామని చెప్పారు. తృణధా న్యాలు, ప్రకృతి వ్యవసాయం, విపత్తుల నిర్వహణ, గ్రీన్ ఎనర్జీ, సంప్రదాయ ఔషధాలు, ఆరోగ్య భద్రత వంటి విషయాల్లో మూడు దేశాల మధ్య పరస్పర సహకారానికి మరిన్ని అవకాశాలు ఉన్నాయని ప్రధానమంత్రి స్పష్టంచేశారు.

వివిధ దేశాల అధినేతలతో సమావేశం

ప్రధాని మోదీ ఆదివారం జోహన్నెస్‌బర్గ్‌లో బిజిబిజీగా గడిపారు. వరుసగా సమావేశాల్లో పాల్గొన్నారు. కెనడా ప్రధాని కార్నీ, జపాన్ ప్రధాని తకాయిచీ, ఇటలీ జార్జియో మెలోనీ, జమైకా ప్రధాని హోల్నెస్, నెదర్లాండ్స్ ప్రధాని డిక్ స్కూఫ్‌తో మోదీ సమావేశమయ్యారు. వ్యాపారం, వాణిజ్యం, పెట్టుబడులు, కీలక రంగాల్లో పరస్పర సహకారంపై వారితో చర్చించారు. ఐఎంఎఫ్ ఎండీ క్రిస్టలీనా జార్జివాతోనూ మోదీ భేటీ అయ్యారు. మోదీ ఆది వారం దక్షిణాఫ్రికా పర్యటన పూర్తిచేసుకొని స్వదేశానికి బయలుదేరారు.

రమఫోసాతో మోదీ భేటీ

జీ20 సదస్సు సందర్భంగా దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసాతో ప్రధాని మోదీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వ్యాపారం, వాణిజ్యం, మైనింగ్, అరుదైన ఖనిజాలు, కృత్రిమ మేధ, ఆహార భద్రత వంటి రంగాల్లో పరస్పర సహకారంపై విస్తృతంగా చర్చించారు. భారత్–దక్షిణాఫ్రికా సంబంధాల్లో పురోగతిని సమీక్షించారు. జీ20 కూటమికి విజయవంతంగా సారథ్యం వహిస్తున్నందుకు రమఫోసాకు మోదీ అభినందనలు తెలియజేశారు. మరోవైపు ఇండియా–దక్షిణాఫ్రికా మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు జరిగాయి. జీ20 సదస్సు నిర్వహించడానికి మద్దతు ఇచ్చినందుకు మోదీకి రమఫోసా ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తమకు కష్టమైన పని అప్పగించారని చెప్పారు. ఈ పని చేయలేక బహుశా పారిపోయి ఉండేవాళ్లం కావొచ్చు అని రమఫోసా వ్యాఖ్యానించడంతో సమావేశంలో నవ్వులు విరిశాయి. జీ20 సదస్సుకు ఎలా ఆతిథ్యం ఇవ్వాలో భారత్‌ను చూసి నేర్చుకున్నామని ఆయన చెప్పారు.

ఏఐ దుర్వినియోగాన్ని అడ్డుకోవాల్సిందే | సాక్షి ప్లస్ ఈ-పేపర్‌లో

సీజేఐగా నేడు జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

సాక్షి, న్యూఢిల్లీ: దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణం చేయనున్నారు. ఆదివారం సాయంత్రం రిటైరైన జస్టిస్ బీఆర్ గవాయ్ స్థానంలో బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగే ఈ కార్యక్రమానికి పలు ప్రత్యేకతలున్నాయి. మొదటిసారిగా ఆరు దేశాల ప్రధాన న్యాయమూర్తులు పాల్గొననున్నారు. భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్ శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు, కుటుంబ సభ్యులతో కలిసి హాజరవుతారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ నిలిచిపోనున్నారు.

సాధారణ లాయర్ నుంచి...

అక్టోబర్ 30వ తేదీన సీజేఐగా నియమితులైన జస్టిస్ సూర్యకాంత్ సుమారు 15 నెలలపాటు బాధ్యతల్లో కొనసాగుతారు. 65వ ఏట ప్రవేశించనున్న జస్టిస్ సూర్యకాంత్ 2027 ఫిబ్రవరి 9వ తేదీన రిటైరవుతారు. హరియాణాలోని హిసార్ జిల్లాలో 1962 ఫిబ్రవరి 10వ తేదీన మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. కురుక్షేత్ర వర్సిటీ నుంచి ఎంఏ లాలో డిస్టింక్షన్ సాధించారు. అనంతరం జస్టిస్ కాంత్ చిన్న పట్టణంలో లాయర్‌గా ప్రస్థానం ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదుగుతూ అత్యున్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తి స్థాయికి చేరుకున్నారు. అంతకు ముందు, ఆయన పంజాబ్ హరియాణా హైకోర్టు, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టుల్లో పనిచేశారు.

ఆరు దేశాల అతిథులు వీరే..

1. భూటాన్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లియోన్పో నార్బు త్షెరింగ్, ఆయన భార్య ల్హాడెన్ లోటే.
2. కెన్యా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మార్తా కూమ్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుసాన్ నజోకి ఎన్‌డుంగు.
3. మలేషియా ఫెడరల్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ టాన్ శ్రీ దాతుక్ నళిని పద్మనాథన్, ఆయన భార్య పసుపతి శివప్రకాశం.
4. మారిషస్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీబీ రెహనా ముంగ్లి, ఆయన కుమార్తె రిబెక్కా హన్నా బీబీ గుల్బుల్.
5. నేపాల్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రకాష్ మాన్ సింగ్ రౌత్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సప్నాప్రధాన్ మల్లా, ఆయన భార్య అశోక్ బహదూర్ మల్లా. నేపాల్ న్యాయ శాఖ మంత్రి అనిల్ కుమార్ సిన్హా, భార్య ఉర్సిలా సిన్హా.
6. శ్రీలంక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పి.పద్మన్ సురసేన, భార్య సెపాలికా సురసేన. న్యాయమూర్తి జస్టిస్ ఎస్.ఎస్. తురైరాజా, భార్య శశికళ తురైరాజా. మరో న్యాయమూర్తి జస్టిస్ ఏహెచ్ ఎండీ నవాజ్ దంపతులు.

పాఠశాల సమీపంలో పేలుడు పదార్థాలు

చంపావత్: ఉత్తరాఖండ్ రాష్ట్రం అల్మోరా జిల్లాలోని ఓ పాఠశాల సమీపంలో ఏకంగా 161 జిలెటిన్ స్టిక్స్ లభించడం తీవ్ర కలకలకం సృష్టించింది. దాబ్రా పట్టణంలోని సాల్ట్ ఏరియాలో ఉన్న ప్రభుత్వ పాఠశాల సమీపంలో చెట్ల పొదల్లో అనుమానాస్పదంగా పడి ఉన్న కొన్ని ప్యాకెట్లను ప్రిన్సిపల్ సుభాష్ సింగ్ ఈ నెల 21వ తేదీన గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ముందు జాగ్రత్తగా డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్‌ను రంగంలోకి దించారు. పలు ప్యాకెట్లలో మొత్తం 161 జిలెటిన్ స్టిక్స్ ఉన్నట్లు గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఈ పేలుడు పదార్థాలకు ఉగ్రవాదులకు సంబంధించినవి కావని ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు పోలీసులు ఆదివారం ప్రకటించారు.

'చండీగఢ్'పై కేంద్రం పీఛేముడ్!

- 'ఆర్టికల్ 240' పరిధిలోకి తేవడం ప్రతిపాదనే
- ఇంకా తుది నిర్ణయమేమీ తీసుకోలేదన్న కేంద్రం

న్యూఢిల్లీ: పంజాబ్, హరియాణా రాష్ట్రాల ఉమ్మడి రాజధాని, కేంద్రపాలిత ప్రాంతం చండీగఢ్‌ను పూర్తిస్థాయిలో తన అధీనంలోకి తీసుకునే అంశంపై మోదీ సర్కారు వెనక్కు తగ్గింది. విపక్షాల విమర్శల జడివాన, ఇంటాబయటా వెల్లువెత్తుతున్న వ్యతిరేకతకు తలొగ్గింది. చండీగఢ్‌ను ఆర్టికల్ 240 పరిధిలోకి తీసుకొచ్చే ఉద్దేశమేదీ లేదంటూ వివాదానికి తెరదించే ప్రయత్నం చేసింది. ''అది కేవలం ప్రతిపాదన మాత్రమే. పంజాబ్‌లో చట్టాలు చేసే ప్రక్రియను మరింత సులభతరం చేయడం మాత్రమే దీని వెనక ఉన్న ఏకైక ఉద్దేశం. అప్పుడు కూడా పంజాబ్, హరియాణా రాష్ట్రాలకు, వాటి రాజధాని హోదాలో చండీగఢ్‌కు ప్రస్తుతమున్న సాంప్రదాయిక ఒప్పందాలు, స్థితిగతుల్లో ఏ విధంగానూ మార్పుచేర్పులు చేసే ఆలోచన కేంద్రానికి ఎంతమాత్రమూ లేదు. చండీగఢ్ పాలన, దాని తాలూకు ప్రస్తుత పాలనాపరమైన నిర్మాణం తదితరాల్లో వేలు పెట్టే ఉద్దేశం కూడా లేదు. అంతేగాక ఈ ప్రతిపాదన ఇంకా కేంద్రం పరిశీలనలో మాత్రమే ఉంది. అంతే తప్ప దీనిపై ఎలాంటి తుది నిర్ణయమూ తీసుకోలేదు'' అని కేంద్ర హోం శాఖ ఆదివారం హడావుడిగా ఒక ప్రకటన విడుదల చేసింది. ''రాజకీయ పార్టీలతో పాటు అందరితోనూ అన్ని విధాలా విస్తృతంగా చర్చోపచర్చలు జరిపిన అనంతరమే ఈ విషయమై ఏ నిర్ణయమూ తీసుకోవడం జరుగుతుంది. అది కూడా అందరికీ అంగీకారయోగ్యంగా, చండీగఢ్ ప్రయోజనాలను పూర్తిస్థాయిలో పరిరక్షించేదిగానే ఉంటుంది. ఈ విషయమై ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు''అని చెప్పుకొచ్చింది. ఈ విషయమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో బిల్లుపెట్టే ఆలోచన కూడా లేదని హోం శాఖ ప్రకటన స్పష్టం చేసింది. చండీగఢ్‌ను ఆర్టికల్ 240 పరిధిలోకి తేవాలని కేంద్రం యోచిస్తున్నట్టు లోక్‌సభ, రాజ్యసభ తమ బులెటిన్లలో పేర్కొనడం, దానిపై పంజాబ్‌లోని పాలక పక్షమైన ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు కాంగ్రెస్ తదితర విపక్షాలన్నీ భగ్గుమనడం తెలిసిందే.

గవర్నరే పాలకుడు

1984 నుంచి పంజాబ్ గవర్నరే చండీగఢ్ పాలకునిగా వ్యవహరిస్తున్నారు. గతంలో ప్రధాన కార్యదర్శే చండీగఢ్ పాలకునిగా ఉండేవారు. తిరిగి ఆ పద్ధతినే పునరుద్ధరించేందుకు 2016లో మోదీ సర్కారు ప్రయత్నించింది. ఉన్నతాధికారిని పంజాబ్ పాలకునిగా నియమించింది. కానీ ఇప్పట్లాగే దానిపై రాజకీయంగా తీవ్ర విమర్శలు రేగడంతో వెనక్కి తగ్గింది.

బీజేపీకి అలవాటే: విపక్షాల ఎద్దేవా

తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం, వ్యతిరేకత రాగానే వెనక్కు తగ్గడం బీజేపీకి అలవాటేనని విపక్షాలు ఎద్దేవా చేశాయి. చండీగఢ్ విషయంలో కేంద్రం ప్రమాదకరమైన ఎత్తుగడ వేసిందని ఆప్ చీఫ్ కేజ్రీవాల్ దుయ్యబట్టారు. చండీగఢ్‌ను ఆర్టికల్ 240 పరిధిలో చేరిస్తే దానిపై పంజాబ్ సర్వహక్కులూ కోల్పోతుందని కేంద్ర మాజీ మంత్రి హర్‌సిమ్రత్ అన్నారు.

హైకమాండ్ చూసుకుంటుంది..!

కర్ణాటక సంక్షోభంపై కాంగ్రెస్ చీఫ్ ఖర్గే

సాక్షి, బెంగళూరు: కర్ణాటకలో రాజకీయ సంక్షోభంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మౌనం వీడారు. అక్కడి కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎం సిద్ధరామయ్య– డిప్యూటీ డీకే శివకుమార్ మధ్య జరుగుతున్న కుర్చీలాట సమస్యను పరిష్కరించడం తనవల్ల సాధ్యపడదని పరోక్షంగా విచారం వ్యక్తంచేశారు. 'మీరు (మీడియా) మూడ్రోజుల నుంచి ఇక్కడే ఉన్నారు. మిమ్మల్ని చూస్తే చాలా బాధేస్తోంది. ఎందుకంటే ఏ విషయం లేకుండా నేను చెప్పడం మంచిది కాదు. నా దగ్గర చెప్పేందుకు ఏమీలేదు' అని అన్నారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పిడి జరిగే పక్షంలో సీఎం రేసులో తాను కూడా ఉంటానని సీనియర్ మంత్రి జి. పరమేశ్వర్ ఆదివారం పేర్కొన్నారు.

మళ్లీ ప్రజల్లోకి విజయ్

- కాంచీపురంలో జిల్లాలో పార్టీ శ్రేణులు, ప్రజలతో సమావేశం
- ప్రజల సొమ్ము దోచుకుంటున్నారని డీఎంకేపై ఆగ్రహం

అభిమానులకు అభివాదం చేస్తున్న విజయ్

సాక్షి, చెన్నై: తమిళనాడులో తమిళగ వేట్రి కళగం (టీవీకే) పార్టీ అధ్యక్షుడు విజయ్ దాదాపు రెండు నెలల తర్వాత మళ్లీ ప్రజల మధ్యకు వచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఆదివారం కాంచీపురం జిల్లాలో పర్యటించారు. సుంగువారి ఛత్రంలో జరిగిన సమావేశంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అధికార డీఎంకేపై పరోక్షంగా విరుచుకుపడ్డారు. పెరియార్ ఈవీ రామస్వామి నాయకర్, అన్నాదురై పేర్లు చెబుతూ ప్రజల సంపదను స్వాహా చేస్తున్నారని విమర్శించారు. డీఎంకేలో పైనుంచి కిందిదాకా నేతలంతా సిండికేట్‌గా మారి అవినీతి చేయడమే పనిగా పెట్టుకున్నారని విజయ్ దుయ్యబట్టారు.

ప్రజలకు విద్య, పక్కా ఇల్లు, మోటార్ సైకిల్, కారు

వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లోవిజయ ఢంకా మోగించి అధికారంలోకి రాబోతున్నామని విజయ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలే టీవీకేను అధికారంలో కూర్చోబెట్టబోతున్నారని ప్రకటించారు. అధికారంలో రాగానే ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తామని వెల్లడించారు. టీవీకే మేనిఫెస్టోలో పొందుపర్చబోయే కొన్ని అంశాలను ప్రస్తావించారు. ప్రజలకు విద్య, పక్కా ఇల్లు, మోటార్ సైకిల్, కారు అందజేస్తామని స్పష్టంచేశారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని అన్నారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒక్కరు గాడ్యుయేషన్ వరకు చదుకోవాలని, శాశ్వత ఆదాయం ఉండాలని పేర్కొన్నారు. విద్యా రంగంలో పాఠ్య ప్రణాళికల్లో మార్పుల తెస్తామని, ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మారుస్తామని హామీ ఇచ్చారు.

ఎస్ఐఆర్ ఉద్దేశపూర్వక కుట్ర

అధికారం కోసం ప్రజాస్వామ్యం బలి • బీఎల్‌వోల మరణాలపై రాహుల్ గాంధీ ఆగ్రహం

సాక్షి, న్యూఢిల్లీ: ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 'ఎస్ఐఆర్)ను ఉద్దేశ పూర్వక కుట్రగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అధికారం కోసం ప్రజాస్వామ్యాన్ని బలిచేస్తున్నారని మండిపడ్డారు. బీఎల్‌వోల మరణాలపై ఆదివారం ఎక్స్‌లో వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు. 'ఎస్ఐఆర్ దేశవ్యాప్తంగా గందరగోళాన్ని సృష్టిస్తోంది. దీని ఫలితంగా మూడు వారాల్లో 16 మంది బీఎల్‌వోలు ప్రాణాలు తీసుకున్నారు. గుండెపోటు, ఒత్తిడి, ఆత్మహత్యలకు దారి తీశాయి. ఎస్ఐఆర్ సంస్కరణ కాదు, ఇది మోపబడిన నేరం. మన దేశం ప్రపంచం కోసం అత్యాధునిక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్నది. కానీ కేంద్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికీ కాగితపు అడవిని సృష్టించాలనే పట్టుదలతో ఉంది. ఎస్ఐఆర్ ఉద్దేశపూర్వక కుట్ర. పౌరులు ఇక్కడ వేధింపులకు గురవుతున్నారు. అనవసరమైన ఒత్తిడి కారణంగా బీఎల్‌వోల మరణాలను అనుకోకుండా జరిగిన నష్టంగా భావించి విస్మరిస్తున్నారు. ఇది వైఫల్యం కాదు, కుట్ర. అధికారాన్ని కాపాడుకోవడానికి ప్రజాస్వామ్యాన్ని బలి చేస్తున్నారు'అని రాహుల్ ఈసీ, కేంద్రంపై విరుచుకుపడ్డారు.

బీఎల్‌వోల పాలిట మృత్యుపాశం: ఖర్గే

వివిధ రాష్ట్రాల్లో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ బీఎల్‌వోల పాలిట మృత్యుపాశంగా మారుతోందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. పని భారం తట్టుకోలేక బీఎల్‌వోలు ప్రాణాలు తీసుకుంటుండటంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం ప్రేక్షకపాత్ర వహించడంపై ఆయన నిప్పులు చెరిగారు. గతంలో నోట్ల రద్దు, కరోనా లాక్‌డౌన్ నిర్ణయాలను ప్రజల మీద ఎలాగైతే రుద్దారో.. ఇప్పుడు 'ఎస్ఐఆర్'ను కూడా అలాగే ఎలాంటి ప్రణాళిక లేకుండా హడావుడిగా అమలు చేస్తున్నారని ఖర్గే మండిపడ్డారు. దేశవ్యాప్తంగా కేవలం 19 రోజుల్లోనే 16 మంది బీఎల్‌వోలు పని ఒత్తిడి కారణంగా మరణించారని, ఇవి ఇంకా కొనసాగుతున్నాయని ఖర్గే 'ఎక్స్'వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. ''క్షేత్రస్థాయి పరిస్థితులు చూస్తుంటే మరణాల సంఖ్య ఇంకా ఎక్కువే ఉంది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. కానీ ఈ కుటుంబాలకు న్యాయం చేసేదెవరు? బీజేపీ ఓట్ల చోరీ ఇప్పుడు ప్రాణాంతకంగా మారింది. అధికార దాహంతో రాజ్యాంగ సంస్థల అధికారులను ఆత్మహత్య చేసుకునేలా చేస్తున్నారు'అని విమర్శించారు.

ఎస్ఐఆర్ దెబ్బకు బంగ్లాదేశీయుల ఇంటిబాట

హకీంపూర్: భారత్–బంగ్లాదేశ్ మధ్య పశ్చిమబెంగాల్‌లోని ఉత్తర 24 పరగణాల జిల్లా హకీంపూర్ వద్ద ఉన్న బీఎస్ఎఫ్ బోర్డర్ పోస్టు ఇప్పుడు రద్దీగా మారిపోయింది. అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన బంగ్లాదేశీయులు నకిలీ పత్రాలతో ఏళ్లుగా హాయిగా గడిపారు. స్థానిక అధికారులు ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) చేపట్టడంతో అనధికారికంగా హకీంపూర్ పోస్టు మీదుగా తిరిగి బంగ్లాదేశ్ వెళ్లిపోయే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. సంచుల్లో లగేజీలతో, చిన్నారుల చేతుల్లో వాటర్ బాటిళ్లతో కుటుంబాలకు కుటుంబాలు బంగ్లా బాట పడుతున్నాయి. మమ్మల్ని మాయింటికి వెళ్లనివ్వండి అంటూ వారు జవాన్లను వేడుకుంటున్నారు. నవంబర్ మొదటి వారం నుంచి ఇదే పరిస్థితి కనిపిస్తోందని భద్రతా సిబ్బందితోపాటు స్థానికులు కూడా అంటున్నారు. ఎస్ఐఆర్ వల్లే అసాధారణస్థాయిలో వ్యతిరేక వలసలు మొదలయ్యాయంటున్నారు. వీళ్లలో చాలా మంది దళారుల సాయంతో ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఓటర్ ఐడీలు సంపాదించుకుని ఇక్కడే తిష్ట వేశారు. అయితే, ఎస్ఐఆర్ సిబ్బంది పాత ధ్రువీకరణ పత్రాలను పరిశీలిస్తున్నారు. వారు వేసే ప్రశ్నలకు సమాధానాలిచ్చి రిస్కు తీసుకోవడం, జైలుకు వెళ్లడం కంటే సొంతదేశం తిరిగివెళ్లి కొంతకాలం అక్కడే ఉండటమే ఉత్తమమని వీరంతా భావిస్తున్నారు. హౌరా పారిశ్రామిక ప్రాంతంలోని ధులగోరి, బిరాటి, న్యూ టౌన్, ఘుసురి వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉండే బంగ్లా దేశీయులు బోర్డర్ పాయింట్ వద్ద క్యూలు కడుతున్నారు. రోజుకు కనీసం 200 మందిని సరైన పత్రాలు లేవనే కారణంతో వెనక్కి పంపించి, నిర్బంధంలోకి తీసుకుంటున్నామని బీఎస్ఎఫ్ జవాన్లు తెలిపారు. ఇలాంటిది తామసలు ఊహించలేదంటున్నారు. 'వెనక్కి వెళ్లేవారు చూపే పత్రాలను పరిశీలించడం తప్పనిసరి. వాటిని జిల్లా అధికారులతోపాటు రాష్ట్ర పోలీసులకు పంపించాల్సి ఉంటుంది. అందుకు రెండు మూడు రోజుల సమయం తీసుకుంటోంది. దీంతో వారంతా అక్కడే మకాం వేస్తున్నారు'అని ఓ అధికారి చెప్పారు. వారికి ఆహారం అందజేస్తున్నామన్నారు. అయితే, బంగ్లాదేశీయుల రివర్స్ మైగ్రేషన్‌తో బెంగాల్ పోలీసులు సతమతమవుతున్నారు. సరైన పత్రాలు లేవనే కారణంతో నిర్బంధించిన వారిని జైళ్లలో పెట్టేందుకు సరైన వసతులు లేవు. అందుకే వారిని వదిలేస్తున్నామంటున్నారు.

పాక్ సింధూ ప్రాంతం భారత్‌లో కలిసిపోవచ్చు

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ: రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ విభజన జరిగినప్పటికీ పాకిస్తాన్‌లోని సింధూ ప్రాంతం నాగరికతపరంగా భారత్‌తో అనుసంధానమై ఉందంటూ ఎల్.కె.అద్వానీ చేసిన ప్రకటనను ప్రస్తావించారు. సరిహద్దులు మారిపోవచ్చని, సింధూ ప్రాంతం రేపు భారత్‌లో విలీనం కావొచ్చని పేర్కొన్నారు. ఢిల్లీలో ఆదివారం సింధీ సామాజికవర్గం సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. సింధూ నదిని హిందువులు పవిత్రమైన నదిగా భావిస్తుంటారని చెప్పారు. సింధూ ప్రాంతం ఇప్పుడు భారత్‌లో అంతర్భాగం కానప్పటికీ నాగరికతపరంగా ఎప్పటికీ భారత్‌లో భాగంగానే ఉంటుందని తేల్చిచెప్పారు. సింధూ నది కూడా మనదే అవుతుందని స్పష్టంచేశారు. రేపు ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరని రాజ్‌నాథ్ సింగ్ నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. సింధూ అనే పదం సాంస్కృతికంగా భారత్‌కు, సింధీ వర్గం ప్రజలకు గుర్తింపు అని ఉద్ఘాటించారు. మన జాతీయ గీతంలోనూ సింధూ పదం ఉందని గుర్తుచేశారు.

ఉగ్రవాదుల మధ్య విభేదాలు

- 2023 నుంచే పేలుడుపదార్థాలపై ఉమర్ ప్రయోగాలు
- వెలుగులోకి కొత్త అంశాలు

న్యూఢిల్లీ: చరిత్రాత్మక ఎర్రకోట సమీపంలో కారుబాంబు పేల్చిన ఆత్మాహుతి బాంబర్ డాక్టర్ ఉమర్ నబీ, అతని ఉగ్రముఠా సభ్యుల మధ్య విభేదాలు మొదలు వాళ్ల గత వ్యూహరచనల దాకా ఎన్నో కొత్త అంశాలు దర్యాప్తువేళ వెలుగులోకి వస్తున్నాయి. ఉగ్రభావజాలం, నిధుల సమీకరణ, పేలుళ్లను అమలుచేసే వ్యూహాలపై డాక్టర్ ఉమర్, డాక్టర్ ముజామిల్ ఘనీ, అదీల్ రాథర్, మౌల్వీ ముఫ్తీ ఇర్ఫాన్ వాగయ్‌ల మధ్య భేదాభిప్రాయాలు పొడచూపాయని వెల్లడైంది. గొడవ కారణంగా అక్టోబర్‌లో డాక్టర్ రాథర్ వివాహవేడుకకు డాక్టర్ ఉమర్ హాజరుకాలేదు. వైద్యురాలు షాహీన్ సయీద్ నుంచి నిధులను ఉమర్ విచ్చలవిడిగా ఖర్చుచేసేవాడని తోటి ముఠా సభ్యులు ఆరోపించేవారు. అయితే కశ్మీర్ లోయలో మతబోధకుడు వాగయ్‌ను అరెస్ట్‌చేశారని తెలియగానే ఉమర్ అప్రమత్తమయ్యాడు. అక్టోబర్ 18వ తేదీన ఖ్వాజీగండ్‌కు వెళ్లి తోటి ఉగ్రవాదులతో సయోధ్య కుదుర్చుకున్నాడు. గొడవలు పక్కనబెట్టి కలిసి పనిచేద్దామని ఒప్పించాడు. అయితే ఘనీ, రాథర్, వాగయ్‌లు అల్‌ఖైదా అంతర్జాతీయ ఉగ్రసంస్థ తరహాలో కార్యకలాపాలు చేయాలని ఆశించేవారు. ఉమర్ మాత్రం ఐసిసి ఉగ్రసంస్థ తరహాలో పనిచేయాలని పట్టుబట్టేవాడు. 2023 నుంచే శక్తివంతమైన పేలుడుపదార్థాల తయారీకోసం పలు రసాయనాలపై ఉమర్ ప్రయోగాలు చేసేవాడని విచారణ సందర్భంగా తోటి ఉగ్రవాదులు చెప్పారు. అల్‌ఖైదా అనేది పశ్చిమదేశాల సంస్కృతులను తప్పుబడుతూ శత్రుదేశాలపై దాడులు చేసేది. ఐసిస్ మాత్రం మతఛాందసవాదాన్ని ఎగదోస్తూ తమ ఉనికి ఉన్న దేశాల్లో ఇస్లామిక్ రాజ్యం(ఖలీఫేట్) స్థాపనకు ఉబలాటపడేది.

ఆదివారం కశ్మీర్‌లోని కుల్గాంలో అప్రమత్తంగా ఉన్న జవాన్లు

ఆరేళ్ల క్రితమే ఉగ్రభావజాలం మొదలు

డాక్టర్ ఉమర్, డాక్టర్ ఘనీ, డాక్టర్ రాథర్, డాక్టర్ ముజఫర్‌లే 2019లో తొలిసారిగా విదేశీ హ్యాండ్లర్లయిన ఉకాసా, ఫైజాన్, హస్మీల దృష్టిలో పడ్డారు. 2019లో ఫేస్‌బుక్, ఎక్స్ సామాజిక మాధ్యమాల్లో ఉగ్రవాద భావజాలాన్ని ప్రోత్సహిస్తూ జరిగే చర్చాకార్యక్రమాల్లో వీళ్లంతా పాల్గొనేవారు. అలా తొలిసారిగా విదేశీ హ్యాండ్లర్లు వీళ్లను గుర్తించారు. తర్వాత వెంటనే ప్రైవేట్ టెలిగ్రామ్ గ్రూప్‌లోకి మారారు. ఆనాటి నుంచే ఉగ్రభావజాలాన్ని విదేశీ హ్యాండర్లు వీళ్లకు నూరిపోయడం మొదలైంది. ఎర్రకోట ఘటనలో ఘనీ, అదిల్‌లను ఎన్ఐఏ అరెస్ట్‌చేయగా అంతకుముందే ఆగస్ట్‌లో ముజఫర్ అఫ్గానిస్తాన్‌కు పారిపోయాడు. ఉమర్ బృందం మొదట్నుంచీ యాట్యూబ్‌లో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్(ఐఈడీ)ల తయారీ వీడియోలను విపరీతంగా చూసి వాటి తయారీపై అవగాహన పెంచుకున్నారు. ఉమర్ బృందసభ్యులను సంక్షోభ సిరియా, అఫ్గానిస్తాన్‌లలో తమ తరపున పోరాడాలని హ్యాండ్లర్లు తొలుత సూచించార

సాక్షి గుంటూరు

సోమవారం । 24 । నవంబర్ । 2025

పులిచింతల ప్రాజెక్టు సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి 1800 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. దిగువకు 4 వేల క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుత నిల్వ 43.2558 టీఎంసీలు.



సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం ఆదివారం 583.70 అడుగులకు చేరింది. ఇది 293.6854 టీఎంసీలకు సమానం.

పశ్చిమ డెల్టాకు నీటి విడుదల

దుగ్గిరాల: ప్రకాశం బ్యారేజ్ నుంచి 3,712 క్యూసెక్కులు విడుదల చేసినట్లు నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 12 అడుగుల నీటిమట్టం ఉంది.

న్యూస్‌లీల్

న్యాయవాదుల వన సమారాధన



గుంటూరు లీగల్: జిల్లాలోని న్యాయవాదుల వన సమారాధన ఆదివారం చిన్న పలకలూరులోని పెట్రోల్ బంకు సమీపంలోని మామిడి తోటలో నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి, వివిధ కోర్టుల న్యాయమూర్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. న్యాయవాదులు, కోర్టు స్టాఫ్ ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంగళశెట్టి శివ సూర్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఏర్పాట్లు చేశారు.

ప్రసన్నాంజనేయునికి సర్వాంగం బహూకరణ

అద్దంకి: మండలంలోని శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ఆకు పూజలో ఉంచే ఉత్సవ మూర్తికి పట్టణానికి చెందిన మోదడుగు రాంబాబు ధర్మపత్ని ఇందిర వారి కుమారులు వెంకట శ్రీనివాసరావు, ఆంజనేయులు, కుమార్తె నాగాంజలి వెండి (తల నుంచి కాళ్ల వరకు ఉండే వెండి తొడుగు) సర్వాంగాన్ని అందజేశారు. గదను పాలక మండలి అధ్యక్షుడు చుండూరి మురళి సుధాకరరావు అందుకున్నారు. 1.70 కిలోల దాని విలువ రూ.3.23 లక్షలు ఉంటుందని దాతలు తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

లాంచీ స్టేషన్‌లో పర్యాటకుల సందడి

విజయపురిసౌత్: ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండకు ఆదివారం పర్యాటకులు తరలివచ్చారు. కొండను సందర్శించిన పర్యాటకులు మహాస్తూపం, అశ్వమేధ యాగశాల, స్నానఘట్టం, మ్యూజియంలోని 9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం, బుద్ధుని జీవిత చరిత్రకు సంబంధించిన శిలాఫలకాలను తిలకించారు. అనంతరం మాచర్ల మండలంలోని అనుపు, ఎత్తిపోతల జలపాతాన్ని వీక్షించారు. లాంచీ స్టేషన్‌కు రూ.50 వేల ఆదాయం సమకూరినట్లు లాంచీ యూనిట్ మేనేజర్ కె. మస్తాన్‌బాబు తెలిపారు.

రామలింగేశ్వరస్వామికి ఏకాదశ రుద్రాభిషేకం

శలపాడు(చేబ్రోలు): చేబ్రోలు మండలం శలపాడు గ్రామంలో గంగాపార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం ఏకాదశ రుద్రాభిషేకం వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్వతోముఖాభివృద్ధిని ఆకాంక్షిస్తూ గ్రామస్తులు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. కార్యక్రమంలో పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కౌలు రైతుకూ వెన్నుపోటే!

- రెండో విడతలోనూ అందని అన్నదాత సుఖీభవ నిధులు
- జిల్లాలో 75 వేల మందికిపైగా కౌలు రైతులు
- 46,400 మందికి సీసీఆర్‌సీ కార్డులు ఇవ్వాలని అధికారుల నిర్ణయం
- ఇప్పటి వరకు 27 వేల మందికి మాత్రమే జారీ
- వీరిలో ఒక్కరికీ వర్తించని ప్రభుత్వ పథకాలు, రాయితీలు
- చంద్రబాబు సర్కారు తీరుతో ఆందోళనలో కౌలు రైతులు

కొరిటెపాడు(గుంటూరు): జిల్లాలో సుమారు 80 వేల మందికిపైగా కౌలు రైతులు ఉన్నా 46,400 మందికే సీసీఆర్‌సీ కార్డులు ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. వీరిలో సుమారు 27 వేల మందికి కార్డులు మంజూరు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. చివరికి కౌలు గుర్తింపు కార్డులు ఉన్న రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయకుండా చంద్రబాబు సర్కారు వెన్నుపోటు పొడిచింది. ఇటు ప్రకృతి విపత్తులతో పంటలు నష్ట పోయి... అటు పథకాలు వర్తించక కౌలు రైతులు ఆవేదన చెందుతున్నారు. దీంతో ఈ ప్రభుత్వంలో వ్యవసాయం కష్టతరమని చాలా మంది రైతులు వదిలేసేందుకు సిద్ధమవుతున్నారు.

హామీలకే పరిమితం

అధికారంలోకి రాకముందు 'రైతు సంక్షేమానికి పాటుపడతాం.. కేంద్రంతో సంబంధం లేకుండా రైతులు, కౌలు రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున అన్నదాత సుఖీభవ పథకం కింద' అందజేస్తామని చంద్రబాబు గొప్పలు చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత చేతలకు పొంతన లేదని కౌలు రైతులు, రైతు సంఘాలు విమర్శలు చేస్తున్నాయి. భూమి లేని నిరుపేద రైతులు కౌలుకు తీసుకుని సాగు చేస్తుంటారు. రైతుకు కౌలు చెల్లించి మిగిలిన దాంతో తృప్తి పడాలి. అన్నీ అనుకూలిస్తే ఎంతో కొంత మిగులుతుంది. లేదంటే చేతి నుంచి పడే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం భూ యజమానులకు ఇచ్చినట్టే తమకూ సాయం అందించాలని వారు కోరుతున్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో..

వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో కౌలు రైతు కార్డులున్న (సీసీఆర్‌సీ) వారికి అన్ని విధాలా అండ లభించింది. భూ యజమానులతో పాటు కౌలు రైతులకు రైతు భరోసా పథకం పేరిట సాయం ఏటా అందేది. పంట నష్టం జరిగినప్పుడు కౌలు రైతుల ఖాతాలకు పరిహారం జమయ్యేది. కానీ చంద్రబాబు ప్రభుత్వం వీటన్నింటినీ ఎగ్గొట్టింది.

వేల మందికి మొండిచేయి

2024-25 సంవత్సరానికి సంబంధించిన అన్నదాత సుఖీభవ నిధులను చంద్రబాబు ప్రభుత్వం రైతులకు ఎగనామం పెట్టింది. కాకపోతే కేంద్ర ప్రభుత్వం మాత్రం యథావిధిగా ఏటా మాదిరిగానే పీఎం కిసాన్ నిధులను రైతులకు మంజూరు చేసింది. ఎట్టకేలకు 2025-26 సంవత్సరానికి సంబంధించిన అన్నదాత సుఖీభవ మొదటి, రెండవ విడత నిధులను మంజూరు చేసింది. ఇందులోనూ పలు కారణాలను సాకుగా చూపిస్తూ జిల్లాలో రెండవ విడతలో 19,701 మందికి సాయం ఎగనామం పెట్టింది. జిల్లా వ్యాప్తంగా 1,06,329 మంది రైతుల ఖాతాలకు మాత్రమే నగదు జమ చేసింది. దీంతో నిధులు రాని చాలా మంది రైతులు ఆందోళన చెందుతున్నారు.

కౌలు రైతులను ఆదుకోవాలి

జిల్లాలో సీసీఆర్ కార్డు ఉన్న ప్రతి కౌలు రైతుకు అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయాలి. గత ప్రభుత్వం సాధారణ రైతులతోపాటు కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇచ్చింది. చంద్రబాబు ప్రభుత్వం కౌలు రైతులకు మొండిచేయి చూపించింది.

– మన్నవ నాగమల్లేశ్వరరావు,
ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి, గుంటూరు

భూమున్న ప్రతి రైతుకు ఇవ్వాలి

భూమి ఉన్న ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ నిధులు ఇవ్వాలి. గత ప్రభుత్వంలో రైతు భరోసా పథకం ఇచ్చిన రైతులను కూడా చంద్రబాబు సర్కారు అనర్హులుగా చూపుతూ అన్నదాత సుఖీభవ ఇవ్వలేదు. పరిశీలించి భూమి కలిగి, అర్హత ఉన్న ప్రతి రైతుకూ సర్కారు తప్పకుండా నిధులను మంజూరు చేయాలి.

– కంచుమాటి అజయ్‌కుమార్,
ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి, గుంటూరు

కురగల్లు పీఏసీఎస్‌లో విచారణ ప్రారంభం

- భారీగా తరలివచ్చిన బాధితులు
- సస్పెండ్ అయినా సీఈవో మోసాలు
- సహకరిస్తున్న అధికారులు, నాయకులు
- ఇప్పటికే భారీగా చేతులు మారిన నగదు

రైతుల నుంచి పీఏసీఎస్‌లో వివరాలు సేకరిస్తున్న అధికారులు

తాడేపల్లి రూరల్: రాజధాని గ్రామమైన కురగల్లులో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్‌లో పనిచేస్తున్న సీఈవో రైతులు చేసిన డిపాజిట్లను తిరిగి చెల్లించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. ఆదివారం సెలవు అయినప్పటికీ గుంటూరు పీఏసీఎస్ ఏజీఎం మురళీకృష్ణ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. రైతులు భారీగా సొసైటీ వద్దకు చేరుకున్నారు. సీఈవోగా రమేష్ ఉన్న సమయంలో, ఆయన సస్పెండ్ అయిన తరువాత 145 మంది రైతులు బ్యాంకులో నగదు డిపాజిట్ చేసి బాండ్లు పొంది ఉన్నారు. వారి పేర్లు అధికారులు నమోదు తర్వాత ఆ బాండ్ల జిరాక్స్ కాపీలు తీసుకున్నారు. కొందరు రైతులు కట్టిన నగదు జమ కాలేదని చెబుతుండగా, మరికొందరివి పరిశీలిస్తున్నామని అధికారులు చెప్పారు. దీంతో రైతులు ఆందోళన చెందారు సుమారు 90 మంది రైతులు రూ.10 వేల నుంచి రూ. 90 లక్షల వరకు నగదు చెల్లించి బాండ్లు పొందారు. సీఈవో రమేష్ అక్టోబర్‌లో సస్పెండ్ అయినప్పటికీ తరువాత కూడా రైతులు జమ చేసిన నగదు బ్యాంకు ఖాతాకు వెళ్లలేదని విశ్వసనీయ సమాచారం. గతంలో జమ చేసిన డబ్బులు కొంతమంది నాయకుల దగ్గరకు చేరినట్లు తెలిసింది. సీఈవో డిప్యూటేషన్‌పై మంగళగిరి శాఖలో కూడా విధులు నిర్వహించారని తెలియవచ్చింది. అక్కడా ఈ తరహాలో సంఘటనలు జరిగి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నగదును విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాల్లో నిర్మాణరంగంలో పెట్టుబడులు పెట్టినట్లు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం ఎవరికీ డబ్బులు ఇచ్చేది లేదని అధికారులు చెప్పారు. ఈ వ్యాపారంలో కొంతమంది బడాబాబులు ఉన్నట్లు సమాచారం. విచారణ చేసిన ఏజీఎం శ్రీనివాసరావు, సస్పెండ్ అయిన రమేష్ మంచి స్నేహితులు. గతంలో విహారయాత్రలకు వెళ్లడం, నకిలీ ఖాతాలను సృష్టించడం వారీగా వివిధ తరగతుల నుంచి 173 మంది చొప్పున విద్యార్థులు హాజరయ్యారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు పదాలకు స్పెల్లింగ్స్ చెబుతుండగా, వాటిని విద్యార్థులు ఆన్సర్ షీట్‌పై రాసే విధానంలో పరీక్ష కొనసాగింది. గణితశాస్త్రం నుంచి ఇచ్చిన అంశాలు విద్యార్థుల్లోని ఆలోచనా శక్తిని పెంచాయి. జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాఠశాల కోలాహలంగా మారింది.

రూ.90 లక్షలు జమ

గత సంవత్సరం రూ.60 లక్షలు డిపాజిట్ చేశా. తరువాత రాజధాని కౌలు, ఇతర డబ్బులు కలిపి రూ.30 లక్షలు వేశాను. భూములు అమ్ముకుని బ్యాంకులో డిపాజిట్ చేస్తే మమ్మల్ని అధికారులు మోసం చేశారు. త్వరలోనే మంత్రి లోకేష్‌ని కలిసి విన్నవించుకుంటాం.

– తాడిబోయిన హనుమంతరావు

ఇద్దరం డిపాజిట్ చేశాం

భార్యాభర్తలిద్దరం కలిసి రూ.13 లక్షల వరకు డిపాజిట్ చేశాం. ఇప్పుడు అవి నకిలీ పత్రాలు అంటున్నారు. తినీ తినక డబ్బులు కట్టుకుంటే మోసగించారు. ఇప్పుడు ఎవరిని కలవాలో అర్థం కావడం లేదు. పిల్లల భవిష్యత్తుకు ఆ డబ్బులే కీలకం.

– కోటేశ్వరమ్మ

సత్య సాయి సేవలు అసమానం

సత్యసాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా

గుంటూరు వెస్ట్: సత్యసాయి శత జయంతి ఉత్సవాలు ఆదివారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో ఘనంగా జరిగాయి. సత్యసాయి సేవా సమితి సౌజన్యంతో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ శ్రీవాస్తవ, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణలు సత్యసాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సత్యసాయి సమాజానికి దిక్సూచి అన్నారు. ఆయన విద్య, వైద్య, తాగునీటి ప్రాజెక్టుల వల్ల సమాజానికి ఎంతో ప్రయోజనం చేకూరిందన్నారు. బాబా స్వయంగా పాటించి, ఆచరించి చూపారని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని చెప్పారు. పిల్లలకు సత్య సాయి బోధనలు ఎంతగానో తోడ్పడతాయని, తల్లిదండ్రులు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు బాబాను ఆదర్శంగా తీసుకుని ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని సూచించారు. కార్యక్రమంలో సత్య సాయి సేవా సమితి అధ్యక్షుడు నరసింహరాజు, సభ్యులు పి.వి.ఎస్. రాజు, మహంకాళి శ్రీనివాస్, సీతామహాలక్ష్మి, సాయి శంకర్, డీఆర్వో షేఖ్ ఖాజావలి, డీపీఓ బీవీ నాగ సాయికుమార్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి. సత్య నారాయణ, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి.విజయలక్ష్మి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా మత్స్య శాఖ అధికారి పి.ఎన్.కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

నేటి నుంచి అస్మిత అథ్లెటిక్స్ లీగ్ ఎంపికలు

ఏఎన్‌యూ(పెదకాకాని): అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో సోమవారం నుంచి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం క్రీడా మైదానంలో గుంటూరు జిల్లా అస్మిత అథ్లెటిక్స్ లీగ్ అండర్ 14, అండర్ 16 బాలికల విభాగంలో ఎంపికలు జరుగుతాయని సంఘం కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన బాలికలను ఎంపిక చేసి దేశ వ్యాప్తంగా జరిగే పోటీలకు పంపే ఏర్పాటు చేస్తారన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు వయసు ధ్రువీకరణ పత్రంతోపాటు ఆధార్ కార్డు తీసుకొని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సింథటిక్ ట్రాక్‌లో రిపోర్ట్ చేయాలని తెలిపారు.

సాక్షి స్పెల్ బీ, మాథ్ బీ గ్రాండ్ సక్సెస్

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

పరీక్షకు హాజరైన విద్యార్థులు

- సెమీ ఫైనల్స్‌కు చేరిన 500 మంది విద్యార్థులు
- స్పెల్ బీ - 327, మాథ్ బీ - 173 మంది హాజరు
- జిల్లా వ్యాప్తంగా విద్యార్థులతో వెంట వచ్చిన తల్లిదండ్రులు
- నిర్వహణ పట్ల హర్షం వ్యక్తం చేసిన పేరెంట్స్

గుంటూరు ఎడ్యుకేషన్: విద్యార్థుల్లో ఆంగ్ల భాష నైపుణ్యాలను అభివృద్ధి పరచడంతోపాటు గణితంపై భయాన్ని దూరం చేసేందుకు 'సాక్షి' నిర్వహించిన స్పెల్ బీ, మాథ్ బీ పరీక్షలకు విశేష స్పందన లభించింది. ఆదివారం గుంటూరు అమరావతి రోడ్డులో ఆంజనేయపేటలోని విజేత ఐఐటీ ఫౌండేషన్ స్కూల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సెమీ ఫైనల్ రౌండ్ 2025-26 ఎంతో ఉత్సాహంగా, ఉత్కంఠగా కొనసాగింది. డ్యూక్స్ వాఫీ, రాజమహేంద్రవరంలోని ట్రిప్స్ ఇంటర్నేషనల్ స్కూల్ భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా సాగింది.

తరలివచ్చిన విద్యార్థులు

క్వార్టర్ ఫైనల్ రౌండ్‌లో ప్రతిభ చూపి సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించిన విద్యార్థులు ఆయా కేటగిరీల వారీగా పరీక్షలకు హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను వెంట పెట్టుకుని తల్లిదండ్రులతో పాటు వివిధ పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు తరలివచ్చారు. స్పెల్ బీలో 1, 2, 3, 4 కేటగిరీల వారీగా వివిధ తరగతుల నుంచి 173 మంది చొప్పున విద్యార్థులు హాజరయ్యారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు పదాలకు స్పెల్లింగ్స్ చెబుతుండగా, వాటిని విద్యార్థులు ఆన్సర్ షీట్‌పై రాసే విధానంలో పరీక్ష కొనసాగింది. గణితశాస్త్రం నుంచి ఇచ్చిన అంశాలు విద్యార్థుల్లోని ఆలోచనా శక్తిని పెంచాయి. జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాఠశాల కోలాహలంగా మారింది.



పరీక్ష రాసి వ్యాఫీ చూపుతున్న చిన్నారులు

విద్యార్థుల నుంచి ఆదరణ

సాక్షి నిర్వహిస్తున్న స్పెల్ బీ, మాథ్ బీ పోటీలకు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. మా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను సైతం పరీక్ష రాసేందుకు ప్రోత్సహిస్తున్నాం. పోటీ ప్రపంచంలో విద్యార్థుల్లో సామర్థ్యాన్ని పరిశీలించడానికి ఎంతగానో ఈ విధానం దోహదం చేస్తుంది.

– నిమ్మల సురేష్,
డైరెక్టర్, విజేత ఐఐటీ ఫౌండేషన్ స్కూల్

క్యాంపస్ నిండిపోయింది

సాక్షి స్పెల్ బీ, మాథ్ బీ రాసేందుకు వచ్చిన విద్యార్థులు, వారి వెంట వచ్చిన తల్లిదండ్రులతో క్యాంపస్ నిండిపోయింది. దీంతో పరీక్షలకు ఎంతటి ఆదరణ ఉందో అర్థమవుతోంది. దూర ప్రాంతాల నుంచి పిల్లలను వెంట పెట్టుకుని వచ్చిన తల్లిదండ్రులను చూస్తే పిల్లల అభివృద్ధిని వారు ఎంతగా కోరుకుంటున్నారో తెలుస్తోంది.

– రమ్య,
ప్రిన్సిపాల్, విజేత ఐఐటీ ఫౌండేషన్ స్కూల్

గతేడాది సెమీ ఫైనల్స్ వరకు..

మా ఇద్దరు పిల్లలు శ్రీపాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్లో చదువుతున్నారు. 3వ తరగతి చదువుతున్న శ్రీనిక గతేడాది సాక్షి స్పెల్ బీ రాష్ట్రస్థాయి సెమీస్‌కి నల్స్ వరకు వెళ్లింది. ప్రస్తుత ఏడాది జిల్లాస్థాయిలో సెమీ ఫైనల్స్ రాసేందుకు తీసుకుని వచ్చాం. 2వ తరగతి చదువుతున్న డోలా సహస్ర కూడా స్పెల్ బీపై ఎంతో ఆసక్తిగా ఉంది.

– కె.రవిచంద్ర, వాసవీ కాత్యాయిని,
పేరెంట్స్, గుంటూరు

ఆంగ్లభాష నైపుణ్యం పెంచేలా..

విద్యార్థుల్లో ఆంగ్ల భాష నైపుణ్యాలు పెంచేందుకు స్పెల్ బీ దోహదం చేస్తుంది. సిలబస్‌తో పాటు నిపుణులతో రూపొందించిన మెటీరియల్ బాగున్నాయి. మా పాఠశాల నుంచి క్వార్టర్ ఫైనల్స్ రాసిన 83 మంది విద్యార్థుల్లో అర్హత సాధించిన 26 మంది ప్రస్తుతం సెమీ ఫైనల్స్‌కు హాజరయ్యారు. ప్రమాణాలతో కూడిన పరీక్షా విధానం బాగుంది.

– ఎం.లక్ష్మి, ఇంగ్లిష్ టీచర్,
సెయింట్ లారెల్స్ స్కూల్, గుంటూరు

స్పెల్ బీ ప్రామాణికమైన పరీక్ష



సాక్షి స్పెల్ బీ అంటే ఒక ప్రామాణికమైన పరీక్షలా నిర్వహిస్తున్నారు. 2వ తరగతి చదువుతున్న మా పాపను స్పెల్ బీ రాయించేందుకు నరసరావుపేట నుంచి వచ్చాం. మా పాప అక్కడి లిటిల్ జెమ్స్ స్కూల్లో చదువుతోంది. స్పెల్ బీ రాసేందుకు పాఠశాలలో టీచర్లు ఎంతో ప్రోత్సహిస్తున్నారు.

– మెర్సీ వినీలా,
పేరెంట్, నరసరావుపేట

ఎంతో ఇష్టం

సాక్షి మాథ్ బీ అంటే ఎంతో ఇష్టం. పరీక్ష రాసేందుకు క్లాస్ టీచర్‌తో పాటు అమ్మానాన్న ప్రోత్సహించారు. క్వశ్చన్ పేపర్ ఆలోచింపచేసే విధంగా ఉంది. మాథ్స్‌పై భయాన్ని పోగొట్టడంలో పరీక్ష ఉపయోగపడుతుంది.

– జి.రిధాన్,
4వ తరగతి, కెనడీ స్కూల్, గుంటూరు

మాథ్స్ అంటే భయం పోయింది

మాథ్స్ అంటే నాకు ఇష్టం. కానీ కొంచెం భయం కూడా ఉండేది. గణితంపై భయాన్ని పోగొట్టుకోవడంలో మాథ్ బీ ఎంతగానో ఉపయోగపడుతోంది. ఉపాధ్యాయులు అర్థమయ్యే విధంగా చెబుతున్నారు. మాథ్ బీపై ఆసక్తితో సెమీ ఫైనల్స్ వరకు వచ్చాను.

– ఎన్.స్నేహ,
4వ తరగతి, విజేత స్కూల్, గుంటూరు

స్పెల్ బీ ఎంతో ఆసక్తికరం

స్పెల్ బీ ఎంతో ఇంట్రెస్టింగ్‌గా ఉంది. టీచర్ వివిధ రకాల వర్డ్స్‌కు స్పెల్లింగ్ చెబుతుండగా, రాసే విధానం బాగుంది. వర్డ్‌ను గుర్తుంచుకోవడంతోపాటు దానిని రాయడం ద్వారా ఆలోచన పెరుగుతుంది.

– బి.మార్వెల్ వినీల, 2వ తరగతి,
లిటిల్ జెమ్స్ స్కూల్, నరసరావుపేట

స్పెల్ బీ ఎంతో ఇంట్రస్ట్‌తో రాశా



సాక్షి స్పెల్ బీ ఎంతో ఇంట్రెస్ట్‌గా రాశాను. క్లాస్‌లో టీచర్ చెబుతున్న వర్డ్స్‌ను ఆన్సర్ షీట్‌పై రాయడం ద్వారా గుర్తుంచుకునేందుకు వీలు కలిగింది. రాయడం ద్వారా వాటిని నేర్చుకునేందుకు ఉపయోగపడుతుంది.

– నీహెచ్ సాయి శ్రీయాన్ కార్తికేయ, 2వ తరగతి,
శ్రీపాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్, గుంటూరు

రెండోసారి స్పెల్ బీకి హాజరు

3వ తరగతి చదువుతున్న మా అబ్బాయి అర్జున్‌రెడ్డి రెండోసారి స్పెల్ బీ రాస్తున్నాడు. పరీక్ష ఎంతో పకడ్బందీగా ఉంది. బాలల మెదడుకు పదును పెడుతుంది.

– కె.రాజ్యలక్ష్మి, పేరెంట్, నరసరావుపేట



స్మృతి మంధాన వివాహం వాయిదా

సాంగ్లీ (మహారాష్ట్ర): భారత మహిళా క్రికెట్ జట్టు స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన వివాహం నిరవధికంగా వాయిదా పడింది. క్రికెటర్ తండ్రి శ్రీనివాస్ మంధాన ఉన్నపళంగా అస్వస్థతకు గురయ్యారు. దీంతో పెళ్లితంతును వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. మధ్యాహ్నం ఆయన ఛాతీ నొప్పికి గురయ్యారు. దీంతో హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు. 'ఆదివారం ఉదయం శ్రీనివాస్ అల్పాహారం తీసుకున్న తర్వాత ఆయన ఆరోగ్యం క్షీణించింది. అయినప్పటికీ పెళ్లి సమయం కల్లా కోలుకుంటారనే ఇరు కుటుంబసభ్యులు ఎదురుచూశారు. కానీ ఆశించినట్లుగా ఆరోగ్యం ఏమాత్రం మెరుగవలేదు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో పెళ్లిని వాయిదా వేయాల్సి వచ్చింది' అని స్మృతి మేనేజర్ తుహిన్ మిశ్రా వెల్లడించారు. నాన్న గారాల పట్టి స్మృతి. అందుకే నాన్న చూడని తన కల్యాణ వేడుక నాకొద్దని స్మృతి కరాకండీగా చెప్పినట్లు తెలిసింది. తన తండ్రి ఆరోగ్యంగా తిరిగొచ్చాకే వివాహ వేడుక ఉంటుందని స్పష్టం చేసింది. ముందే నిర్ణయించిన సుమూహూర్తం ప్రకారం ఆదివారం స్మృతి,, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్‌తో ఏడడుగులు నడవాల్సి ఉంది.

మన ఖాతాలో మరో ప్రపంచకప్

అంధుల మహిళల టి20 ప్రపంచకప్ విజేత భారత్

- రాణించిన ఆంధ్రప్రదేశ్ ప్లేయర్ కరుణ కుమారి
- ఫైనల్లో నేపాల్‌పై 7 వికెట్ల తేడాతో విజయం

కొలంబో: ఈ ఏడాది అంతర్జాతీయస్థాయిలో భారత క్రికెట్ హవా నడుస్తోంది. విభాగం ఏదైనా... వేదిక ఎక్కడైనా... ప్రత్యర్థుల ఎవరైనా... అదరగొట్టే ఆటతీరుతో భారత జట్లు జయభేరి మోగిస్తున్నాయి. ఇటీవల హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత మహిళల జట్టు వన్డే వరల్డ్ కప్‌ను తొలిసారి సొంతం చేసుకోగా... తొలిసారి నిర్వహించిన మహిళల అంధుల టి20 ప్రపంచకప్‌లోనూ భారత జట్టు జగజ్జేతగా అవతరించింది. ఆదివారం జరిగిన ఫైనల్లో దీపిక సారథ్యంలోని భారత జట్టు 7 వికెట్ల తేడాతో నేపాల్‌ను ఓడించి ట్రోఫీ కై వసం చేసుకుంది. టాస్ ఓడి మొదట **బ్యాటింగ్‌కు** దిగిన నేపాల్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో **5 వికెట్ల నష్టా**నికి 114 పరుగులు చేసింది. భారత **బౌలర్లలో జ**మున రాణి, అను కుమారి చెరో వికెట్ **పడగొట్టారు.** అనంతరం లక్ష్యఛేదనలో భారత్ **12.1 ఓవర్ల**లో 3 వికెట్ల నష్టానికి 117 పరుగులు **చేసి గెలిచిం**ది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పాంగి **కరుణ కుమా**రి (27 బంతుల్లో 42) రాణించింది. **పూలా సరేన్** (27 బంతుల్లో 44 నాటౌట్; 4 **ఫోర్లు)తో క**లిసి కరుణ కుమారి మూడో వికెట్‌కు **51 పరు**గులు జోడించింది. అల్లూరి **సీతారామరా**జు జిల్లా ఏజెన్సీ ప్రాంతం వంట్ల **మామిడికి చె**ందిన 15 ఏళ్ల కరుణ ప్రస్తుతం విశాఖ పట్నం అంధ బాలికల ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన ఈ టోర్నీలో మొత్తం ఆరు (భారత్, నేపాల్, శ్రీలంక, పాకిస్తాన్, ఆస్ట్రేలియా, అమెరికా) దేశాల జట్లు పాల్గొన్నాయి. ఈ ఏడాది భారత పురుషుల జట్లు ఆసియా కప్ టి20 టోర్నీలో, చాంపియన్స్ ట్రోఫీ వన్డే టోర్నీలో టైటిల్స్ సాధించగా... భారత మహిళల జట్టు వన్డే వరల్డ్‌కప్‌ను దక్కించుకుంది.

కేఎల్ రాహుల్ సారథ్యంలో...

- దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్ బరిలో టీమిండియా
- గాయాలతో గిల్, అయ్యర్, పాండ్యా దూరం

న్యూఢిల్లీ: సొంతగడ్డపై దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ భారత క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. రెగ్యులర్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ గాయం కారణంగా జట్టుకు దూరమవడంతో... అతడి స్థానంలో రాహుల్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం ఇరు జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జరుగుతుండగా... ఆ తర్వాత వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. దీని కోసం బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఆదివారం 15 మందితో కూడిన జట్టును ప్రకటించింది. ఈ నెల 30న రాంచీలో తొలి వన్డే, డిసెంబర్ 3న రాయ్‌పూర్‌లో రెండో వన్డే, 6న విశాఖపట్నంలో మూడో వన్డే జరుగుతాయి. సఫారీలతో తొలి టెస్టు సందర్భంగా గిల్ గాయపడగా... శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా అంతకు ముందే గాయాలతో జట్టుకు దూరమయ్యారు. దీంతో గతంలో 12 మ్యాచ్‌ల్లో జట్టుకు సారథ్యం వహించిన రాహుల్‌కు మరోసారి అవకాశం దక్కింది. సీనియర్ పేసర్లు జస్‌ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్‌తో పాటు స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌కు విశ్రాంతినివ్వగా... రవీంద్ర జడేజా ఎనిమిది నెలల తర్వాత తిరిగి వన్డే జట్టులోకి వచ్చాడు. సీనియర్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి చాన్నాళ్ల తర్వాత బ్లూ జెర్సీలో సొంత అభిమానుల ముందు మైదానంలో అడుగు పెట్టనున్నారు.

భారత వన్డే జట్టు: కేఎల్ రాహుల్ (కెప్టెన్), రోహిత్, జైస్వాల్, కోహ్లి, తిలక్ వర్మ, పంత్, సుందర్, జడేజా, కుల్దీప్, నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిధ్, అర్ష్‌దీప్, ధ్రువ్ జురెల్.

బ్యాటర్లదే ఇక భారం

పసలేని భారత బౌలింగ్ • దక్షిణాఫ్రికా 489 ఆలౌట్ • ముత్తుసామి శతకం • యాన్సెన్ సెంచరీ మిస్

సఫారీతో ఆడుతోంది భారతగడ్డపైనే అయినా సవాల్ మాత్రం భారత్‌కే ఎదురవుతోంది. తొలి మ్యాచ్‌లో బౌలింగ్ అదిరింది... కానీ బ్యాటింగ్ కుదరక, చిన్న లక్ష్యాన్ని సైతం చేధించలేక శుభారంభం చెదిరింది. ఈ రెండో టెస్టులో ప్రత్యర్థి బ్యాటర్లను బెంబేలెత్తించాల్సిన మన పేస్ బేల చూపులు చూసింది. తిప్పేయాల్సిన స్పిన్ తెల్లమొహమేసింది. వెరసి దక్షిణాఫ్రికా భారీ స్కోరే చేసింది. ఇప్పుడు భారమంతా భారత బ్యాటర్లపైనే పడింది.

గువాహటి: రెండో టెస్టులో దక్షిణాఫ్రికా దంచేసింది. ఈ రెండు రోజులూ సఫారీదే పైచేయి! భారత బౌలింగ్ భారత గడ్డపై ఎంతలా భంగపడిందంటే... ఏడో వరుస బ్యాటింగ్‌కు దిగిన స్పిన్ ఆల్‌రౌండర్ సేనురాన్ ముత్తుసామి (206 బంతుల్లో 109; 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) శతక్కొట్టగా... తొమ్మిదో వరుస పేస్ ఆల్‌రౌండర్ మార్కో యాన్సెన్ (91 బంతుల్లో 93; 6 ఫోర్లు, 7 సిక్స్‌లు) సెంచరీ మిస్ చేసుకున్నా... వన్డే తరహా ధాటిని కనబరిచాడు. దీంతో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 151.1 ఓవర్లలో 489 పరుగుల భారీస్కోరు వద్ద ఆలౌటైంది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్‌కు 4 వికెట్లు దక్కాయి. బుమ్రా, సిరాజ్, జడేజా తలా 2 వికెట్లు తీశారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ 6.1 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 9 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (7 బ్యాటింగ్), కేఎల్ రాహుల్ (2 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ఇంకా 480 పరుగుల సుదూరంలోనే ఆతిథ్య జట్టు ఉంది.

తొలి సెషన్‌లో ఫిఫ్టీ, రెండో సెషన్‌లో శతక్కొట్టి...

సఫారీ ఓవర్‌నైట్ స్కోరు 247/6. అంటే స్పెషలిస్టు బ్యాటర్లంతా అవుటయ్యారు. ఇక మిగిలిందల్లా బౌలింగ్ ఆల్‌రౌండర్లే. వీరిని మన స్పిన్ త్రయం, పేస్ త్రయం తేలిగ్గా పడేస్తుందనుకుంటే ఓవర్‌నైట్ బ్యాటర్లు ముత్తుసామి, వెరీన్ ఆ అవకాశం ఎవరికీ ఇవ్వలేదు. దీంతో తొలిసెషన్‌లో ఆరుగురి ఆతిథ్య బౌలర్ల శ్రమ ఏమాత్రం ఫలించనేలేదు. ముత్తుసామి ఫిఫ్టీ పూర్తి చేసుకోగా... వెరీన్ ఆ దిశగా కదిలాడు. జట్టు స్కోరు 316/6 వద్ద టీ విరామానికెళ్లారు. ఎట్టకేలకు తొలిసెషన్‌లో లభించని సాఫల్యం రెండో సెషన్‌లో దక్కింది. వెరీన్ (45; 5 ఫోర్లు)ను జడేజా అవుట్ చేయడంతో ఏడో వికెట్‌కు 88 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అయితే ఈ వికెట్ ఆనందం ఆలౌట్‌కు తీసుకెళ్లలేదు. యాన్సెన్ రాకాతో అంతలోనే ఆవిరైంది. ఈ క్రమంలో ముత్తుసామి శతకం, యాన్సెన్ అర్ధశతకం పూర్తయ్యాయి. 428/7 వద్ద లంచ్ విరామానికి వెళ్లారు. ఆఖరి సెషన్ ఆరంభంలో ముత్తుసామి అవుటైనప్పటికీ హార్మర్ (5), కేశవ్ మహారాజ్ (12 నాటౌట్)ల కొసరంత అండతోనే యాన్సెన్ మరో 58 పరుగులు జతచేశాడు. సెంచరీకి 7 పరుగుల దూరంలో అవుటవడంతో సఫారీ ఇన్నింగ్స్‌కు 489 వద్ద తెరపడింది.

స్కోరు వివరాలు

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్: మార్క్‌రమ్ (బి) బుమ్రా 38; రికెల్టన్ (సి) పంత్ (బి) కుల్దీప్ 35; స్టబ్స్ (సి) రాహుల్ (బి) కుల్దీప్ 49; బవుమా (సి) జైస్వాల్ (బి) జడేజా 41; టోని జోర్జి (సి) పంత్ (బి) సిరాజ్ 28; ముల్డర్ (సి) జైస్వాల్ (బి) కుల్దీప్ 13; ముత్తుసామి (సి) జైస్వాల్ (బి) సిరాజ్ 109; వెరీన్ (స్టంప్డ్) పంత్ (బి) జడేజా 45; యాన్సెన్ (బి) కుల్దీప్ 93; హార్మర్ (బి) బుమ్రా 5; కేశవ్ (నాటౌట్) 12; ఎక్స్‌ట్రాలు 21; **మొత్తం (151.1 ఓవర్లలో ఆలౌట్) 489. వికెట్ల పతనం:** 1-82, 2-82, 3-166, 4-187, 5-201, 6-246, 7-334, 8-431, 9-462, 10-489. **బౌలింగ్:** బుమ్రా 32-10-75-2, సిరాజ్ 30-5-106-2, నితీశ్ 6-0-25-0, సుందర్ 26-5-58-0, కుల్దీప్ 29.1-4-115-4, జడేజా 28-2-94-2. **భారత్ తొలి ఇన్నింగ్స్:** జైస్వాల్ బ్యాటింగ్ 7; రాహుల్ (బ్యాటింగ్) 2; ఎక్స్‌ట్రాలు 0; **మొత్తం (6.1 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా) 9. బౌలింగ్:** యాన్సెన్ 3.1-1-9-0, ముల్డర్ 3-3-0-0.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

చాంప్ లక్ష్య సేన్

ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్ నెగ్గిన భారత నంబర్‌వన్



సిడ్నీ: ఏడాది విరామం తర్వాత భారత నంబర్‌వన్ షట్లర్ లక్ష్య సేన్ తన ఖాతాలో మరో అంతర్జాతీయ టైటిల్‌ను జమ చేసుకున్నాడు. ఆదివారం ముగిసిన ఆస్ట్రేలియన్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో ప్రపంచ 14వ ర్యాంకర్ లక్ష్య సేన్ పురుషుల సింగిల్స్ విభాగంలో విజేతగా అవతరించాడు. 38 నిమిషాల్లోనే ముగిసిన ఫైనల్లో లక్ష్య సేన్ 21-15, 21-11తో ప్రపంచ 26వ ర్యాంకర్ యుషి తనాకా (జపాన్)పై నెగ్గాడు. గత ఏడాది నవంబర్‌లో సయ్యద్ మోడీ ఓపెన్ సూపర్-300 టోర్నీలో టైటిల్ నెగ్గిన లక్ష్య సేన్ ఆ తర్వాత మరో టైటిల్ సాధించలేకపోయాడు. ఈ ఏడాది హాంకాంగ్ ఓపెన్‌లో ఫైనల్ చేరినప్పటికీ రన్నరప్ ట్రోఫీతో సరిపెట్టుకున్నాడు. విజేతగా నిలిచిన లక్ష్య సేన్‌కు 35,625 డాలర్ల (రూ. 31 లక్షల 92 వేలు) ప్రైజ్‌మనీ, 9200 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

సాక్షి సినిమా

అప్పుడు ముంబై వదిలేద్దామనుకున్నా!

- దర్శక-నిర్మాత-నటుడు అనుపమ్ ఖేర్

''సారాంశ్' (1984) చిత్రంలో నాకు ప్రధాన పాత్ర (బీవీ ప్రధాన్) చేసే అవకాశం దక్కింది. అయితే ఆ సినిమా షూటింగ్ ప్రారంభానికి కొన్ని రోజుల ముందు ఆ పాత్ర నాకు దక్కే పరిస్థితి కనిపించలేదు. ఆ సమయంలో నేను తీవ్రంగా కుంగిపోయాను. ఆ పాత్ర కోసం దాదాపు ఆరు నెలలు సమయం కేటాయించాను. అయితే బీవీ ప్రధాన్ క్యారెక్టర్ నాకు దక్కేలా లేదని తెలిసినప్పుడు ఏర్పడిన నిరాశ నన్ను బాగా కుంగదీసింది. ఆ నిరాశ నన్ను ముంబై వదిలేద్దాం అని నిర్ణయించుకునేలా చేసింది'' అని బాలీవుడ్ దర్శక-నిర్మాత-నటుడు అనుపమ్ ఖేర్ 'ఇఫీ' వేదికపై ఎంతో భావోద్వేగంగా గతం తాలూకు తన చేదు అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. గోవాలో జరుగుతున్న 56వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో భాగంగా 'గివింగ్ అప్ ఈజ్ నాట్ ఏ ఛాయిస్' పేరిట ఏర్పాటు చేసిన ప్రత్యేక సెషన్‌లో అనుపమ్ ఖేర్ పాల్గొన్నారు. అప్పుడు 'సారాంశ్' గురించి గుర్తు చేసుకున్నారు. అయితే బీవీ ప్రధాన్ పాత్ర తనకు దక్కేలా లేదని తెలిసిన తర్వాత చివరిసారిగా ఆ చిత్రదర్శకుడు మహేశ్ భట్‌తో మాట్లాడి, వెళ్లిపోదామనుకున్నారట అనుపమ్ ఖేర్. అదే ఆయన జీవితాన్ని మార్చింది. ఆ విషయం గురించి అనుపమ్ ఖేర్ చెబుతూ – ''చివరిసారిగా మహేశ్ భట్‌ను కలవడం నా జీవితాన్ని మలుపు తిప్పింది. ఆయన నా ఆవేదనని అర్థం చేసుకున్నారు. ఆ పాత్ర కోసం నేను ఆరు నెలలు వెచ్చించడం, సినిమాపై నాకున్న శ్రద్ధ, గౌరవాలను గుర్తించి బీవీ ప్రధాన్ పాత్రను నాతోనే చేయించారాయన. కాబట్టి అందరికీ నేను చెప్పేదొక్కటే... ఆశను ఎప్పుడూ వదులుకోవద్దు'' అంటూ 'మాస్టర్ క్లాస్'లో ఆయన స్ఫూర్తిదాయకంగా మాట్లాడారు.

● అనుపమ్ ఖేర్

● నిహారిక...

ఇదో అనూహ్యమైన అనుభవం

– నటి-నిర్మాత నిహారిక

'ఇఫీ' వేడుకల్లో నటి-నిర్మాత నిహారిక సందడి చేశారు. తాను నిర్మించిన తొలి చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు' ఈ చిత్రోత్సవాల్లో ప్రదర్శనకు నోచుకోవడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. అలాగే చిత్రదర్శకుడు యదు వంశీకి ఉత్తమ డెబ్యూ డైరెక్టర్‌గా నామినేషన్ దక్కడం తనకు ఆశ్చర్యానందాన్ని కలిగిస్తోందనీ, ఇదొక అసాధారణమైన అనుభవం అనీ నిహారిక పేర్కొన్నారు. ఇంకా చిత్రోత్సవాలకు హాజరైన ఇతర భాషలవారితో 'సినిమా' గురించిన విశేషాలను చర్చించారు. ఈ వేడుకల్లో పలు దేశ విదేశీ చిత్రాల ప్రదర్శనలు, వర్క్ షాప్స్, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఆదివారం కావడంతో సందర్శకులు భారీగా తరలి వచ్చారు. చిత్ర ప్రదర్శనలు జరిగే చోట భారీ క్యూలు కనిపించాయి.

– గోవా నుంచి 'సాక్షి' ప్రతినిధి

● 'స్పిరిట్' ప్రారంభోత్సవంలో అతిథి చిరంజీవితో చిత్రబృందం

స్పిరిట్ స్టార్ట్

'స్పిరిట్' సినిమాను సెట్స్‌కు తీసుకువెళ్లారు హీరో ప్రభాస్. ఆయన హీరోగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమా చిత్రీకరణ ఆదివారం పూజా కార్యక్రమాలతో ఆరంభమైంది. ఈ సినిమా ప్రారంభోత్సవానికి చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై, ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. ఈ చిత్రంలో 'యానిమల్' సినిమా ఫేమ్ త్రిప్తి దిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండగా, సీనియర్ నటి కాంచన, ప్రకాశ్‌రాజ్, వివేక్ ఒబెరాయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రభాస్ తొలిసారి పోలీసాఫీసర్‌గా నటిస్తున్న చిత్రం ఇది. ఇందుకోసం ఆయన ప్రత్యేకంగా మేకోవర్ అవుతారని, అలాగే ఈ చిత్రంలో ప్రభాస్ డిఫరెంట్ గెటప్స్‌లో కనిపిస్తారని సమాచారం. టీ-సిరీస్ ఫిల్మ్స్, భద్రకాళి పిక్చర్స్ పతాకంపై భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, క్రిషణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ సినిమా తొమ్మిది భాషల్లో విడుదల కానుంది. ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు.

వృషకర్మ ఫిక్స్

● నాగ చైతన్య

నాగ చైతన్య హీరోగా 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో రూపొందుతున్న థ్రిల్లర్ సినిమాకు 'వృషకర్మ' అనే టైటిల్ ఫిక్స్ అయింది. ఆదివారం (నవంబరు 23) నాగ చైతన్య బర్త్‌డే. ఈ సందర్భంగా 'వృషకర్మ' టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను హీరో మహేశ్‌బాబు 'ఎక్స్'లో షేర్ చేసి, యూనిట్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ''నాగ చైతన్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు. 'వృషకర్మ' లుక్ చాలా సాలిడ్‌గా కనిపిస్తోంది. ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను'' అని తన 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు మహేశ్‌బాబు. నాగ చైతన్య కెరీర్‌లోని ఈ 24వ సినిమాలో మీనాక్షీ చౌదరి హీరోయిన్‌గా నటిస్తుండగా, స్పర్ష్ శ్రీ వాస్తవ విలన్ రోల్‌లో నటిస్తున్నారు. ''వృషకర్మ'లో నాగ చైతన్య పూర్తిగా కొత్తగా, ఇంతకుముందు ఎప్పుడూ కనిపించని పాత్రలో ప్రేక్షకులను అలరించనున్నారు'' అని చిత్రయూనిట్ పేర్కొంది. బాపినీడు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ పతాకాలపై బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ .బి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ బి. లోక్‌నాథ్, కెమెరా: రాగుల్ డి. హెరియన్.

బర్త్ డే గిఫ్ట్

● అనిల్ రావిపూడి

దర్శకుడు అనిల్ రావిపూడి బర్త్ డేని సెలబ్రేట్ చేశారు చిరంజీవి. సర్‌ప్రైజ్ గిఫ్ట్‌గా ఓ స్పెషల్ వాచ్‌ని అనిల్ రావిపూడికి పుట్టిన రోజు కానుకగా చిరంజీవి అందించారు. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా వెంకటేశ్, క్యాథరిన్, వీటీవీ గణేశ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. కాగా, ఆదివారం (నవంబరు 23) అనిల్ రావిపూడి బర్త్‌డే సందర్భంగా కేక్ కట్ చేయించి, సెలబ్రేట్ చేశారు చిరంజీవి. ఈ వేడుకలో సుస్మిత కొణిదెల, సాహు గారపాటి తదితరులు పాల్గొన్నారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై సుస్మిత కొణిదెల, సాహు గారపాటి నిర్మిస్తున్న 'మన శంకర వరప్రసాద్ గారు' సంక్రాంతి సందర్భంగా విడుదల కానుంది. ఈ సినిమాకు సంగీతం: భీమ్స్ సిసిరోలియో.

చూడు... చూడు

● నిధి ప్రదీప్, సుమంత్ ప్రభాస్

'మేమ్ ఫేమస్' చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న సుమంత్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'గోదారి గట్టు పైన'. రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్‌పై అభినవ్ రావు తొలి ప్రయత్నంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ద్వారా షార్ట్ ఫిల్మ్స్‌తో పాపులర్ అయిన సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నిధి ప్రదీప్ కథానాయికగా, జగపతిబాబు కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆదివారం ఈ చిత్రంలోని తొలి పాట 'చూడు చూడు..' లిరికల్ వీడియోను విడుదల చేశారు. నాగ వంశీకృష్ణ స్వరపరచిన ఈ పాటకు దినేష్ కాకర్ల సాహిత్యం అందించగా హరిచరణ్ పాడారు. ''ప్రేయసి అందాన్ని, చురుకుదనాన్ని ప్రేమికుడు వర్ణించే పాటగా 'చూడు... చూడు' ఉంటుంది. ఈ పాటలో సుమంత్ ప్రభాస్ స్టైలిష్ డాన్స్ మూమెంట్స్, నిధి ప్రదీప్ యాటిట్యూడ్ ఆకట్టుకునేలా ఉంటాయి'' అని యూనిట్ పేర్కొంది.

ధనుష్ అమర కావ్యం

● ధనుష్, కృతీ సనన్

మాస్ హీరో ధనుష్ నటించిన ప్రేమకథా చిత్రం 'తేరే ఇష్క్ మే'. ఆనంద్ ఎల్. రాయ్ దర్శకత్వంలో రూపొందిన ఈ హిందీ చిత్రం తెలుగు, తమిళ భాషల్లోనూ విడుదల కానుంది. తెలుగులో ఈ చిత్రానికి 'అమర కావ్యం' అనే టైటిల్‌ని ఖరారు చేసినట్లుగా ఆదివారం ప్రకటించారు. ఈ చిత్రంలో ధనుష్ సరసన కృతీ సనన్ కథానాయికగా నటించారు. ఆనంద్ ఎల్. రాయ్, హిమాన్షు శర్మ, భూషణ్ కుమార్, క్రిషణ్ కుమార్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 28న పాన్ ఇండియా స్థాయిలో పలు భాషల్లో విడుదల కానుంది.

పాన్ ఇండియా... బ్యాచిలర్ నేనేలే..

● ప్రభాస్

హీరో ప్రభాస్, దర్శకుడు మారుతి కాంబినేషన్‌లో రూపొందుతున్న ఫ్యాంటసీ హారర్ కామెడీ చిత్రం 'ది రాజాసాబ్'. ఈ చిత్రంలో నిధీ అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్ధీ కుమార్ హీరోయిన్లుగా నటిస్తుండగా, సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం జనవరి 9న విడుదల కానుంది. కాగా, ఆదివారం చిత్రయూనిట్ 'ఫ్యాన్స్ ఫెస్టివల్ ఈవెంట్'ను నిర్వహించి, ఈ వేడుకలో 'రెబల్ సాంగ్...' లిరికల్ వీడియోను రిలీజ్ చేసింది. 'రెబల్ సాబ్ రెబల్స్... రొమాంటిక్ రెబల్స్ వస్తున్నాడు స్టెప్ ఏ సైడ్... స్టెప్ ఏ సైడ్...', 'సింగారే సింగ సింగ... సింగిలుగున్నారో... భార్య బంగారం లేక బోరైతున్నాదో... యాడుందో నాక్కాబోయే పిల్లే హ్యాపీగా...', 'పాన్ ఇండియా నంబరు 1... పాన్ ఇండియా నంబరు 1 బ్యాచిలర్ నేనేలే...' అనే లిరిక్స్‌తో ఈ పాట సాగుతుంది. సంగీత దర్శకుడు తమన్ స్వరపరచిన ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించగా, సంజిత్ హెగ్డే, బ్లేజ్ ఆలపించారు. ఈ సినిమాకు సహ నిర్మాత: ఇషాన్ సక్సేనా.

అమ్మ సెంటిమెంట్...

● జ్యోతి

రవి, శ్రియ తివారి జంటగా నటించిన చిత్రం 'విచిత్ర'. సైపుద్దీన్ మాలిక్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. సైపుద్దీన్ మాలిక్ మాట్లాడుతూ– ''అమ్మ సెంటిమెంట్ నేపథ్యంలో రూపొందిన చిత్రమిది. తల్లి ప్రేమ, త్యాగం, బంధం గురించి ఆలోచింపజేసే కథ. ఫ్యామిలీ డ్రామాగా రూపొందిన ఈ సినిమాలో హారర్, థ్రిల్లర్ అంశాలున్నాయి. కుటుంబంతో కలిసి చూసేలా ఉంటుంది'' అని తెలిపారు. ఈ చిత్రంలో జ్యోతి అపూర్వ, బేబీ శ్రీ హర్షిణి యసిక, రవిప్రకాశ్, సూర్య, ఛత్రపతి శేఖర్, మీనా వాసన్ ముఖ్య పాత్రలు పోషించారు.

క్లుప్తంగా

వడ్డేశ్వరంలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

తాడేపల్లిరూరల్: తాడేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తి మృతిపై తాడేపల్లి పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ ఖాజావలి తెలిపిన వివరాల ప్రకారం వడ్డేశ్వరంలో ఓ షాపు ఎదురుగా ఉన్న అరుగుమీద పడుకుని మృతి చెందాడని, అతని వయస్సు సుమారు 60 సంవత్సరాలు ఉండవచ్చని, శరీరంపై ఆకుపచ్చ, వైట్ మచ్చల షార్ట్, నల్ల టీ షర్టు, పింక్ కలర్ ఆకుపచ్చరంగు అంచుకలిగిన లుంగీ ధరించి ఉన్నాడని, ఎవరైనా గుర్తిస్తే తాడేపల్లి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడికి గాయాలు

మంగళగిరి టౌన్: రోడ్డు ప్రమాదంలో ఓ బాలుడు గాయాల పాలైన ఘటన మంగళగిరి మండలంలో చోటుచేసుకుంది. మంగళగిరి–తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని నిడమర్రు సీఆర్‌డీఏ కార్యాలయం ఎదుట ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ బాలుడు గాయపడ్డాడు. మంగళగిరి నుంచి కురగల్లు వెళుతున్న ఓ కారు మార్గమధ్యంలో నిడమర్రు గ్రామంలో బాలుడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలుడికి కాలు విరిగింది. గాయపడిన బాలుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గుంటూరుకు చెందిన బాలుడు నిడమర్రులోని బంధువుల ఇంటికి వచ్చి ప్రమాదం బారిన పడినట్లు సమాచారం.

కాలినడకన కందిమల్లయ్య పల్లెకు..

ఫిరంగిపురం: మంగళగిరి పట్టణానికి చెందిన వాసా శ్రీనివాసరావు పోతులూరి వీరబ్రహ్మం గారి భక్తుడు. కడప జిల్లాలోని కందిమల్లయ్యపల్లెలో కొలువై ఉన్న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకునేందుకు కాలినడకన ప్రయాణమయ్యాడు. శనివారం ఉదయం మంగళగిరి నుంచి బయలుదేరి ఆదివారం ఫిరంగిపురం మండలానికి చేరుకున్నాడు. ఈసందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తన మొక్కు తీర్చుకునేందుకు 340 కిలోమీటర్ల దూరంలో ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకునేందుకు కాలినడకన ప్రయాణమయ్యానన్నాడు. మరో వారం రోజుల్లో కందిమల్లెయపల్లెకు చేరుకుంటానని చెప్పాడు. మూడు ఏళ్లుగా కాలినడకనే బ్రహ్మంగారిని దర్శించుకుంటున్నట్లు తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తాడేపల్లిరూరల్ : తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పరిష్కరించాలని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ డిమాండ్ చేశారు. ఆదివారం కార్మికులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని నాయకులు సుభాని, నాగేశ్వర రావు, గురవయ్య, సాంబశివరావులతో కలసి ప్రారంభించారు.

సత్యసాయి బోధనలు ఆచరణీయం

సత్యసాయి చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడుతున్న తహసీల్దార్ జె.ప్రసాదరావు

తాడికొండలో సత్యసాయి చిత్రపటం వద్ద చైర్మన్ రామస్వామిరెడ్డి, భక్తులు

ఘనంగా భగవాన్ సత్యసాయి శతవార్షిక వేడుకలు

ఫిరంగిపురం: భగవాన్ సత్యసాయి బోధనలు ఆచరణీయమని తహసీల్దార్ జె.ప్రసాదరావు అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం భగవాన్ శ్రీసత్యసాయి బాబు శత జయంతిని ఘనంగా నిర్వహించారు. సత్యసాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రార్థనలు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి మానవుడి జీవితంలో సేవ, భక్తి, ధర్మాన్ని అలవర్చుకోవాలని చెప్పారు. సత్యసాయి సేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో సత్యసాయి చిత్రపటానికి సూపరింటెండెంట్ రవిబాబు పూలమాల వేశారు. ప్రత్యేకపూజలు చేశారు. సాయి నడిచిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని చెప్పారు. సాయి చేసిన బోధనలు, చూపిన మార్గంలో పయనించాలన్నారు.

సేవలకు మార్గదర్శకులు సత్యసాయి..

మంగళగిరి టౌన్: సేవలకు మార్గదర్శకులుగా ఉన్న సత్యసాయి మార్గం ప్రతి ఒక్కరిని సేవవైపు నడిపిస్తుందని షారోన్ చిల్డ్రన్స్ హోం నిర్వాహకులు పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్శిటీ పూర్వ వైస్ చాన్స్‌లర్ ఆచార్య పట్టేటి రాజశేఖర్, జయంతి దంపతులు మంగళగిరి మండల పరిధిలోని నవులూరులోని షారోన్ చిల్డ్రన్స్ హోంలో ఆదివారం భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి సందర్భంగా చిన్నారులకు అల్పాహారం, అన్నదానం చేసేందుకు వితరణ ఇచ్చారు. రాజశేఖర్ దంపతులకు హోం నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

దుగ్గిరాలలో..

దుగ్గిరాల: భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్వహించినట్లు డిప్యూటీ ఎంపీడీఓ కె.జె.నెహ్రూ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని దుగ్గిరాల తహసీల్దారు కార్యాలయంలో శత జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా భగవాన్ సత్యసాయిబాబా చిత్ర పటానికి డిప్యూటీ ఎంపీడీఓ కె.జె.నెహ్రూ, డిప్యూటీ తహసీల్దార్ కనక దుర్గ పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో వీఆర్ఓ అనిల్ వర్మ, మండల సిబ్బంది పాల్గొన్నారు.

– దుగ్గిరాల రైలుపేటలోని శ్రీ షిర్డీసాయి, శ్రీ పర్తిసాయి మందిరం, ఈమని గ్రామంలో సత్యసాయి మందిరంలో భగవాన్ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలు నిర్వహించి, ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.

తాడికొండ షిర్డీసాయిబాబా ఆలయంలో...

తాడికొండ: సేవాభావంతో దైవత్వాన్ని చాటి అందరి మన్ననలు పొందిన పుట్టపర్తి సత్య సాయిబాబా సేవలు అజరామరం అని తాడికొండ షిర్డీసాయి పర్తిసాయి మందిరం చైర్మన్ తుమ్మల రామస్వామిరెడ్డి అన్నారు. పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆలయంలో ఆదివారం ప్రత్యేక భజనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యసాయి చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రామస్వామిరెడ్డి మాట్లాడుతూ ఒక ఎకరంతో మొదలై 100కు పైగా దేశాల్లో తన సేవా కార్యక్రమాలు విస్తరించి పేదలకు తాగునీరు, విద్య, వైద్యం వంటివి ఉచితంగా అందజేసిన సత్యసాయి బాబా ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి

మంగళగిరి టౌన్: రౌడీషీటర్లు నేర ప్రవృత్తికి స్వస్తి పలికి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని మంగళగిరి పట్టణ ఎస్ఐ రవీంద్రనాయక్ హెచ్చరించారు. మంగళగిరి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవీంద్రనాయక్ మాట్లాడుతూ రౌడీషీటర్లు సన్మార్గంలో నడవాలని, కేసుల పాలుకాకుండా కుటుంబ సభ్యులతో కలసి సంతోషంగా జీవించాలన్నారు. చట్టవ్యతిరేక సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సత్ ప్రవర్తనతో ఉన్నవారిపై షీట్లు ఎత్తివేయమని ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామన్నారు. రౌడీషీటర్ల కదలికలపై పోలీసుల నిఘా నిరంతరం ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి ఆదివారం కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ సిబ్బంది ఏడుకొండలు, బాబూరావు, శ్రీరామ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

● ఘనంగా కాపు జేఏసీ వన సమారాధన

తాడేపల్లిరూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరంలో ఆదివారం కాపు సంఘం నాయకులు వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చందు జనార్ధన్ ముఖ్య అతిథిగా వచ్చేశారు. ముందుగా వంగవీటి మోహన రంగా విగ్రహానికి నాయకులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ కాపు, బలిజ, తెలగ, తూర్పు కాపు, ఒంటరి, మున్నూరు కాపులు ఒక్కటై కాపుల హక్కులు పరిరక్షించుకునే సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్రంలో కాపు వర్గాలపై జరిగే దాడులను అరికట్టాలని, కృష్ణాజిల్లాకు వంగవీటి మోహనరంగా జిల్లాగా నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. కాపు కార్పొరేషన్‌కు ప్రతి సంవత్సరం రూ.3 వేల కోట్ల నిధులు మంజూరు చేయాలని, ఎన్నికల హామీలో భాగంగా రెండు ఎకరాల్లో కాపు భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. కాపు జేఏసీ నాయకులు జొన్న రాజేష్, సాంబశివ రావు, మిరియాల శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, ఏపీ ఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గాదె వెంకటేశ్వరరావు, వాసు, వంగవీటి ఆశాకిరణ్, ఉమా, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, తోట సాంబశివరావు, చందు భావన్నారాయణ, రాము, వీరిశెట్టి వెంకటేశ్వర రావు, సత్యనారాయణ, కుసుమ, వందన, తిరుపతి రావు, సామాల నాగేశ్వరరావు, రఘుపతి, జయ సత్య తదితరులు పాల్గొన్నారు.

● కౌలు రైతులకు పంట రుణాలు అందించాలి

మేడికొండూరు: భూమిలేని సాగు చేసే కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం, పంట రుణాలు అమలు చేయాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌కు గుంటూరు జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు బొట్ల రామకృష్ణ వినతిపత్రం అందజేశారు. మేడికొండూరు మండలంలో గుండ్లపాలెం గ్రామంలో ఆదివారం జరిగిన బహిరంగ సభలో కౌలు రైతుల సమస్యలను వివరించేదుకు బొట్ల రామకృష్ణ ప్రయత్నించగా.. తెలుగుదేశం కార్యకర్తలు మైకు ఇవ్వకుండా అడ్డగించి వేదిక పైనుంచి కిందకు దించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంలో ఆయన మైకు లేకుండానే అదే వేదిక పైనుంచి కౌలు రైతులకు భూ యజమాని సంతకం లేకుండా నూతన చట్టం తెస్తామని టీడీపీ ప్రభుత్వం ఎన్నికలలో వాగ్దానం చేసిందని అలాగే ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినా అన్నదాత సుఖీభవ పథకం పంట రుణాలు కౌలు రైతులకు అమలు కావడం లేదన్నారు. ఈ విషయం సభా దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ భూ యజమానులకు ఇస్తున్న ప్రభుత్వ వ్యవసాయ పెట్టుబడిని భూ యజమానులే దయతలచి వారి పొలం చేస్తున్న కౌలు రైతులకు ఆ డబ్బులు ఇవ్వాలంటూ ఉచిత సలహా ఇచ్చి, ఈ సమస్యను ప్రభుత్వానికి తెలియజేస్తానని కౌలు రైతుల ప్రస్తావన ముగించారు.

● ఘనంగా క్రీస్తు కృపాలయం చర్చి ప్రారంభం

తాడికొండ: తాడికొండ జయభారత్ కాలనీలో నూతనంగా నిర్మించిన క్రీస్తు కృపాలయం నూతన చర్చిని ఆదివారం స్థానిక సంఘ కాపరి రెవరెండ్ నల్లపు సుధాకర్‌రావు, రెవరెండ్ మరియదాసులు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్రార్థనలు చేసి, వాక్యోపదేశం అందించారు. విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ప్రేమవిందు జరిగింది. ఈ సందర్భంగా నూతన చర్చి నిర్మాణానికి సహకారం అందించిన వైఎస్సార్ సీపీ తాడికొండ మండల అధ్యక్షుడు వంగా పోలారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దూపాళ్ళ నాగేశ్వరరావు, స్థానిక పెద్దలు బెజ్జం సాయి ప్రసాద్, బండ్లమూడి లింగయ్య చౌదరి, పలువురు ఉద్యోగుల సహకారాన్ని కొనియాడారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు మిక్కిలి ప్రేమ్ కుమార్, బాలరాజు, కర్రి సురేష్, యర్రమాల జోసఫ్, పాగళ్ళ దేవరాజు పలువురు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

తాడేపల్లిలో సీఐటీయూ జిల్లా మహాసభలు

ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పిస్తున్న నాయకులు

కోలాటంలో పాల్గొన్న బాలబాలికలు

తాడేపల్లి రూరల్: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని తిప్పకొడుతూ ప్రజల్ని చైతన్యవంతం చేద్దామని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రమాదేవి అన్నారు. ఆదివారం సీఐటీయూ గుంటూరు జిల్లా 11 మహా సభలను తాడేపల్లి పట్టణ పరిధిలోని మేకా అమరారెడ్డి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపం వద్ద ప్రతినిధులు నివాళులర్పించారు. సీపీఎం మాజీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అమెరికా అనుసరిస్తున్న సామ్రాజ్యవాదం ప్రజలకు ప్రమాదకరమన్నారు. ప్రజలకు మేలు జరగాలంటే సోషలిజంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. దేశ సారభౌమత్వాన్ని ప్రధాని మోదీ అమెరికా వద్ద తాకట్టు పెట్టారని విమర్శించారు. పెట్టుబడిదారులకు సంపదనంతా దోచిపెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నారని మండిపడ్డారు. 8 గంటల పనివిధానం స్థానంలో 12 గంటల పని విధానం తీసుకువచ్చారని, ఇది కార్మిక వర్గానికి తీరని అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. 32 మంది బలిదానంతో వచ్చిన విశాఖ ఉక్కును నిర్వీర్యం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయని పేర్కొన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింగరావు, కె.ఉమామహేశ్వరరావు, నాయకులు శ్రీనివాస్, రమణ, వీవీకే సురేష్, నేతాజీ, లక్ష్మీనారాయణ, శివాజీ, వేముల దుర్గారావు, బూరగ వెంకటేశ్వర్లు, బర్నబాస్, భాస్కర్‌రెడ్డి, లక్ష్మి, రేణుక, శశి, రాణి తదితరులు పాల్గొన్నారు.

ఆసక్తికరంగా ర్యాలీ..

తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని అమ్మారెడ్డి భవన్‌లో ఆదివారం సీఐటీయూ గుంటూరు జిల్లా 11వ మహాసభలను ఘనంగా నిర్వహించారు. తొలిరోజు కార్యక్రమంలో భాగంగా స్థానిక బోసు బొమ్మ సెంటర్ నుంచి నెహ్రూ బొమ్మ సెంటర్ వరకు సాగిన ప్రదర్శనను స్థానికులు తిలకించారు. ప్రదర్శనలో భాగంగా 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని నినాదాలు చేశారు. వివిధ సెంటర్లలో సీఐటీయూ కార్యకర్తలు బాణసంచా కాల్చారు. నెహ్రూబొమ్మ సెంటర్‌లో బహిరంగ సభ వేదిక వద్ద బాలబాలికలు కోలాటం నిర్వహించారు. తాడేపల్లి సుందరయ్యనగర్ బాలబాలికలు నృత్య రూపాలు ప్రదర్శించగా ప్రజా నాట్యమండలి కళాకారులు విప్లవ గీతాలు ఆలపించారు.

మహిమాన్వితుడు క్రీస్తు రాజు

- విచారణ గురువులు మాలపాటి ఫాతిమా మర్రెడ్డి
- బాల ఏసు దేవాలయంలో క్రీస్తురాజు మహోత్సవం



వాక్యోపదేశం చేస్తున్న దేవాలయ విచారణ గురువులు ఫాతిమా మర్రెడ్డి

ఫిరంగిపురం: సమస్త ప్రపంచానికి రారాజు క్రీస్తురాజు అని విచారణ గురువులు మాలపాటి ఫాతిమా మర్రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని ఫిరంగిపురం బాల ఏసుదేవాలయంలో ఆదివారం క్రీస్తురాజు మహోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన దివ్యపూజాబలి కార్యక్రమంలో ఆయన వాక్యోపదేశం చేశారు. క్రీస్తు భూలోకానికి వచ్చిన తరువాత ఏనాడు రాజుగా ఉండాలని కోరుకోలేదన్నారు. క్రీస్తురాజ్యం భూలోకానికి సంబంధించినది కాదని పరలోకానికి చెందినదని క్రీస్తు తన బోధనల్లో చెప్పాడన్నారు. లోకంలో మానవులంతా క్రీస్తుమార్గాన్ని అనుసరించాలని చెప్పారు. అనంతరం దివ్యపూజాబలి కార్యక్రమం నిర్వహించారు. సహాయ విచారణ గురువులు, మఠ కన్యాస్త్రీలు, కథోలిక క్రైస్తవులు, గుడిపెద్దలు పాల్గొన్నారు.

ప్రీమియర్ లీగ్ - 4 పోస్టర్ ఆవిష్కరణ

మంగళగిరి టౌన్: మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవం పురస్కరించుకుని నిర్వహించనున్న ప్రీమియర్ లీగ్–4 పోస్టర్‌ను ఆదివారం మంగళగిరి టీడీపీ కార్యాలయంలో స్థానిక నాయకులు ఆవిష్కరించారు. పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ ప్రతిభ గల క్రికెటర్లను వెలుగులోకి తీసుకురావడానికి ఇలాంటి పోటీలు ఉపకరిస్తాయని పేర్కొన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా మంగళగిరిలో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది 120 టీంలు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. తేదీలను త్వరలో ప్రకటిస్తామన్నారు.

కబ్జాదారుల నుంచి కాపాడండి

విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసిన విశ్రాంత ఏఎస్ఐ, వృద్ధురాలు

ఆవేదన వ్యక్తం చేస్తున్న వృద్ధురాలు

తన స్వచ్ఛంద సంస్థ భవనాన్ని, చర్చిని కూల్చేశారంటూ వాపోతున్న విశ్రాంత ఏఎస్ఐ టి.పోలరాజు

తాడికొండ: తాడికొండ అడ్డరోడ్డులో కబ్జాదారుల కోరల నుంచి తమను కాపాడాలంటూ విశ్రాంత ఏఎస్ఐ టి.పోలరాజు, వృద్ధురాలు సుజాత వెల్లడించారు. ఆదివారం అడ్డరోడ్డు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టి.పోలరాజు మాట్లాడుతూ.. 2015 నుంచి తాను ఉద్యోగ విరమణ చేసిన తరువాత మథర్ థెరిస్సా స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి, నడుపుతూ మహిళలకు కుట్టుమిషన్ల శిక్షణతో పాటు, పుస్తకాలు పంపిణీ, అనాథల సేవ కరోనా సమయంలో సేవలు వంటి ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాని తెలిపారు. ఇటీవల తాడికొండ అడ్డరోడ్డులో పున్నమ్మ చెరువును ఆక్రమించుకొని తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించుకున్న కబ్జాదారులు అద్దంకి శ్రీ కృష్ణ, యర్రంశెట్టి రవి మురళీకృష్ణల తన స్థలంలోని భవనాన్ని, చర్చిని తాను లేకుండా చూసి కూలదోశారన్నారు. అదేమని అడిగితే బెదిరింపులకు గురి చేస్తూ ఇష్టారీతిగా దూషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పద్ధతి కాదని అడిగితే అనుచితంగా మాట్లాడి చాలా ఇబ్బందికరంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పట్టించుకోని కారణంగా ఎస్పీ, జిల్లా కలెక్టర్, ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేశానన్నారు.

● వీరు ఎలాంటి అనుమతులు లేకుండా కనీసం పాసు పుస్తకాలు కూడా రాని భూమిలో భవంతులు, కమర్షియల్ కాంప్లెక్స్, రెస్టారూమ్‌లు, మండపం, స్విమ్మింగ్ పూల్ వంటివి నిర్మించడం వెనుక ఏం జరుగుతుందో తెలియడం లేదన్నారు. అధికారులంతా తమ చేతిలో ఉన్నారంటూ బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

● వృద్ధ మహిళ సుజాత మాట్లాడుతూ మూడు తరాల నుంచి 50 సంవత్సరాలకు పైగా పున్నమ్మ చెరువు కాపలాదారుగా ఉంటూ ఇక్కడే కుటుంబాన్ని పోషించుకొని ఉంటున్నామని, ఇటీవల యర్రంశెట్టి రవి అనే వ్యక్తి తనను బెదిరించి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఆ స్థలాన్ని ఖాళీ చేయాలని దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాడని కన్నీటి పర్యంతమయ్యారు. పంచాయతీలో 50 సంవత్సరాలుగా పన్నులు కడుతున్నా.. మాకు తెలియకుండా మా పన్నులు కూడా మార్చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఇంటిపన్ను కూడా మార్చి తనకు వచ్చే దుకాణాల అద్దెను కూడా బెదిరించి అతనే తీసుకుంటుంటే.. మందులకు కూడా డబ్బులు లేక తాను ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రభుత్వం స్పందించి తనకు న్యాయం చేయకపోతే మరణమే శరణ్యమని వాపోయారు.

● దీనిపై సీఐ కె.వాసును వివరణ కోరగా పోలరాజు ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేస్తున్నామని, మహిళ విషయంలో తన జోక్యం ఏమీ లేదని, వారిరువురు ఏది న్యాయమో తేల్చుకొని అద్దెలు ఎవరికి హక్కు ఉంటే వారే తీసుకోవాలని తెలిపారు.

బంగారు గొలుసుల అపహరణపై ఫిర్యాదు

మంగళగిరి టౌన్: నిద్రలో ఉండగా ఇద్దరు యువకుల మెడలో ఉన్న బంగారు గొలుసులు అపహరణకు గురైన ఘటన మంగళగిరి పట్టణంలో చోటుచేసుకుంది. సేకరించిన వివరాలు మేరకు మంగళగిరి ఓ దేవాలయంలో అటెండర్ గా పనిచేస్తున్న ఫణి రాజేష్ తన స్నేహితుడు భానుతో కలిసి మంగళగిరి పట్టణ పరిధిలోని టిడ్కో గృహ సముదాయంలో బ్లాక్ నెంబర్ 22, గ్రౌండ్ ఫ్లోర్ 5లో శనివారం రాత్రంతా పార్టీ చేసుకుంటూ మద్యం సేవించారు. ఆదివారం ఉదయం పడుకొని సాయంత్రం 5 గంటలకు నిద్ర లేచే సమయానికి ఇద్దరి మెడలో ఉన్న బంగారు గొలుసులు మాయమైనట్లు గుర్తించారు. భాను మెడలో ఉన్న 12 గ్రాముల బంగారు గొలుసు, ఫణి రాజేష్ మెడలో ఉన్న 16 గ్రాముల బంగారు గొలుసులు గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారని మంగళగిరి పట్టణ పోలీసులను ఆదివారం రాత్రి బాధితులు ఆశ్రయించారు. ఇది ఇలా ఉండగా మధ్యాహ్నం సమయంలో వీరి మరో స్నేహితుడు రఫీ, పడి రాజేష్ వాళ్ల సోదరుడు బాలాజీ వీళ్ల దగ్గరికి వచ్చే సమయంలో వాళ్లిద్దరు మెడలో చైన్ లో ఉన్నాయని, వాళ్లు వెళ్లే సమయంలో తలుపులు దగ్గరకు వేసి వెళ్లడంతో ..బయట నుంచి ఎవరైనా వచ్చి దొంగిలించి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు... ఈ రెండు బంగారు గొలుసుల విలువ సుమారు. రూ.2.50 లక్షల వరకు ఉంటుందని వారు చెప్పారు..

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

TOLET

■ గుంటూరు సిద్ధార్థ నగర్ 2వలైన్ నందు ఉత్తరం ఫేసింగ్ డూప్లెక్స్ 4BHK Fully Furniture, 3 కార్ పార్కింగ్ ఇల్లు అద్దెకు కలదు. అద్దె నెలకు రూ.80,000/- సంప్ర॥ 9849719999

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

■ బంగారం కొనబడును.బ్యాంకులో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి లీనుకుంటాం.✆ 88024 89999

■ బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేటుసంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును ✆ 8790741166

WANTED

■ గుంటూరు సిడీలోని సత్యదయ అసోసియేట్స్ నందు జాబ్ చేయుటకు మండలాల వారీగా స్త్రీ/ పు కావలెను. 9912059165

■ వీరాల పట్టణములో నూతనంగా ప్రారంభం కానున్న వజ్రపూర్ణ ఆర్గానిక్ స్టోర్ నందు పనిచేయుటకు మహిళలు కావలెను ఆసక్తి కల మహిళలు సంప్రదించండి. Ph:98668 99390

■ నరసరావుపేట లోని ప్రముఖ అడ్వకేట్ ఆఫీస్ నందు Field work మరియు Legal Opinions టైపు చేయుటకు అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ 9398335959

■ ప్రముఖ మార్కెటింగ్ సంస్థ వెంకటేశ్వర ఎస్టేట్ నందు నరసరావుపేటలో మార్కెటింగ్ చేయుటకు యువతీ యువకులు కావలెను. మంచి జీతం+ ఇన్సెంటివ్స్. 8978057827, 8106264847

■ Wanted MBA Marketing / Business Development / supply chain management to work a reputed company at Guntur. mini 2 years experience. Contact: 91333 99257

■ Paparao High School, K.Uppalapadu, Prakasam(dt). Wanted High School telugu Teacher & Primary Hindi Teacher & PET (Male & Female), Female Wardens. Free Boarding & Lodging. Salary Negotiable. Cont.7019326579,9392182210

■ సోలార్ టెక్నాలజీ గుంటూరులో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ టెలికాలర్స్ 3సం॥ అనుభవం గలవారు కావలెను. అర్హతః ఐటిఐ. డిగ్రీ. 7981187970

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు మాత్రమే రూ.475/- మాత్రమే (4లైన్లు) ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం

ఉద్యోగాల ప్రకటనల కోసం సంప్రదించవలసిన నంబర్లు గుంటూరు 7075167663 7075167541

రిమార్క్ మాస్టర్ తెలుగు దినపత్రికలలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, మాటిమటికి మోసపోయి విసిగిపోయిన పిదప ప్రతి ప్రకటనలోనూ మీ పేరుతో ప్రకటనలు ఇవ్వడానికి మీ పేరుతో ప్రకటనలు ఇవ్వడానికి ప్రకటనదారు తెచ్చే లేదా క్లయింట్ చేసే మాటలో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంకులో జమచేసిన డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. మోసాలు ఈ విధంగానూ జరుగుతుంటాయి.

యూ

సాక్షి వెల్త్ By ప్రాఫిట్ ప్లస్

సోమవారం
24-11-2025

స్టాక్ మార్కెట్లు (శుక్రవారం ముగింపు)

గతవారం (17-11-25 నుంచి 21-11-25 వరకు)

సెన్సెక్స్ ▲	నిఫ్టీ ▲
669	158
85,232	26,068

విదేశీ సూచీలు

నాస్‌డాక్	22,256	▲	178
డోజోన్స్	46,280	▲	527
ఎఫ్‌టీఎస్‌ఈ 100	9,539	▲	12
డాక్స్	23,091	▼	187
హాంఘై	3,834	▼	96
నికాయ్	48,626	▼	1,198

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	88.25	89.27
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	114.70	117.61
€	యూరో	ఎస్‌బీఐ	101.80	103.79
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	46.00	59.00
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	55.28	59.12
S$	సింగపూర్ డాలర్	ఛామ్‌కుక్	66.10	69.81
SAR	సౌదీ రియాల్	ఛామ్‌కుక్	22.98	24.47
UAE D	యూఏఈ దిర్హామ్	ఛామ్‌కుక్	23.47	24.73
¥	చైనా యువాన్	ఛామ్‌కుక్	11.71	13.53

డబ్బులిచ్చే స్వతంత్రమే వెల్త్

దశాబ్దాలుగా మన ఆర్థిక ఆలోచనలు యాజమాన్యం చుట్టూనే తిరుగుతున్నాయి. ఇల్లు, భూమి, కారు, బంగారం ఏదైనా కొనటమే. కానీ ఇప్పటి మధ్య తరగతి ఈ నియమాల్ని తిరగరాస్తున్నారు. నేటి యువతరం 'దీన్నెలా కొనాలి?' అని కాకుండా 'దీన్నెలా సొంతం చేసుకోవాలి?' అని ఆలోచిస్తున్నారు.

కార్లను లీజుకు తీసుకుంటున్నారు. ల్యాప్‌టాప్‌లకు అద్దె చెల్లిస్తున్నారు. సబ్‌స్క్రిప్షన్ ఫోన్లు, కో-లివింగ్ ఇళ్లు ఇవన్నీ దీన్లో భాగమే. సొంతం చేసుకోవటం కన్నా దాన్ని ఉపయోగించుకోవటం మీదే ఫోకస్ పెడుతున్నారు. లగ్జరీకి బదులు తమకొచ్చే ఆదాయాన్నే దృష్టిలో ఉంచుకుంటున్నారు. డౌన్‌పేమెంట్లు, రుణాల్లో మునిగిపోయే బదులు చేతిలో నగదు, ట్రావెలింగ్, ఇన్వెస్ట్‌మెంట్లు, కొత్త అనుభవాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ ధోరణి ఆర్థికంగా మంచిదే. గాడ్జెట్లు అద్దెకు తీసుకోవటం వల్ల టెక్నాలజీ మార్పుల్ని ఎదుర్కోవచ్చు. కో-లివింగ్‌తో దీర్ఘకాల కమిట్‌మెంట్లు ఉండవు. సబ్‌స్క్రిప్షన్లతో మిగిలే మొత్తాన్ని సిప్‌లు, బాండ్ల వంటి పెట్టుబడుల్లోకి మళ్లించవచ్చు. అలాగని 'సొంతం' సంస్కృతి పోయేదేమీ కాదు. ఇది కాస్త స్మార్ట్‌గా సొంతం చేసుకోవటమంతే!. సంపదకు నేటి మధ్య తరగతి కొలమానం తమ దగ్గరుండే వస్తువులు కాదు. చేతిలోని డబ్బులిచ్చే స్వతంత్రమే. ఈ విధానాలపై సరైన సమాచారాన్నిస్తూ పాఠకుల కరదీపిక కావటానికే ఈ సాక్షి వెల్త్.

- ఎడిటర్

కొనకుండానే.. షి 'కారు'!

ఇపుడు కారు లగ్జరీ కాదు. అవసరం. సిటీ ట్రాఫిక్‌లో కష్టమైనా పరే... కారుంటే కాస్త బెటర్. మరి కారు కొనాలంటే...? బీమా, ట్యాక్సులు, రిజిస్ట్రేషన్ చార్జీలు అన్నీ కలిస్తే రోడ్డుమీదికొచ్చేసరికి తడిసి మోపెడు. ఈఎంఐతో పాటు డౌన్‌పేమెంటూ కావాలి. అందుకేనేమో..! యువతరం కారు కొనడానికన్నా లీజుకు తీసుకోవటానికే మొగ్గు చూపుతోంది. రోజూ కాస్త ఎక్కువ దూరమే ప్రయాణిస్తాం కనక తమకు ఇదే బెటర్ అంటోంది. నిజమేనా? కారు కొనటం మంచిదా లేక లీజుకు తీసుకోవటం మేలా? ఏది బెటర్? లీజులో ఉండే రిస్కులేంటి? అసలు మన తెలుగు రాష్ట్రాల్లో వాహనాలు లీజుకు ఇస్తున్న కంపెనీలేంటి? లీజుకు తీసుకునేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? ఒకసారి తెలుసుకుందాం...

- సాక్షి వెల్త్ డెస్క్

వాహనాల లీజింగ్‌కు మొగ్గు చూపుతున్న నేటి తరం

- డౌన్‌పేమెంట్లు, బీమా చెల్లింపులు, నిర్వహణ సమస్యలుండవు
- నెలవారీ లీజు చెల్లిస్తే సొంత కారులానే వాడుకోవచ్చు
- లీజు గడువు ముగిశాక వెనక్కి ఇచ్చేసి కొత్తది తీసుకునే వెసులుబాటు
- రెండు మూడేళ్లకూ కార్లు మార్చాలనుకునేవారికి అనుకూలం
- హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లోనూ పెరుగుతున్న ట్రెండ్
- రకరకాల లీజింగ్ విధానాలు..

లీజుపై ఆసక్తి ఎందుకంటే...

- కార్ల ధరలు ప్రియమయ్యాయి. దాదాపు రూ.13 లక్షల విలువైన ఎస్‌యూవీ... రోడ్డుమీదికి వచ్చేసరికి రూ.18-19 లక్షలవుతోంది. కొనాలంటే రూ.3-4 లక్షల డౌన్ పేమెంటూ కావాలి.
- లీజుకు తీసుకుంటే డౌన్‌పేమెంట్ అక్కర్లేదు.
- అవసరమైనపుడు బీమా కంపెనీలతో పేచీలు అక్కర్లేదు.
- పదేపదే సర్వీసు సెంటర్లకు వెళ్లాల్సిన పనిలేదు.
- కారు మార్చాలనుకున్నపుడు విక్రయించే బాధ కూడా లేదు.

అసలు ఏంటీ లీజింగ్?

■ లీజింగ్ కంపెనీయే కారు కొని రిజిస్ట్రేషన్ చేయిస్తుంది. బీమా చేయించటంతో పాటు నిర్వహణ కూడా చూసుకుంటుంది. నెలనెలా అద్దె చెల్లించి దాన్ని లీజుకు తీసుకోవచ్చు. లీజు పీరియడ్ అయిపోయాక కారు ఇచ్చేయొచ్చు. ఇపుడిపుడే ఇండియాలో విస్తరిస్తున్న ఈ విధానం యూరప్, అమెరికాల్లో చాలా కాలంగాఉన్నదే.

లీజు కంపెనీల్లో తేడాలేంటి?

- తెలుగు రాష్ట్రాల్లో ప్రధానంగా ఒరిక్స్, మైల్స్, రెవ్ వంటి సంస్థలు ఈ లీజు సేవలు అందిస్తున్నాయి.
- ఒరిక్స్‌కు తయారీదార్లతో ఒప్పందాలున్నాయి. పూర్తి స్థాయి కార్పొరేట్ లీజింగ్ సేవలందిస్తోంది. లాకిన్ పీరియడ్ ఏడాది నుంచి ఐదేళ్ల వరకూ ఉంటుంది. ముందే గనక ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలనుకుంటే కొంత ఫీజుంటుంది.
- మైల్స్ లాకిన్ పీరియడ్ మూడు నెలలతో మొదలవుతుంది. కొత్త కార్లతో పాటు వాడేసిన సర్టిఫైడ్ కార్లనూ అందించటం దీని ప్రత్యేకత. దీర్ఘకాలం లాకిన్ వద్దనుకునే వారికిది అనుకూలం.
- రెవ్ సంస్థ నెలరోజుల సబ్‌స్క్రిప్షన్‌ను అందిస్తోంది. ఇక 1-4 ఏళ్ల లాకిన్‌తో ఈఎంఐ లీజింగ్‌నూ అందిస్తోంది. హ్యుందాయ్ కార్లలో చాలా వాటిని లీజుపై ఇస్తున్నది ఈ కంపెనీయే.

ఏకమొత్తం చెల్లింపు

- తొలినెల అద్దె+ సెక్యూరిటీ డిపాజిట్
- 15-20 శాతం డౌన్‌పేమెంట్‌తో పాటు బీమా, ఆన్‌రోడ్ చార్జీలు.

నెలవారీ ఎంత?

- స్థిరమైన అద్దె (బీమా, నిర్వహణ ఛార్జీలు కలిసే ఉంటాయి)
- ఈఎంఐతో పాటు బీమా, నిర్వహణ చార్జీలూ ఉంటాయి.

ఓనర్‌షిప్

- గడువు ముగిశాక వాహనం తిరిగి ఇచ్చేయాలి.
- రుణం తీరాక వాహనం సొంతమవుతుంది. లీసేల్ చేయొచ్చు.

లీజింగ్ అనుకూలమేనా?

అనుకూలమనే చెప్పాలి. ప్రతి రెండు మూడేళ్లకు కార్లను మార్చేవారికి... బీమా చెల్లింపులు, సర్వీసింగ్, టైర్లు- బ్యాటరీలు మార్చటం వంటి బాదరబందీలు వద్దనుకునే వారికి... తరచూ ఉద్యోగరీత్యా ప్రాంతాలు మారేవారికి ఇది అనుకూలమే.

వీరికి కొనుక్కుంటేనే బెటర్...

కారును కనీసం 8 నుంచి పదేళ్లు మార్చకుండా ఉంచుకునే వారికి... ఏడాదికి 20వేల కి.మీ. కన్నా ఎక్కువ తిరిగే వారికి.. కారును నచ్చినట్లు మార్చుకోవాలనుకునే వారికి కొనుక్కోవటమే నయమని చెప్పాలి.

పన్ను ప్రయోజనాలు

- ఉద్యోగస్తులకు వారి కంపెనీ పాలసీ ప్రకారం ప్రయోజనాలు ఉంటాయి. అద్దె మినహాయింపు ఉంటుంది కనుక వ్యాపారాలకూ అనుకూలమే.
- నేరుగా ఎలాంటి పన్ను ప్రయోజనాలూ ఉండవు.

హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లో ఎలాంటి లీజు విధానాలు అందుబాటులో ఉన్నాయంటే..

■ కార్పొరేట్ లీజింగ్

- కనీస లీజు కాలం 2 నుంచి ఐదేళ్లుంటుంది. బీమా, నిర్వహణ, రోడ్ ట్యాక్స్, బ్రేక్‌డౌన్ సపోర్ట్ అన్నీ లీజింగ్ కంపెనీయే చూసుకుంటుంది.
- ఎవరికి అనుకూలం?: కంపెనీలకు, ఎక్కువ ట్రావెల్ చేసే ప్రొఫెషనల్స్‌కు
- సానుకూలాంశాలు: డౌన్‌పేమెంట్ అవసరం లేదు. నిర్వహణ తలనొప్పులేవీ ఉండవు.
- ప్రతికూలాంశాలు: దీర్ఘకాలం లాకిన్ పీరియడ్. ఈఎంఐతో పోలిస్తే నెలవారీ అద్దె కాస్త ఎక్కువ చెల్లించాల్సి రావటం.

■ లీజ్ టు ఓన్

- లీజు కాలం ముగిసిన తరువాత వాహనాన్ని సొంతం చేసుకోవచ్చు. నిర్వహణ వ్యయాలను లీజింగ్ కంపెనీ
- లీజుదారుడు తలాకొంత భరించాల్సి ఉంటుంది.
- ఎవరికి అనుకూలం?: చిన్న చిన్న వ్యాపారాలు చేసేవారికి, స్వయం ఉపాధి వారికి ఇది అనుకూలమనే చెప్పాలి. ఎందుకంటే నెలవారీ చెల్లింపులు ఈఎంఐకి అటూఇటుగా ఉంటాయి.

■ కార్ సబ్‌స్క్రిప్షన్

- దీన్లోనూ డౌన్‌పేమెంట్ ఉండదు. బీమా, సర్వీసు చార్జీలను కంపెనీయే చూసుకుంటుంది. దాదాపుగా నెల నుంచి రెండేళ్లవరకు పీరియడ్‌తో మైల్స్, రెవ్, క్విక్‌లిజ్ వంటి కంపెనీలు దీన్ని ఆఫర్ చేస్తున్నాయి.
- ఈ విధానంలో క్రెటా వంటి మిడ్‌సైజ్ ఎస్‌యూవీలకు నెలకు రూ.30వేల నుంచి 50 వేల వరకు చెల్లించాల్సి ఉంటుంది.

■ నెలవారీ రెంటల్స్...

- తాత్కాలికంగా కారు కావాలనుకునేవారికి, ప్రాజెక్టు పనులపై వచ్చినవారికి, ట్రావెలర్స్‌కి కనుక తామే డ్రైవ్ చేసుకునేలా కార్లు కావాలంటే జూమ్‌కార్, రెవ్, మైల్స్ వంటి కంపెనీలు దీన్ని ఆఫర్ చేస్తున్నాయి.
- ఎన్నాళ్లు కావాలంటే అన్నాళ్లే తీసుకోవచ్చు. లాకిన్ పీరియడ్ ఉండదు. కాకుంటే నెలవారీ చెల్లింపు కాస్త ఎక్కువ ఉంటుంది.

■ కార్ల కంపెనీల సబ్‌స్క్రిప్షన్...

- మారుతి, హ్యుందాయ్ వంటి సంస్థలు ఒరిక్స్, రెవ్, మైల్స్ వంటి కంపెనీల ద్వారా ఈ విధానంలో వాహనాలను అందిస్తున్నాయి. ఈ విధానంలో కొత్త కారును నేరుగా తయారీ కంపెనీ నుంచే తీసుకోవచ్చు.
- స్విఫ్ట్ వంటి కార్లు నెలకు రూ.18,350 నుంచి లభిస్తున్నాయి. బ్రాండ్ సపోర్ట్‌తో పాటు నెలవారీ ఎంత చెల్లించాలో ముందే తెలుస్తుంది.

గరిష్ట స్థాయిల్లో జాగ్రత్త..!

గడిచిన వారమంతా బుల్ పరుగులే. నిఫ్టీ ఏకంగా 1.64 శాతం పెరగగా సెన్సెక్స్ 1.39 శాతం పెరిగింది. మరి ఈ వారం ఏమవుతుంది? ఇన్వెస్టర్లు ఏం చెయ్యాలి? వాస్తవానికి మార్కెట్లు ఆల్‌టైమ్ గరిష్ట స్థాయిలకు దగ్గర్లో ఉన్నాయి. ఇన్వెస్టర్లు జాగ్రత్తగా ఉండాల్సిన తరుణమిది. అమెరికాతో వాణిజ్య చర్చలు కొన్నాళ్లుగా జరుగుతూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు ఈ వారంలో ట్రేడ్ డీల్ కుదిరే అవకాశం ఉందని వార్తలు వస్తూనే ఉన్నాయి. డీల్ మాత్రం కుదరటం లేదు. కుదిరినా అది మన వ్యవసాయ రక్షణలకు ప్రతికూలంగా నిలుస్తుందా? అలాంటి ఆందోళనలేవీ అవసరం లేని స్థాయిలో ఉంటుందా? అనేది తెలియదు. దీనికితోడు నవంబరు నెల ఎఫ్ అండ్ ఓ ఎక్స్‌పైరీ కూడా ఉంది. ఎక్స్‌పైరీ రోజుల్లో... అంటే మంగళ వారం, గురువారం మార్కెట్లు తీవ్రమైన హెచ్చుతగ్గులు చూసే అవకాశముంది.

ప్రతికూల, అనుకూల అంశాలివీ...

దేశీయంగా...

- ఈ ఏడాది (2025-26) రెండో త్రైమాసిక(జూలై-సెప్టెంబర్) జీడీపీ గణాంకాలు 28న వెలువడతాయి. ఏప్రిల్-జూన్(క్యూ1)లో దేశ ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం పురోగతి సాధించింది. ఇది గత ఐదు త్రైమాసికాలలోనే అత్యధికం. ఈ సారి గణాంకాలు ఎలా ఉంటాయో చూడాలి.
- అక్టోబర్ నెల పారిశ్రామికోత్పత్తి(ఐఐపీ) గణాంకాలు కూడా 28నే వెల్లడవుతాయి. సెప్టెంబర్‌లో ఐఐపీ 4% ఎగిసింది. ఈసారీ ఆ స్థాయిలో ఉండొచ్చనే అంచనాలున్నాయి.

విదేశీ అంశాలు

- కొద్ది రోజులుగా ఎఫ్‌ఐఐలు (విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు) దేశీ స్టాక్స్‌లో అమ్మకాలకే అధిక ప్రాధాన్యమిస్తున్నారు. కాకపోతే దేశీ ఫండ్లు కొనుగోళ్లు చేస్తుండటంతో మార్కెట్లు పెద్దగా పడటం లేదు. యూఎస్ మార్కెట్ల తీరు, అమెరికా, చైనా డేటాను గమనించాల్సి ఉంటుంది.
- గత వారం రూపాయి విలువ డాలరుతో పోలిస్తే సరికొత్త ఆల్‌టైమ్ కనిష్టానికి (89.66) పతనమైంది. ఇది ప్రతికూలమే. ఈ వారం పతనం కొనసాగుతుందా? లేదా? చూడాలి...

సాంకేతికంగా..

- ఈ వారం ఎన్ఎస్ఈ నిఫ్టీకి 26,200 పాయింట్ల వద్ద రెసిస్టెన్స్ ఎదురుకావచ్చు. ఈ స్థాయి దాటితే 26,350 వద్ద తదుపరి అమ్మకాల ఒత్తిడి కనిపించవచ్చు.
- నిఫ్టీ బలహీనపడితే 25,900 పాయింట్ల వద్ద తొలి సపోర్ట్ లభించవచ్చు. తదుపరి 25,850 పాయింట్ల వద్ద కొనుగోళ్ల మద్దతుకు వీలుంది.

గమనించాల్సిన ప్రధాన షేర్లు...

హెచ్‌డీఎఫ్‌సీ

- డిపాజిట్లలో వృద్ధి వివరాలు వెల్లడవుతాయి. మార్జిన్లపై కంపెనీ వెల్లడించే వివరాలు అనుకూల ప్రభావాన్ని చూపించొచ్చు.
- లిక్విడిటీ బలహీనంగా ఉండటం... కాస్ట్ ఆఫ్ ఫండ్స్ వంటివి ప్రతికూలాంశాలు.

జేఎస్‌డబ్ల్యూ స్టీల్...

- ఎగుమతులకు డిమాండ్ బాగుండి, స్టీల్ ధరలు పెరిగితే అది ఈ షేరుకు సానుకూలం.
- స్టీల్ ధరలు పతనమై.. చైనా నుంచి డిమాండ్ బలహీనపడితే అది షేరుకు ప్రతికూలం

టీసీఎస్

- రూపాయి ధర స్థిరంగా ఉండి, అమెరికా టెక్నాలజీ కంపెనీల ఫలితాలు బాగుంటే అది షేరుకు సానుకూలం.
- అంతర్జాతీయ టెక్ కంపెనీలు వ్యయాన్ని తగ్గించుకుంటున్నట్లు ప్రకటిస్తే అది ప్రతికూలం.

హెచ్‌ఏఎల్

- రక్షణ శాఖ నుంచి, ఎగుమతుల కోసం ఆర్డర్లు వచ్చే చాన్సుంది. విదేశీ భాగస్వామ్యాలపై కొత్త సమాచారం వెలువడితే అది సానుకూలం.
- ప్రాజెక్టులను పూర్తి చేయటంలో, పేమెంట్లలో జాప్యం వార్తలు ప్రతికూలమనే చెప్పాలి.

ఎలెకాన్ ఇంజినీరింగ్ | బ్రోకరేజ్: కీనోట్ క్యాపిటల్ | కొనొచ్చు

ప్రస్తుత ధర: రూ. 514 | టార్గెట్: రూ. 751

ఎందుకంటే: ఇండస్ట్రియల్ గేర్‌బాక్స్, మెటీరియల్ హ్యాండ్లింగ్ పరికరాల తయారీలో దేశీయంగా టాప్ పొజిషన్‌లో ఉన్న ఎలెకాన్ ఇంజినీరింగ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025-26) రెండో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. వార్షిక ప్రాతిపదికన జూలై-సెప్టెంబర్(క్యూ2)లో ఆదాయం 14 శాతం ఎగిసింది. దీనిలో మొత్తం టర్నోవర్‌లో 79 శాతం వాటా ఆక్రమిస్తున్న దేశీయ

ఆదాయం 18 శాతం పుంజుకుంది. ప్రధానంగా విద్యుత్, స్టీల్, సిమెంట్ రంగాల నుంచి నెలకొన్న డిమాండ్ ఇందుకు దోహదపడింది. అయితే మొత్తం ఆదాయంలో 21 శాతం వాటా సమకూర్చుతున్న అంతర్జాతీయ అమ్మకాలు ఫ్లాట్‌గా నమోదయ్యాయి. ఈ బాటలో మొత్తం టర్నోవర్‌లో 76 శాతం వాటా సాధిస్తున్న గేర్ విభాగం వార్షికంగా 9 శాతం వృద్ధి చూపింది. భౌగోళిక సవాళ్ల నేపథ్యంలో ఎగ్జిక్యూషన్స్ మందగించడం ప్రతికూల ప్రభావం చూపింది. కాగా.. మొత్తం ఆదాయంలో 24 శాతం వాటా ఆక్రమించే మెటీరియల్ హ్యాండ్లింగ్ ఎక్విప్‌మెంట్ బిజినెస్ వార్షిక ప్రాతిపదికన 33 శాతం జంప్‌చేసింది. నిర్వహణ లాభ(ఇబిటా) మార్జిన్లు వార్షికంగా 1 శాతం నీరసించి 22 శాతాన్ని తాకాయి. గత(2024-25) క్యూ2లో 23 శాతం మార్జిన్లు నమోదయ్యాయి. ప్రొడక్ట్ మిక్స్‌లో మార్పులు, పెరిగిన ఉద్యోగ వ్యయాలు మార్జిన్ల క్షీణతకు కారణమయ్యాయి. వెరసి క్యూ2 నికర లాభం ఫ్లాట్‌గా నమోదైంది. అయితే ఈ కాలంలో 28 శాతం అధికంగా ఆర్డర్లను సాధించడంతో వార్షికంగా ఆర్డర్ బుక్ 27 శాతం బలపడింది. దేశీయంగా పటిష్ట డిమాండ్ కనిపిస్తున్నప్పటికీ, మధ్యప్రాచ్యంలో అనిశ్చితుల కారణంగా అంతర్జాతీయ బిజినెస్ సవాళ్లు ఎదుర్కోనుంది.

స్టాక్స్ వ్యూ

టాటా స్టీల్ | బ్రోకరేజ్: మోతీలాల్ ఓస్వాల్ | కొనొచ్చు

ప్రస్తుత ధర: రూ. 168 | టార్గెట్: రూ. 210

ఎందుకంటే: దేశీయంగా బలపడుతున్న డిమాండును అందిపుచ్చుకునేందుకు మెటల్ రంగ దిగ్గజం టాటా స్టీల్ దేశీ సామర్థ్యాలను భారీగా విస్తరిస్తోంది. ప్రస్తుత 26.5 మిలియన్ టన్నుల వార్షిక(ఎంటీపీఏ) స్టీల్ తయారీ సామర్థ్యాన్ని 2030కల్లా 40 ఎంటీపీఏకు పెంచుకునే ప్రణాళికలు అమలు చేస్తోంది. ఈ బాటలో కళింగనగర్‌లో 5 ఎంటీపీఏ సామర్థ్యంతో సమీకృత ప్లాంటును ప్రారంభించింది. ప్రస్తుతం ఈ ప్లాంట్ సామర్థ్యాన్ని రూ. 27,000 కోట్ల పెట్టుబడులతో 8 ఎంటీపీఏకు పెంచుతోంది. మూడో దశ విస్తరణలో భాగంగా 13 ఎంటీపీఏకు చేర్చే లక్ష్యంతో ఉంది. ఇతర కీలక ప్రాజెక్టులలో ఎన్ఐఎన్ఎల్ సామర్థ్యాన్ని 1 ఎంటీపీఏ నుంచి 4 ఎంటీపీఏకు పెంచనుంది. మెరమండాలి యూనిట్ సామర్థ్యాన్ని 5.6 ఎంటీపీఏ నుంచి 8.2 ఎంటీపీఏకు హెచ్చిస్తోంది. మరోపక్క 2027కల్లా లూథియానాలో 0.75 ఎంటీపీఏ ఎలక్ట్రిక్ ఆర్క్ ఫర్నేస్(ఈఏఎఫ్)ను ఏర్పాటు చేస్తోంది. ఇక యూరప్‌లో పర్యావరణహిత(గ్రీన్) స్టీల్ తయారీవైపు అడుగులేస్తోంది. పోర్ట్ టాల్బోట్(యూకే) ప్లాంటును 3 ఎంటీపీఏ ఈఏఎఫ్‌గా మార్పు చేస్తోంది. నెదర్లాండ్స్‌లో గ్యాస్ ఆధారిత డీఆర్ఐ, ఈఏఎఫ్‌వైపు మార్పునకు యోచిస్తోంది. దేశీ మెటల్ రంగ దిగ్గజాలలో ఒకటైన టాటా గ్రూప్ కంపెనీ స్టీల్ ధరలు బలపడుతుండటంతోపాటు.. దేశీ డిమాండ్ పుంజుకోవడం, మెరుగైన సామర్థ్య నిర్వహణతో లబ్ధి పొందనుంది. సేఫ్‌గార్డ్ డ్యూటీ అమలు కారణంగా దేశీ అమ్మకాలు మరింత లాభదాయకంగా నిలిచే వీలుంది. అయితే యూఎస్ టారిఫ్‌ల పెంపు నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు కొనసాగుతున్నాయి. పటిష్ట దేశీ బిజినెస్, మెరుగుపడనున్న యూరోపియన్ కార్యకలాపాలు దన్నునివ్వనున్నాయి.



గమనిక: ఈ కాలమ్‌లో షేర్లపై ఇచ్చిన సలహాలు వివిధ బ్రోకరేజ్ సంస్థలు వ్యక్తం చేసిన అభిప్రాయాలు మాత్రమే

పాఠకుల ప్రశ్నలు..నిపుణుల సమాధానాలు

రియల్టీ..



హైదరాబాద్ శివార్లలో ఫ్లాట్ కొందామని చూస్తున్నా. ఇప్పుడు కొంటే మంచిదా... కరెక్షన్ వచ్చి ఇంకాస్త తగ్గే అవకాశం ఉందా?

బాచుపల్లి, కొల్లూరు, తెల్లాపూర్ వంటి ఏరియాల్లో ఈ ఏడాది ఎక్కువ ప్రాజెక్టులు రావటం వల్ల ధరలు పెద్దగా పెరగలేదు. కానీ డిమాండ్ బాగుంది కాబట్టే కొత్త ప్రాజెక్టులు లాంచ్ అవుతున్నాయి. మరో వైపు ఇన్‌ఫ్రా సౌకర్యాలు, ఐటీ హైరింగ్ పెరుగుతూనే ఉంది కనక పెద్ద కరెక్షన్ రాకపోవచ్చు. వేచి చూసే బదులు.. ఇన్వెంటరీ ఎక్కువగా ఉన్న ప్రాజెక్టులో బేరమాడి చూడండి. తగ్గే మొత్తాన్ని బట్టి ముందుకెళ్లండి.

బ్యాంకింగ్..

ఏడాది నుంచి మూడేళ్ల కాలానికి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తే ఏ బ్యాంకు ఎక్కువ వడ్డీ ఇస్తోంది? స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు సురక్షితమేనా?

స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు 7.5 నుంచి 8.5 శాతం వార్షిక వడ్డీని ఆఫర్ చేస్తున్నాయి. కాకపోతే ఒక బ్యాంకులో రూ.5 లక్షల వరకూ చేసే డిపాజిట్లకే డిపాజిట్ ప్రొటెక్షన్ వర్తిస్తుంది. కాబట్టి వేరువేరు బ్యాంకుల్లో రూ.5 లక్షలకు మించకుండా చేస్తే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు పూర్తిగా సురక్షితమే.

బంగారం



బంగారం నేరుగా కొనుక్కుంటే మంచిదా లేకపోతే ఈటీఎఫ్‌లు, గోల్డ్ బాండ్లలో ఇన్వెస్ట్ చేయటం మంచిదా?

ఆభరణాలు ధరించాలనుకునేవారికి భౌతికంగా బంగారం కొనుక్కోవటమే మంచిది. అలాంటి కోరిక లేకుండా పూర్తిగా ఇన్వెస్ట్‌మెంట్ కోణంలోనే అయితే సావరిన్ గోల్డ్ బాండ్స్‌లో గానీ, ఈటీఎఫ్‌లలో గానీ ఇన్వెస్ట్ చేయొచ్చు. సావరిన్ బాండ్స్‌పై 2.5 శాతం వడ్డీ కూడా వస్తుంది. కాకపోతే ఈ పథకాన్ని కేంద్రం నిలిపేసింది. కావాలనుకున్నవారు డీమ్యాట్ అకౌంట్ ద్వారా సెకండరీ మార్కెట్లో కొనుక్కోవచ్చు.

మ్యూచువల్ ఫండ్స్...



ఇప్పుడు మార్కెట్లు బాగా పెరిగి ఉన్నాయి. ఈ దశలో స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేయటం కరెక్టేనా? లేక రిస్క్ ఎక్కువ ఉంటుందా?

నిజమే మార్కెట్లు జీవితకాల గరిష్ఠానికి దగ్గర్లో ఉన్నాయి. కరెక్షన్ గనక వస్తే ఎక్కువ నష్టపోయేది స్మాల్‌క్యాప్ పేర్లే. కాబట్టి కొత్తగా ఇన్వెస్ట్ చేసేవారు కాస్త వేచి చూడొచ్చు. కొత్తగా సిప్ ఆరంభించేవారు ఐదేళ్ల పైబడిన కాలాన్ని లక్ష్యించుకుని ఫ్లెక్సీ క్యాప్ లేదా మల్టీ క్యాప్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేయటం ఆరంభించవచ్చు.

హోమ్‌లోన్...



నాకు హోమ్‌లోన్ ఉంది. ఐదేళ్లుగా ఈఎంఐలు చెల్లిస్తూ వస్తున్నాను. అయితే ఇప్పుడు నాకు వేరే అసెట్స్ అమ్మటంతో కాస్త డబ్బులు చేతికొచ్చాయి. ఈ లోన్‌ను ప్రీపేమెంట్ చేసి క్లోజ్ చేస్తే మంచిదా లేకపోతే ఎక్కడైనా ఇన్వెస్ట్ చేస్తే మంచిదా?

మీ గృహ రుణంపై వడ్డీ ఎంత ఉందో చూసుకోండి. ఒక వేళ మీరు గనక 9%కి పైబడి వడ్డీ చెల్లిస్తున్నట్లయితే, రిస్కు వద్దనుకుంటే రుణాన్ని క్లోజ్ చేసుకోండి. అలాకాకుండా మీ గృహ రుణంపై వడ్డీ 8%.. అంతకన్నా తక్కువుంటే, మెరుగైన రాబడి కోసం ఈ మొత్తాన్ని మ్యూచ్‌వల్ ఫండ్లలో పెట్టొచ్చు.

డిజిటల్ పేమెంట్స్

ఎంత జాగ్రత్తగా ఉన్నా... డిజిటల్ పేమెంట్లలో రకరకాల మోసాలు జరుగుతున్నాయి. వీటిని నుంచి తప్పించుకోవటం ఎలా?

అన్నిటికన్నా ముఖ్యం మీ ఫోన్. దాన్ని అపరిచితులెవరికీ ఇవ్వొద్దు. పాస్‌వర్డ్‌లు అసలే చెప్పొద్దు. ఎలాంటి అపరిచిత కాల్స్‌నూ రిసీవ్ చేసుకోకపోవటమే మంచిది. ఎవరైనా ఫోన్లో ఓటీపీ అడిగారంటే... అస్సలే చెప్పొద్దు. మీ ఖాతాలోకి కొంత డబ్బులు పంపి... పొరపాటు జరిగిందంటూ కాల్స్ చేసినా కూడా, మీరు అవతలి వ్యక్తులకు ఎలాంటి సమాచారాన్నీ ఇవ్వకూడదని గుర్తుంచుకోండి.

మీ సందేహాలకు నిపుణుల ద్వారా సమాధానాలు కావాలంటే business@sakshi.comకు మెయిల్ చేయండి.

డబ్బు కంటే సమయమే అత్యంత విలువైనది. కోరుకుంటే మరింత డబ్బును పొందడం సాధ్యమే. కానీ, మరింత సమయాన్ని పొందడం అసాధ్యం
- జిమ్ రోన్, అమెరికా వ్యాపారవేత్త, రచయిత

ఇల్లా.. స్థలమా.. ఏది బెటర్?

ఫ్లాటా... ప్లాటా? ఇల్లా... స్థలమా? కొనేటప్పుడు చాలామందిని ఈ సందేహం వేధిస్తూనే ఉంటుంది. కొన్ని సందర్భాల్లో ఫ్లాటో, ప్లాటో కొన్న తరువాత బాధ పడటమూ సహజం. అయ్యో.. ఇక్కడ ఫ్లాట్ బదులు అక్కడ స్థలం కొని ఉండాల్సిందే... లేకపోతే ఈ స్థలం బదులు అక్కడ ఫ్లాట్ కొనుక్కుని ఉండాల్సిందే... అనుకుంటూ ఉంటారు. ఇలాంటివి ఎప్పుడు జరుగుతాయంటే మనం కొందామనుకున్నది బాగా పెరిగి... కొన్నది అంతగా పెరగనప్పుడు!!. మరి ఈ నిర్ణయం ఎలా తీసుకోవాలి? ఏది కొంటే బెటర్? దీనిపై అవగాహన కోసమే ఈ కథనం..

– సాక్షి, వెల్త్ డెస్క్

- తక్షణం ఉండటానికైతే ఫ్లాట్ కొనటమే నయం
- ఇన్వెస్ట్‌మెంట్ కోసమైతే ఫ్లాట్లకన్నా స్థలాలు మేలు
- అభివృద్ధికి అవకాశం ఉండే ప్రాంతాల్లో పెట్టుబడి మంచిది
- స్థలం కొనేముందు సవాలక్ష జాగ్రత్తలు తప్పనిసరి
- అన్నీ క్షుణ్ణంగా పరిశీలించుకున్నాకే ముందుకెళ్లాలి
- గడిచిన ఐదేళ్లలో హైదరాబాద్‌లో ఫ్లాట్ల ధరలు రెట్టింపు
- అదే సమయంలో స్థలాల ధరలు మూడునాలుగు రెట్లు
- విశాఖ లాంటి ప్రాంతాల్లో ఆ స్థాయిలో లేని పెరుగుదల

నగరాల్లోనైనా, శివార్లలోనైనా, ఊళ్లల్లోనైనా ఎక్కడ చూసినా ప్రస్తుతం రియల్ ఎస్టేట్ జోరుగానే ఉంది. స్థలాలు, ఫ్లాట్లని తేడా లేకుండా అన్నింటి రేట్లూ ఆకాశాన్ని తాకేస్తున్నాయి. కొన్న కొద్ది సంవత్సరాలకే విలువ భారీగా పెరిగిపోతోంది కూడా. అనరాక్‌లాంటి మార్కెట్ వర్గాల గణాంకాలను బట్టి అయిదారేళ్ల క్రితం హైదరాబాద్‌లోని కోకాపేట్‌లో ఫ్లాట్ల రేటు చ.అ.కు సగటున రూ.4,750గా ఉండగా గతేడాది ప్రథమార్ధంలో రెట్టింపై ఏకంగా రూ.9,000కు ఎగిసింది. మరికొన్ని మార్కెట్ వర్గాల ప్రకారం ఇదే వ్యవధిలో విశాఖపట్నంలోని మధురవాడలో రూ. 3,800-4,300గా ఉన్న ధర రూ. 5,2,00-6,200 స్థాయికి చేరింది. అదే మధురవాడ ప్రాంతంలో స్థలాల రేట్లు 2019లో దాదాపుగా గజం 40వేల వరకూ ఉండి... గతేడాది రూ.75000 దాటేశాయి. ఇక హైదరాబాద్‌లో ఇదే కాలంలో చూస్తే ఫ్లాట్ల ధరలు రెట్టింపయ్యాయేమో కానీ... స్థలాల ధరలు నాలుగైదు రెట్లు పెరిగాయి. కొన్నిచోట్ల ఇంకా ఎక్కువే పెరిగాయి. ఈ లెక్కన చూసినపుడు రెండూ పెరుగుతున్నాయి. ప్రాంతాన్ని బట్టి స్థలాలు ఇంకాస్త ఎక్కువ పెరుగుతున్నాయి. మరి ఎంచుకోవటం ఎలా?

అవసరానికే పెద్ద పీట...

స్థలమైనా, ఫ్లాటైనా... మన అవసరాన్ని బట్టి కొనుక్కుంటే తరువాత రేట్లు పెరగకపోయినా, పెరిగినా పెద్దగా బాధపడాల్సిన పని ఉండదు. హైదరాబాద్‌తో పాటు ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ కొత్త ప్రాజెక్టులొస్తూ అభివృద్ధి జరుగుతోంది కాబట్టి అక్కడ డిమాండ్ పెరగటం, దానికి తగ్గట్లే రేటూ పెరగటం సహజం. స్థలం ఉంటే అవకాశాలెక్కువ. ఇక ఫ్లాట్ల విషయానికొస్తే అపార్ట్‌మెంట్ పరిమాణం పరిమితం. పైపెచ్చు పాతబడిపోతూ ఉంటుంది. పెచ్చులూడిపోవడం, పెయింట్లు వెలిసిపోవడం, పైపులు లీక్ కావడం, కామన్ ఏరియాలు పాడైపోవడంలాంటి సవాళ్లుంటాయి. దీంతో ఆ ప్రాంతం అభివృద్ధి చెందినా, స్థలం మాదిరిగా ఫ్లాట్ విలువ పెరగదు. కాబట్టి ఇన్వెస్టరు కోణంలో ఆలోచించే ఎవరికైనా ఫ్లాట్ కన్నా స్థలం అర్థవంతంగా ఉంటుంది. స్థలం కొనుక్కుని కాస్త 5-10 ఏళ్లు ఆగితే దాని విలువ రెండు రెట్లు, మూడు రెట్లు, అంతకు మించి కూడా పెరిగే అవకాశం ఉంది. అందుకే స్థలంపై చేసే ఇన్వెస్ట్‌మెంట్‌ను సరైన పెట్టుబడిగా చెబుతారు.

స్థలం కొనేముందు జాగ్రత్తలెన్నో....

సాధారణంగా ఫ్లాట్లనేవి కొన్ని సందర్భాలు మినహా చాలా మటుకు చట్టపరమైన అన్ని అనుమతులతో లభిస్తాయి. అదే పేరున్న బిల్డర్ దగ్గర్నుంచి కొంటున్నారంటే లీగల్ విషయాల గురించి పెద్దగా పట్టించుకోన క్కర్లేదు. అయితే, రెరా రిజిస్ట్రేషన్, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ వంటివి తప్పనిసరిగా చూడాల్సి ఉన్నా... ఓవరాల్‌గా రిస్కు తక్కువే ఉంటుంది. స్థలం విషయానికొచ్చే సరికి మాత్రం చూసుకోవాల్సినవి చాలా ఉంటాయి. టైటిల్ ఓనర్‌షిప్ ఎవరి పేరిట ఉంది? రెసిడెన్షియలా లేక వ్యవసాయ భూమా? కన్వర్షన్ పరిస్థితి ఏంటి? లీగల్ వివాదాలేవైనా ఉన్నాయా? లే అవుట్‌కి ఆ ప్రాంత డెవలప్‌మెంట్ అథారిటినీ నుంచి అన్ని అనుమతులూ ఉన్నాయా? ఇలాంటి విషయాలెన్నో నిశితంగా చూసి తీరాలి. వీటిల్లో ఏ చిన్న తేడా జరిగినా, మీరు కొనుక్కున్న స్థలాన్ని ఉపయోగించుకోలేని పరిస్థితి తలెత్తవచ్చు. లేదా అది పూర్తిగా చేయి జారిపోనూ వచ్చు. కాబట్టి, స్థలంపై ఇన్వెస్ట్ చేయడం మంచిదే అయినప్పటికీ పేపర్‌వర్క్ 100 శాతం కరెక్ట్‌గా ఉన్నప్పుడే మంచిదవుతుంది. ఇక మెయింటెనెన్స్ విషయంలో ఫ్లాట్‌తో పోలిస్తే ప్లాట్‌దే పైచేయి. ఫ్లాట్ కొంటే మనం ఉన్నా... అద్దెకు ఇచ్చినా ప్రతి నెలా లిఫ్టులు, సెక్యూరిటీ, క్లీనింగ్ ఇలాంటివాటన్నింటికీ సంబంధించి మెయింటెనెన్స్ బిల్లు భారం ఉంటుంది. స్విమ్మింగ్ పూళ్లు.. జిమ్ములు గట్రా మీరు వాడకపోయినా కచ్చితంగా కట్టాల్సిందే. అదే స్థలం విషయానికొస్తే.. ప్రాపర్టీ ట్యాక్స్ తప్ప ప్రతి నెలా కచ్చితంగా ఇంత చెల్లించాలనే బాదరబందీ ఉండదు. ఒకవేళ అందులో మీరు కట్టుకున్న నిర్మాణాన్ని బట్టి ఏవైనా మెయింటెనెన్స్ ఉండొచ్చు.

ఫ్లాట్లకు రుణాలు సులభం ..

స్థలాలతో పోలిస్తే.. ఫ్లాట్లకు రుణాలు ఈజీగా దొరుకుతాయి. ప్రాపర్టీ విలువలో దాదాపు 80-90 శాతం వరకు బ్యాంకులు రుణాలిస్తుంటాయి. రీపేమెంట్ వ్యవధి కూడా సుదీర్ఘంగా ఉంటుంది. వడ్డీ రేట్లు తగ్గితే ఆ ప్రయోజనాలూ ఉంటాయి. అదే మీరు స్థలం కొనుక్కోవడానికి రుణం తీసుకోవాలంటే మాత్రం బోలెడు రూల్సు, పరిమితులు ఉంటాయి. ఆ తర్వాత కూడా స్థలం విలువలో 60-70 శాతమే రుణం ఇవ్వొచ్చు. ఇక రుణాన్ని తీర్చేందుకు కాలవ్యవధి కూడా ఫ్లాట్లతో పోలిస్తే తక్కువగా ఉంటుంది. చాలా మటుకు బ్యాంకులు 15 ఏళ్ల వరకే లోన్లు ఇస్తాయి. పైపెచ్చు స్థలం కొన్నాక నిర్ణీత వ్యవధిలో ఇల్లు కట్టుకోవాలనే షరతులు పెడతాయి. ఏరియా బాగుండి, రేటు రీజనబుల్‌గా ఉంటే ఫ్లాట్లు ఇట్టే అమ్ముడవుతాయి. కానీ బాగా డిమాండ్ ఉన్న ప్రాంతమైతే తప్ప స్థలాలు అంత వేగంగా అమ్ముడు కావు. కానీ కాస్త ఓపిక పడితే, సమయం వచ్చినప్పుడు మాత్రం మంచి రేటుకే అమ్ముడవుతాయి.

ఫ్లాట్ కొనటం, అమ్మటం కాస్త ఈజీ

నివసించడం కోసమైతే ఫ్లాట్లను కొనుక్కోవడం సరైన నిర్ణయమని చెప్పాలి. కొనటం కూడా చాలా సులువు. కొనుక్కుని, పేపర్‌వర్క్ పూర్తి చేసి, షిఫ్టింగ్ ప్రక్రియను ప్రారంభించవచ్చు. ఒకవేళ నిర్మాణ దశలో ఉన్నదైతే, ఎప్పటికల్లా పూర్తవుతుందనేది ముందే తెలుస్తుంది. అదే స్థలం విషయానికొస్తే కేవలం ప్లాట్ చేతికి వస్తుంది. ఆ తర్వాత ఇల్లు కట్టుకుని, అందులోకి మారాలంటే చాలా సమయం పడుతుంది. అంతా సవ్యంగా సాగి, ఎలాంటి జాప్యాలు జరగకుండా ఉంటే కనీసం ఏడాదిన్నర సమయం పడుతుంది. కానీ ఇలాంటి సందర్భాలు చాలా తక్కువ. కాబట్టి, సత్వరం నివసించేందుకు ఇల్లు కావాలంటే ఫ్లాట్‌ను ఎంచుకోవచ్చు. అదే కొన్నాళ్ల తరవాత మారాలనుకుంటే ప్లాట్ ఎంచుకోవచ్చు.

అనరాక్ రిపోర్ట్ ప్రకారం 2019-2024 మధ్య కాలంలో హైదరాబాద్‌లో ఫ్లాట్స్ చ.అ.కు ధరల పెరుగుదల గణాంకాలు.

ప్రాంతం	2019	2024	వృద్ధి(%లో)
కోకాపేట్	4,750	9,000	89
బాచుపల్లి	3,690	5,800	57
తెల్లాపూర్	4,819	7,350	53

ఆంధ్రప్రదేశ్ విశాఖలో ఫ్లాట్లు రేట్ల పెరుగుదల (చ.అ.- రూ. లలో)

సంవత్సరం	ప్రాంతం - మధురవాడ
2019	రూ. 3,800-4,300
2024	రూ. 5,200-6,200

పిల్లల భవిష్యత్తుకు పెట్టుబడి

జీవితంలో అతి ముఖ్యమైన లక్ష్యాల్లో పిల్లల ఉన్నత విద్య, వివాహాలు తప్పకుండా ఉంటాయి. వీటి కోసం ఎక్కడ ఇన్వెస్ట్ చేయాలన్న సందేహాన్ని చాలా మంది ఎదుర్కొంటూ ఉంటారు. ఇతర సాధనాలతో పోల్చి చూసినప్పుడు మెరుగైన రాబడి కోరుకునే వారు ఈక్విటీ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసుకోవడం మెరుగైన ఆలోచన అవుతుంది. ఎందుకంటే పిల్లలు జన్మించిన నాటి నుంచి లేదంటే వారికి అక్షరాభ్యాసం చేసిన రోజు నుంచి ఉన్నత విద్యకు ఎంత లేదన్నా 10-18 ఏళ్ల కాల వ్యవధి ఉంటుంది. ఇందుకు చిల్డ్రన్స్ ఫండ్స్ మంచి ఎంపిక అవుతాయి.

పెట్టుబడుల విధానం..

ఇది ఓపెన్ ఎండెడ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్. ఇందులో పెట్టుబడులకు ఐదేళ్ల లాకిన్ అమల్లో ఉంటుంది. లేదా పిల్లలకు నిర్ణీత వయసు వచ్చే (18 ఏళ్లు) వరకు పెట్టుబడులను వెనక్కి తీసుకోలేరు. ఈ రెండింటిలో ఏది ముందు అయితే అదే అమలవుతుంది. ఈక్విటీ, డెట్ సాధనాల్లో పెట్టుబడులు పెడుతుంది. పరిస్థితులకు అనుగుణంగా ఈక్విటీ-డెట్ పెట్టుబడుల్లో మార్పులు, చేర్పులు చేస్తుంటుంది. డెట్‌లో గరిష్టంగా 35 శాతం వరకు ఇన్వెస్ట్ చేయగలదు. ముఖ్యంగా మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా రక్షణాత్మక ధోరణి లేదంటే దూకుడైన పెట్టుబడి విధానాలను అనుసరించే స్వేచ్ఛ కలిగి ఉంది. ప్రతి నెలా నిర్ణీత మొత్తాన్ని ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసుకుంటూ వెళ్లొచ్చు.

ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ చిల్డ్రన్స్ ఫండ్

రాబడులు

ఈ పథకం పనితీరును గమనిస్తే.. రాబడులు దీర్ఘ కాలంలో మెరుగ్గా ఉన్నట్టు తెలుస్తుంది. 2001 ఆగస్ట్ 31న ఈ పథకం మొదలు కాగా, మొదట్లో రూ.రూ.లక్ష పెట్టుబడి పెట్టిన వారికి 2025 అక్టోబర్ 31 నాటికి అది కాస్తా రూ.33 లక్షలు అయి ఉండేది. అంటే ఏటా 15.58 శాతం కాంపౌండెడ్ రాబడి. ఇదే కాలంలో బెంచ్‌మార్క్‌లో ఇంతే మొత్తం పెట్టుబడి రూ.21 లక్షలుగా మారేది. సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) రూపంలోనూ మెరుగైన రాబడిని గమనించొచ్చు. ఆరంభం నుంచి ప్రతి నెలా రూ.10వేల చొప్పున ఇన్వెస్ట్ చేసినట్టయితే రూ.29 లక్షలు సమకూరేది. బాబు లేదా పాప జన్మించిన నాటి నుంచి 18 ఏళ్ల వచ్చే వరకు ప్రతి నెలా రూ.7,050 ఇన్వెస్ట్ చేస్తూ వెళితే, 12 శాతం రాబడి అంచనా ఆధారంగా రూ.50 లక్షలు సమకూరుతుంది. అదే వారికి ఆరేళ్ల వచ్చిన తర్వాత ఆరంభించి ప్రతి నెలా రూ.7,050 చొప్పున 12 ఏళ్ల పాటు ఇన్వెస్ట్ చేశారని అనుకుందాం. అప్పుడు రూ.21.7 లక్షలే సమకూరుతుంది. కనుక ముందుగా ఆరంభించడం మంచిది.

టాప్ ఈక్విటీ హోల్డింగ్స్

కంపెనీ	పెట్టుబడుల శాతం
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్	6.64
భారతీ ఎయిర్‌టెల్	5.09
ఎల్‌అండ్‌టీ	4.57
ఐసీఐసీఐ బ్యాంక్	3.33
సన్‌ఫార్మా	3.29
అతుల్	2.86
టీసీఎస్	2.71
టింకెన్ ఇండియా	2
ఎన్‌టీపీసీ	1.91
త్రివేణి టర్బయిన్	1.89

ఫండ్ రివ్యూ

న్యూ ఫండ్ ఆఫర్

ఏబీఎస్ఎల్ఐ నుంచి డివిడెండ్ ఈల్డ్ ఫండ్

ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ (ఏబీఎస్ఎల్ఐ) తమ యులిప్ ప్లాన్స్ కింద డివిడెండ్ ఈల్డ్ ఫండ్‌ని ప్రవేశపెట్టింది. అత్యధికంగా డివిడెండ్ చెల్లించే కంపెనీల్లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా మెరుగైన రాబడులను అందించడం ఈ ఫండ్ లక్ష్యం. ఈ ఫండ్ ప్రధానంగా డివిడెండ్ ఇచ్చే కంపెనీల ఈక్విటీలు, ఈక్విటీల ఆధారిత సాధనాల్లో 80-100% వరకు, డెట్.. మనీ మార్కెట్ సాధనాల్లో 20% వరకు ఇన్వెస్ట్ చేస్తుంది.

మహీంద్రా మాన్యులైఫ్ ఇన్‌కం ప్లస్ ఆర్బిట్రేజ్ యాక్టివ్ ఎఫ్‌వోఎఫ్

మహీంద్రా మాన్యులైఫ్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా ఇన్‌కం ప్లస్ ఆర్బిట్రేజ్ యాక్టివ్ ఫండ్ ఆఫ్ ఫండ్ (ఎఫ్‌వోఎఫ్)ను ప్రవేశపెట్టింది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ డిసెంబర్ 1తో ముగుస్తుంది. డెట్, ఆర్బిట్రేజ్ స్కీముల్లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా దీర్ఘకాలికంగా మెరుగైన రాబడులు అందించడం ఈ ఫండ్ లక్ష్యం. 24 నెలలకు పైబడి పెట్టుబడి కొనసాగించి, పన్నుల అనంతరం స్థిరమైన, మెరుగైన రాబడి అందుకోవాలనుకునే వారికి ఇది అనువైనదిగా ఉంటుంది. దీర్ఘకాలం పెట్టుబడులను కొనసాగించడం ద్వారా 12.5 శాతం లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ మాత్రమే వర్తించేలా ఎఫ్‌వోఎఫ్ స్వరూపం ఉంటుంది.

యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ మల్టీ అసెట్ ఎఫ్‌వోఎఫ్

యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా యాక్సిస్ మల్టీ-అసెట్ యాక్టివ్ ఫండ్ ఆఫ్ ఫండ్ (ఎఫ్‌వోఎఫ్)ను ఆవిష్కరించింది. ఈ ఓపెన్ ఎండెడ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ పథకం ప్రధానంగా.. ఈక్విటీ ఆధారిత, డెట్ ఆధారిత మ్యుచువల్ ఫండ్స్ పథకాలు, కమోడిటీ ఆధారిత ఈటీఎఫ్‌ల యూనిట్లలో ఇన్వెస్ట్ చేస్తుంది. అంటే ఇది నేరుగా ఆయా సెక్యూరిటీల్లో కాకుండా వాటికి సంబంధించిన ఫండ్ పథకాల్లో పెట్టుబడులు పెడుతుందని గమనించాలి. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) 2025 నవంబర్ 21న ప్రారంభమై డిసెంబర్ 5న ముగుస్తుంది.

వ్యవసాయ ఆదాయం.. పన్ను భారం లెక్కింపు

గత రెండు వారాలుగా వ్యవసాయ భూముల గురించి, వ్యవసాయ ఆదాయం గురించి తెలుసుకున్నాం. మూడో వారం ముచ్చటగా వ్యవసాయ ఆదాయం వల్ల పన్ను భారం ఎలా లెక్కించాలో ఉదాహరణలతో తెలుసుకుందాం. ఈ కాలమ్‌లో చెప్పిన ఉదాహరణలలో ప్రస్తావించిన వ్యవసాయ ఆదాయం, చట్టప్రకారం నిర్దేశించిన రూల్స్‌ను బట్టి లెక్కించినదిగా అనుకోండి.

● కేవలం వ్యవసాయ ఆదాయమే ఉంటే..

ఒక వ్యక్తి సంవత్సర ఆదాయం పూర్తిగా వ్యవసాయం నుంచే వచ్చి, ఇతరత్రా ఆదాయమేమీ లేదనుకుందాం. అలాంటప్పుడు ఆ వ్యక్తికి ఎలాంటి పన్ను భారం ఏర్పడదు. నూటికి నూరుపాళ్లు మినహాయింపే. దీని ప్రకారం చాలా మంది చిన్నకారు/సన్నకారు రైతులకు ఇన్‌కంట్యాక్స్ పడదు.

● కేవలం వ్యవసాయేతర ఆదాయం ఉండి, వ్యవసాయం మీద ఆదాయం లేకపోతే..

సవ్యసాచి అనే వ్యక్తి వయస్సు 60 సంవత్సరాల లోపు ఉందనుకుందాం. అతను రెసిడెంటు అయి ఉండి, వ్యాపారం కలిగి ఉన్న వ్యక్తి అనుకుందాం. సాధారణంగా ట్యాక్సబుల్ ఇన్‌కం రూ. 14,00,000. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఈ వ్యక్తి కొత్త పద్ధతిని ఫాలో అయితే, శ్లాబులు/రేట్ల ప్రకారం పన్ను భారం రూ. 90,000 ఉంటుంది. విద్యా సుంకం అదనం.

■ ఇదే సవ్యసాచికి రూ. 9,00,000 వ్యవసాయం మీద ఆదాయంగా వస్తోంది. ఇది కాకుండా పైన చెప్పిన రూ. 14,00,000 ఆదాయం కూడా ఉంది. ఇప్పుడు పన్ను ఎలా లెక్కించాలంటే..

A. వ్యవసాయ ఆదాయం, వ్యవసాయేతర ఆదాయం కలిపితే మొత్తం ఆదాయం రూ. 23,00,000. దీనిపై పన్ను= రూ. 2,90,000

B. వ్యవసాయ ఆదాయం, బేసిక్ లిమిట్ మాత్రమే కలిపితే మొత్తం ఆదాయం రూ.13,00,000. దీనికి సంబంధించి రిబేటు = రూ. 75,000

ఇప్పుడు (A) నుంచి (B)ని తీసివేస్తే, అంటే రూ. 2,90,000 నుంచి రిబేటు రూ. 75,000 తీసివేస్తే కట్టాల్సిన పన్ను భారం రూ. 2,15,000గా ఉంటుంది. దీనికి విద్యా సుంకం అదనం.

ఇప్పుడు విశ్లేషణలోకి వెళ్దాం..

■ మొత్తం వ్యవసాయేతరం మీద ఆదాయం వచ్చిందనుకోండి, రూ. 2,90,000 పన్ను కట్టాలి.

■ రూ. 2,90,000 ఎక్కువగా భావించి, ఇందులో కొంత ఆదాయం, అంటే రూ. 9,00,000 వ్యవసాయం అని అన్నాం అనుకోండి. రూల్సు ప్రకారం ఆధారాలన్నీ ఉన్నాయనుకుంటే, రూ. 75,000 రిబేటు వస్తుంది. ఈ మేరకు పన్ను భారం తగ్గుతుంది.

■ అందరూ కేవలం రూ. 14,00,000 మీద పన్ను చెల్లిస్తే సరిపోతుంది, వ్యవసాయ ఆదాయం మీద మినహాయింపు వస్తుందని అనుకుంటారు. ఈ ఊహ అబద్ధం. నిజం కాదు. ఇక్కడో వల, మెలిక ఉన్నాయి.

■ ఈ రెండింటి మీద ఆదాయాన్ని కలిపి స్థూల పన్ను భారాన్ని లెక్కిస్తారు. (రూ. 14,00,000 + 9,00,000)

■ బేసిక్ లిమిట్‌కి వ్యవసాయ ఆదాయం కలిపి పన్ను లెక్కిస్తారు (రూ. 4,00,000 + రూ. 9,00,000)

■ చెల్లించాల్సిన పన్ను (5) - (6)

■ దీనికి విద్యా సుంకం అదనం

■ రూ. 9,00,000 వ్యవసాయ ఆదాయం కలపడంతో శ్లాబు మారుతుంది. పెద్ద శ్లాబులోకి వెళ్తారు.

■ బేసిక్ లిమిట్‌కి వ్యవసాయ ఆదాయం కలిపితే అది తక్కువ / లేదా చిన్న శ్లాబులో ఉంటుంది.

■ పై శ్లాబుకి వెళ్లడం వల్ల పన్ను భారం పెరుగుతుంది.

■ రూ. 9,00,000 మీద అదనంగా రూ. 1,25,000 కట్టాల్సి వస్తోంది. వాస్తవానికి పన్ను భారమే ఉండదనుకుంటే, అది ఏకంగా రూ. 1,25,000కు పెరిగింది.

■ మరో కేసు. 45 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి. జీతం రూ. 8,00,000, వ్యవసాయం మీద ఆదాయం రూ. 4,00,000. పాత పద్ధతిని ఎంచుకుని, పన్ను లెక్కిస్తే రూ. 1,72,500 అవుతుంది. అందులో నుంచి రూ. 42,500 రిబేటు తీసివేయగా రూ. 1,30,000 చెల్లించాలి. విద్యా సుంకం అదనం.

■ కొత్త పద్ధతైనా, పాత పద్ధతైనా, ఇలా కలపడాన్ని పార్షియల్ ఇంటిగ్రేషన్ (partial integration) అంటారు. దీని వల్ల పన్ను భారం పెరుగుతుంది.

■ అయితే, వ్యవసాయ ఆదాయం కలపడం వల్ల, వ్యవసాయేతర ఆదాయం పెద్ద శ్లాబులోకి వెళ్లింది. ఆ మేరకు పన్ను భారం పెరిగింది. కానీ, రిబేటు ఇవ్వడం వల్ల పన్ను భారం తగ్గుతుంది.

■ పన్ను భారాల పంపిణీ న్యాయబద్ధంగా ఉండేలా, పన్ను విధింపులో సమానత్వాన్ని పాటించేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లుగా దీన్ని భావించాలి.

ఏదైతేనేం, వ్యవసాయ ఆదాయాన్ని ఒక ట్యాక్స్ ప్లానింగ్ మార్గంగా భావించి, పన్ను ఎగవేత వైపు వెళ్లేవారికి ఇదొక హెచ్చరిక.

పన్నుకు సంబంధించిన సందేహాలు ఏవైనా ఉంటే పాఠకులు business@sakshi.comకు ఈ-మెయిల్ పంపించగలరు.

స్థిరమైన ఆదాయానికి ఏ ఫండ్ మంచిది..?



నేను రిటైర్మెంట్ తీసుకున్నాను. స్థిరమైన ఆదాయం కోసం లిక్విడ్ ఫండ్ లేదా షార్ట్ డ్యురేషన్ ఫండ్‌లో ఇన్వెస్ట్ చేసి సిస్టమ్యాటిక్ విత్ డ్రాయల్ ప్లాన్ (ఎస్‌డబ్ల్యూపీ)ను ఎంపిక చేసుకోవచ్చా?
– నివేష్ పటేల్

లిక్విడ్ ఫండ్స్ స్థిరత్వంతో, తక్కువ రిస్క్‌తో ఉంటాయి. కనుక షార్ట్ డ్యురేషన్ ఫండ్స్‌తో పోల్చితే సిస్టమ్యాటిక్ విత్ డ్రాయల్ ప్లాన్ (ఎస్‌డబ్ల్యూపీ) కోసం లిక్విడ్ ఫండ్స్‌ను ఎంపిక చేసుకోవచ్చు. అతి తక్కువ అస్థిరతలతో, స్థిరమైన రాబడులు ఇవ్వడం వీటిల్లో ఇన్వెస్ట్ చేయడం వల్ల ప్రశాంతత లభిస్తుంది. లిక్విడ్ ఫండ్స్‌పై మార్కెట్ అస్థిరతలు పెద్దగా ఉండవు. లిక్విడ్‌ఫండ్స్ పెట్టుబడుల విలువ దాదాపుగా తగ్గిపోవడం ఉండదు. వారం, నెల వ్యవధిలోనూ ఇలా జరగదు. లిక్విడ్ ఫండ్స్‌లో పెట్టుబడులను ఇన్‌స్టంట్‌గా అదే రోజు వెనక్కి తీసుకునేందుకు (నిర్ణీత మొత్తం) కొన్ని మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు అనుమతిస్తున్నాయి. లేదంటే మరుసటి రోజు అయినా పెట్టుబడులు చేతికి అందుతాయి. వీటిల్లో రాబడి ఎంతన్నది ముందుగానే అంచనాకు రావొచ్చు. షార్ట్ డ్యురేషన్ ఫండ్స్‌లోనూ లిక్విడిటీ ఎక్కువే. కాకపోతే వాటి యూనిట్ నెట్ అసెట్ వ్యాల్యూ (ఎన్ఏవీ)లో స్వల్ప ఊగిసలాటలు ఉంటాయి. కనుక ఇది నెలవారీ ఉపసంహరించుకునే పెట్టుబడులపై ప్రభావం చూపిస్తుంది. షార్ట్ డ్యురేషన్ ఫండ్స్‌లో రాబడులు కొంచెం ఎక్కువగా ఉంటాయి. కానీ, ఈ మేరకు రిస్క్ కూడా అధికంగా ఉంటుంది.

నేను ప్రభుత్వ ఉద్యోగిని. నాకు హెల్త్ రీయింబర్స్‌మెంట్ సదుపాయం ఉంది. అయినా, వ్యక్తిగతంగా ఒక హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్ తీసుకోవడం మంచి ఆలోచనేనా?
– రేణు

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, రాష్ట్రాల్లోనూ ప్రభుత్వం తరపున ఉద్యోగులకు హెల్త్ కవరేజీ ఉంటుంది. ప్రభుత్వ ఆస్పత్రులతో పాటు, ఎంపానెల్డ్ ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్య చికిత్సలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఔషధాల కొనుగోలుకు పరిహారం పొందొచ్చు. అల్లోపతి, హోమియోపతి, ఆయుర్వేద, యునానీ, సిద్ధ, యోగా చికిత్సలకు సైతం రీయింబర్స్‌మెంట్ పొందొచ్చు. వినికిడి పరికరాలు, కృత్రిమ అవయవాలకు కుడా పరిహారం వస్తుంది. కాకపోతే ఎంపిక చేసిన ఆస్పత్రుల వరకే ఈ కవరేజీ పరిమితం. అయితే, ప్రభుత్వ ఆమోదం పొందిన ఆస్పత్రులు అన్ని ప్రాంతాల్లోనూ ఉండాలని లేదు. కనుక మీకు సమీపంలోని ఏఏ ఆస్పత్రుల్లో కవరేజీ ఉందో, అక్కడ వసతులు ఏ మేరకు ఉన్నాయో తెలుసుకోండి. ప్రభుత్వ ఆమోదం ఉన్న ఆస్పత్రి మీకు సమీపంలో లేకపోయినా, లేదంటే మెరుగైన, రోబోటిక్ వంటి అత్యాధునిక చికిత్సలను తమకు ఇష్టమైన ఆస్పత్రిలో పొందాలని కోరుకుంటే.. అప్పుడు వ్యక్తిగత హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్‌ను కనీసం రూ.5 లక్షల కవరేజీతో తీసుకోవాలి. అది కూడా వృద్ధాప్యం వచ్చే వరకు ఆగకుండా, యుక్త వయసులోనే వ్యక్తిగత హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్ తీసుకోవడం వల్ల ప్రీమియం తక్కువగా ఉంటుంది. మంచి హెల్త్ ట్రాక్ రికార్డు కూడా లభిస్తుంది. 60 ఏళ్ల దాటిన తర్వాత తీసుకోవాల్సి వస్తే కో-పే షరతుకు అంగీకరించాల్సి వస్తుంది. కోపే వద్దనుకుంటే ప్రీమియం భారీగా ఉంటుంది. ప్రభుత్వం నుంచి ఉచిత వైద్య సదుపాయం అధిక శాతం చికిత్సలకు రీయింబర్స్‌మెంట్ రూపంలోనే ఉంటుంది.

కనుక ముందుగా తాము చెల్లించిన తర్వాతే ప్రభుత్వం వద్ద క్లెయిమ్ దాఖలు చేసి పొందగలరు. అదే వ్యక్తిగత హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్ ఉంటే అవసరమైన సందర్భంలో నగదు రహిత చికిత్సను దాని కింద పొందొచ్చు.

Q&A

ధీరేంద్ర కుమార్
సీఈవో, వ్యాల్యూ రీసెర్చ్

కనెక్టెడ్ కార్ నావిగేషన్ కాక్‌పిట్ (ccNC)^ మరియు కుర్వ్డ్ - OTAతో డ్యూయల్ 62.5 cm (12.3" + 12.3") డిస్‌ప్లే మోటార్ డిసన్లే
బ్లైండ్-స్పాట్ కొలిషన్ వార్నింగ్‌తో డ్యూయల్ టోన్ ఫ్రంట్ సీట్ & టోన్ గ్రే ఇంటీరియర్ థీమ్

డార్క్ క్రోమ్ రేడియేటర్ గ్రిల్
క్వాడ్ బీమ్ LED హెడ్‌ల్యాంప్స్

డ్యూయల్‌టోన్ క్యాబిన్ - ఎర్త్ బ్రౌన్ రూఫ్,
బ్లాక్ రూఫ్ మరియు పి రూఫ్

New
ఫ్రంట్ రో వెంటిలేటెడ్ సీట్స్

New
సరౌండ్ వ్యూ మానిటర్ (SVM)

New
బోస్ ప్రీమియం సౌండ్
8 స్పీకర్ సిస్టమ్

New
Hyundai శ్యాన్స్ - లెవల్ 2 ADAS [16 ఫీచర్లు]

6 AT ఐఎమ్ 1.5 | డీజిల్ New
ఇంజిన్ ఎంపికలు
కప్పా 1.2 | MPi పెట్రోల్
కప్పా 1.0 | టర్బో GDi పెట్రోల్
U2 1.5 | CRDi డీజిల్
ట్రాన్స్‌మిషన్ ఎంపికలు
MT | AT | DCT

సూపర్ ఫ్యూయల్ బాడీ ప్రొటెక్ట్ | 33 స్టాండర్డ్ సేఫ్టీ ఫీచర్స్ | 65 కంటే ఎక్కువ అడ్వాన్స్‌డ్ సేఫ్టీ ఫీచర్స్

To enquire give a missed call at 9555295868 | my Hyundai app | Hyundai Click to Buy | 3 Years Unlimited Kilometer Warranty | 7 Years Extended Warranty** | 5 Years Shield of Trust Running Repair Package** | 5 Years Shield of Trust Super Maintenance Package** | 10 Years Road Side Assistance (RSA)** | Shield of Trust Bodycare Body Maintenance Package** | Bluelink 3 Years free Bluelink subscription | Accelerated by NVIDIA

HYUNDAI

For Information Contact: Toll Free: 1800114645 **AP: Guntur: Kusalava Hyundai,** Ph: 9866672302 **Anantapur: Kun United Hyundai,** Ph: 9885289069 **Bhimavaram: Kusalava Hyundai,** Ph: 9866175390 **Chittoor: RK Hyundai,** Ph: 9533873666 **Kurnool: Kun United Hyundai,** Ph: 9160114474 **Nellore: Kun Hyundai,** Ph: 9849549222 **Ongole: Sri Chakra Hyundai,** Ph: 9949096708 **Rajahmundry: Lakshmi Hyundai,** Ph: 8096666410 **Tirupati: RK Hyundai,** Ph: 9885234307 **Vijayawada: Kusalava Hyundai,** Labbipet, Ph: 9985374311, Autonagar, Ph: 7997966434 **Sai Swarna Hyundai,** Ramavarappadu Ring Road, Ph: 9581151234 **Lucky Hyundai,** Enikepadu Ph: 7799994789 **Vishakapatnam: Lakshmi Hyundai,** CBM Compound, Ph: 7997999456 **Gajuwaka: Lakshmi Hyundai,** 8096666518 **Vizianagaram: Lakshmi Hyundai,** Ph: 8096666550 **Kakinada: Sai Swarna Hyundai,** Ph: 8186941234 **Telangana: Hyderabad/Secunderabad: Lakshmi Hyundai,** Himayath Nagar Ph: 7331119964 Madinaguda Ph: 8096666325, Malakpet, Ph: 8096666104 LB Nagar, Ph: 7997966069 Kukatpally, Ph: 8096666276 KPHBmanjeera Trinity Ph: 8096666205, Erragadda PH: 7331124158, Attapur, Ph: 7997017772, Ibrahimpatnam Ph: 8886663441, Sangareddy Ph: 7995026956, **Fusion Hyundai,** Bowenpally Ph: 7330772222, Tirumalghery Ph: 9154953048, RC Puram, Ph: 8712628228, Siddipet, Ph: 8712650663 Medchal, Ph: 8712650663 **Kun United Hyundai,** Lakadikapul Ph: 7997770045 ECIL X Roads, Ph: 7997770051 Hitech City, Ph: 7997770049 Shaikpet, Ph: 7997770046 Gachibowli, Ph: 7997770048, Moinabad, Ph: 9985111147, Mokila, Ph: 9885010011 **Bharat Hyundai,** Financial District Gachibowli, Ph: 7733888999 **Neon Hyundai,** SP Road Ph: 8008004996, **Dwaraka Hyundai,** Boduppal Ph: 7331154400, Ghatkesar, Ph : 7337331857, Gajwel, Ph: 7337331706 **JSP Hyundai,** Jubilee Hills Ph: 8882101010, **JSP Hyundai,** Banjara Hills Ph: 8882101010, **Geetha Hyundai,** Mettuguda, Ph: 8099678678, Narsingi Ph: 8099678678, Shamshabad Ph: 8099678678 **Karim Nagar: Sasya Hyundai,** Ph: 9550077566 **Khammam: Bharat Hyundai,** Ph: 7733888999, Kothagudem Ph: 7032153153 **Mahabubnagar: Trend Hyundai,** Ph: 7660022382, **Nalgonda: Sansai Hyundai,** Ph: 9160223452 **Nirmal: Prakash Hyundai,** Ph: 9052110404 **Nizamabad: Prakash Hyundai,** Ph: 9052116511 **Warangal: Hema Hyundai,** Ph: 8008204442, **Neon Hyundai,** Hanmakonda, Ph: 8186081868

*Terms & Conditions apply. ^Ex-showroom price mentioned is for HX 2 MT (Kappa 1.2 I MPi Petrol) variant. Creative shown is for representation purpose only. Features & specifications shown may vary or not be a part of standard fitment & are subject to change without prior notice. Hyundai Motor India Limited reserves the right to change specifications, colour, equipment and schemes at any time without prior notice. Images shown are for creative representation. The black shade on glasses is due to lighting effect. Size, colour may vary due to lighting and positioning effects. Bluelink functionality is dependent on adequate power supply and uninterrupted network connectivity. The Bluelink system is designed in such a way that it makes vehicle theft difficult if its circuit and battery connection is uninterrupted. Hyundai SmartSense, the Advanced Driver Assistance System is not a substitute for safe and attentive driving. Its effectiveness depends on various factors. Availability of Hyundai SmartSense Features may differ by variants. **Upto 7 years extended warranty is applicable for all variants. It is applicable for upto 7 years or 1 40 000 kms whichsoever is earlier. *For detailed terms & conditions of warranty refer owner's manual. **For detailed terms & conditions of extended warranty & Shield of Trust/Super/Bodycare kindly visit Hyundai India website, https://www.hyundai.co.in/. Extended warranty, RSA and Shield of Trust Packages are on payable basis. For more details, consult the nearest Hyundai authorized dealer. Hyundai urges you to follow traffic rules-these are meant to keep you safe on roads.

INNOCEAN-057/25 TEL

AUTHORISED DEALERS: GUNTUR - Associated Hero, Ph: 9289922516. Annapurna Motors, Ph: 9289233814, NARASARAOPET - Lotus Motor World, Ph: 9289233907. Associate Dealer: TENALI: 07949293344. BAPATLA: 7273836666. PONNUR: 07949294496. SATTENAPALLI: 07949294498. CHERUKUPALLI: 07949293345. CHILAKALURIPET: 9154091997. Also Available at: VINUKONDA: 07949294509. MANGALAGIRI: 07949294513. PIDUGURALLA: 9885988625. REPALLE: 9515320031. DACHEPALLI: 9666406417. SANTHAMAGULURU: 9573115012. KAREMPUDI: 9440103681. PHIRANGIPURAM: 9705070555. KROSUR: 8985621002. THULLUR: 9666245777. EPURU: 9133834060.

SAATCHI & SAATCHI

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP)., **EDITOR: Dhananjaya Reddy Rakkasi,** (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

నల్లమలలో విదేశీ విహంగ సోయగం

ఏటా నవంబర్ నుంచి మార్చి వరకు విదేశీపక్షుల సందడి

వేలకిలోమీటర్లు పయనించి వచ్చి ఇక్కడ కనువిందు చేస్తున్న వైనం

పక్షి ప్రేమికుల పరవశం

పెద్దదోర్నాల: నల్లమల అభయారణ్యాలు జీవవైవిధ్యానికి కేరాఫ్ అడ్రస్. ఈ అటవీ ప్రాంతాల్లో కృష్ణా పరివాహకంతో పాటు ఎన్నో నదులు, సెలయేళ్లు, గుట్టలు, జంతుజాలాలతో పాటు అరుదైన పక్షులు సందడి చేస్తుంటాయి. ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండల పరిధిలోని నల్లమల అభయారణ్యంతో పాటు రోళ్లపాడు అడవులకు ఏటా నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు వేలసంఖ్యలో విదేశీ పక్షులు వస్తుంటాయి. ఐరోపా, యూరప్, మధ్య ఆసియా, ఆఫ్రికా ఖండాల్లోని పలు దేశాలతో పాటు, మంచుకొండల నుంచి వేల కిలోమీటర్లు ప్రయాణించి ఇక్కడకు చేరుకుని సందడి చేస్తుంటాయి. వివిధ రకాల పక్షులు విభిన్న రంగులతో, వింత శబ్దాలతో పక్షి ప్రేమికులను, ప్రకృతి అభిమానులను రంజింపజేస్తుంటాయి. చలికాలమంతా ఇక్కడే ఉండి ఎండాకాలం రాగానే తిరిగి వెళ్లిపోతాయి. శ్రీశైలం అభయారణ్యంలో పనిచేసిన వన్యప్రాణి ఫొటోగ్రాఫర్, రిటైర్డు ఫారెస్టు రేంజి అధికారి మహమ్మద్ హయాత్, వన్యప్రాణి ఫొటోగ్రాఫర్ హనుమంతరావు అరుదైన విదేశీ పక్షులను తమ కెమెరాల్లో బంధించి డాక్యుమెంటరీ రూపొందించారు. అరుదైన పక్షిజాతుల విశేషాలను వారు వెల్లడించారు.

ఉడతలగద్ద (పల్లీడ్ హ్యారియర్)

మాంసాహారి. చాలా అందమైన పక్షి. చిన్న పక్షులను, వాటి గుడ్లను తింటుంది. ఐరోపాలోని మంచుప్రాంతాల నుంచి వచ్చి చలికాలంలో నల్లమలలోని మైదానప్రాంతంలో ఉంటుంది.

వర్ణపడేగ (యూరేసియస్ స్పారోహాక్) : యర్)

ఇది ఐరోపా ఖండం నుంచి వస్తుంది. గడ్డి మైదానాల్లో ఉండే పక్షులను, పెద్దచెట్లలో దాగి ఉండే పక్షులను వేటాడి చంపుతుంది. ఇది ఎక్కువగా ఒంటరిగానే ఉంటుంది.

ఎర్రటోపీ జాలె డేగ (రెడ్ నెకెడ్ ఫాల్కన్):

ఇది చాలా అందంగా కనిపించే వలస పక్షి. గడ్డి మైదానాల్లో ఉండే ఈ పక్షి చిన్నచిన్న పక్షులను వేటాడి తింటుంది. ఇది ఆఫ్రికా ఖండం నుంచి వస్తుంది.

గొప్ప చిన్నచందుల్ (గ్రేటర్ షార్ట్ టోడ్ లార్క్)

ఐరోపా ఖండం నుంచి వేలసంఖ్యలో ఇక్కడకు వస్తుంటాయి. విదేశాల నుంచి వచ్చే పక్షులన్నీ గొప్ప చిన్నచందుల్ పక్షులను అనుసరించి ఇక్కడకు వస్తూ ఉంటాయి. వలస వచ్చే క్రమంలో గొప్ప చిన్నచందుల్ పక్షులను వేటాడి తింటుంటాయి. తిరిగి వెళ్లే సమయంలోను వాటిని తినేస్తుంటాయి.

మౌంటేగు పిల్లిగద్ద (మౌంటేగస్ హ్యారియర్)

ఇది కూడా యూరప్, మధ్య ఆసియాల్లోని మంచు ప్రదేశాల నుంచి వస్తుంది. చలికాలంలో వచ్చి గడ్డి మైదానాల్లో ఉండే చిన్న పక్షులను, వాటి గుడ్లను తింటుంది.

ఏంబ్యాగున్నాయని..

చిరిగిపోతున్న ప్రభుత్వం పంపిణీ చేసిన స్కూల్ బ్యాగులు | **ఇబ్బంది పడుతున్న విద్యార్థులు**

ప్రభుత్వం పంపిణీ చేసిన స్కూల్ బ్యాగ్ దుస్థితి

చిరిగిపోయిన బ్యాగుతో బడికి వెళ్తున్న విద్యార్థి

ఇచ్ఛాపురం రూరల్: చంద్రబాబు ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన బ్యాగులు విద్యా సంవత్సరం మధ్యలోనే చిరిగిపోతున్నాయి. బ్యాగుల్లో పుస్తకాలు పెట్టుకోవాలంటే ఎక్కడ జారి పడిపోతాయోనని భయపడాల్సి వస్తోందని విద్యార్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది జూన్ నెలలో పాఠశాలలు పునఃప్రారంభం కాగా, జూలైలో విద్యార్థులకు ఎనిమిది వస్తువులతో కూడిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్లు పేరుతో బ్యాగ్, పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, బెల్టులు, బూట్లు, రెండు జతల సాక్షులు, యూనిఫాం క్లాత్, డిక్షనరీతో పాటు సంచులు ఇచ్చారు. ఇందులో బూట్లు అందరికీ సరిపడకపోవడంతో ఇచ్చిన బూట్లు ఇంటి వద్దనే విడిచి గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన బూట్లు బడికి వేసుకు వస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న 2,632 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న ఒక లక్షా 59వేల 648 మంది విద్యార్థులకు బ్యాగులు ఇచ్చారు. ఇచ్చిన బ్యాగులు పైన పటారం...లోన లొటారం మాదిరిగా ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఇచ్చిన బ్యాగులు నాసిరకంగా ఉండటంతో జిప్‌లు ఊడిపోవడంతో పాటు పైనా, కిందా, తగిలించుకునే కుచ్చుల వద్ద చిరిగిపోతున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎనిమిది, తొమ్మిది, పది తరగతుల విద్యార్థులకు పుస్తకాలు ఎక్కువగా ఉంటాయి. దీంతో వారి బ్యాగులు మూడునాళ్ల ముచ్చటగానే మిగిలిపోతున్నాయి. చిరిగిపోయిన బ్యాగుల్ని సూది దారంతో కుట్టుకుంటూ బడికి వస్తుంటే తోటి విద్యార్థులు హేళన చేస్తున్నారని కొంత మంది విద్యార్థులు వాపోతున్నారు. దీంతో కొత్త బ్యాగులు కొనక తప్పడం లేదు.

బ్యాగులు చిరిగిపోవడంతో మార్కెట్‌లో కొనుక్కున్న బ్యాగులతో విద్యార్థులు

నాసిరకం బ్యాగులు

మహానుభావుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యార్థులకు ఇచ్చిన కిట్‌లో బ్యాగులు పూర్తిగా నాసిరకంగా ఉన్నాయి. విద్యా సంవత్సరం మధ్యలోనే బ్యాగులు చిరిగిపోతున్నాయి. కొంత మంది పేద విద్యార్థులు అవే బ్యాగుల్ని కుట్టుకుంటూ బడికి వెళ్తున్నారు. బ్యాగులు చూసి తోటి విద్యార్థుల హేళనకు గురవుతున్నారు.

– బోర పుష్ప, ఎంపీపీ, ఇచ్ఛాపురం

బ్యాక్‌వాటర్‌లో ఆకట్టుకుంటున్న మూర్వకొండ ఏడు వాకిండ్ల బురుజులు

అదిగదిగో ఏడు వాకిండ్ల బురుజు



నీటి నుంచి బయటపడినప్పుడు ఇలా (ఫైల్)

రాజులు.. రాజ్యాలు పోయినా వారు నిర్మించిన కోట బురుజులు మాత్రం చరిత్రకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. నాలుగు దశాబ్దాల క్రితం కృష్ణానదిపై నిర్మించిన శ్రీశైలం ప్రాజెక్ట్ వల్ల మూర్వకొండ గ్రామం ముంపునకు గురైన సంగతి తెలిసిందే. అయితే ఆ గ్రామ ఆనవాళ్లు బురుజుల రూపంలో భావితరాలకు మూర్వకొండ ప్రభావాన్ని చాటుతున్నాయి. ఆరు నెలల పాటు బురుజులు సగభాగానికి పైగా బ్యాక్‌వాటర్‌లో ఉండి పర్యాటకులకు ద్వీపంలా కనువిందు చేస్తున్నాయి. బ్యాక్‌వాటర్ తగ్గుముఖం పట్టగానే ఏడు వాకిండ్ల బురుజులు పూర్తిగా నీటి నుంచి బయటపడుతాయి. గుప్త నిధుల వేటగాళ్ల తవ్వకాలతో బురుజులు పూర్తిగా ఒక భాగం శిథిలమయ్యాయి. తెలంగాణ వాసులకు మూర్వకొండ గ్రామం వ్యాపార కేంద్రంగా ఉండేదని ప్రతీతి. తెలంగాణకు, రాయలసీమ ప్రాంతవాసులతో బంధుత్వాలు ముడిపడి ఉన్నందున కృష్ణానదిని దాటేందుకు ఇరు ప్రాంతాల వాసులకు మూర్వకొండ ఘాటే రవాణా మార్గంగా నేటికి ఉపయోగించు కోవడం విశేషం. - పగిడ్యాల నంద్యాల జిల్లా

ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలకు ప్రణాళిక

కేజీబీవీల్లో విజయపథం, జూనియర్ కాలేజీల్లో సంకల్ప్-2026

వచ్చేనెలలో పదో తరగతి 100 డేస్ ప్రణాళిక

సాక్షి, అమరావతి: ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు అధికారులు ప్రణాళికలను సిద్ధం చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో 100 రోజుల ప్రణాళికను 'విజయపథం' పేరుతో అమలు చేస్తుండగా, ఇంటర్మీడియట్ కాలేజీల్లో సంకల్ప్-2026 పేరుతో సోమవారం నుంచి అమలు చేయనున్నట్టు ఇంటర్ విద్య డైరెక్టర్ రంజిత్ బాషా తెలిపారు. పదో తరగతిలోనూ మెరుగైన ఫలితాలు సాధించేందుకు వచ్చే నెల నుంచి 100 డేస్ ప్లానింగ్ అమలు చేసేందుకు పాఠ్య ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం (2025-26)లో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభం కానున్నాయి. కేజీబీవీల్లోని ఇంటర్మీడియట్ బాలికల కోసం ఫిబ్రవరి 20 వరకు ప్రత్యేక తరగతులు అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతిరోజు రెండు సబ్జెక్టుల్లో పరీక్షలతో పాటు 15 రోజులకు ఒక గ్రాండ్ టెస్టు నిర్వహించేలా ప్రణాళికను కేజీబీవీలకు అందించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోనూ సోమవారం నుంచి ఫిబ్రవరి 20 వరకు రోజువారీ ప్రణాళికను సోమవారం విడుదల చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసి ఉదయం 9.10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రతి 50 నిమిషాలకు ఒక సబ్జెక్టు చొప్పున శిక్షణ ఇవ్వనున్నారు. నిర్దేశిత టైమ్ టేబుల్‌ను తప్పనిసరిగా అమలు చేయాలని డైరెక్టర్ రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. కాగా, ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి ఏడాది 5,28,805, రెండో ఏడాది 4,93,454 మంది మొత్తంగా 10,22,259 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

వచ్చేనెల నుంచి పదో తరగతి కూడా..

ప్రస్తుత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 6.40 లక్షల మంది విద్యార్థులు ఉండగా, వీరిలో దాదాపు 3.40 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలలకు చెందిన వారున్నారు. వీరికోసం డిసెంబర్ మొదటి వారం నుంచి అమలు చేసేందుకు ఎన్‌సీఈఆర్టీ 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తోంది. కాగా, 2026 పదో తరగతి పబ్లిక్ పరీక్షలను మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. అదేనెల 31తో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో 100 రోజుల ప్రణాళికను వచ్చేనెల మొదటి వారం నుంచి అమలు చేసే యోచనలో అధికారులు ఉన్నారు. ఈ క్రమంలో షెడ్యూల్‌ను రూపొందిస్తున్నారు.

త్వరలో 'ఆర్యభట్ట' స్వర్ణోత్సవం

బెంగళూరులోని యూఆర్‌సీసీ కేంద్రం వేదిక... ఏర్పాట్లలో ఇస్రో

ఆర్యభట్ట ఉపగ్రహానికి 50 సంవత్సరాలు

సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఆవిర్భావంలో 360 కేజీల బరువు కలిగిన ఆర్యభట్ట ఉపగ్రహాన్ని రష్యా నుంచి ప్రయోగించి 50 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా బెంగళూరులోని యూఆర్ రావు స్పేస్ సెంటర్ (యూఆర్ఎస్‌సీ)లో స్వర్ణోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇస్రో పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో ఆర్యభట్ట ఉపగ్రహాన్ని బెంగళూరులోని ఉపగ్రహాల తయారీ కేంద్రం యూఆర్ఎస్‌సీ సెంటర్‌లో మొట్టమొదటిగా రూపొందించారు. అప్పట్లో మనకు రాకెట్లు ప్రయోగించే సౌకర్యం లేకపోవడంతో ఉపగ్రహాన్ని రష్యాకు తీసుకెళ్లి ఆ దేశానికి చెందిన సీ-1 ఇంటర్ కోస్మోస్ రాకెట్ ద్వారా ప్రయోగించారు. అంటే భారతదేశపు మొట్టమొదటి ఉపగ్రహం ఇదే కావడం గమనార్హం. ఈ మైలురాయిని స్మరించుకునేందుకు దేశవ్యాప్తంగా ఉన్న వర్సిటీలు, సాంకేతిక సంస్థలకు చెందిన గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పరిశోధనా పండితుల భాగస్వామ్యంతో 'ఆర్యభట్టను దాటి అనంత అంతరిక్షం వరకు' అనే పేరుతో ఆల్ ఇండియా టెక్నికల్ కాన్ఫరెన్స్-2025 నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా వర్సిటీలు, ఇతర సాంకేతిక సంస్థలకు చెందిన విద్యార్థులు, పరిశోధకులు సరళంగా అర్థమయ్యే హిందీలో రాసిన సాంకేతికపరమైన పత్రాలను ఈనెల 30లోపు పంపాలని ఇస్రో కోరింది. అనంతరం దీనిపై ఇస్రో టెక్నికల్ సదస్సు-2025ను 2026 ఫిబ్రవరి 5, 6 తేదీల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

భారత జట్టు గెలుపుపై మంత్రి హర్షం

సాక్షి, అమరావతి : అంధుల మహిళా టీ20 వరల్డ్ కప్‌లో భారత జట్టు గెలుపుపట్ల సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలోని బాలికల అంధుల ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన టెన్త్ విద్యార్థిని కరుణకుమారి 42 పరుగులతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించడం గర్వకారణమన్నారు. నేపాల్‌పై భారత్ జట్టు విజయం సాధించిన మ్యాచ్‌లో కరుణకుమారి చూపిన ప్రతిభ రాష్ట్రానికే గర్వకారణమన్నారు.

తిరుపతి ఐఐటీ మరో ఒప్పందం

ఏర్పేడు: ఏర్పేడు సమీపంలో ఉన్న తిరుపతి ఐఐటీ విశాఖ సీఈఎంఎస్ (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైమ్ అండ్ షిప్ బిల్డింగ్)తో ఆదివారం భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. ఐఐటీ డైరెక్టర్ కేవీఎన్ సత్యనారాయణ, సీఈఎంఎస్ సీఈవో గోపీకృష్ణ శివం ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. వారు మాట్లాడుతూ ఇండస్ట్రీ-అకాడమీయా బలోపేతం దిశగా అడ్వాన్స్‌డ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ అండ్ ఇండస్ట్రీ 4.0 టెక్నాలజీస్ అభివృద్ధి కోసం పరిశోధనలు చేస్తామన్నారు. సైమన్స్ టెక్నాలజీ, పార్టనర్స్, విప్రో ఎంటర్‌ప్రైజెస్ సంస్థలతో కలసి డిజిటల్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, సిమ్యులేషన్, టెస్ట్ సొల్యూషన్స్, ఎలక్ట్రిక్ అండ్ అటానమస్ వెహికల్స్, ఫ్యాక్టరీ ఆటోమేషన్, మైక్రో గ్రిడ్ టెక్నాలజీస్ అభివృద్ధి కోసం పలు ప్రాంతాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను చేపడతామన్నారు. కార్యక్రమంలో ఐఐటీ డీన్ ప్రొఫెసర్ అరుణ్ తంగిరాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ సాయిక్రిష్ణ, సీఈఎంఎస్ జనరల్ మేనేజర్ సబ్యసాచి మజుందర్ పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమం కోసం లేబర్ కోడ్‌లు

మంత్రి వాసంశెట్టి సుభాష్

సాక్షి, అమరావతి: దేశంలోని కార్మికుల సంక్షేమం కోసమే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం గుంటూరు జిల్లా తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లేబర్ కోడ్‌లతో అసంఘటిత రంగం, గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత లభిస్తుందని చెప్పారు. ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి ప్రయోజనాలు అన్ని రంగాలకూ లభిస్తాయని పేర్కొన్నారు. 300 మందికి పైగా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో.. తొలగింపునకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు.

కర్నాటక టూర్.
కన్నడ దేశంలో ఏమేమి ఉన్నాయి?
విస్తారమైన అరేబియా సముద్ర తీరం ఉంది.
నిశ్శబ్దంగా ధ్వనించే మెత్తటి అలలున్నాయి.
సముద్రతీరాన శివుడి సిగ్నేచర్ స్టాచ్యూ ఉంది.
సముద్రంలో తేలిన సెయింట్ మేరీ దీవులున్నాయి.
ఉడుపి శ్రీకృష్ణుడున్నాడు... గోకర్ణ ఈశ్వరుడున్నాడు.
వ్యాసుడు ప్రతిష్ఠించిన అన్నపూర్ణేశ్వరి ఉంది.
ఆది శంకరుడు స్థాపించిన శారదపీఠం ఉంది.
పక్షిధామం పిలికుల బయలాజికల్ పార్క్ ఉంది.
ఐఆర్‌సీటీసీ ఒకే టూర్‌లో వీటన్నింటినీ చూపిస్తోంది.

కర్నాటక పర్యాటక దివ్యధామం

1 రోజు హైదరాబాద్ నుంచి బయలుదేరి మంగళూరులో దిగిన తర్వాత ఎయిర్‌పోర్ట్‌లో టూర్ నిర్వహకులు రిసీవ్ చేసుకుంటారు. బ్రేక్‌ఫాస్ట్ చేసిన తర్వాత ప్రయాణం ఉడుపికి సాగుతుంది. ఉడుపిలో హోటల్ గదిలో చెక్ ఇన్ అయిన తర్వాత సెయింట్ మేరీస్ ఐలాండ్స్ విహారం. సాయంత్రం శ్రీకృష్ణ ఆలయ దర్శనం తర్వాత రాత్రి భోజనం బస ఉడుపిలో.

ఇది జియో టూర్

ఎకో టూర్, స్పిరుచువల్ టూర్‌లు మనకు పరిచయమే. ఇది జియో టూర్. ప్రకృతి సహజమైన అద్భుతాలను చూశాం, చారిత్రక అద్భుతాలను చూస్తుంటాం. ఇది భౌగోళిక అద్భుతం. పర్వతం పేలిన తరవాత పెల్లుబికిన లావా సముద్రం పైకి తేలి బలపాలను వరుసగా పేర్చినట్లు అచ్చులు అచ్చులుగా ఘనీభవించడంతో ఏర్పడిన దీవులివి. వీటికి సెయింట్ మేరీస్ ఐలాండ్స్ అనే పేరు పెట్టింది వాస్కోడి గామా. మనదేశానికి సముద్ర మార్గాన్ని కనిపెట్టిన పోర్చుగీసు నావికుడు. కేరళలో కప్పాడ్ బీచ్ దగ్గర మనదేశంలో నేల మీద అడుగు పెట్టాడు. అంతకు ముందు ఈ దీవుల మీద సేదదీరాడు. అరేబియా సముంద్రలో ఉడిపి దగ్గర ఉన్న నాలుగు దీవుల సమూహం. మేరీ మాత గౌరవార్థం ఈ దీవులకు సెయింట్ మేరీస్ ఐలాండ్స్‌గా నామకరణం చేశాడు. స్థానికులు థోస్సేపార్ అని పిలుస్తారు.

అరేబియా తీరాన ఓ సాయంత్రం

ఉడుపిలో శ్రీకృష్ణుడి దర్శనం ప్రధాన ఆకర్షణ. శ్రీకృష్ణుని దర్శనం తర్వాత కృష్ణుని బంగారు రథాన్ని చూడడం మర్చిపోవద్దు. ఉడుపి కృష్ణుని ఆలయ నిర్మాణం దానికదే ప్రత్యేకం. ఇలాంటి ఆలయం దేశంలో మరొకటి లేదు. కృష్ణుడిని దర్శించుకున్న తరువాత సాయంత్రాన్ని మాల్పే బీచ్‌లో ఆహ్లాదంగా గడపవచ్చు. సూర్యోదయానికి బంగాళాఖాతం, సూర్యాస్తమయానికి అరేబియా సముద్రాలు ప్రకృతి మనదేశానికి ఇచ్చిన వరాలు. ఉడుపి, మాల్పే బీచ్‌లోని అడ్వెంచర్ పార్క్‌లో ఆటలు పిల్లలకు మధురానుభూతి. భోజన ప్రియులకు ఉడుపి అనగానే రుచికరమైన ఉపాహారాలు గుర్తుకు వచ్చి నోరూరిస్తాయి. కన్నడిగుల చేతి రుచిని బీచ్‌లో ఉన్న స్టాల్స్‌లో టేస్ట్ చేయవచ్చు.

2 రోజు బ్రేక్‌ఫాస్ట్ తర్వాత హోరనాడుకు ప్రయాణం. అన్నపూర్ణేశ్వరి ఆలయ దర్శనం తర్వాత శృంగేరికి ప్రయాణం. శృంగేరి ఆలయ దర్శనం తర్వాత సాయంత్రం తిరిగి ఉడుపికి ప్రయాణం. ఈ రాత్రి బస కూడా ఉడుపిలోనే.

అన్నం పెట్టే తల్లి

హోరనాడు అన్నపూర్ణేశ్వరి ఆలయం భద్ర నది తీరాన ఉంది. మనం తుంగ- భద్ర నదిగా పిలిచే రెండు నదుల్లో భద్ర నది అన్న మాట. హోరనాడు ప్రదేశం స్వచ్ఛంగా అచ్చమైన ప్రకృతి ఒడి. పచ్చటి పంటచేలు, మంద్రంగా ప్రవహించే భద్ర నది, ధీరగంభీరగా ఆకాశాన్ని తాకడానికే ఎదిగినట్లున్న పశ్చిమ కనుమల సౌందర్యం... వీటన్నింటినీ ఆస్వాదిస్తూ ఆధ్యాత్మికతను మది నిండా నింపుకోగలిగిన ప్రదేశం ఇది. ఆదిశక్త్యాత్మక శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆలయాన్ని అగస్త్య మహాముని ప్రతిష్ఠించాడని చెబుతారు. ఇక్కడి సస్యశ్యామలమైన పొలాలను చూసిన వ్యాసుడు సమృద్ధిగా ఆహారాన్ని అందిస్తున్న పంటలకు ప్రతీకగా అన్నపూర్ణేశ్వరిని ప్రతిష్ఠించాడేమో అనిపిస్తుంది.

అక్షరమిచ్చే బంగారు తల్లి

శృంగగిరి మఠాన్ని ఆది శంకరాచార్యులు సనాతన ధర్మాన్ని కాపాడడం కోసం స్థాపించాడు. వ్యవహారంలో అది శృంగేరిగా మారిపోయింది. శృంగేరి శారదాపీఠం అనుబంధ మఠాలు మన తెలుగు రాష్ట్రాల్లో కూడా ఉన్నాయి. ఆ గురు పరంపరలో తెలుగు వ్యక్తి విధుశేఖర భారతి ఉన్నారు. ఇక్కడ చూడాల్సిన ముఖ్యమైన ప్రదేశం చదువుల తల్లి సరస్వతీ మాత కొలువై ఉన్న శ్రీశారదాంబ ఆలయం. ఆలయ శిల్పసౌందర్య వీక్షణం, సరస్వతీదేవి దర్శనం జీవితకాలం గుర్తుండే మధురానుభూతి. ఆది శంకరాచార్యులు ప్రతిష్ఠించిన సరస్వతీ మాత విగ్రహం చందన శిల్పం. ఆ తర్వాత విజయనగర రాజులు బంగారు విగ్రహం చేయించారు.

3 రోజు బ్రేక్‌ఫాస్ట్ తర్వాత గోకర్ణకు ప్రయాణం. గోకర్ణం బీచ్, మురుదేశ్వర్ ఆలయ దర్శనం తర్వాత కొల్లూరుకు ప్రయాణం. అక్కడ ఆలయ దర్శనం తర్వాత తిరిగి ఉడుపికి ప్రయాణం. మూడవ రోజు రాత్రి బస కూడా ఉడుపిలోనే.

అరేబియా తీరాన మహేశ్వరులు

శివుడు... మురుదేశ్వరుడి పేరుతో పూజలందుకుంటున్న ప్రదేశం పేరే మురుదేశ్వర్. అరేబియా తీరాన ధ్యానముద్రలో శివుడి విగ్రహం మురుదేశ్వర్‌కి సిగ్నేచర్ పిక్చర్. ప్రపంచంలో ఉన్న అత్యంత పెద్ద శివుడి విగ్రహాలలో మురుదేశ్వర్ విగ్రహానిది మూడవ స్థానం. ఈ ఆలయంలో 20 అంతస్తుల రాజగోపురం స్పెషల్ అట్రాక్షన్. బంగారు గోపురం సంధ్యా కిరణాలకు మిరుమిట్లు గొలుపుతూ ఉంటుంది. కైలాసనాథ మహాదేవుడి ప్రతిరూపంగా కొలుస్తారు. ఇక్కడి శివలింగం భూమి మీద ప్రతిష్ఠించింది కాదనీ, భూగర్భం నుంచి ఉద్భవించినదని, కైలాసం నుంచి రావణాసురుడు తెచ్చిన ఆత్మ లింగం అని చెబుతారు. ఇక్కడికి సుమారు 80 కిలోమీటర్ల దూరన గోకర్ణ తీర్థం ఉంది. అందులోని శివుడు మహాబలేశ్వరుడు. ఇక్కడి లింగాన్ని కూడా ఆత్మలింగం అనే చెబుతారు. ఈ ఆలయాలకు వెళ్లేటప్పుడు డ్రెస్‌కోడ్ తప్పని సరి. హిందూ సంప్రదాయ దుస్తులనే ధరించాలి. భుజాలు, మోకాళ్లను కవర్ చేస్తున్న దుస్తులతోనే అనుమతిస్తారు. జీన్స్, స్లీవ్‌లెస్, షార్ట్స్ వంటి వస్త్రధారణ నిషిద్ధం. కాబట్టి జర్నీ ప్లానింగ్‌లో ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి.

చందమామ కథల నేల

కన్నడిగులకు కొల్లూరుతో గొప్ప అనుబంధం ఉంది. మనం చందమామ కథల్లో చదివిన మూకాంబిక అమ్మవారు కొలువై ఉన్న ప్రదేశం కొల్లూరు. మహాశక్తివంతమైన దేవతగా విశ్వసిస్తారు. స్థానిక కథనాల ప్రకారం ఆదిశంకరాచార్యులు కేరళలోని కుడజాద్రి కొండల్లో ధ్యానం చేసుకుంటున్న సమయంలో మూకాంబిక దేవి ప్రత్యక్షమైంది. ఆది శంకరుని కోరిక మేరకు ఆమె అతడిని అనుసరిస్తూ వెనుకే నడిచింది. ఆది శంకరుడు వెనక్కి చూసిన క్షణంలో అక్కడే ఆగిపోతానని షరతు కూడా పెట్టింది. అలా చేర రాజ్యం నుంచి వారి ప్రయాణం మొదలైంది. కొల్లూరు పరిసరాలకు వచ్చేటప్పటికి ఆది శంకరాచార్యునికి ఆమె పాద మంజీరాల సవ్వడి వినిపించలేదు. అప్పుడతడు వెనక్కి చూశాడని, మూకాంబిక తన షరతు ప్రకారం అక్కడే ఆగిపోయిందని, అక్కడే గుడి కట్టి పూజిస్తున్నారని చెబుతారు. చేర రాజ్యం నుంచి వచ్చిన దేవత కాబట్టి ఉత్తర కేరళ వాళ్లు తమ ఇంటి ఆడపడుచుగా భావించి మూకాంబిక దర్శనానికి వస్తారు. అందుకే ఇక్కడ కన్నడ వాళ్ల తోపాటు మలయాళీలు కూడా పెద్ద సంఖ్యలో కనిపిస్తారు.

5 రోజు బ్రేక్‌ఫాస్ట్ తర్వాత కుక్కె సుబ్రహ్మణ్యం దర్శనం చేసుకుని తిరిగి హోటల్‌కు వచ్చి హోటల్ గది చెక్ అవుట్ చేయాలి. ప్రయాణం మంగళూరుకు సాగుతుంది. మంగళూరులో హోటల్ గదిలో చెక్ ఇన్ అయిన తర్వాత సాయంత్రం తన్నీరు బావి బీచ్ విహారం. కద్రోలి గోకర్ణనాథ ఆలయ దర్శనం. రాత్రి బస మంగళూరులో.

ఊరిపేరే దేవుడి పేరు

మనదేశంలో శైవం, వైష్ణవం పోటాపోటీగా విస్తరిస్తున్న రోజుల్లో రూపుదిద్దుకున్న ఆలయాలకు లెక్కేలేదు. కర్నాటకలో వీరశైవం ప్రభావంతో శివుడు, శివుడి కుటుంబ సభ్యుల ఆలయాలు ఎక్కువ కనిపిస్తాయి. శివపార్వతుల కుమారులిద్దరూ గణేశుడు, కార్తికేయుడిగా పూజలందుకుంటుంటారు. కార్తికేయుడిని సుబ్రహ్మణ్యంగా కొలుస్తారిక్కడ. స్థలపురాణం కూడా

శైవం- వైష్ణవాల ఆధారంగానే ఉంటుంది. విష్ణుమూర్తి వాహనమైన గరుత్మంతుడి బారి నుంచి తనను తాను రక్షించుకోవడానికి వాసుకి ఇక్కడ ఆశ్రయం పొందినట్లు చెబుతారు. ఈ గ్రామం పేరు సుబ్రహ్మణ్య. అందుకే ఇక్కడి దేవుడు సుబ్రహ్మణ్యస్వామిగా వ్యవహారంలోకి వచ్చాడు.

బంగారు తీరం తన్నేరు బావి

అరేబియా తీరంలో అలలు మంద్రంగా చిరుసవ్వడితో ఆలరిస్తుంటాయి. తన్నేరు బావి దగ్గర అరేబియా సముద్రజలంలో కలుషితాలు లేకుండా స్వచ్ఛంగా ఉంటుంది. ఇక్కడి బీచ్‌లో ఇసుక పసుపురంగులో బంగారం రాశిపోసినట్లుంటుంది. సూర్యాస్తమయాన్ని వీక్షించడానికి ఇది మంచి ప్రదేశం. పర్యాటక రంగం ఏర్పాటు చేసిన సౌకర్యాలతో ఈ బీచ్‌లో టూరిస్ట్ ఫ్రెండ్లీ ఎన్విరాన్‌మెంట్ ఉంటుంది. గుర్రం మీద విహరించనూవచ్చు.

6 రోజు బ్రేక్‌ఫాస్ట్ తర్వాత హోటల్ గది చెక్ అవుట్ చేయాలి. మంగళాదేవి ఆలయం, మంజునాథ ఆలయ దర్శనం తర్వాత పిలికుల బయోలాజికల్ పార్క్ వీక్షణం. టూర్ నిర్వహకులు పర్యాటకులను సాయత్రం మంగళూరు ఎయిర్‌పోర్ట్‌లో డ్రాప్ చేసి వీడ్కోలు చెబుతారు. విమానం ఎక్కి హైదరాబాద్ చేరడంతో టూర్ పూర్తవుతుంది.

మంగళాదేవి ఊరు

మంగళాదేవి ఆలయం ఉండడంతోనే ఆ ఊరికి మంగళూరుకు అనే పేరు వచ్చింది. మంగళాదేవి ఆలయం ఏటవాలు ఎర్ర పై కప్పుతో కేరళ వాస్తుశైలిలో ఉంటుంది. ఇందుకు కారణం దీనిని కట్టిన రాజు పేరు కుందవర్మన్. తుళునాడు, మలనాడు ప్రాంతాల పాలకుడు. ఈ సమ్మిళిత శైలి ఈ ఆలయం నిర్మాణంలో కనిపిస్తుంది.

అందమైన పక్షిధామం

పిలికుల బయలాజికల్ పార్క్ మల్టీ డైమన్షన్‌లు కలిగిన టూరిస్ట్ ప్లేస్. ఎకో టూరిజమ్, ఎడ్యుకేషనల్ టూరిజమ్, ఆహ్లాదకరమైన విహార ప్రదేశం కూడా. కన్నడంలో దీని పేరు పిలికుల నిసర్గ ధామ. నాలుగు వందల ఎకరాల పార్కులో కోర్ ఏరియా 150 ఎకరాలుంటుంది. ఇక్కడి పక్షులు మాత్రం రెక్కల్లోని వైవిధ్యత అంతా ఒక చోటకు చేర్చి ప్రదర్శనకు పెట్టినట్లు కనువిందు చేస్తాయి. ఆస్ట్రిచ్, ఈము కోళ్లు, రియా కొంగలు, చిలుకలు, బ్లాక్ స్వాన్, పెలికాన్, గినియా ఫాల్ (గిన్ని కోళ్లు), నైట్ హోరన్, గుడ్లగూబలు, లవ్ బర్డ్స్... ఇలా రకరకాల పక్షులను చూడవచ్చు. రకరకాల జాతుల కొంగలు సున్నితంగా అడుగులు వేస్తూ ఆహ్లాదపరుస్తాయి. భూమ్మీద ఉన్న పక్షి జాతులన్నీ ఇక్కడ ఉన్నాయా అనిపిస్తుంది. టీనేజ్ పిల్లలకు ఈ పార్క్ ఒక ఎడ్యుకేషన్ అనే చెప్పాలి. ఇక్కడ నిబంధనలు కఠినంగా ఉంటాయి, వాటిని కచ్చితంగా

అమలు పరుస్తారు కూడా. కాబట్టి పర్యాటకులు విధిగా పాటించి తీరాలి. జంతువులకు చిరాకు కలిగించే పనులు చేయరాదు. వాటికి తినుబండారాలు పెట్టకూడదు. అడవుల్లో పర్యటించేటప్పుడు జంతువులను ఏదో చూశామంటే చూసేశాం అన్నట్లు చూడకూడదు. ప్రతి జంతువునీ దానికంటూ ఉండే ప్రత్యేకత కదలికలను గమనించాలి. కొన్నింటికి తోక ఊపడంలో వైవిధ్యత, కొన్నింటికి కొమ్ములను విదిలించడం, కొన్ని అడుగులు వేసేటప్పుడు మట్టిలో పాదముద్రలు పడనంత సున్నితంగా నడుస్తుంటాయి. ఈ టూర్‌లో ఎంట్రీ టికెట్‌తో పాటు కెమెరా టికెట్ కూడా తీసుకుంటే కొమ్మల మీద కూర్చుని కువకువలాడే పక్షలను, గురుపుర నదిలో నీరు తాగుతున్న జింకలను, నేల మీద జరజరపాకే సరీసృపాలను రికార్డ్ చేసుకోవచ్చు.

ప్యాకేజ్ పేరు..

డివైన్ కర్ణాటక, ప్యాకేజ్ కోడ్: ఎస్‌హెచ్‌ఏ 08. ఈ ఆరు రోజుల టూర్ హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి బయలుదేరి హైదరాబాద్‌కే చేరడంతో పూర్తవుతుంది. ఈ టూర్‌లో హోరనాడు అన్నపూర్ణేశ్వరి, శృంగేరి, గోకర్ణ, మురుదేశ్వర్, కొల్లూరు, ధర్మస్థల, మంజునాథ్ ఆలయం, తన్నేరు బావి బీచ్, కుద్రోలి గోకర్ణాథ టెంపుల్, మంగళాదేవి, కద్రి మంజునాథ, పిలికుల బయోలాజికల్ పార్క్ కవర్ అవుతాయి.

టారిఫ్ ఇలా..

సింగిల్ ఆక్యుపెన్సీ 45,950 రూపాయలు,
డబుల్ ఆక్యుపెన్సీలో ఒక్కొక్కరికి 36,100,
ట్రిపుల్ ఆక్యుపెన్సీలో 34,850 రూపాయలు.
ప్రయాణం ఎప్పుడు? 21.01.2026, ఉదయం 05.50 గంటలకు 6ఈ 7549 నంబరు విమానం హైదరాబాద్, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి ఉదయం 07.35 గంటలకు మంగళూరుకు చేరుతుంది. తిరుగు ప్రయాణం 26.01.2026. రాత్రి 21.55 గంటలకు 6ఈ 7241 విమానం మంగళూరు నుంచి బయలుదేరి 23.50 గంటలకు హైదరాబాద్‌కు చేరుతుంది.

ప్యాకేజ్‌లో...

- విమానం టికెట్‌లు, హోటల్ బస, ఆరు బ్రేక్‌ఫాస్ట్‌లు, నాలుగు డిన్నర్‌లు, ఐటినరీలో సూచించిన ప్రదేశాలకు ప్రయాణానికి ఏసీ వాహనం, ట్రావెల్ ఇన్సూరెన్స్, టూర్ ఎస్కార్ట్ సౌకర్యాలుంటాయి.
- లంచ్, ఇంటి నుంచి ఎయిర్‌పోర్ట్‌కి- ఎయిర్‌పోర్ట్ నుంచి ఇంటికి రవాణా, పర్యాటక ప్రదేశాల్లో దర్శనాల టికెట్‌లు, డ్రైవర్‌లకిచ్చే టిప్పులు, ఇతర పానీయాలు, లాండ్రీ, మెనూలో లేన పదార్థాలను ఆర్డర్ చేసుకుంటే ఆ బిల్లులు, పర్యాటక ప్రదేశాల్లో గైడ్ సర్వీస్‌లు ప్యాకేజ్‌లో వర్తించవు.

బుకింగ్ కోసం..

జోనల్ ఆఫీస్,
ఐఆర్‌సీటీసీ, సౌత్ సెంట్రల్ జోన్
9-1-129/1/302, థర్డ్ ఫ్లోర్, ఆక్స్‌ఫోర్డ్ ప్లాజా,
ఎస్‌డీ రోడ్, సికింద్రాబాద్, తెలంగాణ.
ఫోన్ నంబరు: 040-27702407, 82879 32229
ఐఆర్‌సీటీసీ - టూరిజమ్ ఇన్‌ఫర్మేషన్ అండ్ ఫెసిలిటేషన్ సెంటర్,
విజయవాడ రైల్వే స్టేషన్
ఫోన్ నంబరు: 92810 30714, 82879 32312

- వాకా మంజులారెడ్డి,
సాక్షి ఫీచర్స్ ప్రతినిధి

అభినవ్ బంగారు గురి

టోక్యో: బధిరుల ఒలింపిక్స్ క్రీడల్లో భారత్ ఖాతాలో మరో స్వర్ణ పతకం చేరింది. ఆదివారం జరిగిన 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో అభినవ్ దేశ్వాల్ పసిడి పతకాన్ని సాధించాడు. ఫైనల్లో అభినవ్ 44 పాయింట్లు స్కోరు చేసి విజేతగా నిలిచాడు. ఈ క్రీడల్లో కేవలం షూటింగ్‌లోనే భారత్‌కు 15 పతకాలు రావడం విశేషం. క్వాలిఫయింగ్‌లో అభినవ్ 575 పాయింట్లతో స్కోరు చేసి బధిరుల విభాగంలో కొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు.



ఫైనల్లో వె యి, సిందరోవ్

పనాజీ: పురుషుల ప్రపంచకప్ చెస్ టోర్నమెంట్‌లో గ్రాండ్‌మాస్టర్లు జవోఖిర్ సిందరోవ్ (ఉజ్బెకిస్తాన్), వె యి (చైనా) టైటిల్ పోరుకు అర్హత సాధించారు. 'టైబ్రేక్' ద్వారా ఫలితం తేలిన సెమీఫైనల్స్‌లో సిందరోవ్ 1.5-0.5తో నొదిర్‌బెక్ యాకుబొయెవ్ (ఉజ్బెకిస్తాన్)పై... వె యి 1.5-0.5తో ఎసిపెంకో (రష్యా)పై గెలుపొందారు. ఫైనల్ చేరడం ద్వారా సిందరోవ్, వె యి వచ్చే ఏడాది జరిగే క్యాండిడేట్స్ టోర్నీకి అర్హత సాధించారు. మూడో స్థానం కోసం నొదిర్‌బెక్, ఎసిపెంకో పోటీపడతారు. గెలిచిన వారికి క్యాండిడేట్స్ టోర్నీ మూడో బెర్త్ దక్కుతుంది.

భారత్ శుభారంభం

కౌలాంపూర్: సుల్తాన్ అజ్లాన్ షా కప్ హాకీ టోర్నమెంట్‌లో భారత జట్టు శుభారంభం చేసింది. ఆదివారం జరిగిన తొలి పోరులో ఐదుసార్లు చాంపియన్ భారత జట్టు 1-0 గోల్స్ తేడాతో మూడు సార్లు చాంపియన్ దక్షిణ కొరియాను చిత్తుచేసింది. భారత్ తరఫున మొహమ్మద్ రాహీల్ (15వ నిమిషంలో) ఏకై క గోల్ సాధించాడు. ఆర్నేళ్ల విరామం తర్వాత ఈ టోర్నీలో ఆడిన భారత జట్టు... ఆరంభం నుంచి పూర్తి ఆధిపత్యం కనబర్చింది. 2019లో చివరిసారిగా ఈ టోర్నమెంట్‌లో ఆడిన టీమిండియా రన్నరప్‌గా నిలిచింది. అప్పుడు ఫైనల్లో ఓడిన కొరియాపైనే గెలిచి ఈ సీజన్‌లో బోణీ కొట్టింది. దిల్‌ప్రీత్ సింగ్ చక్కటి పాస్‌తో రాహీల్‌కు గోల్ చేసే అవకాశం దక్కగా... మ్యాచ్ ఆసాంతం మనవాళ్ల పైచేయి సాగింది. మ్యాచ్ 27వ నిమిషంలో కొరియా జట్టుకు స్కోరు సమం చేసే అవకాశం వచ్చినా దాన్ని వినియోగించుకోలేక పోయింది. భారీ వర్షం కారణంగా ఈ మ్యాచ్ నిర్ణీత సమయం కంటే ఆరు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. తొలి రోజు జరిగిన ఇతర రెండు మ్యాచ్‌లు 'డ్రా'గా ముగిశాయి. న్యూజిలాండ్, మలేసియా జట్ల మధ్య మ్యాచ్ 2-2 గోల్స్‌తో సమం కాగా... బెల్జియం, కెనడా జట్ల మధ్య పోరు 1-1 గోల్స్‌తో 'డ్రా' అయింది. తదుపరి పోరులో సోమవారం బెల్జియంతో భారత జట్టు తలపడనుంది. మొత్తం ఆరు జట్లు తలపడుతున్న ఈ టోర్నమెంట్‌లో రౌండ్ రాబిన్ పద్ధతిలో ఒక్కో జట్టు మిగిలిన ఐదు టీమ్‌లతో మ్యాచ్‌లు ఆడనుంది.

మహిళల ప్రపంచకప్ కబడ్డీ ఫైనల్లో భారత్

ధాకా: ప్రపంచకప్ మహిళల కబడ్డీ టోర్నమెంట్‌లో భారత జట్టు ఫైనల్లోకి దూసుకెళ్లింది. సెమీఫైనల్లో భారత్ 33-21 పాయింట్ల తేడాతో ఇరాన్ జట్టును ఓడించింది. మరో సెమీఫైనల్లో చైనీస్ తైపీ 25-18 పాయింట్ల తేడాతో బంగ్లాదేశ్‌పై గెలిచింది. నేడు జరిగే ఫైనల్లో చైనీస్ తైపీతో భారత్ తలపడుతుంది. మొత్తం 11 జట్లు పాల్గొంటున్న ఈ మెగా ఈవెంట్‌లో భారత్, చైనీస్ తైపీ అజేయంగా ఫైనల్‌కు చేరాయి. గ్రూప్ 'ఎ'లో భారత్ తాము ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ... గ్రూప్ 'బి'లో చైనీస్ తైపీ తాము ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించాయి.



లక్కీ వెర్‌స్టాపెన్

లాస్ వేగస్ గ్రాండ్‌ప్రి టైటిల్ కైవసం

రేసు ముగిశాక నోరిస్, ప్రియాస్ట్రిలపై అనర్హత వేటు • డ్రైవర్స్ చాంపియన్‌షిప్ టైటిల్ రేసులోకి వచ్చిన రెడ్‌బుల్ డ్రైవర్

లాస్ వేగస్: ఫార్ములావన్ (ఎఫ్1) 2025 సీజన్‌లో రెడ్‌బుల్ జట్టు డ్రైవర్, నాలుగుసార్లు ప్రపంచ చాంపియన్ మ్యాక్స్ వెర్‌స్టాపెన్‌కు అదృష్టం కలిసివచ్చింది. ఈ సీజన్ ఆరంభంలో పెద్దగా ఆకట్టుకోలేక పోయి డ్రైవర్స్ చాంపియన్‌షిప్ రేసులో వెనుకబడిన ఈ నెదర్లాండ్స్ డ్రైవర్... ద్వితీయార్ధంలో అదరగొడుతున్నాడు. తాజాగా లాస్ వేగస్ గ్రాండ్‌ప్రిలో వెర్‌స్టాపెన్ విజేతగా నిలిచాడు. ఈ సీజన్‌లో అతడికిది ఆరో విజయం కావడం విశేషం. మెక్‌లారెన్ డ్రైవర్లు లాండో నోరిస్, ఆస్కార్ పియాస్ట్రి అనర్హతకు గురవడంతో... డిఫెండింగ్ చాంపియన్ వెర్‌స్టాపెన్ డ్రైవర్స్ చాంపియన్‌షిప్ టైటిల్ రేసులో దూసుకొచ్చాడు. సీజన్‌లో మరో రెండు రేసులు మాత్రమే మిగిలుండగా... చాంపియన్‌షిప్ కై వసం చేసుకునేదెవరనేది ఆసక్తికరంగా మారింది. భారత కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం జరిగిన ప్రధాన రేసులో వెర్‌స్టాపెన్ 50 ల్యాప్‌లను అందరికంటే వేగంగా, అందరికంటే ముందుగా 1 గంట 21 నిమిషాల 8.429 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచాడు. తద్వారా పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉన్న మెక్‌లారెన్ డ్రైవర్ ఆస్కార్ పియాస్ట్రిని వెర్‌స్టాపెన్ సమం చేశాడు. గతేడాది ఈ రేసు ద్వారానే నాలుగోసారి ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన వెర్‌స్టాపెన్... మరోసారి ఈ రేసు ద్వారానే పోటీలోకి వచ్చాడు.

తొలి మలుపులోనే...

రెండో స్థానం నుంచి రేసును ఆరంభించిన వెర్‌స్టాపెన్... తొలి మలుపులోనే రేసుపై పట్టు సాధించాడు. నోరిస్ వాయువేగంతో దూసుకెళ్తున్నా... వెర్‌స్టాపెన్ నిలకడగా ప్రయత్నిస్తూ అతడిని అధిగమించాడు. ఇక ఆ తర్వాత వెనుదిరిగి చూసుకోని వెర్‌స్టాపెన్... చివరి వరకు అదే జోరు కొనసాగిస్తూ కెరీర్‌లో 69వ విజయం ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో వెర్‌స్టాపెన్ ఫాస్టెస్ట్ ల్యాప్‌ను సైతం తన పేరిట లిఖించుకున్నాడు. నోరిస్ రెండో స్థానంతో రేసును ముగించినా... అతడిపై అనర్హత వేటు పడటంతో మెర్సిడెస్ డ్రైవర్ జార్జ్ రసెల్ (1 గంట 21 నిమిషాల 31.975 సెకన్లు)కు ద్వితీయ స్థానం దక్కింది. మెర్సిడెస్‌కే చెందిన కిమీ ఆంటొనెల్లి (1 గంట 21 నిమిషాల 38.917 సెకన్లు) మూడో స్థానంలో నిలిచాడు. చార్లెస్ లెక్‌లెర్క్ (1 గంట 21 నిమిషాల 39.107 సెకన్లు; ఫెరారీ), కార్లోస్ సెయింజ్ (1 గంట 21 నిమిషాల 43.353 సెకన్లు; విలియమ్స్ రేసింగ్) వరుసగా నాలుగో, ఐదో స్థానాలు దక్కించుకున్నారు. ఏడుసార్లు ప్రపంచ చాంపియన్ లూయిస్ హామిల్టన్ (1 గంట 22 నిమిషాల 7.798 సెకన్లు; ఫెరారీ) ఎనిమిదో స్థానంలో నిలిచాడు.

ఆ ఇద్దరిపై అనర్హత వేటు ఎందుకంటే...

ఈ ఏడాది డ్రైవర్స్ చాంపియన్‌షిప్ సాధించాలని కలలు కంటున్న మెక్‌లారెన్ డ్రైవర్లకు షాక్ తగిలింది. రేసులో చక్కటి ప్రదర్శన కనబర్చిన ఆ జట్టుకు చెందిన నోరిస్ (2వ స్థానం), పియాస్ట్రి (4వ స్థానం)పై అనర్హత వేటు పడింది. పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో ఉన్న వీరిద్దరూ ప్రధాన రేసు అనంతరం తమ ఆధిక్యాన్ని మరింత పెంచుకుంటారనుకుంటే... సాంకేతిక కారణాల వల్ల ఈ ఇద్దరిపై వేటు వేసినట్లు నిర్వాహకులు తెలిపారు. నోరిస్ కారు ప్లాంక్ పరికరాల మందం... అనుమతించిన కనీస మందం కంటే తక్కువగా ఉండటంతో అతడి ప్రదర్శనను పరిగణనలోకి తీసుకోలేదు. ఇదే కారణంగా పియాస్ట్రిపై కూడా వేటు పడింది. నిబంధనల ప్రకారం దాని కనీస మందం 9 మిల్లీమీటర్లు ఉండాల్సి ఉంది. అయితే పియాస్ట్రి నడిపిన కారు ఎల్‌హెచ్‌ఎస్ ముందు భాగం 8.96 మిల్లీమీటర్లు, ఆర్‌హెచ్‌ఎస్ ముందు భాగం 8.74 మిల్లీమీటర్లు, ఆర్‌హెచ్‌ఎస్ వెనుక భాగం 8.90 మిల్లీమిటర్లుగా ఉన్నట్లు నిర్ధారణ అయింది. నోరిస్ కారు కూడా 9 మిల్లీమీటర్ల కంటే తక్కువ ఉన్నట్లు గుర్తించారు. తయారీ సమయంలో అత్యధికంగా 0.001 మిల్లీ మీటర్ల కంటే ఎక్కువ తేడా ఉండదని... కానీ, రేసు అనంతరం ఈ ఇద్దరి కార్లు పరిశీలించగా... అవి నిబంధనలకు లోబడి లేవని నిర్వాహకులు తేల్చారు. దీంతో నోరిస్, పియాస్ట్రిపై అనర్హత వేటు విధించారు.

టైటిల్ రేసు రసవత్తరం

24 రేసుల తాజా సీజన్‌లో ఇప్పటి వరకు 22 రేసులు ముగిశాయి. అందులో మెక్‌లారెన్ డ్రైవర్లు లాండో నోరిస్, ఆస్కార్ పియాస్ట్రి చెరో ఏడు రేసుల్లో విజయాలు సాధించగా... వెర్‌స్టాపెన్ ఆరు టైటిల్స్‌తో మూడో స్థానంలో ఉన్నాడు. అయితే పాయింట్ల పరంగా చూసుకుంటే నోరిస్ 390 పాయింట్లతో డ్రైవర్స్ చాంపియన్‌షిప్ రేసులో అగ్రస్థానంలో ఉండగా... పియాస్ట్రి, వెర్‌స్టాపెన్ చెరో 366 పాయింట్లతో వరుసగా రెండో, మూడో స్థానాల్లో ఉన్నారు. 'టాప్'లో ఉన్న నోరిస్‌కు... వెర్‌స్టాపెన్‌కు మధ్య 24 పాయింట్ల వ్యత్యాసం మాత్రమే ఉంది. ఈ సీజన్‌లో మరో రెండు రేసులు మిగిలి ఉన్నాయి. గరిష్ఠంగా 50 పాయింట్లు అందుబాటులో ఉన్నాయి. చివరి రెండు రేసుల్లో నోరిస్ టాప్-10లో నిలవకుండా... వెర్‌స్టాపెన్ టైటిల్ గెలిస్తే వరుసగా ఐదో ఏడాది అతని ఖాతాలో డ్రైవర్స్ చాంపియన్‌షిప్ అతడికే దక్కుతుంది. సీజన్‌లోని తదుపరి రెండు రేసులు వరుసగా ఈ నెల 30న ఖతర్ గ్రాండ్‌ప్రి... డిసెంబర్ 7న అబుదాబి గ్రాండ్‌ప్రి జరుగుతాయి.

లాస్ వేగస్ గ్రాండ్ ప్రి రేసు ఫలితాలు (టాప్-10)

స్థానం	డ్రైవర్	జట్టు	ల్యాప్‌లు	సమయం	వ్యత్యాసం	పాయింట్లు
1	వెర్‌స్టాపెన్	రెడ్‌బుల్	50	1:21:08.429 సెకన్లు	-	25
2	రసెల్	మెర్సిడెస్	50	1:21:31.975 సెకన్లు	23.546 సెకన్లు	18
3	ఆంటోనెల్లి	మెర్సిడెస్	50	1:21:38.917 సెకన్లు	30.488 సెకన్లు	15
4	లెక్‌లెర్క్	ఫెరారీ	50	1:21:39.107 సెకన్లు	30.678 సెకన్లు	12
5	సెయింజ్	విలియమ్స్	50	1:21:43.353 సెకన్లు	34.924 సెకన్లు	10
6	ఇసాక్ హడ్జర్	రేసింగ్ బుల్స్	50	1:21:53.686 సెకన్లు	45.257 సెకన్లు	8
7	హుల్కెన్‌బర్గ్	కిక్ సాబెర్	50	1:21:59.563 సెకన్లు	51.134 సెకన్లు	6
8	హామిల్టన్	ఫెరారీ	50	1:22:07.798 సెకన్లు	59.369 సెకన్లు	4
9	ఒకాన్	మనీగ్రామ్ హాస్	50	1:22:09.064 సెకన్లు	60.635 సెకన్లు	2
10	బెర్‌మన్	మనీగ్రామ్ హాస్	50	1:22:18.978 సెకన్లు	70.549 సెకన్లు	1

ఫైనల్లో పాకిస్తాన్

జింబాబ్వేపై ఘనవిజయం • ఉస్మాన్ తారిఖ్ 'హ్యాట్రిక్'

రావల్పిండి: సొంతగడ్డపై జరుగుతున్న ముక్కోణపు టి20 టోర్నమెంట్‌లో పాకిస్తాన్ జట్టు వరుస విజయాలతో ఫైనల్‌కు దూసుకెళ్లింది. గత రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన ఆతిథ్య పాకిస్తాన్... ఆదివారం మూడో మ్యాచ్‌లో 69 పరుగుల తేడాతో జింబాబ్వేను చిత్తుచేసి 'హ్యాట్రిక్' నమోదు చేసుకుంది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. సీనియర్ బ్యాటర్ బాబర్ ఆజమ్ (52 బంతుల్లో 74; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), సాహిబ్‌జాదా ఫర్హాన్ (41 బంతుల్లో 63; 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. సయామ్ అయూబ్ (8 బంతుల్లో 13; 2 సిక్స్‌లు) ఉన్నంతసేపు ధాటిగా ఆడగా... ఆఖర్లో ఫఖర్ జమాన్ (10 బంతుల్లో 27 నాటౌట్; 1 ఫోర్, 3 సిక్స్‌లు) ధనాధన్ షాట్‌లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. జింబాబ్వే బౌలర్లలో సికందర్ రజా 2 వికెట్లు పడగొట్టగా... బ్రాడ్ ఇవాన్స్, రిచర్డ్ నగరవ చెరో వికెట్ తీశారు. అనంతరం లక్ష్యఛేదనలో జింబాబ్వే 19 ఓవర్లలో 126 పరుగులకు ఆలౌటైంది. ర్యాన్ బుర్ల్ (49 బంతుల్లో 67 నాటౌట్; 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఒంటరి పోరాటం చేయగా... కెప్టెన్ సికందర్ రజా (18 బంతుల్లో 23; 2 ఫోర్లు, 1 సిక్స్) మాత్రమే రెండంకెల స్కోరు చేశాడు. తక్కినవాళ్లంతా విఫలమయ్యారు. పాకిస్తాన్ బౌలర్లలో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' ఉస్మాన్ తారిఖ్ 'హ్యాట్రిక్' సహా 4 వికెట్లు పడగొట్టాడు. ఇన్నింగ్స్ పదో ఓవర్ రెండో బంతికి టోనీ (1)ని అవుట్ చేసిన అతడు... ఆ తర్వాత వరుస బంతుల్లో తషింగ ముసెకివా (0), వెల్లింగ్టన్ మసకడ్జ (0)ను పెవిలియన్ బాట పట్టించాడు. మొహమ్మద్ నవాజ్‌కు 2 వికెట్లు దక్కాయి. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన పాకిస్తాన్ 6 పాయింట్లతో ఫైనల్‌కు చేరింది. టోర్నమెంట్ తదుపరి మ్యాచ్‌లో మంగళవారం శ్రీలంకతో జింబాబ్వే తలపడనుంది.



ఎన్ఆర్ఏఐ అధ్యక్ష పదవి రేసులో గగన్ నారంగ్

సాక్షి, హైదరాబాద్: భారత సీనియర్ షూటర్, లండన్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత గగన్ నారంగ్ క్రీడా పాలనలో అడుగు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడు. త్వరలో జరగనున్న భారత జాతీయ రైఫిల్ సంఘం (ఎన్ఆర్ఏఐ) అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు అతడు పోటీ పడుతున్నాడు. వచ్చే నెల 4న జరగనున్న ఎన్ఆర్ఏఐ సర్వసభ్య సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నారు. బీజేపీ ఎంపీ, ప్రముఖ వ్యాపారవేత్త నవీన్ జిందల్ తప్పుకోవడంతో గగన్ పేరు తెరపైకి వచ్చింది. భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) సీనియర్ ఉపాధ్యక్షుడు అజయ్ పటేల్... గగన్ పేరును ప్రతిపాదించారు. ఉపాధ్యక్ష పదవికి ప్రస్తుత కార్యదర్శి కున్వర్ సుల్తాన్ సింగ్ సహా ఐదుగురు పోటీలో ఉండగా... కార్యదర్శి పదవికి పవన్ కుమార్ సింగ్ ఒక్కడే దరఖాస్తు చేసుకున్నాడు. కోశాధికారి పదవికి అశోక్ మిట్టల్, మేఘశ్యామ్ రేసులో ఉన్నారు. కొత్తగా ఎన్నికయ్యే కార్యవర్గం 2029 వరకు పదవిలో ఉండనుంది.

బంగ్లాదేశ్ క్లీన్‌స్వీప్

రెండో టెస్టులోనూ ఓడిన ఐర్లాండ్ • కర్టిస్ కాంపెర్ పోరాటం వృథా

మిర్పూర్: బ్యాటర్ల విజృంభణకు బౌలర్ల సహకారం తోడవడంతో... ఐర్లాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌ను బ్లంగాదేశ్ క్లీన్‌స్వీప్ చేసింది. ఆదివారం ముగిసిన రెండో టెస్టులో ఆతిథ్య బంగ్లాదేశ్ 217 పరుగుల తేడాతో ఐర్లాండ్‌ను చిత్తు చేసింది. తద్వారా రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో చేజిక్కించుకుంది. 509 పరుగుల భారీ లక్ష్యఛేదనలో 176/6తో ఆదివారం ఆఖరి రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఐర్లాండ్ చివరకు 113.3 ఓవర్లలో 291 పరుగులకు ఆలౌటైంది. కర్టిస్ కాంపెర్ (259 బంతుల్లో 71 నాటౌట్; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) మ్యాచ్‌ను 'డ్రా' చేసేందుకు శతవిధాలా ప్రయత్నించాడు. చివరి వరుస బ్యాటర్లతో కలిసి చక్కటి పోరాటంతో బంగ్లాదేశ్‌ను విసిగించాడు. ఆఖరి రోజు దాదాపు 60 ఓవర్ల పాటు క్రీజులో నిలిచిన అతడు మ్యాచ్‌ను కాపాడలేకపోయినా... తన అసమాన పోరాటంతో ఆకట్టుకున్నాడు. జోర్డాన్ నీల్ (46 బంతుల్లో 30; 5 ఫోర్లు, 1 సిక్స్)తో కలిసి 85 బంతుల్లో 48 పరుగులు జోడించిన కాంపెర్... ఆ తర్వాత పదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన గవిన్ హోయ్ (104 బంతుల్లో 37; 4 ఫోర్లు)తో సుదీర్ఘంగా బ్యాటింగ్ చేశాడు. ఈ జోడీ 9వ వికెట్‌కు 191 బంతులాడి 54 పరుగులు చేసింది. బంగ్లా స్పిన్నర్లు ఎంతగా పరీక్షిస్తున్నా ఈ జంట సహనం కోల్పోలేదు. దీంతో ఐర్లాండ్ మ్యాచ్‌ను 'డ్రా' చేసుకునేలా కనిపించినా... హసన్ మురాద్ వరుస బంతుల్లో గవిన్, మాథ్యూ (0)ను అవుట్ చేసి ఐర్లాండ్ ఆశలపై నీళ్లు చల్లాడు. బంగ్లా బౌలర్లలో తైజుల్ ఇస్లామ్, హసన్ మురాద్ చెరో 4 వికెట్లు పడగొట్టారు. అంతకుముందు బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 476 పరుగులు చేయగా... ఐర్లాండ్ 265 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బంగ్లా 297/4 వద్ద రెండో ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. కెరీర్‌లో వందో టెస్టులో సెంచరీతో మెరిసిన ముష్ఫికర్ రహీమ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', తైజుల్ ఇస్లామ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు దక్కాయి. ఇరు జట్ల మధ్య గురువారం నుంచి టి20 సిరీస్ ప్రారంభం కానుంది.

ప్రధాని మోదీతో ఐఎంఎఫ్ చీఫ్ క్రిస్టిలినా జార్జియేవా

ఏఐ దుర్వినియోగాన్ని అడ్డుకోవాల్సిందే

ప్రపంచ దేశాలన్నీ కలిసి పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

కఠినమైన నిబంధనలు తీసుకురావాలి • క్లీన్ ఎనర్జీ వినియోగం మరింత పెరగాలి
ప్రకృతి విపత్తులను కలిసికట్టుగా ఎదుర్కోవాలి • పరస్పర సహకారాన్ని బలోపేతం చేసుకోవాలి

జీ20 సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు

జోహన్నెస్‌బర్గ్: ఆధునిక యుగంలో అవసరాల సృష్టించుకున్న కృత్రిమ మేధ(ఏఐ) దుర్వినియోగమవుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. దుర్వినియోగాన్ని అడ్డుకోవడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ప్రపంచదేశాలన్నీ కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఏదైనా సరే మానవ కేంద్రీకృతగా ఉండాలి తప్ప ఆర్థిక కేంద్రీకృతంగా ఉండరాదని చెప్పారు. దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో ఆదివారం జీ20 దేశాల అధినేతల సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు. వేర్వేరు అంశాలపై జరిగిన చర్చా కార్యక్రమాల్లో మాట్లాడారు. టెక్నాలజీ అప్లికేషన్లు ఏ ఒక్క దేశానికో ఉపయోగపడేలా కాకుండా ప్రపంచమంతా వినియోగించుకొనేలా రూపొందించాలని సూచించారు. సామాన్య ప్రజల జీవితాలను మార్చే టెక్నాలజీని ప్రోత్సహించాలని తెలిపారు. ఇండియాలో 'అందరికోసం సాంకేతికత'అనే విధానం అమలు చేస్తున్నామని వివరించారు. స్పేస్ అప్లికేషన్లు, ఏఐ, డిజిటల్ చెల్లింపుల్లో తమ దేశం ముందంజలో ఉందన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఇండియాలో ఏఏ ఇంపాక్ట్ సదస్సు నిర్వహించబోతున్నామని ప్రకటించారు. జీ20 దేశాలను ఆహ్వానిస్తున్నామని చెప్పారు.

ఏఐ వాడకంలో జవాబుదారీతనం

కృత్రిమ మేధ అనేది ప్రపంచ అభివృద్ధి, మానవాళి బాగుకోసం ఉపయోగపడాలని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. దుర్వినియోగం చేస్తే భారీ నష్టం జరుగుతుందన్నారు. దీన్ని అడ్డుకోవడానికి కఠినమైన నిబంధనలు తీసుకురావాలని చెప్పారు. డీప్‌ఫేక్, నేరాలు, ఉగ్రవాద కార్యకలాపాల్లో ఏఐని విచ్చలవిడిగా వాడుకోవడానికి వీల్లేకుండా పారదర్శకత కోసం పటిష్టమైన నియంత్రణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఏఐ డిజైన్‌లోని భద్రతాపరమైన ప్రమాణాలు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఏఐ వ్యవస్థలు మానవ జీవితాన్ని, భద్రతను, ప్రజా విశ్వాసాన్ని ప్రభావితం చేస్తుంటాయని గుర్తుచేశారు. అందుకే బాధ్యతాయుతమైన ఏఐ వాడకానికి పెద్దపీట వేయాలన్నారు. ఇందులో జవాబుదారీతనం ఉండాలన్నారు. కృత్రిమ మేధ మానవ శక్తి సామర్థ్యాలను పెంచే మాట వాస్తవమే అయినప్పటికీ అంతిమ నిర్ణయం తీసుకొనే బాధ్యత మనుషులపైనే ఉండాలని తేల్చిచెప్పారు.

ఓపెన్ శాటిలైట్ డేటా భాగస్వామ్యం

ప్రపంచ దేశాలు శిలాజ ఇంధనాల వాడకం నుంచి క్లీన్ ఎనర్జీ దిశగా ప్రయాణం ఆరంభించాలని, శిలాజేతర ఇంధనాల వినియోగం పెరగాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. క్లీన్ ఎనర్జీ కోసం రీసైక్లింగ్‌ను మరింత వేగవంతం చేయాలని, సప్లై చైన్‌పై ఒత్తిడి తగ్గించాలని, అరుదైన ఖనిజాల గుర్తింపు, వెలికితీత, శుద్ధీకరణ, వినియోగం విషయంలో ఉమ్మడిగా పరిశోధనలు చేయాలని చెప్పారు. క్లీన్ ఎనర్జీ సహా కీలక రంగాల్లో సహకారం కోసం జీ20 దేశాల శాటిలైట్ డేటాను అందరూ సులువుగా ఉపయోగించుకొనేలా భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఇందుకోసం 'జీ20 ఓపెన్ శాటిలైట్ డేటా భాగస్వామ్యాన్ని'మోదీ ప్రతిపాదించారు. వ్యవసాయం, మత్స్య సంపద, విపత్తుల నిర్వహణకు జీ20 దేశాలు తమ ఉపగ్రహ సమాచారాన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలతో పంచుకోవాలని కోరారు. ఆధుని కాలంలో ప్రకృతి విపత్తులు మానవాళికి పెనుముప్పుగా పరిణమిస్తున్నాయని గుర్తుచేశారు. ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి విపత్తులు విరుచుకుపడ్డాయని, కోట్లాది మంది ప్రభావితమయ్యారని తెలిపారు. అందుకే విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించడానికి ప్రపంచదేశాల మధ్య పరస్పర సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని తేలిచెప్పారు. ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడం ఏ ఒక్కరి వల్లనో అయ్యే పని కాదని, అందుకోసం ఉమ్మడి కృషి అవసరమని ఉద్ఘాటించారు. విపత్తుల సన్నద్ధత, సుస్థిర వ్యవసాయం, ప్రజారోగ్యం, పోషికాహారం వంటి అంశాలను అనుసంధానించాలని, దీనిపై సమగ్ర వ్యూహాలు రూపొందించాలని జీ20 దేశాలకు నరేంద్రమోదీ సూచించారు. ఇండియాలో డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే రీసైక్లింగ్, అర్బన్ మైనింగ్, సెకండ్-లైఫ్ బ్యాటరీస్‌తో పాటు సంబంధిత రంగాల్లో నూతన ఆవిష్కరణల కోసం 'జీ20 క్రిటికల్ మినరల్స్ సర్క్యులేటరీ కార్యక్రమం' ప్రారంభించాలని ప్రతిపాదించారు.

ప్రమాదంలో ఆహార భద్రత

ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు వ్యవసాయ రంగంపై పెను ప్రభావం చూపుతున్నాయని, ఫలితంగా ఆహార భద్రత ప్రమాదంలో పడుతోందని, ప్రజలకు పోషకాహారం అందడం లేదని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. అందుకే వాతావరణ మార్పుల నియంత్రణపై తక్షణమే దృష్టి పెట్టాలని ప్రపంచ దేశాలను కోరారు. వాతావరణ మార్పులు విసురుతున్న సవాళ్లను అధిగమించడానికి ఇండియాలో అతిపెద్ద ఆహార భద్రత, పోషకాహార కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా, పంటల బీమా పథకాన్ని తీసుకొచ్చామని వివరించారు. ప్రజలకు పోషికాహారం అందించడానికి తృణధాన్యాల సాగు, విక్రయాలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

జపాన్ ప్రధాని తకాయిచితో ప్రధాని మోదీ

పుతిన్ భారత పర్యటన ఫలవంతం కావాలి

రష్యా ప్రభుత్వ ప్రతినిధి పావెల్ ఉషకోవ్ ఆకాంక్ష

మాస్కో: రష్యా అధ్యక్షుడు పుతిన్ వచ్చే నెలలో భారత్‌లో పర్యటించబోతున్నారు. డిసెంబర్ తొలి వారంలో ఢిల్లీలో జరిగే ఇండియా-రష్యా 23వ సదస్సులో ఆయన పాల్గొంటారు. పుతిన్ భారత పర్యటన ఫలవంతం కావాలని కోరుకుంటున్నట్లు రష్యా ప్రభుత్వ ప్రతినిధి యూరీ ఉషకోవ్ పేర్కొన్నారు. ఈ పర్యటన కోసం ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయని తెలిపారు. ఇది నిజంగా గొప్ప పర్యటన అని ఉద్ఘాటించారు. భారత ప్రభుత్వ ఆహ్వానం మేరకే పుతిన్ ఢిల్లీకి వెళ్తున్నారని వెల్లడించారు. భారత ప్రధాని మోదీ, పుతిన్‌కు మధ్య కుదిరిన ఒప్పందాలను వేగంగా అమల్లోకి తీసుకురావడానికి ఈ పర్యటన దోహదపడుతుందని స్పష్టంచేశారు. పుతిన్ పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలను రష్యా, ఇండియా ప్రభుత్వాలు త్వరలో బహిర్గతం చేయనున్నాయి.

ఆ వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలి

అజిత్ పవార్‌కు సుప్రియా సూలే డిమాండ్

నాగ్‌పూర్: 'మా దగ్గర నిధులున్నాయి. మీ వద్ద ఓట్లున్నాయి. ఓట్లేయకుంటే నిధులివ్వం' అంటూ మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ శనివారం చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని ఎన్‌సీపీ(ఎస్‌పీ) నేత, లోక్‌సభ ఎంపీ సుప్రియా సూలే డిమాండ్ చేశారు. ఓట్లను నిధులతో లంకెపెట్టిన అజిత్ పవార్ ప్రజలకు తక్షణమే బహిరంగంగా క్షమాపణలు చెప్పాలన్నారు. ఇటువంటి ప్రకటనలను పరిశీలించాల్సిన నైతిక బాధ్య ఈసీకి ఉందన్నారు. అన్ని ఆధారాలను చూపినా గతంలో తామిచ్చిన ఫిర్యాదుపై ఈసీ చర్య తీసుకోలేదని, తాజా పరిణామంపైనా స్పందిస్తుందని భావించడం లేదని ఆమె వ్యాఖ్యానించారు. ఓట్లేయకుంటే అభివృద్ధి పనులకు నిధులను ఆపేస్తామని బెదిరించడం ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేయడం, ప్రజాస్వామ్యం దాడిగా ఎంపీ సుప్రియా అభివర్ణించారు.

మహిళా అధికారులతో 10 బోర్డర్ పోస్టులు

భారత్-చైనా సరిహద్దుల్లో ఏర్పాటు చేయనున్న ఐటీబీపీ

న్యూఢిల్లీ: భారత్- చైనా సరిహద్దుల్లో వాస్తవాధీన రేఖ వెంబడి అందరూ మహిళాధికారులతో కూడిన 10 బోర్డర్ ఔట్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటీబీపీ) తలపెట్టింది. మంచుతో కూడిన అత్యంత కష్టమైన పర్వత ప్రాంతంలో ఈ పోస్టులున్నాయి. 3,488 కిలోమీటర్ల పొడవైన వాస్తవాధీన రేఖ వెంబడి భద్రతా విధులను ఐటీబీపీయే చేపడుతుంది. తూర్పు లద్దాఖ్‌లో 2020లో భారత్-చైనా బలగాలు ఘర్షణ పడిన ప్రాంతంతోపాటు ఉత్తర, తూర్పు సరిహద్దుల వెంబడి ఉన్న 250 బోర్డర్ పోస్టులను మరింత ముందుకు జరపాలని నిర్ణయించింది. ఐటీబీపీ డీజీ ప్రవీణ్ కుమార్ ఈ విషయం తెలిపారు. ఈ నిర్ణయం వల్ల ఫార్వర్డ్ పోస్టుల సంఖ్య 180 నుంచి 215కు పెరుగుతాయని వివరించారు. ఇందుకోసం 9,400 మందితో కూడిన ఏడు కొత్త బెటాలియన్లు, ఒక సెక్టార్ కార్యాలయం ఏర్పాటవుతున్నాయన్నారు. లద్దాఖ్‌లోని లుకుంగ్, హిమాచల్‌లోని థంగిలలోని రెండు ఔట్‌పోస్టుల్లో కేవలం మహిళా అధికారులే ఉంటారన్నారు. ఇలాంటివే మరో ఎనిమిదింటిని కూడా ఇక్కడే ఏర్పాటు చేస్తామని చెప్పారు.

ఇజ్రాయెల్ దాడిలో హెజ్‌బొల్లా కీలక నేత హతం

బీరుట్: లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఆదివారం ఇజ్రాయెల్ జరిపిన క్షిపణి దాడిలో హెజ్‌బొల్లా చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా వ్యవహరిస్తున్న హయథమ్ అలీ తబ్‌తబై సహా ఐదుగురు చనిపోగా 24 మంది గాయపడ్డారు. జూన్‌లో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరాక బీరుట్‌పై ఇజ్రాయెల్ దాడి జరపడం ఇదే మొదటిసారి. బీరుట్ శివారులోని హరెట్ హెచ్‌చీక్ ప్రాంతంలో ఓ అపార్టుమెంట్‌పై కచ్చిత లక్ష్యంతో దాడి జరిపినట్లు ఇజ్రాయెల్ ఆర్మీ ప్రకటించింది. హెజ్‌బొల్లా సీనియర్ మిలిటెంట్ హయథమ్ అలీ తబ్‌తబై హతమయ్యాడని తెలిపింది. ఇప్పటికే రెండు పర్యాయాలు ఈయనపై ఇజ్రాయెల్ హత్యాయత్నం చేసినట్లు సమాచారం. తాజాగా జరిగిన క్షిపణి దాడిలో హయథమ్ గాయపడ్డారా లేదా చనిపోయారా అనేది హెజ్‌బొల్లా ధ్రువీకరించలేదు. దాడి కారణంగా అపార్టుమెంట్ భవనం పూర్తిగా దెబ్బతిందని, పలు కార్లతోపాటు చుట్టుపక్కల భవనాలు కూడా ధ్వంసమయ్యాయని తెలుస్తోంది. రెండు క్షిపణులు ఆ భవనంపై పడినట్లు స్థానికులు తెలిపారు. హెజ్‌బొల్లాలోని శక్తివంతమైన రద్వాన్ యూనిట్‌కు హయథమ్ సారథ్యం వహిస్తున్నారు. అమెరికా ప్రభుత్వం 2016లో ఈయన్ను ఉగ్రవాదిగా ప్రకటించింది. ఈయన తలపై 5 లక్షల డాలర్ల రివార్డు ఉంది.

ఎస్ఐఆర్ విధులను నిర్లక్ష్యం చేసినందుకు కేసులు

నోయిడా: ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్)విధులను నిర్లక్ష్యం చేశారనే ఆరోపణలపై యూపీలోని గౌతమ్‌బుద్ధనగర్ మేజిస్ట్రేట్ మేధా రూపమ్ శనివారం 60 మంది బూల్ లెవెల్ అధికారు(బీఎల్‌వో)లతోపాటు ఏడుగురు సూపర్‌వైజర్లపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించని, నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించని వీరిపై ప్రజాప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్-32 ప్రకారం కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. నవంబర్ 4వ తేదీన మొదలైన ఎస్ఐఆర్ డిసెంబర్ 4వ తేదీతో ముగియనుంది.

ఓం బిర్లాకు ప్రధాని మోదీ జన్మదిన శుభాకాంక్షలు

న్యూఢిల్లీ: లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ప్రధాని మోదీ ఆదివారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలే కేంద్రంగా పార్లమెంట్ సమావేశాలు ఫలవంతంగా సాగేందుకు ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎక్స్‌లో ప్రశంసించారు. సభను ఏకతాటిపై నడిపించడంలో ఆయన నాయకత్వ పటిమ సాటిలేనిదన్నారు. శాసన ప్రక్రియను బలోపేతం చేయడానికి, నిర్మాణాత్మకంగా చర్చలను సాగించేందుకు, పార్లమెంట్ గౌరవాన్ని నిలిపేందుకు బిర్లా నిబద్ధతతో వ్యవహరిస్తున్నారన్నారు. బిర్లా లోక్‌సభకు 17వ స్పీకర్. 2019లో మొదటిసారిగా, తిరిగి జూన్ 2024లో ఆయన ఈ పదవికి ఎన్నికయ్యారు.

కిడ్నాపర్ల నుంచి తప్పించుకున్న 50 మంది

అబుజా: నైజీరియాలో ఓ స్కూలు నుంచి శుక్రవారం కిడ్నాపైన మొత్తం 303 మంది విద్యార్థుల్లో 50 మంది తప్పించుకున్నారు. సాయుధుల చెరలో ఇంకా 253 మంది విద్యార్థులతోపాటు 12 మంది టీచర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. నైగర్ రాష్ట్రం పపిరి ప్రాంతంలో ఉన్న సెయింట్ మెరీ స్కూల్‌పై దాడి చేసిన సాయుధులు తుపాకులతో బెదిరించి, 10-18 ఏళ్ల మధ్య వయస్కులైన బాలబాలికలతోపాటు టీచర్లను కిడ్నాప్ చేయడం తెల్సిందే.

అలాగైతే, నితీశ్‌కు పూర్తిమద్దతు: ఒవైసీ

పట్నా: మత తత్వాన్ని వదిలేసి, ముస్లిం మెజారిటీ సీమాంచల్ ప్రాంతానికి న్యాయం చేసిన పక్షంలో నితీశ్ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వానికి సంపూర్ణంగా మద్దతిస్తామని ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. ఇటీవలి ఎన్నికల్లో బిహార్‌లోని సీమాంచల్ ప్రాంతంలో ఎంఐఎం అయిదు స్థానాలను గెలుచుకుంది. ఈ ప్రాంతంలో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. బిహార్ నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వానికి శుభాకాంక్షలు. అదే సమయంలో, మతవాదాన్ని పక్కనబెట్టి, సీమాంచల్ ప్రజలకు న్యాయం చేయకూర్చిన పక్షంలో నితీశ్ ప్రభుత్వానికి సంపూర్ణంగా మద్దతిస్తాం'అని తెలిపారు. కేవలం ముస్లింల సంక్షేమం కోసమే కాదు, సీమాంచల్‌లోని అన్ని వర్గాల తరఫున తాము పోరాడుతామన్నారు. అణగారిన, నిర్లక్ష్యానికి గురైన వర్గాల వారిపట్ల కొత్త ప్రభుత్వం శ్రద్ధ చూపాలని కోరారు.

తల్లి పాలలో యురేనియం జాడలు

- బిహార్‌లోని ఓ గ్రామంలో చేపట్టిన అధ్యయనంలో వెల్లడి
- ఆరోగ్యానికి ఎలాంటి ప్రమాదం లేదంటున్న నిపుణులు

న్యూఢిల్లీ: బిహార్‌లోని ఓ గ్రామంలో చేపట్టిన అధ్యయనంలో ఆశ్చర్యకరమైన ఫలితాలు వెలువడ్డాయి. ఆ ఊళ్లో తల్లి పాలలోనూ రేడియో ధార్మిక పదార్థం యురేనియం (యు-238) ఉన్నట్లు నిపుణులు ప్రకటించారు. యురేనియం మూలకం 5 పీపీబీ (పార్ట్స్ పర్ బిలియన్) ఉన్నట్లు గుర్తించారు. 'గ్రామంలో పాలిచ్చే 40 మంది తల్లులపై అధ్యయనం జరిపాం. అందరి వద్ద సేకరించిన పాలల్లోనూ యురేనియం ఉన్నట్లు తేలింది. పాలు తాగుతున్న 70 శాతం మంది చిన్నారుల్లో యురేనియంతో సంభవించే ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవు. అనుతించిన యురేనియం స్థాయిల కంటే ఎంతో తక్కువగా ఉన్నందున తల్లులకు, బిడ్డల ఆరోగ్యంపై ఎలాంటి దుష్ప్రభావం లేదు'అని పట్నాలోని మహావీర్ కేన్సర్ సంస్థాన్ రీసెర్చ్ సెంటర్, ఢిల్లీలోని ఎయిమ్స్, లవ్లీ ప్రొఫెషనల్ వర్సిటీ పరిశోధకులు తెలిపారు. తల్లులు తమ బిడ్డలకు పాలివ్వడం ఎప్పటిమాదిరిగానే కొనసాగించవచ్చని స్పష్టం చేశారు. ఈ ఫలితాలు ఇటీవల బ్రిటిష్ జర్నల్ సైంటిఫిక్ రిపోర్ట్స్‌లో ప్రచురితమయ్యాయి. ఈ అధ్యయనాన్ని అణు శాస్త్రవేత్త డాక్టర్ కె.ఆస్వాల్ కొట్టిపారేశారు. 'ఇందులో కంగారు పడాల్సిన అంశమేదీ లేదు. తల్లులు తమ చిన్నారులకు పాలివ్వడాన్ని ఎలాంటి సంకోచం లేకుండా కొనసాగించొచ్చు. తాగే నీటిలో 30పీపీబీ వరకు యురేనియం ఉండవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. దాంతో పోలిస్తే బిహార్ నమూనాల్లో కనుగొన్న యురేనియం ఆరు రెట్లు తక్కువ. చాలా తక్కువ మొత్తంలో సహజంగానే మట్టిలో యురేనియం ఉంటుంది. పాలిచ్చే తల్లులు తీసుకుని యురేనియంలో అత్యధిక భాగం మూత్రం ద్వారా వెళ్లిపోతుంది. అది పోను తల్లి పాలలో ఉండే యురేనియం పాలు చాలాచాలా తక్కువ. దీనితో ఎటువంటి ప్రమాదమూ ఉండదు'అని ఆయన స్పష్టం చేశారు. పరిశోధనలు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించాలే తప్ప, భయాందోళనలను, అనుమానాలను సృష్టించేలా ఉండరాదని ఆయన వ్యాఖ్యానించారు.

నిరాశ్రయులు డిజిటల్ రూపంలో విరాళాలు, దానాలు స్వీకరించేందుకు ఉద్దేశించిన కార్డ్ ఇది. ఇలా డిజిటల్‌గా స్వీకరించిన నగదును నిరాశ్రయులు దుర్వినియోగం చేయడం కుదరదు. కేవలం నిత్యావసర సరకులు కొనేందుకు, ఒకరోజు ఎక్కడైనా విడిచిచేసేందుకు మాత్రమే వాడుకోగలిగేలా ఈ కార్డ్‌ను డిజైన్‌చేశారు.
ఉత్తర ఫ్రాన్స్‌లోని లిల్లీ నగరంలో శనివారం తీసిందీ ఫొటో

యూఎస్ శాంతి ప్రణాళికపై జెనీవాలో చర్చలు

పాల్గొన్న ఉక్రెయిన్, యూరప్, అమెరికా ప్రతినిధులు

జెనీవా: రష్యా దురాక్రమణకు పుల్‌స్టాప్ పెట్టేందుకు ఉద్దేశించిన అమెరికా ప్రతిపాదిత శాంతి ఒప్పందంపై ఉక్రెయిన్, పశ్చిమ దేశాల ప్రతినిధులు స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఆదివారం చర్చలు జరిపారు. యూకే, ఫ్రాన్స్, జర్మనీ జాతీయ భద్రతా సలహాదారులతో మొదటి దఫా చర్చలు ముగిశాయని ఉక్రెయిన్ బృందానికి నాయకత్వం వహిస్తున్న అధ్యక్షభవనం చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఆండ్రీ యర్మాక్ ఎక్స్‌లో వెల్లడించారు. ప్రతిపాదిత 28 పాయింట్ల ఒప్పందం పొరుగుదేశంపై దురాక్రమణకు పాల్పడిన రష్యాకే అనుకూలంగా ఉండటంపై యూరప్ దేశాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ప్రతిపాదనలను సమీక్షించేలా అమెరికాపై ఒత్తిడి తేవాలని ఉక్రెయిన్‌ను అవి కోరుతున్నాయి. ఈ చర్చల్లో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో, ట్రంప్ ప్రత్యేక దూత స్టీవ్ విట్కాఫ్ కూడా పాలుపంచుకున్నారు. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొనే దిశగా అమెరికా బృందంతో నిర్మాణాత్మకంగా చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని యర్మాక్ తెలిపారు. ఈ ఒప్పందంతో దేశ సార్వభౌమత్వమా? అమెరికా మద్దతును నిలుపుకోవడమా? తేలిపోనుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించడం తెల్సిందే. ఇప్పటికే కనీసం డజను సార్లు తిరస్కరించిన రష్యా డిమాండ్లనే ఈ ఒప్పందంతో ఆమోదించాల్సి రావడం జెలెన్‌స్కీకి మింగుడు పడటం లేదు. ఉక్రెయిన్ పారిశ్రామిక రంగానికి ఎంతో కీలకమైన డోన్బాస్‌ను రష్యాకు వదిలేయడం, సైన్యాన్ని పరిమితం చేసుకోవడం వంటివి ప్రతిపాదనల్లో ఉన్నాయి. ఇవి తుది ప్రతిపాదనలు కావని, ఎలాగైనా యుద్ధాన్ని ఆపడమే తమ లక్ష్యమని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటున్నారు. అయితే, గురువారం కల్లా ఒక స్పష్టతకు రావాలని ఆయన శనివారం ఉక్రెయిన్‌కు గడువు విధించారు. కాగా, నల్ల సముద్రంపై ఉక్రెయిన్ స్వేచ్ఛగా ధాన్యం రవాణా చేసేందుకు ఉద్దేశించిన గత ఒప్పందాన్ని అమల్లోకి తెచ్చేలా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సోమవారం మాట్లాడుతానని తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగన్ చెప్పారు.

ఇక్కడ సూర్యుడికి 64 రోజుల సెలవు

చలి, దట్టమైన చీకటి, గడ్డకట్టే ఉష్ణోగ్రతలు.. ఊహించడానికే భయంకరంగా ఉన్న ఈ వాతావరణాన్ని ఒక నగరం సగర్వంగా స్వాగతిస్తోంది. అమెరికాలోని అత్యంత ఉత్తరాన ఉన్న చిన్న పట్టణం, ఉట్కియాగ్‌విక్, అలాస్కా, 2025లో తన చివరి సూర్యాస్తమయాన్ని చూసింది. సరిగ్గా నవంబర్ 19వ తేదీ బుధవారం.. ఈ ప్రాంతంలో సూర్యుడు పూర్తిగా అస్తమించాడు. ఇక ఈ ప్రాంత వాసులు మళ్లీ సూర్యుడిని చూడాలంటే, 64 సుదీర్ఘ రాత్రులు గడిచిపోవాల్సిందే! అవును. ఈ పట్టణం ఇప్పుడు తన వార్షిక 'ధ్రువరాత్రి' లోకి ప్రవేశించింది, ఇది జనవరి 22, 2026 వరకు కొనసాగుతుంది.

భూమి వంపు వల్లే ఈ అద్భుతం

ఇంత సుదీర్ఘమైన చీకటికి కారణం గ్రహాంతర సంబంధమో, గ్రహశకలమో కాదు. ఇది కేవలం భూమి అక్షం వంపు ఆర్కిటిక్ సర్కిల్‌పై ఉట్కియాగ్‌విక్ ఉన్న స్థానం వల్ల జరిగే సహజ పరిణామం. ధ్రువ ప్రాంతాలలో ఏడాదిలో కొన్ని నెలలు సూర్యుడు హోరిజోన్ కిందే ఉండిపోతాడు.

ఉష్ణోగ్రతల పతనం

సూర్యరశ్మి లేకపోవడం అంటే, పగటిపూట ఉష్ణోగ్రతలు మరింత పడిపోతాయి. సూర్యరశ్మి ద్వారా లభించే సహజ ఉష్ణోగ్రత లేకపోవడం వల్ల ఇక్కడ ఉష్ణోగ్రతలు అతి తక్కువకు పడిపోతాయి. ఈ సుదీర్ఘ చీకటి కాలం నుంచే పోలార్ వోర్టెక్స్ అనే భారీ అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. ఇది అత్యంత శీతల గాలిని కలిగి ఉంటుంది. ఈ పోలార్ వోర్టెక్స్ ఒక్కోసారి దక్షిణ దిశగా కదులుతూ.. అమెరికాలోని ఇతర రాష్ట్రాలపై కూడా చలి ప్రభావాన్ని చూపుతుంది.

పూర్తి చీకటి కాదు..

నిజానికి, 64 రోజుల పాటు అంతులేని చీకటి అంటే భయమేస్తుంది. కానీ ఈ ప్రాంతం పూర్తిగా అంధకారంలో మునిగిపోదు. సూర్యుడు అస్తమించిన తర్వాత లేదా ఉదయానికి ముందు కనిపించే లేత నీలిరంగు కాంతి కొన్ని గంటల పాటు ఉట్కియాగ్‌విక్‌ను వెలిగిస్తుంది. దీనిని సివిల్ ట్వైలైట్ అంటారు. ఈ కాంతి వల్లే స్థానికులు తమ దైనందిన కార్యకలాపాలను పూర్తి చేయగలుగుతారు. దీనికి తోడు, అద్భుతమైన 'అరోరా బోరియాలిస్' లేదా నార్తర్న్ లైట్స్ కూడా ఈ చీకటి రాత్రులలో అద్భుతమైన వెలుగును అందిస్తాయి.

84 రోజులు అంతులేని వెలుగు!

ఉట్కియాగ్‌విక్ కేవలం సుదీర్ఘ చీకటికి మాత్రమే కాదు, అద్భుతమైన వైరుధ్యానికి కూడా నిదర్శనం. శీతాకాలంలో 64 రోజులు చీకటి ఉంటే, వేసవిలో పరిస్థితి పూర్తిగా తిరగబడుతుంది. ఇక్కడ దాదాపు మూడు నెలల పాటు.. అంటే సుమారు 84 రోజులు నిరంతరాయంగా పగటి వెలుతురు ఉంటుంది. ఈ విపరీతమైన పరిస్థితుల్లో కూడా ఇక్కడి 4,400 మంది నివాసితులు పెద్ద సవాల్‌ను స్వీకరించారు. వేసవిలో, అమెరికాలోని అత్యంత ఉత్తరాన ఉన్న బారో హై స్కూల్ ఫుట్‌బాల్ జట్టుకు ఆతిథ్యం ఇవ్వనుంది. భూమి అక్షం వంపు మానవ జీవితాలపై ఎంత లోతైన ప్రభావాన్ని చూపుతుందో, ఆర్కిటిక్‌లో జీవనం ఎంత అద్భుతమైన అనుకూలతను కలిగి ఉంటుందో ఈ ధ్రువ రాత్రి నిరూపిస్తోంది. జనవరి 22, 2026న సూర్యుడు తిరిగి ఉదయించే ఆ క్షణం కోసం ఉట్కియాగ్‌విక్ ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

- సాక్షి, నేషనల్ డెస్క్

ఎస్సీ కోటా నుంచి క్రీమీలేయర్‌ను తొలగించాలి

- లేదంటే కొందరికే ప్రయోజనాలు
- అప్పుడు వాటి లక్ష్యమే నెరవేరదు
- జస్టిస్ బి.ఆర్. గవాయ్ వ్యాఖ్యలు
- కొలీజియం భేష్ అంటూ కితాబు
- ఇకపై ఏ పదవీ చేపట్టబోనని స్పష్టీకరణ

న్యూఢిల్లీ: ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న(క్రీమీలేయర్) వర్గాలను ఎస్సీ కోటా నుంచి తప్పించాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ అభిప్రాయపడ్డారు. 'ఒకసారి కోటా ప్రయోజనాలను పూర్తిస్థాయిలో పొందిన కుటుంబాలే వాటిని మళ్లీ మళ్లీ పొందుతుండటం సరికాదు. దీని వల్ల ఒక సామాజికవర్గంలోనే ఆర్థికంగా, సామాజికంగా బలోపేతంగా మారిన ఇలాంటి మరో సామాజికవర్గం పురుడు పోసుకుంటుంది. అందుకే, రిజర్వేషన్ల ఫలాలు నిజంగా అర్హత ఉన్నవారికి మాత్రమే అందాలి' అంటూ కుండబద్దలు కొట్టారు. ఇలాంటి అంశాలపై నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటు మాత్రమేనని జస్టిస్ గవాయ్ గుర్తుచేశారు. పదవీ విరమణ నేపథ్యంలో ఆదివారం మీడియాతో ఆయన మాట్లాడారు. తాను పూర్తి సంతృప్తితో వెళ్తున్నట్టు చెప్పారు. రిటైర్మెంట్ అనంతరం ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి పదవులూ చేపట్టబోనని స్పష్టం చేశారు. విచారణ సందర్భంగా తనపై బూటు విసిరిన ఉదంతంతో పాటు కోర్టుల్లో పేరుకున్న పెండింగ్ కేసులు, రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధింపును తప్పుబడుతూ తన సారథ్యంలోని రాజ్యాంగ ధర్మాసనం వెలువరించిన తాజా తీర్పుపై వచ్చిన విమర్శల పైనా మాట్లాడారు.

కొలీజియం సూపర్

సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకానికి అనుసరిస్తున్న అత్యంత వివాదాస్పదమైన కొలీజియం వ్యవస్థను జస్టిస్ గవాయ్

అధికార భాషా సంఘం ఏర్పాటైన సంవత్సరం?

మాదిరి ప్రశ్నలు

1. కట్టె మనది.. కలప మనది.. అడవి మనది... భూమి మనది! అనే నినాదంతో గోండులు, కోయలు, చెంచులను సంఘటితం చేసి పోరుబాటలో నడిపించింది ఎవరు?
   1) గాంగంటం దొర
   2) అల్లూరి సీతారామరాజు
   3) కొమరం భీమ్
   4) అగ్గిరాజు
2. వితంతు పునర్వివాహ సంఘాన్ని మద్రాసులో ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1871 2) 1872
   3) 1873 4) 1874
3. మహారాష్ట్రులు, నిజాం మధ్య 1738లో జరిగిన యుద్ధం ఏది?
   1) బొబ్బిలి యుద్ధం
   2) ఔరంగాబాద్ యుద్ధం
   3) భోపాల్ యుద్ధం
   4) రెండో కర్ణాటక యుద్ధం
4. 1948 ఏప్రిల్‌లో ఏర్పాటైన లాయర్ల నిరసన సమితి అధ్యక్షుడు?
   1) వినాయకరావు విద్యాలంకార్
   2) జమలాపురం కేశవరావు
   3) వి.పి.మీనన్
   4) బొమ్మకంటి సత్యనారాయణ
5. స్వామి రామానందతీర్థ వ్యక్తిగత సత్యాగ్రహాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
   1) 1941 2) 1940
   3) 1939 4) 1938
6. వందేమాతర ఉద్యమ కాలంలో జి.సుబ్రమణ్య అయ్యర్ సంపాదకత్వంలో వెలువడిన పత్రిక?
   1) దేశమాత 2) స్వదేశీ మిత్రన్
   3) ఆంధ్రపత్రిక 4) స్వరాజ్య
7. గోల్కొండ రాజ్యాన్ని మొగలు సామ్రాజ్యంలో ఔరంగజేబు ఎప్పుడు విలీనం చేశాడు?
   1) 1687 2) 1677
   3) 1697 4) 1667
8. 'యథాపూర్వస్థితి ఒడంబడిక' మీద నిజాం సంతకం చేసిన తర్వాత ఏ ప్రాంతం నుంచి భారత సైన్యాలు ఉపసంహరించుకున్నాయి?
   1) సికింద్రాబాద్ 2) బొల్లారం
   3) తిరుమలగిరి 4) పైవన్నీ
9. పోలీసు చర్య తర్వాత 1948లో నిజాం పాలన ముగిసింది. 'అఖిలాంధ్ర మహాసభ'ను 1949లో ఎవరు నెలకొల్పారు?
   1) అయ్యదేవర కాళేశ్వరరావు
   2) కట్టమంచి రామలింగారెడ్డి
   3) దేవులపల్లి రామానుజరావు

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
తెలంగాణ చరిత్ర

   4) బూర్గుల రామకృష్ణారావు
10. 'ముల్కీ' ఉద్యమం అంటే?
    1) ఆంగ్లేయులకు వ్యతిరేకత
    2) ఉర్దూ అభివృద్ధి
    3) ఉద్యోగాల్లో స్థానికులకే ప్రాధాన్యత
    4) రెవెన్యూ సంస్కరణలు
11. 'ఇండియన్ ముసల్మాన్స్' గ్రంథాన్ని రచించిన ఆంగ్లేయుడెవరు?
    1) హంటర్ 2) కర్జన్
    3) లిట్టన్ 4) రిప్పన్
12. 1911లో ఏర్పాటు చేసిన 'మన సంఘం' లక్ష్యం?
    1) దళితుల పిల్లల్లో విద్యావ్యాప్తి
    2) బాల్య వివాహాలను వ్యతిరేకించడం
    3) జోగిని, మురళి, బసివి వ్యవస్థల నిర్మూలన
    4) పైవన్నీ
13. అధికార భాషా సంఘం ఏర్పాటైన సంవత్సరం?
    1) 1965 జనవరి 27
    2) 1966 ఫిబ్రవరి 13
    3) 1966 మార్చి 27
    4) 1967 ఏప్రిల్ 25
14. 1958లో జాతీయ అభివృద్ధి మండలి ఎవరి నివేదికను ఆమోదించింది?
    1) అశోక్ మెహతా కమిటీ
    2) రాకేష్ మోహన్ కమిటీ
    3) బల్వంత్‌రాయ్ మోహతా కమిటీ
    4) స్వరణ్‌సింగ్ కమిటీ
15. శాతవాహనుల కాలంలో బుద్ధుడి జన్మకు సంకేతం?
    1) పద్మం 2) ధర్మచక్రం
    3) స్తూపం 4) బోధివృక్షం
16. ఏ ప్రాంతీయ సంఘాల ఆవిర్భావంతో 1885లో జాతీయ కాంగ్రెస్ ఏర్పాటైంది?
    1) మద్రాసు మహాజనసభ
    2) ఇండియన్ అసోసియేషన్
    3) బాంబే అసోసియేషన్
    4) పైవన్నీ
17. విద్వాన్ విశ్వం, తరిమెళ్ల నాగిరెడ్డి రాసిన ఏ గ్రంథం సామ్యవాద ప్రచారానికి తోడ్పడింది?
    1) నవ్య సాహిత్యమాల
    2) సాహిత్య దర్శనం
    3) ఆంధ్ర సాహిత్య విమర్శ
    4) సాహిత్యంలో దృక్పథాలు
18. 'కుమార సంభవం' రచయిత?
    1) కొక్కిలి
    2) పావులూరి మల్లన్న
    3) అయ్యన మహాదేవి
    4) నన్నెచోడుడు
19. కాకతీయుల కాలంలో తీర్థులంటే?
    1) సేనానులు 2) మంత్రులు
    3) సైనికులు 4) దూతలు
20. భారతదేశంలో మొదటిగా భూమిని దానం చేసిన రాజవంశం ఏది?
    1) కళింగులు 2) పల్లవులు
    3) శాతవాహనులు 4) శకులు
21. 1950 ఫిబ్రవరిలో విశాలాంధ్ర మహాసభ ప్రథమ సమావేశం ఎక్కడ జరిగింది?
    1) కడప 2) వరంగల్
    3) హైదరాబాద్ 4) గుంటూరు
22. మీర్ ఉస్మాన్ అలీఖాన్ ఆస్థానంలోని హిందూ దివాన్ పేరు?
    1) సర్ కిషన్ ప్రసాద్
    2) పింగళి వెంకట్రామిరెడ్డి
    3) సర్ భగవంత్ ప్రసాద్
    4) పండిత్ రామదాస్
23. 1938లో ఉస్మానియా యూనివర్సిటీలో హిందూ విద్యార్థులు ప్రారంభించిన రాజకీయ ఉద్యమం ఏ పేరుతో ప్రసిద్ధి చెందింది?
    1) జాయిన్ ఇండియా మూవ్‌మెంట్
    2) స్టేట్ కాంగ్రెస్ సత్యాగ్రహం
    3) వందేమాతర ఉద్యమం
    4) ముల్కీ ఉద్యమం
24. తెలంగాణ పరిరక్షణ దినాన్ని ఎప్పుడు పాటించారు?
    1) 1968 జూలై 10
    2) 1969 జూన్ 10
    3) 1966 ఆగస్టు 20
    4) 1969 సెప్టెంబర్ 13
25. అస్పృశ్యుల గురించి రాసిన మొదటి నవల 'మాలపల్లి....' 1921 వెలువడింది. దీని రచయిత ఎవరు?
    1) ఉన్నవ లక్ష్మీనారాయణ
    2) దాశరథి
    3) ఆదిరాజు వీరభద్రరావు
    4) సురవరం ప్రతాపరెడ్డి
26. గ్రంథాలయ ఉద్యమ నాయకుడు?
    1) కొమర్రాజు లక్ష్మణరావు
    2) అయ్యంకి వెంకట రమణయ్య
    3) నారాయణరావు
    4) సురవరం ప్రతాపరెడ్డి
27. కింది వాటిలో సరైంది?
    1) బాదామి చాళుక్యులు మహారాష్ట్ర ప్రాంతాన్ని పాలించారు
    2) వేములవాడ చాళుక్యులు కరీంనగర్ ప్రాంతాన్ని పాలించారు
    3) ముదిగొండ చాళుక్యులు మధిర, మానుకోట, వరంగల్ ప్రాంతాల్ని పాలించారు
    4) పైవన్నీ
28. మీర్ ఖమ్రుద్దీన్ ఖాన్‌కు 'అసఫ్ జా' బిరుదును ప్రదానం చేసిన మొగల్ చక్రవర్తి?
    1) బహదూర్ షా
    2) ఔరంగజేబు
    3) మహమ్మద్ షా
    4) షాజహాన్
29. ఆనందభైరవి రాగాన్ని తొలుత ఉపయోగించిన వాగ్గేయకారుడెవరు?
    1) త్యాగరాజు 2) క్షేత్రయ్య
    3) సారంగపాణి 4) రామదాసు
30. తూర్పు దేశాల్లో వర్తకం చేసేందుకు ఆంగ్లేయ వర్తకులకు అనుమతి ఇచ్చిన ఇంగ్లండ్ రాణి?
    1) ఎలిజబెత్-2 2) ఎలిజబెత్-1
    3) విక్టోరియా-1 4) విక్టోరియా-2
31. హరిజనుల సమస్యలను, వాటి పరిష్కార మార్గాలను ప్రజల, ప్రభుత్వ దృష్టికి తేవడానికి భాగ్యరెడ్డి వర్మ నడిపిన వారపత్రిక?
    1) మిర్రర్ 2) హైదరాబాద్
    3) విశాఖ 4) కృష్ణ పత్రిక
32. నాగార్జునుడు ఎవరి సమకాలీనుడు?
    1) యజ్ఞశ్రీ శాతకర్ణి
    2) గౌతమీపుత్ర శాతకర్ణి
    3) రెండో శాతకర్ణి 4) హాలుడు
33. శాతవాహనుల కాలంలో 'కోలిక'లనే వారు?
    1) వ్యవసాయదారులు
    2) నూనె తీసేవారు
    3) నేతపనివారు
    4) ధాన్య వర్తకులు
34. 'ఘటిక' అనేది?
    1) దేవాలయం 2) బౌద్ధారామం
    3) విద్యాకేంద్రం 4) నాట్య కళాశాల
35. దంధోళి అంటే?
    1) ఒక రకమైన కత్తి
    2) ఒక రకమైన బాణం
    3) శత్రువులపై రాళ్లు రువ్వే ఫిరంగి
    4) అశ్విక దళం
36. లుంబినీ వనంలో శిలాశాసనాన్ని ప్రతిష్టించినవారు?
    1) ఆచార్య నాగార్జునుడు
    2) అశోకుడు
    3) ఆమ్రపాలి
    4) ఆర్యదేవుడు
37. 'లెంకలు' అంటే?
    1) శత్రురాజులు 2) అంగరక్షకులు
    3) నేతపనివారు 4) విదేశీయులు
38. 1857 తిరుగుబాటులో బ్రిటిష్ వారికి సహాయం చేసి 'స్టార్ ఆఫ్ ఇండియా' బిరుదు పొందిన నిజాం నవాబు?
    1) నిజాం ఉల్‌ముల్క్
    2) నసీరుద్దౌలా
    3) మహబూబ్ అలీఖాన్
    4) అష్టలుద్దౌలా
39. బోలు శబ్దం వచ్చే ద్వారబంధం ఎక్కడ ఉంది?
    1) వేయి స్తంభాల గుడి
    2) రామప్ప దేవాలయం
    3) లేపాక్షి దేవాలయం
    4) భీమేశ్వరాలయం
40. 'అనల్ మాలిక్' అంటే?
    1) నేనే దేవుణ్ని 2) నేనే రాజును
    3) అల్లాయే ప్రభువు
    4) ప్రభువే అల్లా
41. నన్నయ భట్టుకు ఆంధ్ర మహాభారత రచనల్లో తోడ్పడ్డ కవి?
    1) పాల్కుర్కి సోమనాథుడు
    2) నారాయణ భట్టు
    3) పండితారాధ్యుల మల్లికార్జునుడు
    4) రావిపాటి త్రిపురాంతక కవి
42. అశోకుని శాసన భాగం బయల్పడిన ప్రాంతం?
    1) శాలిహుండం 2) ధరణికోట
    3) కొట్టాం 4) రాజుల మందగిరి
43. తెలంగాణలో ముల్కీ నిబంధనలు ఎప్పుడు ప్రవేశపెట్టారు?
    1) 1888 2) 1890
    3) 1895 4) 1885
44. జాగిర్దారీ విధానంలో భూములు ఎవరి స్వాధీనంలో ఉండేవి?
    1) ముక్తేదారులు 2) ఇనాందారులు
    3) ఇజారీదారులు 4) పైవారందరూ
45. మిలిటరీ సామాగ్రిని నిజాం ప్రభుత్వం ఏ సంస్థ నుంచి కొనుగోలు చేసింది?
    1) టాటా కంపెనీ
    2) అట్లాస్ ట్రేడింగ్ సంస్థ
    3) మహీంద్ర అండ్ మొహమ్మద్
    4) 2, 3

సమాధానాలు

1) 3;	2) 4;	3) 3;	4) 4;
5) 2;	6) 2;	7) 1;	8) 3;
9) 1;	10) 3;	11) 1;	12) 4;
13) 3;	14) 3;	15) 1;	16) 4;
17) 1;	18) 4;	19) 2;	20) 3;
21) 2;	22) 1;	23) 3;	24) 1;
25) 1;	26) 1;	27) 4;	28) 2;
29) 4;	30) 3;	31) 2;	32) 1;
33) 3;	34) 3;	35) 3;	36) 2;
37) 2;	38) 4;	39) 2;	40) 1;
41) 2;	42) 4;	43) 1;	44) 4;
45) 4;			

ప్రాచీన కాలంలో కరిక్యులం దేనికి పరిమితమైంది?

1. కరిర్ అనే లాటిన్ పదానికి అర్థం?
   1) పందెపు బాట
   2) పరుగెత్తే గుర్రం
   3) నేర్చుకునే విధానం
   4) ప్రణాళిక
2. ఉపాధ్యాయుడు పాఠశాలలో నిర్వహించే కృత్యాల కార్యక్రమమే పాఠ్య ప్రణాళిక అని తెలిపినవారు?
   1) స్పియర్స్ 2) కన్నింగ్ హోమ్
   3) హిరస్ట్, పీటర్స్ 4) బ్లూమ్స్
3. పాఠశాల అనే స్టూడియోలో తన అభిరుచికి అనుగుణంగా మెటీరియల్‌ను మలచడానికి కళాకారుడు ఉపయోగించే సాధనం కరిక్యులం అని తెలిపినవారు?
   1) హిరస్ట్, పీటర్స్ 2) బ్లూమ్స్
   3) స్పియర్స్ 4) కన్నింగ్ హోమ్
4. ఉపాధ్యాయుడి పర్యవేక్షణలో విద్యార్థులు నిర్వహించే కృత్యాల సముదాయమే విద్యా ప్రణాళిక అని తెలిపినవారు?
   1) హెర్బర్ట్ 2) బ్లూమ్స్
   3) స్పియర్స్ 4) పీటర్స్
5. ప్రాచీన కాలంలో కరిక్యులం దేనికి పరిమితమైంది?
   1) విషయ విజ్ఞానం, పాఠ్యేతర కార్యక్రమాలు
   2) విషయజ్ఞానానికి
   3) సహపాఠ్య కార్యక్రమాలకు
   4) క్షేత్ర పర్యటనలకు
6. విషయజ్ఞానంతోపాటు, సహ పాఠ్య ప్రణాళికా కార్యక్రమాలు కూడా ఇమిడి ఉండేది?
   1) సిలబస్
   2) కరిక్యులం
   3) బోధన పద్ధతి
   4) మూల్యాంకనం
7. పాఠ్యప్రణాళిక రూపొందించేటప్పుడు అభ్యాసకుడి స్వభావం, విషయ స్వభావం, సమాజ స్వభావం అనే మూడు అంశాలను పరిగణించాలని సూచించినవారు?
   1) డబ్ల్యూజే జాకబ్‌సన్
   2) కన్నింగ్ హోమ్
   3) రిచర్డ్‌సన్
   4) స్పియర్స్
8. పాఠ్యప్రణాళిక రచనలో కిందివాటిలో పరిగణనలోకి తీసుకోని అంశం?
   1) సమాజ అవసరాలు
   2) కోర్సు స్వభావ లక్ష్యాలు
   3) సహ సంబంధం
   4) ఏవీకావు
9. జాతీయ విద్యావిధానం(1986) పాఠ్య ప్రణాళికలో పొందుపర్చాల్సిన పది మౌలిక అంశాల్లో కిందివాటిలో ఏది జీవ శాస్త్రానికి సంబంధించింది?
   1) రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులు, బాధ్యతలు
   2) సమానత్వం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం
   3) భారతీయ సంస్కృతి
   4) చిన్నకుటుంబ భావన
10. ప్రాథమిక భావాల అవగాహనకు కనీస సామర్థ్యాన్ని అభివృద్ధి చేసేందుకు తప్పనిసరిగా అభ్యసించాల్సిన విషయాలను ఏమంటారు?
    1) పాఠ్యప్రణాళిక
    2) మూల పాఠ్యప్రణాళిక
    3) లోపభూయిష్ట పాఠ్యప్రణాళిక
    4) ఉత్తమ పాఠ్యప్రణాళిక
11. ప్రజాస్వామ్య సమాజంలో సమర్థంగా జీవించడానికి కొన్ని ప్రవర్తనా సామర్థ్యాలు అత్యావశ్యకం. ఈ ప్రవర్తనా సామర్థ్యాలను వృద్ధిచేసే అనుభవాల సమూహమే?
    1) సిలబస్
    2) పాఠ్యప్రణాళిక
    3) మూల పాఠ్యప్రణాళిక
    4) సహ పాఠ్యపథకం
12. కింది వాటిలో ఏది ప్రస్తుత పాఠ్య ప్రణాళికలోని లోపం?
    1) ఎక్కువ సంఖ్యలో పాఠ్యాంశాల వల్ల లోతు తగ్గుతుంది
    2) వైయుక్తిక భేదాలను అనుసరించి ఉంది
    3) పాఠ్యాంశాల చుట్టూ కేంద్రితమై లేదు
    4) నిజ జీవితానికి దగ్గరగా ఉంది
13. పాఠ్య ప్రణాళికలో సాంకేతిక, వృత్తి విద్యా సంబంధ విషయాలు లేవు అనే లోపాన్ని సూచించింది?
    1) జాతీయ విద్యా కమిషన్
    2) ప్రాథమిక విద్యా కమిషన్
    3) కొఠారి కమిషన్
    4) మాధ్యమిక విద్యా కమిషన్
14. పాఠ్యప్రణాళిక జ్ఞాన విస్ఫోటానికి అనుగుణంగా సరిదిద్దకపోవడం అనేది ఎవరు సూచించిన లోపం?
    1) మాధ్యమిక విద్యా కమిషన్
    2) కొఠారి కమిషన్
    3) మొదలియార్ కమిషన్
    4) ఏదీకాదు
15. దేశమంతా ఒకే మౌలిక ప్రణాళిక ఉండాలని.. 80% ఒకేలా, 20% స్థానిక అవసరాలకు అనుగుణంగా ఉండాలని సూచించింది?
    1) మాధ్యమిక కమిషన్
    2) కొఠారి కమిషన్
    3) నూతన జాతీయ విద్యావిధానం
    4) రాధాకృష్ణన్ కమిషన్
16. 'భవిష్యత్తులో సమర్థమైన జీవనానికి, తగిన వృత్తిని ఎంచుకోవడానికి తగిన పునాది పాఠ్య ప్రణాళికలో ఇమిడి ఉండాలి' దీన్ని తెలిపే పాఠ్య ప్రణాళిక నిర్మాణ సూత్రం?
    1) సృజనాత్మక సూత్రం
    2) సమాజ కేంద్రీకృత సూత్రం
    3) సమైక్యతా సూత్రం
    4) దూరదృష్టి సూత్రం
17. 'పాఠ్యప్రణాళికలో విద్యార్థులను ఇమడ్చడం కాకుండా, విద్యార్థుల కోసం పాఠ్యప్రణాళిక అభివృద్ధి చెందాలి' అని తెలిపినవారు?
    1) బ్లూమ్స్ 2) బ్రూటేకర్
    3) మొదలియర్ 4) కొఠారి

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం
మెథడాలజీ

18. ఒకే శీర్షికకు సంబంధించిన విషయాన్ని అంచెలంచెలుగా పాఠ్యప్రణాళికలో అభివృద్ధి చెందించే పద్ధతి?
    1) ఏక కేంద్రక పద్ధతి
    2) అంశాల పద్ధతి
    3) ప్రక్రియ పద్ధతి
    4) శాఖాంతర పద్ధతి
19. విజ్ఞాన శాస్త్ర విషయాలను శాఖలుగా విభజించకుండా, అంశాలుగా విభజించడం వల్ల అన్ని శాఖల విజ్ఞానం పొందుపర్చే పద్ధతి?
    1) ఏకకేంద్రక పద్ధతి
    2) అంశాల పద్ధతి లేదా శీర్షిక విధానం
    3) ప్రక్రియ పద్ధతి
    4) భావన పద్ధతి
20. పాఠ్యప్రణాళికలో కాంతి అధ్యయనం, వాతావరణం అనే అంశాలు ఏ కోవకు చెందినవి?
    1) పరిసర కేంద్రిత అంశాలు
    2) జీవన కేంద్రిత అంశాలు
    3) పరిసర, జీవన కేంద్రిత అంశాలు
    4) పైవేవీకావు
21. ప్రక్రియ పద్ధతిలో ఉత్పత్తి కంటే ప్రక్రియకు ప్రాధాన్యత ఉంది. దీనికి ఉదాహరణగా అమెరికాలో 1962-68లో దేన్ని అమలు చేశారు?
    1) SAPA 2) NASA
    3) COPES 4) SUPW
22. అమెరికాలో ప్రవేశపెట్టిన COPES (**Conceptually Oriented Program in Science**) ఆధారంగా అభివృద్ధి చెందిన పద్ధతి?
    1) ఏకకేంద్రక పద్ధతి
    2) శీర్షిక విధానం
    3) ప్రక్రియ పద్ధతి
    4) భావన పద్ధతి
23. వస్తువులు మందేటప్పుడు ఏం జరుగుతుంది? అనే అంశం చుట్టూ ఆక్సిడేషన్ అనే రసాయన శాస్త్ర విషయం, శ్వాసక్రియ అనే జీవశాస్త్ర విషయం, ఉష్ణం అనే భౌతిక శాస్త్ర విషయాలను చెప్పడం?
    1) శీర్షిక విధానం
    2) ప్రక్రియ పద్ధతి
    3) సమైక్య, శాఖాంతర పద్ధతి
    4) భావన పద్ధతి
24. కిరణజన్య సంయోగక్రియ గురించిన విషయాల కోసం హిల్ గురించి అధ్యయనం చేయడం ఏ పద్ధతిని సూచిస్తుంది?
    1) ప్రక్రియ పద్ధతి
    2) చారిత్రక పద్ధతి
    3) భావన పద్ధతి
    4) సమైక్య పద్ధతి
25. పాఠ్యపుస్తకం అనేది ముద్రిత రూపంలో ఉండి తరగతి గదిలో ఉపయోగించే మౌలిక బోధనోపకరణం అని తెలిపిన వారు?
    1) జాకబ్‌సన్ 2) సింప్సన్
    3) పియర్స్ 4) బ్లూమ్స్
26. 'తరగతి స్థాయికి తగినట్లుగా అక్షరాలు ముద్రించాలి' ఇది పాఠ్యపుస్తకం ఏ లక్షణం?
    1) గ్రంథ రచయిత
    2) భాషాశైలి
    3) భౌతిక లక్షణాలు
    4) అంతర్గత లక్షణం
27. వోగెల్ స్పాట్‌చెక్ ఇవాల్యుయేషన్ స్కేల్ దేని మూల్యాంకనానికి ఉపయోగపడుతుంది?
    1) బోధన పద్ధతి
    2) లక్ష్యాలు
    3) బోధనోపకరణాలు
    4) పాఠ్యపుస్తకం
28. పాఠ్య ప్రణాళిక నిర్మాణ సూత్రాల్లో పరిరక్షణ సూత్రం దేనికి సంబంధించింది?
    1) సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ
    2) సిద్ధాంతాల పరిరక్షణ
    3) బోధన పద్ధతుల పరిరక్షణ
    4) బోధనాపరికరాల పరిరక్షణ
29. 'మనం తినే ఆహారం' అనే పాఠ్యాంశం ఏ విభాగానికి చెందిన అంశం?
    1) పరిసర కేంద్రిత
    2) జీవన కేంద్రిత
    3) పరిసర - జీవన కేంద్రిత
    4) ఉపాధ్యాయ కేంద్రిత
30. వివిధ పాఠ్యప్రణాళికలో కృత్యాల వికాసాన్ని దృష్టిలో ఉంచుకొని విభజించిన యూనిట్‌లను ఏమంటారు?
    1) పాఠ్యవిషయ యూనిట్
    2) బోధన యూనిట్
    3) అనుభవ యూనిట్
    4) మూలాధార యూనిట్
31. లోలకం ఊగడం భూకేంద్రక ఆకర్షణకు లోబడి ఉంటుంది. ఇది జీవశాస్త్రంలోని ఏ అంశానికి సంబంధం కలిగి ఉంది?
    1) కిరణజన్య సంయోగక్రియ
    2) జంతువుల పెరుగుదల
    3) మొక్కల పెరుగుదల దశలు
    4) అయస్కాంతత్వం
32. జాతీయ విద్యావిధానం (1986) పాఠ్య ప్రణాళికలో పొందుపర్చాలని ప్రతిపాదించిన 10 మౌలిక అంశాల్లో జీవశాస్త్ర సంబంధిత అంశాల సంఖ్య?
    1) 6 2) 3
    3) 4 4) 8
33. 'ప్రతి ఒక్కరికి అన్ని శాస్త్రాల్లో కనీస పరిజ్ఞానం అవసరం' అనే విషయంపై ఆధారపడి నిర్మించింది?
    1) మూల పాఠ్య ప్రణాళిక
    2) సహ పాఠ్య ప్రణాళిక
    3) పాఠ్యేతర పాఠ్య ప్రణాళిక
    4) విషయ ప్రణాళిక
34. కన్నింగ్ హోమ్ నిర్వచనంలో కళాకారుడు?
    1) విద్యార్థి 2) విద్యార్థి తండ్రి
    3) ఉపాధ్యాయుడు 4) విద్యాశాఖాధికారి
35. తరగతి గదిలో, ప్రయోగశాలలో, ఆటస్థలంలో, వర్క్‌షాప్‌లో అనేక కృత్యాల అనుభవాల సమస్తం?
    1) విషయ ప్రణాళిక
    2) పాఠ్యపుస్తకం
    3) ప్రయోగాలు
    4) పాఠ్యప్రణాళిక
36. గణిత పరిభాషలో చెప్పాలంటే ఏది పాఠ్య ప్రణాళికకు ఉప సమితి?
    1) టైం టేబుల్
    2) పాఠ్యపుస్తకం
    3) సిలబస్ 4) తరగతి గది
37. ఏ శాస్త్రవేత్త పాఠ్య ప్రణాళిక రూపొందించేటప్పుడు అభ్యాసకుడి స్వభావం, విషయ స్వభావం, సహజ స్వభావాన్ని పరిగణించాలి అని తెలిపారు?
    1) జాకబ్‌సన్ 2) బీఎస్ బ్లూమ్స్
    3) హిరస్ట్, పీటర్స్ 4) స్పియర్స్
38. జీవశాస్త్ర పాఠ్యప్రణాళిక రచనకు కావాల్సిన అంశాల గురించి వివరిస్తూ ఎడ్వర్డ్ విక్టర్ తెలిపిన అంశాల్లో లేనిది?
    1) మూల్యాంకనం
    2) సమతూకం
    3) బోధన సామగ్రి
    4) ఉపాధ్యాయుడి సామర్థ్యం
39. పాఠ్య ప్రణాళికలోని అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటే కింది వాటిలో సరికాని ప్రవచనం?
    1) పాఠ్యప్రణాళిక సహజ అభివృద్ధికి తోడ్పడేదిగా ఉండాలి
    2) పాఠ్యప్రణాళిక సమస్యా పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి
    3) పాఠ్యప్రణాళిక ఇతర సబ్జెక్టుల్లో సహ సంబంధాన్ని నెలకొల్పేదిగా ఉండాలి
    4) పాఠ్యప్రణాళిక విద్యార్థుల తల్లిదండ్రుల అభిరుచులకు తగినట్లుగా ఉండాలి
40. పాఠ్యప్రణాళికకు సంబంధించిన అంశాలలో 'సహ సంబంధం' అంటే వేటి మధ్య సహ సంబంధం?
    1) విద్యార్థికి, ఉపాధ్యాయుడికి మధ్య
    2) సబ్జెక్టుల మధ్య
    3) తరగతి గది - ప్రయోగశాల మధ్య
    4) విద్యార్థి- విద్యార్థికి మధ్య
41. పాఠ్యప్రణాళికలోని కృత్యాలు ఏ విధంగా ఉండాలి?
    1) విద్యార్థులందరికీ ఒకేలా ఉండాలి
    2) విద్యార్థులకు కష్టంగా ఉండాలి
    3) ఉపాధ్యాయుడి అభిరుచులకు అనుగుణంగా ఉండాలి
    4) విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా ఉండాలి
42. విద్యా ప్రణాళికలో జాతీయ విద్యావిధానం (1986) ఎన్ని మౌలిక అంశాలను పొందుపర్చాలని సూచించింది?
    1) 12 2) 15
    3) 10 4) 6
43. జాతీయ విద్యావిధానం (1986) పాఠ్య ప్రణాళికలో పొందుపర్చాలని సూచించిన 10 అంశాల్లో జీవశాస్త్రానికి సంబంధించింది?
    1) జాతీయ భావన వికాసం
    2) స్త్రీ, పురుష సమానత్వం
    3) చిన్న కుటుంబ భావన
    4) సాంఘిక సమానత్వం

సమాధానాలు

1) 1;	2) 3;	3) 4;	4) 3;
5) 2;	6) 2;	7) 1;	8) 4;
9) 4;	10) 2;	11) 3;	12) 1;
13) 4;	14) 2;	15) 3;	16) 4;
17) 2;	18) 1;	19) 2;	20) 1;
21) 3;	22) 3;	23) 3;	24) 2;
25) 2;	26) 3;	27) 4;	28) 1;
29) 2;	30) 3;	31) 3;	32) 2;
33) 1;	34) 3;	35) 4;	36) 3;
37) 1;	38) 4;	39) 4;	40) 2;
41) 3;	42) 3;	43) 3.	

ఎడారీకరణ సమస్యను ఎదుర్కొంటోన్న ప్రాంతాలు?

భారత శీతోష్ణస్థితి ఎంతో వైవిధ్యభరితమైంది. ప్రతి రెండు నెలలకోసారి వాతావరణంలో మార్పులు సంభవిస్తాయి ! దేశంలో వాతావరణ పరిస్థితులు.. ఒక్కో ప్రాంతంలో ఒక్కోలా, ఒక్కో సమయంలో ఒక్కో రకంగా ఉంటాయి. దక్షిణ హిందూ మహాసముద్రంలో ఏర్పడే రుతుపవన ప్రక్రియ.. దేశ శీతోష్ణస్థితిని ఎక్కువగా ప్రభావితం చేస్తుంది!!

ఒక ప్రాంతంలోని సగటు వాతావరణ పరిస్థితులనే శీతోష్ణస్థితిగా వ్యవహరిస్తారు. భారతదేశం శీతోష్ణస్థితి ఎంతో వైవిధ్యభరితంగా ఉంటుంది. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భారత్‌లో ఆరు రుతువులను గుర్తించవచ్చు. అంటే.. ప్రతి రెండు నెలలకు వాతావరణ మార్పులు సంభవిస్తాయి. భారతదేశ శీతోష్ణస్థితిని 'రుతుపవన శీతోష్ణస్థితి' అంటారు. శాస్త్రీయంగా పరిశీలిస్తే భారతదేశం 'ఉష్ణో-ఆర్ద్ర శీతోష్ణస్థితి మండలం' కిందకు వస్తుంది. కానీ సువిశాల భారతదేశంలో వాతావరణ పరిస్థితులు ఒక్కో ప్రాంతంలో, ఒక్కో సమయంలో ఒక్కోలా ఉంటాయి. సువిశాల విస్తీర్ణం, నైసర్గిక స్వరూపం, రుతుపవనాలు, భౌగోళిక ఉనికి లాంటి అంశాలు వాతావరణ పరిస్థితులను ప్రభావితం చేస్తాయి. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో అత్యధిక(ఉదా.చిరపుంజి,మాసిన్‌రామ్), మరికొన్ని ప్రాంతాల్లో అత్యల్ప వర్షపాతం నమోదవుతుంది (ఉదా: థార్ ఎడారి). వేసవిలో దక్కన్ పీఠభూమి, పశ్చిమ రాజస్థాన్ ప్రాంతాలు 45° సెంటీగ్రేడ్‌కు పైగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీనికి భిన్నంగా అదే సమయంలో ఉత్తరాన హిమాలయ పర్వత సానువుల్లో వాతావరణం చల్లగా ఉంటుంది.

వాతావరణ శాస్త్రజ్ఞులు భారత శీతోష్ణస్థితిని 4 భాగాలుగా విభజించారు. 1. రుతు పవన పూర్వకాలం(మార్చి15-జూన్ 15) 2. నైరుతి రుతు పవన కాలం (జూన్ 15 -సెప్టెంబర్ 15) 3. ఈశాన్య రుతు పవన కాలం (సెప్టెంబర్ 15 -డిసెంబర్ 15) 4. రుతుపవన అనంతర కాలం (డిసెంబర్ 15-మార్చి 15).

రుతుపవన పూర్వ కాలం

రుతుపవన పూర్వ కాలం (మార్చి 15 -జూన్15)లో దేశమంతటా ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా ఉంటాయి. ఇది మండు వేసవి. ఈ సమయంలో సంవహన గాలులు వీస్తాయి. ఈ పవనాలను ఆంధ్, లూ, కాల్‌బైశాఖీ, మామిడి జల్లులు లాంటి స్థానిక పేర్లతో పిలుస్తారు. ఈ వేడిగాలులకు అప్పుడప్పుడూ చిరుజల్లులు, గాలిదుమ్ము కూడా తోడవుతాయి. ఈ కాలంలో ద్వీపకల్ప పీఠభూములు, వాయవ్య భారతదేశం బాగా వేడెక్కడంతో అల్పపీడనం ఏర్పడుతుంది. ఈ అల్పపీడనం నైరుతి రుతుపవనాలు భారత్‌లోకి ప్రవేశించటానికి ఉపకరిస్తుంది.

నైరుతి రుతుపవన కాలం

నైరుతి రుతుపవన కాలం(జూన్15- సెప్టెంబర్15)లో అరేబియా సముద్రం, హిందూమహాసముద్రాల నుంచి నైరుతి రుతు పవనాలు భారత్‌లోకి ప్రవేశిస్తాయి. వీటి ప్రభావం వల్ల ఉష్ణోగ్రతలు కాస్త తగ్గి, దేశమంతా విస్తారంగా వర్షాలు కురుస్తాయి. వార్షిక వర్షపాతంలో సుమారు 2/3 వంతు ఈ మూడు నెలల కాలంలోనే సంభవిస్తుంది. భారత ప్రధాన భూభాగంలోకి నైరుతి రుతు పవనాలు మొదటగా జూన్ మొదటి వారంలో మలబార్ తీరాన్ని తాకుతాయి. క్రమంగా ఇవి జూలై 15 కల్లా దేశమంతా వ్యాపిస్తాయి. నైరుతి రుతుపవనాలు రెండు శాఖలుగా(అరేబియా సముద్రం, బంగాళాఖాతం) దేశంలోకి ప్రవేశిస్తాయి. నైరుతి రుతు పవనాలు ఎత్తయిన పర్వతాలు, పీఠ భూములను దాటే సమయంలో పవనాభిముఖదిశలో ఉండే ప్రాంతాల్లో అధిక వర్షపాతం ఉంటుంది. కానీ అదే సమయంలో పవనపరాన్ముఖదిశలో ఉండే ప్రాంతాల్లో అత్యల్ప వర్షపాతం ఉండటంతో అవి పాక్షిక శుష్కమండలాలుగా రూపొందాయి. ఉదాహరణకు అరేబియా సముద్రం నుంచి ప్రవేశించే నైరుతి రుతుపవనాలను పశ్చిమ కనుమలు అడ్డుకుంటాయి. దీనివల్ల మలబార్, కొంకణ్ తీరాల్లో విస్తారంగా వర్షం కురుస్తుంది. ఇవి అతి ఆర్ద్ర మండలాలు. కానీ సహ్యాద్రి కొండలకు వెనుక ఉన్న దక్కన్ పీఠభూమికి చెందిన ఉత్తర కర్ణాటక, పశ్చిమ తెలంగాణ, రాయలసీమ, మరాట్వాడా, విదర్భ ప్రాంతాల్లో వర్షపాతం చాలా తక్కువ. అందువల్ల ఇవి పాక్షిక శుష్కమండలాలుగా రూపొందాయి. ఈ ప్రాంతాలు ఎడారీకరణ సమస్యను ఎదుర్కొంటున్నాయి. మహబూబ్‌నగర్, అనంతపురం జిల్లాలు ఈ మండలం కిందకు వస్తాయి. ఈ మండలంలో వర్షపాత పరిమాణంలో అనిశ్చితి కూడా అధికంగా ఉంది. ఈ మండలం తరచూ తీవ్ర దుర్భిక్షాన్ని ఎదుర్కొంటోంది.

విస్తారంగా వర్షాలు

బంగాళాఖాతం నుంచి ప్రవేశించే నైరుతి రుతు పవనాలు తూర్పు, ఈశాన్య భారతదేశం, గంగా మైదానాల్లో వర్షాన్నిస్తాయి. ఈ పవనాలను పూర్వాంచల్ కొండలు, శివాలిక్ పర్వతాలు అడ్డుకుంటున్నాయి. దాంతో పవనాభిముఖదిశలోని తెరాయి మండలం, మేఘాలయలోని షిల్లాంగ్ పీఠభూమి, నాగాలాండ్ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గారో, ఖాసీ కొండల పవనాభిముఖదిశలో ఉన్న మాసిన్‌రామ్, చిరపుంజి ప్రాంతాల్లో ప్రపంచంలోనే అత్యధిక వర్షపాతం నమోదవుతోంది. రాజస్థాన్‌లోని ఆరావళి పర్వతాలు నైరుతి రుతు పవనాలకు సమాంతరంగా ఉండటంతో ఇవి నైరుతి రుతుపవనాలను అడ్డగించలేవు. అదే సమయంలో పశ్చిమ రాజస్థాన్ ప్రాంత ఊర్ధ్వ ట్రోపో ఆవరణంలో ఉన్న చల్లని స్థిర వాయురాశి నైరుతి రుతు పవనాలను పైకి లేవనీయకుండా అదిమిపెడతాయి. ఈ కారణాల వల్ల పశ్చిమ రాజస్థాన్‌లో వర్షపాతం అత్యల్పంగా ఉండి, శుష్క మండలం ఏర్పడింది. థార్ ఎడారి ఏర్పడటానికి ప్రధాన కారణం.

దక్షిణార్ధగోళంలోకి సూర్యుడు

సెప్టెంబర్ మధ్య నుంచి సూర్యుడు దక్షిణార్ధగోళంలోకి ప్రవేశిస్తాడు. దీంతో భారత్‌లో క్రమంగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయి. భారత భూభాగంపై విస్తరించి ఉన్న అల్ప పీడనం క్రమంగా క్షీణించి, ఆ స్థానంలో అధిక పీడనం బలపడుతుంది. ఈ రకంగా నైరుతి రుతు పవనాల తిరోగమనం ప్రారంభమవుతుంది. తిరోగమించే రుతుపవనాలు శుష్కంగా ఉంటాయి. అయితే ఇవి బంగాళాఖాతంలోకి ప్రవేశించినప్పుడు అక్కడి తేమను పీల్చుకొని, ఆర్ద్రంగా మారుతాయి. ఇదే సమయంలో బంగాళాఖాతంలో వీస్తున్న ఈశాన్య వ్యాపారపవనాలు.. తిరోగమన రుతు పవనాలను ఈశాన్య రుతు పవనాలుగా రూపాంతరం చెందిస్తాయి. ఈశాన్య రుతుపవనాల వల్ల తమిళనాడు, దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌ల్లో వర్షం కురుస్తుంది. ఈ సందర్భంగా గమనించాల్సిందేమిటంటే.. తమిళనాడు ప్రాంతంలోకి నైరుతి రుతుపవనాలు రాకుండా.. నీలగిరి, అన్నామలై, ఏలకుల కొండలు అడ్డగిస్తాయి. అందువల్ల నైరుతి రుతుపవన కాలంలో తమిళనాడులో వర్షం అంతగా కురవదు.

ఈశాన్య రుతుపవనాలతో ఈ ప్రాంతం విస్తారంగా వర్షాన్ని పొందుతుంది. డిసెంబర్ 15కల్లా దేశమంతటా శీతాకాలం ప్రారంభమవుతుంది. సైబీరియా నుంచి వచ్చే అతిశీతల పవనాలు.. గంగా-సింధూ మైదానంలోకి రాకుండా హిమాలయ పర్వతాలు అడ్డుకుంటాయి. లేకపోతే వీటి ప్రభావం వల్ల గంగా- సింధూ మైదానంలో ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీలకు చేరుకొని, నదులు గడ్డకట్టి రబీ సాగు సాధ్యమయ్యేది కాదు. డిసెంబర్, జనవరిల్లో హిమాలయాల నుంచి వీచే శీతల పవనాల వల్ల గంగా-సింధూ మైదానంలో ఎముకలు కొరికే చలి ఉంటుంది. డిసెంబర్-ఫిబ్రవరి కాలం సాధారణంగా దేశమంతా శుష్కంగా ఉంటుంది. కానీ ఎర్ర సముద్రం, మధ్యధరా సముద్రం నుంచి వాయవ్య భారతదేశంలోకి కవోష్ణ చక్రవాతాలు ప్రవేశిస్తాయి. వీటిని పశ్చిమ అలజడులుగా పిలుస్తారు. వీటి ప్రభావం వల్ల దేశ వాయవ్య ప్రాంతంలో చెదురుమదురుగా వర్షాలు కురుస్తాయి. ఈ వర్షాలు రబీలో సాగయ్యే గోధుమ దిగుబడి పెరగటానికి దోహదపడతాయి.

బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడన ద్రోణులు కొన్ని బలపడి ఆయనరేఖా చక్రవాతాలుగా మారి తూర్పు తీరాన్ని తాకుతాయి. వీటి ప్రభావం వల్ల తూర్పు తీరంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయి.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
భూగోళశాస్త్రం

గోదావరి నది జన్మస్థానం?

భారత్ వ్యవసాయ ప్రధాన దేశం. వ్యవసాయానికి మూలాధారం సాగునీరు. ఈ నీటిని అందించడంలో నదులది కీలక పాత్ర. ప్రధాన నదులైన గంగ, సింధూ, గోదావరి, కృష్ణా లాంటి నదుల జన్మస్థానాలు, ప్రవాహ గతికి సంబంధించిన సమాచారం గ్రూప్స్ పరీక్షల్లో అత్యంత కీలకం!!

సింధూ లేదా ఇండస్

దీని జన్మస్థానం టిబెట్‌లోని కైలాస పర్వతాల్లో ఉన్న 'చాండుయాంగ్' హిమానీనదం. ఈ నది డామ్‌ఖోక్ వద్ద దేశంలోకి ప్రవేశించి షిగార్, గిల్గిత్, డ్రాస్ తదితర ఉపనదులను కలుపుకొని పాకిస్తాన్‌లోకి ప్రవహిస్తుంది. సట్లెజ్, రావి, బియాస్, జీలం, చీనాబ్ నదులు సింధూ ముఖ్య ఉపనదులు. సట్లెజ్ నది కూడా కైలాస పర్వతాల్లోని 'రాకాస్ తావ్'గా పిలిచే హిమానీనద సరస్సు నుంచి ఉద్భవిస్తుంది. ఈ నదిని ప్రాచీన కాలంలో 'సుతుద్రి' అని పిలిచేవారు. సట్లెజ్ నది హిమాచల్ ప్రదేశ్‌లోని 'షిప్కిలా' కనుమ ద్వారా భారత్‌లోకి ప్రవేశిస్తుంది.

సట్లెజ్‌పై భాక్రా నంగల్

సట్లెజ్ నదిపై హిమాచల్‌ప్రదేశ్‌లోని భాక్రా, పంజాబ్‌లోని నంగల్ వద్ద భారీ ఆనకట్టలు నిర్మించారు. భాక్రా నంగల్ భారత్‌లో అతి పెద్ద బహుళార్థక సాధక ప్రాజెక్టుల్లో ఒకటి. భాక్రా నంగల్ రిజర్వాయర్‌ను 'గోవింద సాగర్'గా పిలుస్తారు. జీలం నది కశ్మీర్‌లోని వెరినాగ్ కొండల్లో ఆవిర్భవిస్తుంది. చంద్ర-భాగా నదుల కలయికతో చీనాబ్ నది ఏర్పడింది. ఇవి హిమాచల్ ప్రదేశ్‌లోని రోహతాంగ్ కనుమ వద్ద ఆవిర్భవిస్తాయి.

కాలాబాగ్

రావి నది కులూ కొండల్లో, బియాస్ నది బియాస్‌కుండ్ వద్ద ఆవిర్భవించాయి. సింధూ నదీ వ్యవస్థలో రావి-బియాస్‌ల సంగమం మాత్రమే భారతదేశంలో ఉంది. మిగిలిన నదులన్నీ పాకిస్తాన్ భూభాగంలో ఒక దానితో మరోటి కలుస్తాయి. ఈ నదులన్నీ పాకిస్తాన్‌లోని 'కాలాబాగ్' వద్ద కలిసి, ఒకే ప్రవాహంగా సింధ్ రాష్ట్రం ద్వారా ప్రవహించి అరేబియా సముద్రంలో కలుస్తాయి. రావి-బియాస్ నదులు పంజాబ్ (భారత్)లోని హరికే వద్ద కలుస్తాయి. ఇందిరాగాంధీ కాలువ హరికే వద్ద నిర్మించిన ఆనకట్ట నుంచి ప్రారంభమవుతుంది.

గోదావరి -త్ర్యయంబకం

ద్వీపకల్ప నదీ వ్యవస్థలన్నింటికంటే గోదావరి పెద్దది. ఇది సహ్యాద్రి పర్వతాల్లో నాసిక్ సమీపంలోని 'త్ర్యయంబకం' వద్ద ఆవిర్భవించింది. ఈ నది మహారాష్ట్రకు చెందిన వార్ధా, పేన్‌గంగ, ప్రాణహిత, ఇంద్రావతి, కోయనా, మధ్యప్రదేశ్‌కు చెందిన వైన్‌గంగను కలుపుకొని తెలంగాణలోకి ప్రవేశిస్తుంది. మానేరు, శబరి, మంజీరా నదులు గోదావరి ముఖ్య ఉపనదులు.

మంజీరాపై నిజాంసాగర్

మంజీరా నది మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ పర్యశ్రేణుల్లో ఆవిర్భవించింది. ఈ నది తెలంగాణలోని నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో ప్రవహించి గోదావరిలో కలుస్తుంది. మంజీరాపై నిజాంసాగర్, సింగూరు ఆనకట్టలు నిర్మించారు. ఛత్తీస్‌గఢ్‌లో ఉద్భవించిన శబరి నది, ఖమ్మం జిల్లాలోని కూనవరం వద్ద గోదావరిలో కలుస్తుంది. గోదావరిపై నిజామాబాద్ జిల్లాలోని పోచంపాడు వద్ద శ్రీరాంసాగర్ ఆనకట్ట నిర్మించారు. గోదావరి రాజమండ్రికి దిగువన గౌతమీ గోదావరి, వశిష్ట గోదావరి, కైనతేయి గోదావరి అనే మూడు పాయలుగా చీలిపోతుంది. అనంతరం అంతర్వేది, యానాం, కొమరగిరి పట్నాల వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది.

కృష్ణానది

సహ్యాద్రి కొండల్లోని మహాబలేశ్వర్ వద్ద కృష్ణానది ఆవిర్భవించింది. ఇది కర్ణాటక ద్వారా ప్రవహిస్తూ మహబూబ్‌నగర్ జిల్లాలో మక్తల్ వద్ద తెలంగాణలోకి ప్రవేశిస్తుంది. ఘటప్రభ, మల్లప్రభ, భీమా, తుంగభద్ర, దిండి, మూసీ నదులు కృష్ణా నదికి ముఖ్య ఉపనదులు. తుంగభద్ర కర్ణాటకలోని వరాహ పర్వతాల్లో ఆవిర్భవించి.. కర్నూలులోని సంగమేశ్వర్ వద్ద కృష్ణలో కలుస్తోంది. కృష్ణా జిల్లాలోని అవనిగడ్డకు దిగువన కృష్ణానది పాయలుగా చీలి హంసలదీవి వద్ద బంగాళాఖాతాన్ని చేరుతుంది.

What does CAMPA Stand for?

BANK EXAMS
BANKING AWARENESS

1. Recently, the Union Finance Ministry launched India Aspiration Fund (IAF) to boost start-ups in India. Who will be the partner and co-investor in the IAF?
   a) LIC b) SIDBI
   c) NABARD d) RBI e) SEBI
2. State Bank of India on 18 August 2015 launched a mobile wallet app, SBI Buddy, in collaboration with Accenture and ?
   a) Visa b) Paytm
   c) Paypal d) Mastercard
   e) Maestro
3. In context with banking, a Certificate of Deposit is ___
   a) Money Market Instrument
   b) Negotiable Instrument
   c) Transferable instrument
   d) All of above e) None
4. The maturity of Treasury Bills in India is always less than ____
   a) 91 Days b) 182 Days
   c) 365 Days d) 730 Days
   e) 425 Days
5. Which of the following is/are salient features of Treasury Bills?
   a) They have zero default risk
   b) They are highly liquid
   c) No tax is deducted at source
   d) All of above
   e) None of these
6. What is sold and purchased during Open Market Operations by RBI?
   a) Government Securities
   b) Commercial Papers
   c) Certificates of Deposits
   d) Global Depository Receipts
   e) None of these
7. Which one of the following is an example for Long Term Investment Option?
   a) Fixed deposit
   b) Money market
   c) Public provident fund
   d) Saving accounts
   e) None of these
8. Which of the following is not the quantitative tool of the Reserve Bank of India (RBI)?
   a) OMO b) Reserve ratios
   c) Rationing of credit
   d) Statutory Pre-emption
   e) None of these
9. In which year, Insurance Regulatory and Development Authority (IRDA) was constituted?
   a) 1999 b) 1998 c) 1997
   d) 1996 e) 1992
10. Which Insurance policy gives holder the benefits of both Insurance and Investment?
    a) Term Insurance Policies
    b) Money-back Policies
    c) Unit-linked Investment Policies
    d) Pension Policies
    e) None of these
11. Which of the following banks has been declared by Reserve Bank of India (RBI) as Domestic Systemically Important Banks (D- SIBs)?
    a) HDFC and ICICI
    b) ICICI and SBI
    c) SBI and HDFC
    d) PNB and SBI
    e) HDFC and SBI
12. Recently, the Government of India (GoI) launched e-payment module to deposit compensatory levies into CAMPA Funds. What does CAMPA Stand for?
    a) Compensatory Affordable Fund Management and Planning Authority
    b) Compensatory Affectable Fund Management and Planning Authority
    c) Compensatory Affectation Fund Management and Planning Authority
    d) Compensatory Afforestation Fund Management and Planning Authority
    e) None of these
13. Which of the following banks recently launched "Smart Vault" digital locker facility?
    a) SBI b) HDFC c) PNB
    d) NABARD e) ICICI
14. Union Government has recently notified the merger of commodities market regulator Forward Markets Commission (FMC) with?
    a) SEBI b) IDBI c) NABARD
    d) All of the above
    e) None of the above
15. Which of the following is used by RBI for sterilization of the Capital Inflows?
    a) Base Rate System
    b) CRAR Obligations
    c) Open Market Operations
    d) Credit Authorization Scheme
    e) None of these
16. In India, Infrastructure Debt Fund can be established as a Trust or a company. Which of the following regulated the Infrastructure Debt Fund set up as a trust?
    a) SEBI b) RBI c) IRDA
    d) Ministry of Corporate Affairs
    e) IFCI
17. How do we label the risk of collapse of an entire financial system or entire market?
    a) Seismic Risk b) Systemic Risk
    c) Systematic Risk
    d) Market Risk
    e) None of these
18. How many parties primarily involved in a Promissory Note?
    a) Two b) Three c) Four
    d) Five e) six
19. Which Union Ministry launched the Smart National Common Mobility Card (NCMC), recently?
    a) Ministry of Railways
    b) Ministry of Home Affairs
    c) Ministry of Foreign Affairs
    d) Ministry of Urban Development
    e) None of these
20. Which of the following banks launched the "IndPay" mobile app service recently?
    a) Indian Bank b) Dena Bank
    c) Punjab National Bank
    d) Karnataka Bank
    e) Axis Bank
21. What is the minimum net owned fund (NOF) mandatory for a Infrastructure Finance Company (IFC) in India?
    a) Rs. 200 Crore
    b) Rs. 300 Crore
    c) Rs. 500 Crore
    d) Rs. 100 Crore
    e) Rs. 400 Crore
22. When two or more distinct insurance policies combined into a single contract, it is known as
    a) CMO b) Package Policy
    c) Mortgage Insurance
    d) Micro Insurance
    e) None of these
23. When a promissory note or bill of exchange has been dishonoured by non-acceptance or non-payment, the holder may, within a reasonable time, cause such dishonour to be noted and certified by ___
    a) Notary b) Magistrate
    c) Collector of that region
    d) All true e) None of these
24. For what purpose, a web-based Portal "Vidya Lakshmi" has been launched by Union Government?
    a) Direct subsidy for farmers
    b) Women Empowerment
    c) Home loans
    d) Educational Loans
    e) None o f these

KEY

1) a; 2) d; 3) d; 4) c; 5) d;
6) a; 7) c; 8) c; 9) a; 10) c;
11) b; 12) d; 13) e; 14) a; 15) c;
16) a; 17) b; 18) a; 19) d; 20) a;
21) b; 22) b; 23) a; 24) d;

Non-Banking Financial Company (NBFC)

A Non-Banking Financial Company (NBFC) is a company
a) Registered under the Companies Act. 1956,
b) Its principal business is lending, investments in various types of shares/stocks/bonds /debentures/securities, leasing, hire-purchase, insurance business, chit business
c) Its principal business is receiving deposits under any scheme or arrangement in one lump sum or in installments.

However, a Non-Banking Financial Company does not include any institution whose principal business is agricultural activity, industrial activity, trading activity or sale-/purchase/construction of immovable property. (Section 45 I (c) of the RBI Act, 1934) .

One key aspect to be kept in view is that the financial activity of loans/advances as stated in 45 I (c), should be for activity other than its own. In the absence of this provision, all companies would have been NBFCs.

NBFCs whose asset size is of Rs.100 cr or more as per last audited balance sheet are considered as systemically important NBFCs.

The rationale for such classification is that the activities of such NBFCs will have a bearing on the financial stability in our country.The Reserve Bank of India regulates and supervises Non-Banking Financial Companies which are into the business of (i) lending (ii) acquisition of shares, stocks, bonds, etc., or (iii) financial leasing or hire purchase. The Reserve Bank has been given the powers under the RBI Act 1934 to register, lay down policy, issue directions, inspect, regulate, supervise and exercise surveillance over NBFCs that meet the 50-50 criteria of principal business.

The Reserve Bank can penalize NBFCs for violating the provisions of the RBI Act or the directions or orders issued by RBI under RBI Act. The penal action can also result in RBI cancelling the Certificate of Registration issued to the NBFC, or prohibiting them from accepting deposits and alienating their assets or filing a winding up petition.

RBI tightened Tier 1 capital requirements and said NBFCs would need to hold capital levels of at least of Rs 1 crore ($162,668) by the end of March 2016 and Rs 2 crore by March-end 2017 to avoid losing their right to operate.The country's apex bank also said only certain investment-grade NBFCs would be allowed to take deposits, saying the firms would have until the end-March 2016 to acquire a credit rating. RBI capped deposit-taking at 1.5 times the size of a firm's minimum capital - down from four times previously.NBFCs lend and make investments and hence their activities are akin to that of banks; however there are a few differences as given below:

i. NBFC cannot accept demand deposits;
ii. NBFCs do not form part of the payment and settlement system and cannot issue cheques drawn on itself;
iii. deposit insurance facility of Deposit Insurance and Credit Guarantee Corporation is not available to depositors of NBFCs, unlike in case of banks.